www.Padasalai.Net www.Trb Tnpsc.Com

GOVERNMENT OF TAMIL NADU

# తెలుగు వాచకం

## TELUGU READER

## STANDARD XI

## పదకొండవ తరగతి

www.Padasalai.Net

Department of School Education

Untouchability is Inhuman and a Crime

Untitled-1 1 09-03-2021 5.11.39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## Government of Tamil Nadu

First Edition - 2018
Reprint - 2019, 2020, 2021, 2022, 2023, 2024

(Published under New Syllabus)

www.Padasalai.Net

## Content Creation

State Council of Educational Research and Training

© SCERT 2018

## Printing & Publishing

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in



Untitled-1 2 09-03-2021 5.11.39 PM

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ.
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

---


# జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!






Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడంద్దై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బమురు
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్త్తుదుమే
వాళ్త్తుదుమే! వాళ్త్తుదుమే!

– మనోన్మణియం. పె.సుందరం పిళ్ళై.



## తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



XI Std Telugu Introduction.indd 4 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



XI Std Telugu Introduction.indd 5 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## జాతీయ సమైఖ్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, ధృడతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేధాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

www.Padasalai.Net

## ప్రతిజ్ఞ

భారతదేశము నా మాతృభూమి భారతీయులందరు నా సహూదరులు. నేను నా దేశమును ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేయుదును.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పెద్దలందరిని గౌరవింతును. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొందును, నా దేశముపట్లను, నా ప్రజలపట్లను సేవానిరతి కలిగియుందునని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందమునకు మూలము.



XI Std Telugu Introduction.indd 6 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# వినతి

తమిళనాడు ప్రభుత్వం తెలుగు పాఠ్య పుస్తకాలను రూపొందించే ప్రణాళికను చేపట్టడం హర్షదాయకం. ఆ ప్రణాళికానుసారం ఈ వాచకం రూపొందింది.

విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మాతృభాషాభిమానం, పఠనాభిలాష, సృజనాత్మకశక్తిని పెంపొందింపచేయటమే పరమోద్దేశంగా పాఠ్యాంశాలు స్వీకరించడం జరిగింది. దేశ పురోగమనానికి, దేశ ప్రగతికి పునాదులువంటి బాల బాలికలలో, మనో వికాసంకలిగించి నైతికవిలువలు పెంపొందించేలా వారి మనస్సులో సమైక్యతాభావం మానవతాదృక్పథం, దేశభక్తి మొదలైన లక్షణాలు నాటుకునే విధంగా పాఠ్యాంశాలు రూపొందింపబడ్డాయి. ప్రాచీనార్వాచీన రచనలకు సమప్రాధాన్యమివ్వబడింది.

- తెలుగు సంస్కృతి సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి అభిరుచి పెంపొందించటం.
- పఠనా సౌలభ్యం కోసం వ్యాకరణాంశాలు ప్రత్యేకంగా ఒకేచోట పొందు పరచడమైనది.
- తమ రచనలను స్వీకరించడానికి అనుమతి నొసగిన రచయిత్రులకు కృతజ్ఞతలు.

  ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహమిచ్చి పాఠ్యగ్రంథాలను తయారుచేయుటకు పూనుకొనిన తమిళనాడు ప్రభుత్వానికి ప్రభుత్వాధికారులకు, విద్యాశాఖాధికారులకు మా నమస్సుమాంజలులు.

  ఈ పాఠ్య గ్రంథాన్ని రూపొందించడానికి సహకరించిన సహృదయులందరికి కృతజ్ఞతలు.



XI Std Telugu Introduction.indd 7 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ప్రక్రియ | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 1.1 | ఆంధ్రప్రశస్తి | పద్యభాగం | | 1 |
| 1.2 | అనువాద సాహిత్యం | గద్యభాగం | ఆవుల సాంబశివరావు | 7 |
| 1.3 | అమాత్యుని చాతుర్యం | ఉపవాచకం | నేదునూరి గంగాధరం | 12 |
| 2 | | | | |
| 2.1 | తామసి | పద్యభాగం | దాశరథి కృష్ణమాచార్యులు | 15 |
| 2.2 | పక్షుల కథనం | గద్యభాగం | మౌలానా అబుల్ కలాం ఆజాద్ | 21 |
| 2.3 | ప్రకృతి | ఉపవాచకం | కొడవటిగంటి కుటుంబరావు | 27 |
| 3 | | | | |
| 3.1 | సుమతీ రత్నాలు | పద్యభాగం | బద్దెన | 30 |
| 3.2 | నగర జానపద విజ్ఞానం | గద్యభాగం | డాక్టర్॥ జి.ఎస్.మోహన్ | 36 |
| 3.3 | బలిచక్రవర్తి | ఉపవాచకం | | 41 |
| 4 | | | | |
| 4.1 | ముత్యాలసరాలు | పద్యభాగం | గురజాడ అప్పారావు | 45 |
| 4.2 | ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలు | గద్యభాగం | | 51 |
| 4.3 | ఆషాడభూతి కథ | ఉపవాచకం | | 55 |
| 5 | | | | |
| 5.1 | ప్రహ్లాదుని విద్యాభ్యాసం | పద్యభాగం | బమ్మెరపోతన | 57 |
| 5.2 | ఆటలు, వేడుకలు, వినోదాలు | గద్యభాగం | మల్లంపల్లి సోమశేఖరశర్మ | 69 |
| 5.3 | సంజీవినీ విద్య | ఉపవాచకం | | 74 |
| 6 | | | | |
| 6.1 | భూమిపుత్రుడు | పద్యభాగం | దువ్వూరి రామిరెడ్డి | 77 |
| 6.2 | రాయబారులు చిత్రించిన రాయలు | గద్యభాగం | డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ | 82 |
| 6.3 | పర్యావరణ విద్య – ప్రాధాన్యత | ఉపవాచకం | | 89 |




XI Std Telugu Introduction.indd 8 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


| విభాగం | పాఠ్యాంశం | ప్రక్రియ | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 7 | | | | |
| 7.1 | అస్త్రవిద్యా కౌశలం | పద్యభాగం | నన్నయ | 92 |
| 7.2 | చారిత్రక క్షేత్రాలు | గద్యభాగం | | 102 |
| 7.3 | కూచిపూడి (నృత్యం) | ఉపవాచకం | | 108 |
| 8 | | | | |
| 8.1 | దేశచరిత్రలు | పద్యభాగం | శ్రీశ్రీ | 112 |
| 8.2 | సుబ్రహ్మణ్యభారతి | గద్యభాగం | డా॥ డి. చంద్రశేఖర రెడ్డి | 118 |
| 8.3 | 2025 (కథ) | ఉపవాచకం | మాలతీచందూర్ | 123 |
| 9 | | | | |
| 9.1 | శిష్టాచారాలు | పద్యభాగం | ఎఱ్ఱన | 129 |
| 9.2 | శాలివాహన విజయం | గద్యభాగం | | 134 |
| 9.3 | నహుషుని పతనం | ఉపవాచకం | | 139 |
| 10 | | | | |
| 10.1 | తిరుక్కురళ్ | పద్యభాగం | తిరువళ్ళువర్ | 141 |
| 10.2 | సి.నా.రె. కవిత్వం – మానవతాదృక్పథం | గద్యభాగం | డా॥ రావిభారతి | 144 |
| 10.3 | ధర్మజుని – ధర్మం | ఉపవాచకం | | 149 |
| వ్యాకరణం/ ఆంగ్ల సూక్తులు – అనువాదాలు | | | | 152 |


(*) గుర్తించిన పద్యములు కంఠస్థము చేయవలసినవి



XI Std Telugu Introduction.indd 9 15-07-2018 11:48:04

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# తెలుగు వాచకం

## ఉన్నతోత్తర ప్రథమ కక్ష్య

www.Padasalai.Net



XI Std Telugu Introduction.indd 10 15-07-2018 11:48:04
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

# 1.1 ఆంధ్రప్రశస్తి




క్రీస్తు పూర్వమే పురుడు పోసుకున్న తెలుగుభాష 6వ శతాబ్దానికి తొలివచన శాసనంగా వెలువడిన భాష, క్రీ.శ 9వ శతాబ్దానికి పద్యశాసనంగా అవతరించింది. రాజరాజనరేంద్రుని కోరికమేరకు భారతాంధ్రీకరణకు పూనుకొన్న నన్నయ ఆంధ్రమహాభారతంతో తెనుగు భాష అమరత్వాన్ని సంతరించుకుంది. అనంతరము శివకవుల దేశీయ ఛందస్సు ద్విపదలతో, తిక్కన తెలుగు నుడికారపు సొగసులతో నాటకీయతను సంతరించుకుని, ఎర్రన తొలిప్రబంధ లక్షణాలతో మెరుగులు దిద్దుకొని, శ్రీనాథుని చాటువులతో రమణీయతను సంతరించుకుని, కృష్ణరాయని అష్టదిగ్గజ ప్రబంధ మణిమయహారంలో ఇమిడిపోయి, పదకవుల కీర్తనలలో ఎదిగి, రఘునాధుని యక్షగానాల విందులలో ఓలలాడిన తెలుగు, ఆధునిక సాహిత్యంలో అనేక కొంగ్రొత్త సాహితీ ప్రక్రియలలో వెలుగొందుతూ వాఙ్మయంలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంది..

"దేశభాషలందు తెలుగులెస్స", "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్", "సుందర తెలుంగు' అని తెనుగు భాషను ఎంతోమంది కొనియాడారు.

ఈ పాఠ్యభాగంలో వివిధ కవులు తెలుగును స్తుతించిన పద్యాలను పొందుపరచడం జరిగింది. వారు తెలుగును ఏ విధంగా కీర్తించారో ఈ పద్యాల ద్వారా తెలుసుకుంటారు..



XI Std Telugu Chap_15.07.2018.indd 1 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

1. కం॥ జననుత కృష్ణద్వైపా
యన మునివృషభాభిహిత మహాభారతబ
ద్ధ నిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచియింపుమధిక ధీయుక్తిమెయిన్

– నన్నయ

2.* ఉ॥ సారమతీం కవీంద్రులు ప్రసన్నకథా కలితార్థయుక్తి లో
నారసి మేలునా, నితరు లక్షరరమ్యత నాదరింప, నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితారచన బంధురుఁడయ్యె జగద్ధితంబుగన్

– నన్నయ

3.* కం॥ మునుమార్గ కవితలోకం
బున వెలయఁగ దేశికవితఁబుట్టించి తెనుం
గు నిలిపి రంధ్ర విషయం
బునఁజనజాళుక్యరాజు మొదలుగఁబలువుర్

– నన్నెచోడుడు

4. తే॥ తెనుగుబాస వినిర్మింప దివురుటరయ
భవ్యపురుషార్థ తరుపక్వ ఫలముగాదె
దీనికెడ నియ్యకొని వేడ్కనూనికృతి ప
తిత్వమర్థించి వచ్చితి తిక్కశర్మ

– తిక్కన

5. మ॥ తెలుగు మాటలనంగ వలదు వేదముల
కొలదియ కాజూడుడిలనెట్టులనిన
బాటితూమునకును బాటియౌనేని
బాటింప సోలయు బాటియ కాదె

– పాల్కురికి సోమన

6.* ఆ॥ తెలుగదేలయన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ దెలుగొకండ
యెల్ల నృపులుగొలువ నెఱుగవే బాసాడి
దేశభాషలందుఁ దెలుగులెస్స

– శ్రీకృష్ణదేవరాయలు



XI Std Telugu Chap_15.07.2018.indd 2 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

7. ఉ॥ కమ్మని తెల్లటంచు నుడికారము సొంపుల నీ విశాల వి
శ్వమ్మున దీనిబోలిన వచస్సు నభస్సుమ మంచు వేయ వా
క్యమ్ముల నేను మెచ్చుటయుకాదు రసజ్ఞులు దారులెల్ల ఖం
డమ్ముల మెచ్చిరిచ్చిరి వినమ్రతమై గపురంపుటారతుల్

-తుమ్మలపల్లి సీతారామమూర్తిచౌదరి

8. పరిపూర్ణ పావనాంభస్త రంగోద్వేగ గౌతమీ గంభీరగమనమునకు
ఆలంపురీ నందనా రామ విభ్రాజి మల్లోబ ఫలరాజ మధురరుచికి
ఆంధ్రుడుమార సమాయుక్త పరిపూతతుంగా పయస్సు మాధుర్యమునకు
ఖండోశర్కర జాతిఖరూర గోక్షీర ద్రాక్షాదియుత రామరసమునకు
అమృతనిష్యంది పల్లకీ హ్లాదమునకు రాగిణీదివ్య సమ్మోహ రావమునకు
తేనె తేట నవకంపుసోనలకును - సాటయగు మా తెనుగు భాషామతల్లి

- సురవరం ప్రతాపరెడ్డి

9. సీ॥ పాలమీగడకన్న పాయసాన్నము కన్న
తీయనైనది మన తెలుగు భాష
పంచదార కన్న పనస తొనలకన్న
తీయనైనది మన తెలుగు భాష
జుంటె తేనెల కన్న జున్ను ముక్కల కన్న
తీయనైనది మన తెలుగు భాష
తీయమామిడి కన్న తీపులన్నిటి కన్న
తీయనైనది మన తెలుగు భాష!

గీ॥ తెలుగు భాషలో పుట్టుటే దివ్యవరము
తెలుగు తల్లిని ఎదలోన తలచుకొంచు
పూజ్య భావమ్మ తనువెల్ల పులకరింప
అంజలింతము రండి! ఓ అమ్మలార!
అంజలింతము రండి! ఓ అయ్యలార!

- డాక్టర్ మీగడ రామలింగస్వామి



XI Std Telugu Chap_15.07.2018.indd 3 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాసవేదిక

## భావాలు:

1. జనులచేత కీర్తించబడే ఓ నన్నయ కవీ! వ్యాసముని శ్రేష్ఠుని చేత చెప్పబడిన మహాభారతార్థాన్ని అందరికి అర్థమయ్యేటట్లు అధికమైన బుద్ధి సంపద అలరారగ తెలుగు భాషలో రాయుము.

2. కవిశ్రేష్ఠులు ప్రశస్తమైన బుద్ధితో ప్రసాదగుణంతో కూడిన కథలందును, కథాకవిత్వమందును కల మనోహారాలైన అర్థాలతో కూడికను బాగుగా పరిశీలించి మేలు మేలని ప్రశంసించగా, సామాన్యులు, వీనులకు విందైన అక్షరాలకూర్పులోని సౌందర్యాన్ని మెచ్చుకోగ, హృద్యమైన అర్థాలతో కూడిన వివిధ సుభాషితాలకు అనేక రకాలైన రమణీయార్థ ప్రతిపాదకాలైన సుందర కవితాభివ్యక్తులకు నిధానమైన నన్నయభట్టు లోకానికి శ్రేయస్సు కలిగేటట్లు మహాభారతం అనే వేదాన్ని రచించడం వల్ల నన్నయ లోకానికి ప్రీతిపాత్రమయ్యాడు.

3. మొదట ఛందోబద్ధమైన మార్గకవిత సాహిత్యలోకంలో పుట్టింది. తరువాత చాళుక్యరాజులు మున్నగు వారు దేశికవితను, తెలుగును ఆదరించి అభివృద్ధి పరిచారు.

4. ఓ తిక్కనా! తెలుగు భాషలో భారతం రాయడానికి పూనుకోవడం ఎటువంటిదంటే - పురుషార్థమనే చెట్టుకు పండినపండువంటిది. ఈ నీ ప్రయత్నం నా మనస్సుకు ఎంతో నచ్చింది. ఇందుకు నేనెంతో కుతుహూలపడి నీ కృతి పతిత్వాన్ని కోరివచ్చాను. అని (సాక్షాత్తు హరిహరనాథుడే తనను అడిగి కృతిపొందాడని చెప్పే ఈ పద్యంలో తిక్కన ఆంధ్రాభిమానం వ్యక్తమవుతుంది.)

5. తెలుగు మాటలని తేలికగా చూడవద్దు. వేదాలవలె గౌరవంగా చూడండి. అది ఎలా ఉంటే, పరిమాణము తూము (నాలుగు కుంచాల సాధనం) తో సమానమైతే చిన్న సోలకూడ గొప్పదే అవుతుంది కదా!.

6. ఎన్నో సంస్కృత గ్రంథాలు వ్రాసిన నిన్ను తెలుగులో ప్రబంధము రాయమని చెప్పానని అనుకోవద్దు.ఎందుకనగా నేను నివసించియున్న దేశము తెలుగు దేశము. నేను తెలుగు వల్లభుడను సకల సామంతరాజులు సేవిస్తుండగా, నీవు సకల దేశ భాషలను మాట్లాడడం లేదా, సమస్త దేశభాషలలోనూ తెలుగే కదా! చక్కని భాష, మేలైనది. (దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు రాయలతో చెప్పాడు). ఈ విషయం తన "ఆముక్త మాల్యద" గ్రంథంలో కృష్ణదేవరాయలు చెప్పాడు.

7. కమ్మని తెలుగని, నుడికారపు సొంపులతో ఈ విశాల ప్రపంచంలో ఈ తెలుగువంటి భాష మరొకటి, ఆకాశపుష్పం వలె లేని విషయమని, వేయి వాక్యాలతో నేను మెచ్చుకోవడమేకాదు. రసజ్ఞులూ, ఉదారులూ, అన్ని ఖండాలలోనూ మెచ్చుకున్నారు. కర్పూరపు హారతులు వినయంగా సమర్పించారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 4 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

8. శ్రేష్ఠమైన మా తెలుగుభాష, నిండిన పవిత్రమైన నీటి కెరటాల గొప్పవేగం కల గోదావరీనది యొక్క గంభీరపు నడకకు సాటి వస్తుంది. ఈ భాష ఆలంపూరులోని నందనోద్యానమునందలి ప్రకాశించే శ్రేష్ఠమైన ఫలాల తీయని రుచికి సాటివస్తుంది. పవిత్రమైన తుంగభద్రాజలాల మాధుర్యానికి పటికబెల్లం, జాజికాయ, ఖర్జూరము, ఆవుపాలు, ద్రాక్ష మొదలైనవి సాటి వస్తుంది. వాటితో కూడిన రామరసానికి – సాటి అవుతుంది. అమృతమును ప్రవహింపజేసే వీణయొక్క ఆహ్లాదానికి సాటివస్తుంది. రాగిణి అనే సంగీతరాగం యొక్క సమ్మోహనకరమైన ధ్వనికి సాటి వస్తుంది. తేనె తేటలకొత్తవర్ణానికి సాటివస్తుంది.

9. పాలమీగడకంటె, పాయసాన్నంకంటె, పంచదారలుకంటె, పనస తొనలకంటె మధురమైనది మన తెలుగుభాష. జుంటెతేనెలకంటె, జున్ను ముక్కల కంటె, తీయమామిడికంటె, తీపులన్నిటికంటె తీయనైనది మన తెలుగుభాష. అటువంటి తెలుగు భాషలో పుట్టడం మనకు గొప్పవరం. ఓ అమ్మలార, అయ్యలార పూజ్యభావంతో తనువెల్ల పులకరించగా, మనస్సులో తెలుగుతల్లిని తలచుకుంటూ నమస్కరిద్దాం రండి.

## అర్థాలు:

కృష్ణద్వైపాయనుడు = వ్యాసుడు, ధీయుక్తి=బుద్ధి; లోనారసి = లోపల బాగుగా పరిశీలించి; సంహిత = వేదం; సారమతిన్ = ప్రశస్తమైన బుద్ధితో; తివురుట = ప్రయత్నించడం; పక్వ = పండిన; వినిర్మింపన్ = సరికొత్తరచన అన్నట్లుగా రచన చేయడానికి; మార్గకవిత= లక్షణబద్ధంగా చెప్పబడిన కవిత; వినమ్రత = వినయం; తూము = నాలుగు కంచాల (తూము) కొలతసాధనం; లెస్స = మేలైనది; వచస్సు = మాట; నభస్సుమము = ఆకాశపుష్పం; గోక్షీరం = ఆవుపాలు; అమృతం = సుధ; గౌతమి = గోదావరినది.

## ప్రశ్నలు

1. నన్నయ్య లోకానికి ఎలా ప్రీతిపాత్రుడయ్యాడు?
2. తిక్కన ఆంధ్రాభిమానం ఎలాంటిదని చెప్పబడింది?
3. శ్రేష్ఠమైన తెలుగుభాష వేటిలో సాటియైనది?
4. తెలుగు భాష దేనికన్నామిన్నమైనదని తెలపండి?
5. ఆముక్తమాల్యద గ్రంథంలో కృష్ణదేవరాయలు ఏమనిచెప్పాడు?
6. తెలుగు భాషకు ఎందుకు కర్పూర హారతులు సమర్పింపబడిందో వివరించండి?



XI Std Telugu Chap_15.07.2018.indd 5 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

పురుషార్థం

నిరూపితార్థం

కవితార్థయుక్తి

కవీంద్రులు

తెల్లటంచు

భాషలందు

నభస్సుమము

తెలుగుదేలయన్న

తెలుగది

నందనోద్యానము

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

తీయమామిడి

కమ్మని తెలుగు

కృతిపతి

సూక్తినిధి

కవీంద్రులు

జననుత

వేయివాక్యములు

**ఉపాధ్యాయులకు సూచన:** తెలుగు భాష గొప్పదనాన్ని తెలిపే మరికొన్ని పద్యాలను విద్యార్థులకు తెలియజేయండి.

**విద్యార్థులకు సూచన:** తెలుగు భాషకు సంబంధించిన కొన్ని మంచి పద్యాలను సేకరించి కంఠస్థము చేయండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 6 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

# 1.2 అనువాద సాహిత్యం

– ఆవుల సాంబశివరావు

రచయిత పరిచయం

ఈ పాఠ్యభాగం పునర్జీవన పథం నుంచి గ్రహించబడింది. ఆవుల సాంబశివరావు 1917లో గుంటూరు జిల్లాలోని అమృతలూరు మండలం, మల్పూరు గ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆవుల బాపమ్మ, ఆవుల ఆదెయ్య. ఈయన ఆంధ్ర, కలకత్తా, మద్రాసు విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించాడు. హైకోర్టు న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన ఈయన ప్రభుత్వ న్యాయవాదిగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను నిర్వహించాడు. ప్రధాన న్యాయవాదిగా పదవీవిరమణ చేసిన అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమించబడ్డాడు. ఆంధ్రప్రదేశ్ తొలి లోకాయుక్త పదవిని అధిరోహించాడు. డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదాన్ని పొందాడు. విశాల దృక్పథం కలిగిన ఈయన ఆలోచనా ధోరణి ఐక్యమానవాళి శ్రేయస్సును కాంక్షిస్తుంది.

హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శిగా, రాడికల్ హ్యూమనిస్ట్ సంఘాధ్యక్షుడిగా నవసమాజ నిర్మాణకోసం ఈయన ఎంతో పాటుపడ్డాడు. రాష్ట్రంలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి), పొట్టి శ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం (హైదరాబాదు), ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం) రూపకల్పన సంఘాలకు అధ్యక్షుడుగా సేవలందించాడు. ప్రజలు – రాజ్యాంగం, సమభావన, త్రిపురనేని రామస్వామి – ఎ హెరాల్డ్ ఆఫ్ ఫిలాసాఫికల్ రినైజాన్స్, నీడెడ్ ఎ కల్చరల్ రివల్యూషన్, టేకింగ్ రూరల్ ఇండియా టు ట్వెంటీఫస్ట్ సెంచరీ అనే పుస్తకాలను రచించాడు. ఇవి ప్రజల మన్ననలను పొందాయి. ఈయన ప్రచురించిన కొన్ని సంచికలు సైతం సుప్రసిద్ధాలే. అవి యుగపురుషుడు వీరేశలింగం; కందుకూరి వీరేశలింగం – హెరాల్డ్ ఆఫ్ ఆంధ్ర రినైజాన్స్ త్రిపురనేని గోపీచంద్ సంస్మరణ సంచిక మొదలైనవి. ఇవికాక అముద్రిత రచనలు అరడజనుకు పైనే ఉన్నాయి.

అనువాదానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలన్న విషయాన్ని విద్యార్థులకు తెలపడం కోసం ఈ పాఠ్యభాగం ఎంపిక చేయబడింది.

## అనువాద సాహిత్యం

తెలుగువారికి తమ భాషయెడల మమకారము, అభిమానమే కాని, దురహంకారము, దురభిమానము వున్నట్లు కానరాదు. తమ సంస్కృతికి ఒక ప్రతిబింబంగా, వాహకంగా మాత్రమే వారు తమ మాతృభాషను పెంచుకున్నారు, మన్నించుకున్నారు. చరిత్రగతిలో వచ్చిన అనేక ప్రభావాలచే తమ భావాలు ప్రభావితమైనట్లే తమ భాషకూడా క్రొత్త రీతులను సంతరించుకోవడం వారు గ్రహించారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 7 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తెలుగుదేశం మీద, తెలుగు భాష మీద ఇతర పలుకుబడులు పనిచెయ్యడం సహజం. భౌగోళికంగా తెలుగునాడు ఉత్తర దక్షిణాల కూడలిగా వుంది. అందుచేత ఔత్తరాహమైన భావవాహినికి, భాషా సంప్రదాయానికి, తెలుగు వారితో ముందుగా సంపర్కం కలగడానికి అవకాశం ఏర్పడ్డది. ద్రావిడ భాష అయినప్పటికీ, తెలుగు సంస్కృత నుడికారాన్ని సంపాదించుకున్నది. తొలి ప్రధాన రచన నన్నయ భారతం తెలుగులో సంస్కృతం నుండి అనువాదంగానే ఆరంభమైంది. సంస్కృత భూయిష్టంగానే నడిచింది. ఈ సంస్కృత ప్రభావం ఎంతగా ముదిరినదంటే – తెలుగు సంస్కృతంలో నుండి పుట్టిన జన్యభాష, స్వతంత్ర భాష కాదు అనే అపవాదు ప్రజ్వరిల్లేంత బలంగా సంస్కృతం తెలుగుతో ముడిపడిపోయింది. రానురాను తెలుగువారికి సంస్కృత పాండిత్యం మీదనే గౌరవం కుదిరి తమ భాషను చిన్న చూపుచూచుకునే వరకు ఈ జాడ్యం పెరిగింది.

ఇంగ్లీషు భాషా సాంగత్యం తెలుగు భాష యెడల వున్న ఉదాసీనతను తగ్గించలేదు, సరికదా, పెంచింది కూడా. ఇంగ్లీషుపాలన తూర్పు తీరంలోనే ఆరంభం కావడంతో, ఆ భాషకూడా ముందుగా అక్కడే స్థావరం ఏర్పరచుకొన్నది. పరిపాలకుల భాష కావడం, దాన్ని అభ్యసిస్తే ఉద్యోగాలు దొరకడం, ఇంగ్లీషు ఔద్ధత్యం హెచ్చడానికి కారణాలైనాయి. తెలుగుదేశంలోని చదువుకున్నవారి నందరను ఇంగ్లీషులోని ఈ లక్షణాలు ఆకర్షించాయి. తత్కారణంగా తెలుగుదేశం నాలుగు చెరగులా, ఇంగ్లీషు బహుళంగా వ్యాపించింది. దానికి మరిగి తెలుగువారు, తెలగును కించబరిచారు.

స్వాతంత్రోద్యమం నడవడం, స్వాతంత్ర్యం రావడంతో, హిందీకి ప్రముఖ స్థానం వచ్చింది. ఇంగ్లీషు బదులుగా దేశవ్యాప్తంగా వ్యవహారానికి పనికి వచ్చే దేశ భాష ఒక్కటి వుండాలనే ఆశయంతో హిందీని గౌరవించడం జరిగింది. అయితే తెలుగులో పెద్ద పరిచయం లేనివారు సైతము, హిందీని అభ్యసించటం మొదలు పెట్టారు. అందులో కొంతమంది పండితులైనారు. దాని యెడల వ్యామోహం క్రమంగా పెరిగింది.

వీటికి ఫలితంగా అనువాద, అనుకరణ సాహిత్యం తెలుగులో పెద్ద మోతాదులో తయారయింది. ఆంధ్ర మహాభారతంతో ప్రారంభించి, పెరిగిన ఈ సాహిత్యం ఈ నాటికీ అనంతస్రవంతిగా సాగుతూనే వుంది. ఈ అనువాదం, అనుకరణ సంస్కృత, ఆంగ్ల, హిందీ భాషలకు పరిమితం కాలేదు. వంగ, తమిళ, మరాఠీ మొదలైన దేశభాషలకు, ఫ్రెంచి, రష్యన్ మొదలైన విదేశీభాషలకూ కూడా విస్తరించింది.

ఇతర భాషల నుండి మన భాషకు తర్జుమా చేసుకోవడం చెడ్డదని ఎవరూ అనరు. ఆ భాషలలోని విజ్ఞానం, నాగరికత, నవ్యత, ఇంపుసొంపులు మనం కూడా అవగాహన చేసుకోవడానికీ వాటి వల్ల మనం ప్రయోజనం పొందడానికి వీలు ఏర్పడుతుంది. ఆ సాహిత్యపు రీతులలో మన సాహిత్య వీధులను కూడా అలంకరించుకోడానికి అవకాశం దొరుకుతుంది. మన సాహిత్య సృష్టి కొంగ్రొత్త సొంపులను సంతరించుకోడానికి మార్గం కుదురుతుంది. బాగానే వుంది. కాని దానివల్ల దుష్ఫలితాలు కొన్ని వచ్చినయి. స్వతంత్ర రచన సన్నగిలింది. స్వంత ఆలోచన మందగించింది. సృజనాత్మకమైన భావుకత, సాహిత్యం పెద్దగా పెరగలేదు. తెలుగువారికి ఆత్మ విశ్వాసం దెబ్బతిన్నది. ఎంతసేపూ ఇతర భాషలనుండి తెలుగులోకి అనువాదం చేయడమేకాని, తెలుగు



XI Std Telugu Chap_15.07.2018.indd 8 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నుండి ఇతర భాషలలోకి తర్జుమా చేయడం మృగ్యమైపోయింది. మన భాషనుండి ఇతరులకు అందించవలసిన విలువైన భావాలు, కావ్యాలు వున్నవని అభిప్రాయం, ఆత్మవిశ్వాసం తెలుగు వారికి కుదరలేదు. ఆ కారణంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం సంగతి మిగతా ప్రపంచానికి తెలియదు సరికదా, భారత భూమిలోనే మిగతా ప్రాంతాలకు కూడా ఏమీ అవగాహన కానీ విచారకర పరిస్థితి ఏర్పడ్డది. పరాధీనతతో తెలుగు వారం, ఈ అవమాన కరమైన పరిస్థితిని తెచ్చిపెట్టుకున్నాం

వాస్తవానికి, తెలుగు భాషకు కొంత మర్యాదను, గౌరవాన్ని సంపాదించి పెట్టినవారు పాశ్చాత్యులు. భాషలో పరిశోధన జరిపే, దేశంలో వున్న శాసనాలను పరిశోధించి తెలుగు భాషకు ఒక స్థితిని, ఒక చరిత్రను కల్పించారు వారు. నిఘంటువులు, ఇంగ్లీషు మొదలైన భాషలలోకి తర్జుమాలు, భాషాశాస్త్రం నిర్మించినది వారే భవిష్యత్తుకు, అభ్యుదయానికి నాందీ వచనం పాడి, తెలుగు భాషకు నూతన అధ్యాయాన్ని ఆరంభించిన వారు ఇంగ్లీషువారే. దేశమంతటకు పనికివచ్చే వ్యవహార భాషగా తెలుగును జె.బి.యస్. హాల్డెన్ ప్రశంసించేవరకు తమ భాష యెడల తెలుగు వారికి పూర్తి విశ్వాసం కుదురుకోలేదు. తెలుగు భాష వారి కృషికి ఎంతైనా రుణపడివుంది.

ఆ పుంతనే చాలా ప్రయత్నం జరగవలసి వుంది. మనం ఇతర భాషలనుండి తర్జుమాలు చేసుకొన్నట్లు, మన భాషనుండి ఇతరులు అనువాదాలు చేసుకొన్నది ఇంతవరకు చాలా తక్కువ. ఆ లోపానికి ఇతరులను నిలదీయడం న్యాయంకాదు. మన భాష, సంస్కృతి, వాటి అందచందాలు, వైశిష్ట్యం వారు అవగాహన చేసుకోలేదు. వారి దృష్టిలోకి వాటిని మనం తీసుకువెళ్లలేదు. ఆ ప్రయత్నం అయినా సరిగా జరగలేదు ఇంతవరకు. ఈ సొగసుల రుచి చూచిన తరవాత కదా, వారికి కోరిక కలిగేది. వారిలో అట్టి అభిలాష కలిగించడం తెలుగువారి కర్తవ్యం.

దాన్ని సాధించడానికి ముందుగా మన సాహిత్యంలోని ఆణిపూసలలాంటి రచనలు ఇతర భాషలలోకి, ముఖ్యంగా హిందీ, ఇంగ్లీషు భాషలలోకి తర్జుమా కావాలి. మన భాషలోని ప్రత్యేకతలు, సాహిత్యంలోని విలువలు వివరించే రచనలు ఇతర భాషలలో రావాలి. మన రచయితలను గురించి, మన ప్రముఖులను గురించి, మన కళావైభవాన్ని గురించి, మన చరిత్ర, సంస్కృతిని గురించి ఇతర భాషలలో వ్రాయాలి. అలా వ్రాయగలవారు, వ్రాయనిచ్చగించే వారు చాలా మందివున్నారు. అయితే అందుకు అనువైన అవకాశం, ప్రోత్సాహం లభించని కారణాన ఈ ఉద్యమం పెద్దగా పుంజుకోలేదు. కేంద్ర ప్రభుత్వం, కేంద్రసాహిత్య అకాడెమీ యీ కృషిలో సహకరిస్తున్నవి. అయితే ఆంధ్ర సంస్కృతికి భారతీయ విజ్ఞాన రంగంలో సముచితమైన స్థానము, గుర్తింపు రావడానికి బృహత్తర ప్రయత్నం కొనసాగవలసి ఉంది. అందుకు ప్రధానంగా తెలుగు ప్రజలు, వారి రాష్ట్ర ప్రభుత్వం, వారి సంస్థలే సంకల్పించాయి.

ఒకరి సంస్కృతిని మరొకరు అవగాహన చేసికొన్ననాడు, పరస్పర గౌరవం ఏర్పడుతుంది. సుహృద్భావం నెలకొంటుంది. దేశ మనుగడకు సమైక్యతకు పుష్టిని ప్రసాదిస్తుంది.



XI Std Telugu Chap_15.07.2018.indd 9 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

సంస్కృతీ ప్రసారం ఈ రీతిలో జరగడానికి కేవలం అనువాదం బాగా వుంటే చాలదు. మూలం మంచిదై వుండాలి. స్వతంత్ర రచనై వుండాలి. అది సృజనాత్మకంగా వుండాలి. భావోద్దీపనంగా వుండాలి. లేకపోతే అనువాదాలు చదువుకునే వారికి తెలుగు భాష యెడల కొంచెపు చూపు ఏర్పడుతుంది. ఆ పిమ్మట అభిరుచి తరిగిపోయే ప్రమాదం వుంది. అందుచేత అభినందింపబడే రచనలు జాగ్రత్తగా ఏరుకోవడం అవసరం. కేవలం ఏ ప్రముఖ రచయిత వ్రాసినదో అని దానిని తర్జుమా చెయ్యడం కూడని పని. రచనలోని శక్తిని బట్టి మాత్రమేఅనువాదానికి దాని ఎంపిక జరగాలి.

అందుకు సృజనాత్మకమైన సాహిత్య సృష్టి తెలుగులో వుండడం అవసరం. దాని అవసరం కేవలం అనువాదానికి మాత్రమే పరిమితమై లేదు. తెలుగు ప్రజలలో క్రొత్త తేజస్సు ప్రజ్వరిల్లాలంటే, ప్రతిభావ్యుత్పత్తులతో కూడిన రచన పుట్టుకురావాలి.

తెలుగు భాష అధ్యయనానికి మన విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను, సంస్థలలోను ఇతర భాషల వారికి కొన్ని సాధనలు కేటాయిస్తే, ఈ ప్రయత్నంలో కొంత ఉపకరిస్తుంది. ఎట్టి సాంకేతిక విజ్ఞానాన్నైనా, శాస్త్రాన్నైనా తెలుగు భాషలో కష్టం లేకుండా వివరించగల పదకోశాలు నిర్మించుకోవాలి.

ఏ రాష్ట్రంలోని ప్రాంతీయ భాష ఆ రాష్ట్రంలో పాలనా భాషగా, దిగువ స్థాయిలో బోధన భాషగా నిలబెట్టుకోవాలి. లేకపోయినట్లయితే, పరిపాలన, విద్య ప్రజలకు దూరమవుతాయి. కాని ఆ రాష్ట్రాలమధ్య సంబంధాలు పెంపొందడానికి, కేంద్ర ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవడానికి ఒక అనుసంధాన భాష అవసరమవుతుంది. అయితే, ఆ అనుసంధాన భాష మాతృభాషను అణచి వేయకూడదు. అది కేవలం అనుసంధాన భాషగానే నిలిచి ఉండాలి.

అలాగే ఉన్నత శాస్త్రీయ సాంకేతిక విద్యలలో బోధన, రచన, అధ్యయనమూ దేశమంతటా అందరికీ ఒకే పదాజాలంతో జరగడం అవసరం. దేశమంతటా శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం సమతుల్యంగా అభివృద్ధి చెందడానికి అప్పుడే వీలవుతుంది.

పై సమస్యల పరిష్కారంలో రాజకీయాలకి తావులేదు. ప్రాదేశిక దురభిప్రాయాలకి చోటులేదు. దేశప్రజల శ్రేయస్సుని మాత్రమే ఆశయంగా తీసుకొని ఈ సమస్యను విజ్ఞతతో పరిష్కరించుకోవాలి.



XI Std Telugu Chap_15.07.2018.indd 10 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

# అభ్యాసవేదిక

## అర్థాలు

పాశ్చాత్యులు = విదేశీయులు; రీతి= విధము; నవ్యత= కొత్తదనం; ప్రాంతీయభాష = స్థానిక భాష; బృహత్తర ప్రయత్నం = గొప్పప్రయత్నం; దుష్ఫలితాలు = చెడ్డఫలితాలు; తర్జుమా = అనువాదం; సొగసు = అందం; మృగ్యం = మరుగున పడిపోవడం; సమతుల్యం = సమానంగా (సమంగా).

## ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

స్వాతంత్రోద్యమం
భావోద్దీపనం
సమైక్యత
ప్రత్యేకత

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

అందచందాలు
బృహత్తర ప్రయత్నం
ప్రముఖస్థానం
భాషా సంస్కృతులు

## ప్రశ్నలు

1. అనువాద అవసరాన్ని తెలియజేయండి?
2. తెలుగు అనువాదం ఏయే భాషలకు విస్తరించింది?
3. స్వాతంత్ర్యోద్యమ కాలం తరువాత అనువాద విధానం ఎలా ఉన్నదో తెలపండి?
4. ద్రావిడ భాష అయినప్పటికీ తెలుగు ఏ నుడికారాన్ని సంతరించుకున్నది?
5. తెలుగు భాష ఔన్నత్యానికి పాశ్చాత్యులు చేసిన కృషిని విశదీకరించండి?
6. ప్రాంతీయ భాష బోధనాభాషగా లేనందువల్ల కలిగే నష్టాల్ని విశ్లేషించండి?
7. ప్రాంతీయ భాషల అనువాద ఆవశ్యకతను వివరించండి?
8. సంస్కృతీ ప్రసారం జరగడానికి అనువాదం పాత్ర ఎలా ఉండాలో వివరించండి?

**విద్యార్థులకు సూచన:** అనువాద రచనలను చదవండి.

**ఉపాధ్యాయులకు సూచన:** విద్యార్థులకు అనువాదరచనలను పరిచయం చేసి, చదివించండి, అనువాదం చేయడం నేర్పించండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 11 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

# 1.3 అమాత్యుని చాతుర్యం

– నేదునూరి గంగాధరం

ఉపవాచకము జానపద సాహిత్యాన్ని ఉద్యమంగా నడిపిన ప్రముఖులు "శ్రీనేదునూరి గంగాధరం" గారు. ఈయన జూలై 4, 1904 సంవత్సరంలో రాజమండ్రి సమీపంలోని కొంతమూరులో జన్మించారు. చదివిన కొద్దిపాటి చదువుతో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. చిన్ననాటి నుండి జానపద వాఙ్మయ సేకరణ ఒక మహత్కార్యంగా భావించి దానిని ఎంతో ప్రయాసకోర్చి గ్రామ గ్రామాలు తిరిగి, జానపద గేయాలు, కథాగేయాలు, వీరగాథలు, జెమిలి పదాలు, పాముల కథలు, పండగ పాటలు, ఆటపాటలు, ప్రార్థన గేయాలు, వినోద గేయాలు, ఎక్కిరింత పాటలు, జంట పదాలు, జాతీయాలు, సామెతలు, కిటుకు మాటలు – లక్షల సంఖ్యలో సేకరించారు. వీనిలో కొన్ని 1953లో సంభవించిన గోదావరి వరదలో కొట్టుకుని పోయాయి.

నేదునూరి గంగాధరం గారు కవికోకిల, వాస్తు విశారద, వాఙ్మయోద్ధారక, జానపద బ్రహ్మ, బిరుదాంకితులైన అసాధారణ సాహిత్యవేత్త వారికి జానపద సాహిత్య లోకమెంతో ఋణపడి ఉంది. వారికి ముందగానీ, తర్వాత గానీ చాలామంది జానపదసాహిత్యానికి కృషి చేసినప్పటికి అదంతా ఒకెత్తయితే వీరి కృషి ఒకెత్తు. వీరు 1970 మార్చి 11 న పరమపదించారు. ప్రస్తుత పాఠ్యం వీరి "జానపద కథలు – గాథలు" నుండి స్వీకరించడం జరిగింది.

పూర్వం హంపీ విజయనగరాన్ని శ్రీకృష్ణదేవరాయలు పాలించేవాడు. అతడు కళాభిమాని. కవులను పండితులను సత్కరించేవాడు. అంతేకాదు. స్వయంగా కవిత్వం చెప్పేవాడు కూడా.

శ్రీకృష్ణదేవరాయలు పండితపోషకుడనీ, కళాభిమానియనీ తెలిసి రామయ్య అనే అతడు విజయనగరం కుటుంబ సమేతంగా ప్రయాణమయ్యాడు. రాయల దర్శనం కోసం చాలా పడిగాపులు పడ్డాడు. కాని లాభం లేకపోయింది. చేసేది లేక తిమ్మరసునాశ్రయించి రాయల ఆస్థానంలో ఓ చిన్న ఉద్యోగం సంపాదించాడు.

ఊహ ఊళ్ళేలాలనుకుంటే, రాతరాళ్ళు మోయాలన్నట్లు ఉండేవి రామయ్య కోరికలు. కాస్త అయినా డొక్కశుద్ధి లేకపోయినా (చదువు సంధ్యలు) అతనికి అందరిచేతా పండితుడా అని పిలిపించుకోవాలన్న కోరిక జనించింది. కాని కోరిక నెరవేరే మార్గమేది? చేసేది లేక మరలా తిమ్మరుసు దగ్గరకు బయల్దేరాడు.

తిమ్మరుసు అప్పుడే భోజనంచేసి, తమలపాకులు నములుతూ, కౌటిల్యుని అర్థశాస్త్రమును వల్లెవేస్తున్నాడు. సమంగా అదే సమయానికి రామయ్య వెళ్ళి తన ఉద్దేశమంతా తెలియజేశాడు. అంతావిని తిమ్మరుసు "ఇతని ఉద్దేశాలూ, ఊహలూ మంచివి. ఇతను పైకి రావలసినవాడు" అనుకున్నాడు మనస్సులో. తర్వాత మీ కెందుకండీ... రేపట్నించీ అందరూ మిమ్మల్ని పండితుడా, పండితుడా అని పిలిచేటట్లు చేస్తాను. మీరిక వెళ్ళండి "అంటూ అతడిని పంపించేశాడు. పిమ్మట ఒక పదిమంది కుర్రాళ్ళను పిలిచి "ఒరేయ్ రేపట్నించీ



XI Std Telugu Chap_15.07.2018.indd 12 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మన వీధినుండి పోయే రామయ్యను పండితుడా, పండితుడా అని కంగారు పెట్టండి అని ఉపదేశించాడు. వాళ్ళు అందుకు సరేనని ఒప్పుకున్నారు.

ఒకనాడు రామయ్య అదే వీధిలోంచి పోతున్నాడు. ఇది చూచిన కుర్రవాళ్ళంతా పండితుడా, పండితుడా అని కేకలు వేయడం మొదలుపెట్టారు. ఈ మాటలు విన్న రామయ్య ఆనందం పట్టలేకపోయాడు. వాళ్ళకు వేయినమస్కారాలు మనస్సులో పెట్టి తొందరగా యిల్లు చేరుకున్నాడు. మర్నాడు అతడు తనకు పండితపదవి సిద్ధించినట్లు ఉప్పొంగిపోయాడు. వెంటనే ముఖాముఖి పండితుడని తెలియాలనీ గంధంబొట్టు పెట్టుకున్నాడు. తర్వాత చేతిలో ఈనెలు చీల్చిన ఒక కట్ట తమలపాకులు ఉంచుకొని, అడుగడుగునా నముల్తూ, తూ, తూ అనిఉమ్మేస్తూ తతిమ్మా పండితులతో ఆస్థానానికి బయలుదేరేవాడు.

కానీ అది యిప్పట్లా పైపై మెరుగులు చూసి మోసపోయే కాలం కాదు. మాయ యెరుగని కాలం. అతడి పై శాలువాలూ, పై వేషాలు పనికొచ్చేవికావు. పోనీ తను పండితుడని చెప్పుకోవడానికైనా కనీసం తన దగ్గర ఒక యోగ్యతా పత్రం లేదు. చేసేది లేక అతడు తిరుగు ముఖం పట్టేశాడు.

మధ్యదారిలో కుర్రాళ్ళు రామయ్యను చూచి "పండితుడు వెళ్ళిపోతున్నాడు, వెళ్ళిపోతున్నాడు" అని కేకలు వేయడం మొదలుపెట్టారు. అది విని అతడు సహించలేకపోయాడు. పైగా అతను ఉడుక్కోవడం ప్రారంభించాడు కూడా.

ఒకనాడు రామయ్య తిమ్మరుసును కలుకొని "మహానుభావా, మహితమూర్తీ, నన్ను కుర్రవాళ్ళు పండితుడా, పండితుడా అని ఉడికిస్తున్నారు. నేనేం పండితుడ్నా యేమిటి? నన్ను పండితుడని పిలవడానికి. నాకు యీ బిరుదు వద్దు. యీ గొప్పావద్దు. నన్ను యిలా పిలవద్దని కుర్రాళ్ళతో చెప్పి పుణ్యం కట్టుకోండి అని ప్రార్థించాడు. దానికి తిమ్మరుసు నవ్వుతూ లేనిపోనిగాంభీర్యాన్ని వెలిబుచ్చుతూ, పండితపుంగవా! మీరు అప్పుడే పండితులైపోయారు. మీరు పండితులని మా అష్టదిగ్గజాలకు అప్పుడే తెలిసిపోయింది. మీతో కలిసి మా ఆస్థానంలో నవరత్నాలవుతారు. అప్పుడు మౌర్య చంద్రగుప్తుని పేరు స్ఫురణకొస్తుంది. ఈ సంగతి రాయలవారి చెవిక్కూడా పాకిపోయింది. రాయలవారు మీ గురించి నన్ను అప్పుడే అడిగారు కూడా.

ఈ మాటలతో రామయ్య గుండెల్లో రాయిపడింది. మహానుభావా, నన్నీ ఆపదనుంచి రక్షించి కాపాడండి. నేను పండితుణ్ణి కాను అన్నాడు.

అలా కుదరదు. మీరు పండితులని అప్పుడే రాయలవారికి తెలిసిపోయింది. పోనీ మీరైనా నేను పండితుడిని కానని చెప్పలేకపోయారా!

నేనేం చెప్తాను. స్వయంగా అష్టదిగ్గజాలే రాయలతో మనవి చేశారు. అంతటితో ఊరుకున్నారా? మిమ్మల్ని ఆస్థానానికి తీసుకురమ్మని కూడా సెలవిచ్చారు. అయితే మీరేమన్నారు? "ఏమంటాను. తీసుకుని వస్తానన్నాను.



XI Std Telugu Chap_15.07.2018.indd 13 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అయితే మరి నాగతేమిటి? నన్ను రాయలు వారు పిల్చి కవిత్వం చెప్పమంటే నేనేం చేసేది. విద్వాంసుడ్ని కానని శిక్షిస్తే నాకు దిక్కెవ్వరు. దానికి మీరేమీ భయపడనవసరం లేదు. అంటూ తిమ్మరుసు రామయ్య చెవిలో ఏదో చెప్పాడు. ఏం చెప్పాడో గానీ ఏడాది తిరక్కముందే వచ్చి, తిమ్మరుసుగారూ, మీరు చెప్పినట్లు చేశాను. మీ దయవలన ఏడాది లోపల సకలవిద్యలను అభ్యసించాను. నవద్వీపంలోనూ, కాశీలోనూ పండితుల యోగ్యతాపత్రాలందుకున్నాను. ఇవిగో పత్రాలంటూ చూపించాడు.

తిమ్మరసుకు చెప్పరానంత ఆశ్చర్యము, సంతోషము కలిగాయి. ఏమీ చదువుకోని అతడు ఒక్క ఏడాదిలో గొప్ప విద్వాంసుడయ్యేడు. దీనికంతకు కారణం యెవరు? తనుకాదు. తన చాతుర్యం. "తను ఆనాడు అతడినిజడిపించి, యేడాదిలోపల నువ్వుకవిత్వం చెప్పలేకపోయినట్లయితే నిన్నురాయలు ఉరితీయిస్తారన్న తన కల్పన, అందుకు తను చెప్పిన ఉపాయం, దానికి అనునయంగా అతడి పట్టుదల, కృషే అనుకున్నాడు.

తరువాత రామయ్యను రాయలవద్దకు తీసుకువెళ్ళి జరిగిన విషయమంతా వివరించి చాలా ధనం ఇప్పించాడు. రాయలు తిమ్మరుసు చాతుర్యానికి మెచ్చుకొని "మహామాత్యా! తమలాంటి అమాత్యుల చాతుర్యంవల్ల లోకంలో ఏమీ చదువుకోని శుంఠైనా విద్యాంసుడవుతున్నాడు. ఇందుకు మా కృతజ్ఞతాపూర్వకంగా ఈ మణిహారం తీసుకోండి అంటూ మణిహారాన్ని బహుకరించాడు.

## ప్రశ్నలు

1. కృష్ణదేవరాయలనుగురించి రాయండి?
2. రామయ్య కోరిక ఎలాంటిది?
3. రామయ్యను కుర్రవాళ్ళు ఎలా ఏడిపించారు?
4. రామయ్య తిమ్మరుసు వద్ద ఏమని ప్రార్థించాడు?
5. తిమ్మరుసు చతురతను గురించి రాయండి?



XI Std Telugu Chap_15.07.2018.indd 14 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 2

# 2.1 తామసి

–దాశరథి కృష్ణమాచార్యులు

## కవి పరిచయం

దాశరథి కృష్ణమాచార్యులు (1927–87) ఆధునికులైన తెలుగు కవులలో చెప్పుకోదగిన కవి. దాశరథిగా సుప్రసిద్ధుడు. నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళి తన కవిత్వం ద్వారా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన అభ్యుదయ కవి దాశరథి. అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, నవమి, మంజరి. దాశరథీ శతకం, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనలు, గాలిబ్‌గీతాలు దాశరథి రచనల్లో ముఖ్యమైనవి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, కేంద్రసాహిత్య అకాడెమీ, అవార్డులు పొందిన కవి ఆయన. ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదంతో గౌరవించింది. 1977 నుండి కొన్నేళ్లు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా ఉన్నాడు. ఈ కవిత దాశరథి 'అమృతాభిషేకము' లోనిది.





XI Std Telugu Chap_15.07.2018.indd 15 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1 చ॥ ఇరులు నిశాసతీ భుజము లెక్కి, శిరమ్మున నిక్కి తారకా
తరుణి కపోలపాళికలు తాకి, విహాయ సమీధిప్రాకి, చం
దురు పయిసోకి, భూమిధర దుర్గమ వీధులదూకి, మెల్లగా
ధరపయి కాలుమోపిన వుదారములై హరినీలాకాంతులన్

2 సీ॥ ఇటు ప్రాకి అటు ప్రాకి ఇందు బింబాననా
ముఖముపై కస్తూరి బొట్టు పెట్టి
ఇటు దూకి అటు దూకి కుటిల నీలాలకా
భ్రకుటికా ధనువు నంబకము కూర్చి
ఇటు సాగి అటు సాగి ఇందీవరేక్షణా
షక్ష్మభాగములపై వచ్చి వ్రాలి
ఇటు వీగి అటు వీగి మృగనేత్ర బంగారు
చెక్కిలిపై అగర్ చుక్క నునిచి

తే॥ వెండి కొండపయిన్ మబ్బు విధము దోచి
చంద్రకేదారమున లేడిచాయ తిరిగి
ఆదిశేషునిపై విష్ణువై శయించి
చీకటులు కూర్చె నందమ్ము లోకమునకు

3 సీ॥ ఇరులు కోకిలములై ఎచ్చోట కూయునో
అచ్చోట మధుమాస మవతరించు
ఇరులె తుమ్మెదలుగా ఏ వేళపాడునో
ఆవేళల వసంత మందగించు
ఇరులే మయూరమై ఎట నాట్యమాడ్యు
అటనే నవాషాఢ మావహించు
ఇరులె ఉత్పలములై ఏనాడు పూచునో
ఆరోజు కార్తికమ్మాగ మించు

ఆ॥ ఇరులకన్న అంద మెచట కానగరాదు
ఇరులె సౌఖ్యములకు దరులు సుమ్ము
ఇరులు లేనివాడు నరులు కానగరారు
నరులు లేనినాడు ధరణి లేదు



XI Std Telugu Chap_15.07.2018.indd 16 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4 సీ॥ కబరీ భరమ్ములై కనుపించు చీకట్లు
కలకాల మందాలు చిలుకుగాత
నల్లకల్వల వోలె ఉల్లనిల్లెడు నిరుల్
కాసారములలోన గ్రాలుగాత
నీలమేఘములై నింగి బ్రాకెడి తమం
బాకాశమున నడయాడుగాత
జవరాలి కనుపాపచాయ దోచెడు సాంధ్య
యెడదలో వలపు వర్షించు గాత

తే॥ ఇరులె కురులయి ఝరులయి పరుగెలెత్తి
ఇరులె కరులయి హరులయి ఇంపునింపి
ఇరులె విరులయి సరులయి ధరణినిండి
ఇరులె నరులకు మరులు కల్పించుగాత!

5 ఆ॥ వెచ్చదనము లేని వెర్రి దీపమ్ముల
పెట్ట దలచె దేలపిచ్చి దాన?
వర్షధార వోలె వచ్చు చీకట్లలో
మట్టి దివ్వె నిలుచు మాట కల్ల

6 ఆ॥ గౌళినాల్క మీది కంటకమ్ములలోన
చిక్కుకొన్నయట్టి చిన్న పురుగు
అంధకారమందు ఆటాడు దీపంబు
మరు నిముసమునందు మడియగలదు

7 * శా॥ ఆకాశమ్మది చీకటిల్లు; శశితారార్కావళుల్ మిణ్గురుల్
లోకంబియ్యది చీకటింటి పరదాలో డాగు మృత్పిండ; మిం
దా కల్పింపగ జూచె దేల? పరిహాసార్థమ్మొ దీపావళీ
ప్రాకారమ్ములు? తామసి ధరణి కంప బల్లదే వచ్చెడిన్

8 * ఉ॥ కానుగు చెట్లనీడ నొకానొక స్వప్నపు సెజ్జమీద ని
ద్రాణత హాయిగొల్పగ సదా శయనింపగ నీ మహాంధకా
రాన మనస్సు శాంతిగొనె, రాను భవత్ కమనీయకాంతి సౌ
ధానకు, నన్ను పిల్వకుము తన్వి! విభావిభవాభిరామవై



XI Std Telugu Chap_15.07.2018.indd 17 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాసవేదిక

## అర్థాలు:

ఇరులు = చీకట్లు; కపోల పాళికలు = చెక్కిళ్లు; హరినీల కాంతులు = నీలమణి కాంతులు; అంబకము = బాణం; ఇందీవరేక్షణ = నల్ల కలువల వంటి కన్నులు కలది; పక్ష్మభాగములు = కనురెప్ప వెంట్రుకల ప్రదేశం; కేదారం = పొలం; ఉత్పలములు = కలువలు; ఝరులు = సెలయేళ్లు; కరులు =ఏనుగు;హరులు = గుర్రాలు; మరులు = మోహం; గౌళి = బల్లి; శశితారార్కావళుల్ = చంద్ర, నక్షత్ర, సూర్యుల వరుసలు; మృత్పిండము = మట్టిముద్ద; ఆకల్పించు = కల్పించు; తామసి = రాత్రి; విభావిభవ+అభిరామ = కాంతి సంపదచేత మనోహరమైనది; కబరీభరమ్ములు = దట్టమైన కొప్పులు; ఉల్లసిల్లు = ఒప్పు; తమంబు = చీకటి; క్రాలు = వర్తిల్లు; మధుమాసము = వసంతం

## భావాలు:

1. చీకట్లు నల్లని కాంతులతో భూమిమీద అడుగుపెట్టాయి. నిశ అనే స్త్రీ భుజాలమీద ఎక్కి, శిరస్సు మీద నిలబడి, నక్షత్రాలనే స్త్రీల చెక్కిళ్లను స్పృశించి, ఆకాశంలోకి పాకి చంద్రుని తాకి, కొండలలోకి దూకి మెల్లగా భూమిమీద చీకట్లు అడుగుపెట్టాయి.

2. చీకట్లు లోకానికి అందాన్ని చేకూర్చాయి. చంద్రముఖి ముఖంమీద కస్తూరి బొట్టు పెట్టాయి. నల్లని వంకుల ముంగురులు కలిగిన స్త్రీ కనుబొమ్మలనే విల్లుకు బాణాన్ని తొడిగాయి. కలువ కంటి కనురెప్పల మీద వాలాయి. లేడి కన్నుల వంటి కన్నులు కలిగిన స్త్రీ బంగారు చెక్కిలిమీద అగరు చుక్కను పెట్టాయి. వెండికొండ మీద మబ్బులాగా కనిపించాయి. చంద్రుడనే పొలంలో జింకలాగా తిరిగాయి. ఆదిశేషుని మీద విష్ణువులాగా పడుకున్నాయి. ఇన్ని విధాలుగా చీకట్లు లోకానికి అందాన్నిచ్చాయి. (కస్తూరిబొట్టు, కనుబొమలు, కనురెప్పలు, అగర్ చుక్క, మబ్బు, చంద్రునిలోని మచ్చా, విష్ణువూ నలుపే, ఇవన్నీ సౌందర్యాపాదకాలే. చంద్రునిలోని మచ్చను జింకగా వర్ణిస్తారు.)

3. చీకట్లే కోకిలలు. తుమ్మెదలు, నెమళ్లు, నల్లకలువలు, కోకిలలు, కూసినప్పుడే వసంత ఋతువు అవతరిస్తుంది. తుమ్మెదలు పాడినప్పుడే వసంతానికి అందం. నెమళ్లు నాట్యమాడినపుడే ఆషాఢమాసం ఆరంభమవుతుంది. నల్లకలువలు పూచినప్పుడే కార్తీకమాసం ఆరంభమవుతుంది. చీకట్ల కంటే అందం మర్కెడా లేదు. చీకట్లే సుఖానికి హద్దులు. చీకట్లే లేకపోతే మనుష్యులే లేరు. మనుష్యులు లేకపోతే భూమేలేదు.



XI Std Telugu Chap_15.07.2018.indd 18 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. దట్టమైన వెంట్రుకల కొప్పుల వంటి చీకట్లు కలకాలం అందాలు చిందించాలి. నల్లకలువలలాగా ప్రకాశించే చీకట్లు సరస్సులతో వ్యాపించాలి. నీలిమేఘాలలాగా ఆకాశంలో వ్యాపించే చీకటి ఆకాశంలో విహరించాలి. యువతి కనుపాప వంటి చీకటి ఎదలో ప్రేమను కురిపించాలి. చీకట్లే కురులై, ప్రవాహాలై పరుగులెత్తాలి. ఏనుగులై, గుర్రాలై మనస్సులకు హాయిఇవ్వాలి. పూవులై, దండలై భూమి అంతటా నిండి మానవులకు మోహాన్ని కలిగించాలి.

5. ఓ వెర్రిదానా! వెచ్చదనంలేని దీపాలను పెట్టాలనుకుంటావేం! వర్షధారల్లాగా వచ్చే చీకట్లలో మట్టి దీపం నిలవడం వట్టిది.

6. చీకటిలో అల్లల్లాడే దీపం బల్లినాలుక మీది ముళ్లలో చిక్కుకున్న పురుగువంటిది. నిమిషంలో నశిస్తుంది.

7. ఆకాశం చీకటిల్లు, చంద్రుడు, నక్షత్రాలు, సూర్యుడు మిణుగురు పురుగులు. లోకం చీకటింటి తెరలో దాక్కున్న మట్టిముద్ద. దీపాల వరుసల ప్రాకారాలు కల్పించాలని చూస్తావేం. పరిహాసం కోసమా? భూమి వణికేట్లుగా అదుగో రాత్రి వస్తున్నది.

8. కానుగ చెట్ల నీడల్లో ఒక స్వప్న శయ్యమీద ఈ మహాంధకారంలో హాయిగా శాశ్వతంగా నిద్రపోవడంలో ఈ మనస్సు శాంతి పొందింది. కాంతి సంపదచేత మనోహరమైన ఓ తన్వి, నీ కమనీయ కాంతి సౌధానికి నన్ను పిలువవద్దు. నేనా రాను.

## ప్రశ్నలు

1. మట్టి దివ్వె ఎక్కడ నిలవదు?
2. నరులు లేనినాడు ధరణి లేదు వివరించండి?
3. తామసి భూమికి ఎలా వచ్చింది?
4. ఇరులు నరులకు ఎలామరులు కలిగిస్తాయి?
5. చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని కలిగించింది?
6. కవికి హాయి గొల్పినదేది?
7. కవి చీకట్లను ఏయే వస్తువులతో పోల్చాడు?
8. చీకట్లు దీపాలనే విధంగా ఆర్పుతాయి?



XI Std Telugu Chap_15.07.2018.indd 19 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

నవాషాడము

తారార్కావళులు

ఆటాడు

చీకటిల్లు

ఇందీవరేక్షణ

కల్వలువోలె

ఎచ్చోట

జజవరాలు

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

హరినీలకాంతులు

వెండికొండ

చీకటిల్లు

నిశాపతి

తారకాతరుణి

నల్ల కల్వలు

వర్షధార

దీపావళీప్రాకారమ్ములు

www.Padasalai.Net

**విద్యార్థులకు సూచన:** చీకట్లతో పోల్చదగిన మరికొన్ని అందమయిన వస్తువులను ఊహించి మీ మాటల్లో చిన్న చిన్న కవితలను రాయండి

**ఉపాధ్యాయులకు సూచన:** సుందరం కాని వస్తువులను కవి సుందరముగా వర్ణించగలడు. కవిత్వ లక్షణాలను – కవి సమయాలను విద్యార్థులకు తెలియజేయండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 20 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 2

# 2.2 పక్షుల కథనం

–మౌలానా అబుల్ కలాం ఆజాద్

## రచయిత పరిచయం

భారతదేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడిన ఉద్యమశీలి. మత ప్రాతిపదికన భారతదేశం విడిపోవడాన్ని వ్యతిరేకించిన నిజమైన లౌకికవాది మౌలానా అబుల్‌కలాం ఆజాద్. ఈయన నవంబర్ 11, 1888 న మక్కాలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆలియాబేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్‌గార్లు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అసలు పేరు 'మొహియుద్దీన్ అహ్మద్'. అబుల్‌కలాం' అనేది బిరుదు. 'ఆజాద్' కలంపేరు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పది సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. ఈయనను గాంధీజీ 'భారత ప్లేటో' అని, నెహ్రూ'మౌలానా మీర్ – ఎ– కారవాన్, అని పిలిచేవారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి విద్యాశాఖామంత్రిగా బాధ్యతలను చేపట్టి విద్యా రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడానికి దారులు వేశాడు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి)ను ఈయనే స్థాపించాడు. సాంకేతిక విద్యకు ప్రోత్సాహకంగా 'ఆల్ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను స్థాపించాడు. మౌలానా విద్యా రంగంతో పాటు కళారంగంలోనూ ఆసక్తిని చూపుతూ సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలితకళా అకాడమీలను నెలకొల్పాడు. 'అల్– హిలాల్' మరియు 'అల్–బలాగ్' అనే పత్రికలను తీసుకువచ్చాడు. నుల్ ఖురాన్, గుబార్– ఎ –ఖాతిర్, ఇండియా విన్స్ ఫ్రీడమ్ మొదలగు వాటిని రచించాడు . ఇతడి జన్మదినమైన నవంబర్ 11న జాతీయ విద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నాం. సాహితీవేత్తగా, మహావక్తగా, తాత్వికుడిగా, స్వాతంత్రసమరయోధుడిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు 1992లో భారత ప్రభుత్వం 'భారతరత్న'ను ఇచ్చి గౌరవించింది. ఈయన 1958 ఫిబ్రవరి 22న కాలధర్మం చెందాడు.

## పాఠ్యభాగ నేపథ్యం

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అహమద్‌నగర్ కోటలో నిర్బంధంలో ఉన్నప్పుడు మౌలానా తన మిత్రుడు సదర్ యార్‌జంగ్ నవాబుగారికి ఎన్నో ఉత్తరాలు రాశాడు. జైలునుంచి విడుదలైన తరువాత ఆ ఉత్తరాలన్నీ 'గుబారేఖాతిర్' అనే పేరుతో గ్రంథం రూపంలో వెలువడి ఉర్దూ సాహిత్యంలో ఉత్తమ గ్రంథంగా గుర్తింపు తెచ్చుకుంది. ఈ గ్రంథాన్ని 'తలపుల దుమారము' అనే పేరుతో దేవులపల్లి రామానుజరావు తెలుగులోకి అనువదించాడు. ప్రస్తుత పాఠ్యభాగం 'తలపుల దుమారము' గ్రంథంలోని 'కాకి, చిలుకల కథనము'లోనిది.



XI Std Telugu Chap_15.07.2018.indd 21 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పాఠ్యభాగం

అహ్మద్‌నగర్ కోట,

2న మార్చ్ 1943.

ప్రియ మిత్రమా,

"నేను వ్రాయునది యథార్థమైన కథ అయినను ప్రపంచము మాత్రము దానిని కల్పితమనియే భావించవచ్చు".

ఒకరోజు తేనీరు త్రాగు సమయములో, సయ్యద్ మహమూద్ గారు ఒక చిన్న పళ్ళెములో పంచదార తీసికొని దేని కొరకో వెదకుకొనుచు ముందుకు పోవుచున్నట్లు కనిపించినారు.

బయట వసారాలో ఒకసారి వారు కొన్ని కోళ్ళను పెంచి ఉంచినారు. గింజలను చేతిలో ఉంచుకొని "ఆ,ఆ" అని అనుచున్నచో కోళ్ళు సమీపానికి చేరుకొను చుండెడివి. ఇదే చిట్కాలను వారు పిట్టల మీదగూడ ప్రయోగించుటకు ప్రయత్నించినారు. కొద్దిరోజుల తరువాత ప్రయోజనము లేక మానుకొనవలసివచ్చినది. "ఇది యేమి విచిత్రము; గింజలను పట్టుకొని యెంత రమ్మనినను సమీపానికి రానేరావే; దగ్గరికి రమ్మను పిలుపును గూడ యీ పిట్టలేదో యొక నేరముగనే పరిగణించు చున్నవి" అని అనుచుండెడివాడు. ఓ! భగవంతుడా; యీ హృదయ కాంక్షల ప్రభావమే యిచ్చట వ్యతిరిక్తముగా ఉన్నదిగదా! సామీప్యమును కుదుర్చు కొనుట కెంత ప్రయత్నించినచో అంత దూరమేర్పడుచున్నది. స్నేహప్రేమల మార్గమున నడుచుటకు పూనుకొన్నప్పుడెంతటి యిక్కట్లు ఏర్పడి నప్పటికి, ఎటువంటి బాధలేక సహించుటకు సిద్ధము కావలసినదే గదా అని నేను నచ్చ చెప్పినాను.

"నమ్రతా మర్యాదలు రెండు ఉన్నప్పుడే గమ్యమును సులభముగా చేరుకొన వచ్చును. అయితే అంతమాత్రమున నీపట్ల జరుగు అన్యాయమును, ఒత్తిడిని మాత్రము సహించబోకు".

ప్రతిదినము రొట్టె ముక్కలను చేతిలో పట్టుకొని 'ఆ,ఆ' అని అరచుకొనుచు ఆ రొట్టెముక్కలను వేయుచుండువారు. ఈ విధముగా 'ఆ,ఆ' అని అనుచున్నప్పుడు చిలుకలెంత మాత్రము ఆకర్షింపబడకపోయెడివి; వానికి బదులు కాకుల సమూహాలు వచ్చి నేలమీద వ్రాల సాగినవి. సయ్యద్ మహమూద్ గారు 'ఆ,ఆ' అని పిలిచిన ప్రతి పర్యాయము కాకులన్ని ఒక్కుమ్మడిగావచ్చి, రొట్టెముక్కలన్నిటిని శుభ్రముగా తిని వెళ్ళిపోవుచుండెడివి.

"అనాహూత పక్షుల వలన ఆహూతులకు చోటేలేక పోయినది".

రాను రాను, సయ్యద్ మహమూద్ గారి ఆహ్వానము కన్న ముందుగానే యీ కాకులు సమూహముగా వచ్చి అల్లరి ప్రారంభించ సాగినవి. రెండు రోజు లేదోవిధముగా ఓపిక పట్టినాము. తరువాత మాత్రము సయ్యద్ మహమూద్‌గారితో ఆహ్వానము ఆపవలసినదిగా మనవి చేసికొన్నాము. కాకుల అల్లరి వలన గదుల లోపల ఉండు వారికి గూడ ప్రశాంతి లేకపోయినది. ఇప్పుడయినచో కేవలము నగరములోని కాకులకు మాత్రమే తెలసినట్లున్నది. చుట్టుప్రక్కల కాకులకు గూడా యీ విషయము తెలిసినచో యిక మనము శాంతియుతముగా నిక్కడ ఉండ గలుగటయే అసాధ్యమై పోగలదని సయ్యద్ మహమూద్‌గారితో



XI Std Telugu Chap_15.07.2018.indd 22 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చెప్పినాము. అటుపిమ్మట సాయెబ్‌గారు వ్రాసిన యీ విషయమును జ్ఞప్తికి తెచ్చినాము.

పరిచయమెంత మాత్రము లేని, అనాహుతులైన యీ అతిథుల రాక సయ్యద్ మహమూద్‌గారికి గూడ ఇష్టము లేనట్లుగనే తోచినది. 'గద్ద రాక మన పెద్దలు. ఒక అపశకునముగా భావింతురు' అని సయ్యద్ మహమూద్ అన్నారు. పెద్దల అభిప్రాయమయినప్పటికి గద్దల రాకతో మాకెంతో మేలు జరిగింది. గద్దల రాక మొదలయిన తరువాతనే సయ్యద్ మహమూద్ ఈ కారాగారమునుండి విడుదల అయినారు. ఆయన విడుదల అయిన తరువాత గూడ గద్దలు వచ్చుట, రొట్టెముక్కల కోసము అరుపులు పెట్టుట యథావిధిగా కొనసాగినది. చలికాలము గడిచిపోయినది. వసంత ఋతువు ప్రవేశించినది.

గడిచిన సంవత్సరము ఆగస్టు నెలలో మే మిక్కడికి వచ్చినప్పుడు వాకిలి పూర్తిగా బీటలువారి యెగుడుదిగుడుగా ఉండెను. వానలు సకాలములో కురిసినప్పటికీ నేల అనుకూలముగా లేనందువలన పచ్చిక మొలకెత్తలేదు. పండ్ల చెట్లను నాటవలెనని తోచినది. దీనితో పనిలేని వారికి గూడ కొంత వ్యాపకము ఏర్పడగలదు. కొంత ప్రయోజనము సైతము ఉండును. బీటలువారిన నేలలో వలెనే చీకట్లు క్రమ్మిన హృదయాలలో గూడ వెన్నెల ప్రవహించ గలదని ఆశించినాము.

మన ప్రపంచములో ఉత్తమమైన, ఉపయోగకరమైన పంటలు పండుటకు అవసరమైన వస్తువులు రెండు; ఒకటి సారవంతమైన భూమి, రెండవది మంచి విత్తనములు, ఈ రెండిటిపట్ల మేము గూడ చాలా శ్రద్ధ వహించినాము.

భూమినంతకు ఒక నాలుగు అడుగుల లోతు త్రవ్వి, యెరువును గూడ తెప్పించి వేసినాము. మిగిలినది నీరు పోసి పెంపు చేయు సమస్య - వివిధ శాస్త్రాల సాయముతో యీ సమస్యను పరిష్కరించ పూనుకొన్నాము. మాతో ఉన్న చెట్లకు, మొక్కలకు ప్రాణుల రక్తము గనుక యిచ్చినచో అవి చాల తొందరగా పెరుగ గలవని ఆయన అన్నాడు.

ఏదో ఒక విషయము చెప్పుచు, చెప్పుచు ఇంకొక విషయానికి పోవుచుందును. నేను అసలు వ్రాయ దలచినది యేమిటనగా సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో విత్తనాలు వేయబడినవి. డిసెంబరు నెల వచ్చు సరికి తోటంతయు పూవులతో, కాయలతో నిండిపోయినది.

ఇక్కడ పూచిన పూవులు దాదాపు నలువది రకాలవి. ప్రప్రథమముగా మార్నింగ్ గ్లోరీ వికసించి వెన్నెలను ప్రసరింప జేసినది. ప్రభాతవేళ ఆకాశము మీద సూర్యుని కిరణాలు మెరయుచున్న సమయాన, భూమి మీద మార్నింగ్ గ్లోరీ మొగ్గలు కిల కిల నవ్వుచు వికసించి కాంతిని వెదజల్లు చుండును. తాలెబ్ కలీం ఈ దృశ్యాన్ని కెంత చక్కని ఉపమానము నిచ్చినాడో చూడుడు.

"పుష్పములు వికసించి కమ్మనితావులను విరజిమ్మునప్పుడు ఉష:కాలము వానికి కృతజ్ఞతలను సమర్పించును".

కొన్ని పుష్పాలు మధువును కలిగిన దొన్నెలైనచో మరికొన్ని దివ్యమైన నీలిమను కలిగియున్న గిన్నెల వలె కనుపించ సాగినవి. రకరకాల పూవులు పుష్పించి, ప్రకృతి శోభను విరజిమ్ముచు, పరిసరాలను మురిపింప జేయగా వాతావరణ మంతయు మారిపోయినది. మార్నింగ్ గ్లోరీని ఉర్దూలో "బహారే సుబ్హా" - ఉదయవసంతము - అనవచ్చును. అందువలన దీనిని ప్రస్తుతము "బహారె సుబ్హా"



XI Std Telugu Chap_15.07.2018.indd 23 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అను పేరుతోనె పిలుచుకొందము. బహారె సుబ్బా తీగలు వసారాలోని కప్పు మీది కెక్కించబడి, అచ్చటి పూవులె కనిపింపసాగినవి. అందురు పువ్వులను ప్రేమింతురు. వాని సాంగత్యములో జీవితము గడప వలెనని కోరి, అందుకొరకు ప్రయత్నాలు జరుపుదురు. మాకు మాత్రము ప్రస్తుతము కంటక భరితమైన జీవితమే ప్రాప్తించినది. అందులో నుండి బయటపడుట కొరకు పూల మొక్కలను నాటి, కప్పుల మీద పువ్వులను పేర్చి ఉంచి, వానిని ప్రేమించుచున్నాము. భూమిమీద, ఎప్పుడు పాదాలకు ముండ్లు గ్రుచ్చు కొనుచున్నప్పటికీ మా దృష్టి మాత్రము పుష్పించి శోభయమానముగా నున్న పూల వంకనే ఉండును.

ముందు రంగురంగుల జీనియా పువ్వులు కనిపించుచున్నవి. ఈ పూలు రకరకములుగా ఉండును. ఇవి చాల పెద్దవియైన జీనియా పూవులన్నమాట. వీని రెమ్మలు చాల అందమైనవి. అవి మిక్కిలి చక్కగా పొందుపరుచబడియుండును.

ఈ చెట్ల మధ్య హోలీహాక్ చెట్లున్నవి. ఇవి రంగు రంగుల పాత్రలను పట్టుకొని ఉన్నట్లు కనిపించును. గాడ్పులు తీవ్రముగా వీచినచో నీ గిన్నెలు క్రిందపడి పగిలిపోవునేమో అని చూచువారికి భయము కలుగును. దానిష్ ముష్తదీ మహాశయు డిటువంటి పూవులను చూచియే కాబోలు.

"గులాబి కొమ్మనొక దానిని చూచి దానిని నేను ఒంటినిండ చుట్టుకొనుచున్నాను. ఇదేవిధముగా ఒకే చేతితో పాన పాత్రల నెన్నింటినో అనుభవింపగలిచినచో యెంత బాగుగా నుండెడిది!" అని అనినాడు.

ఈ పూవులను శ్రద్ధగా చూచినప్పుడు ఒక విచిత్రమైన ఆలోచన, అనుభూతి కలిగి తీరును. అందమైన ఒక వస్తువును పోలిక చెప్పవలెనన్నచో ఇది ఒక చక్కని పూవు అని వర్ణింతుము. కాని అసలు పూవు అందమును గురించియే చెప్పదలుచు కొన్నప్పుడిక మనము పోల్చగలిగినది యేమున్నది చెప్పుడు? నిజముగ విచారించినచో వీనితో పోల్చ దగినవి యేమియులేవు. సౌందర్య వైఖరుల ఆకర్షణ మనలను ముగ్ధులను గావించుటకు మాత్రమే అని అంగీకరించక తప్పదు. దానిని గురించి వ్రాయుటకుగాని, నిర్వచించుటకు గాని యెంత మాత్రము ఆస్కారము లేదు.

"ప్రకృతి వైచిత్రి చూచినప్పుడు మనకెంతో ఆశ్చర్యము కలుగును; అది వర్ణనాతీతము".

ఇవన్నియు ఒక ప్రత్యేకమైన ఋతువుకు చెందిన పూవులు మాత్రమే. ఆ ఋతువు గడిచిపోయిన యీ పూవులన్నియును అదృశ్యమై పోవును.

వసంత ఋతువులలో చెట్లు అన్నియు పూవులతో నిండి ఉండును. హేమంతము ప్రవేశించగనే యీ పూవులన్నియు రాలిపోవును. ఋతువులు తిరిగి వచ్చు సరికి మరల పూలరాకపోకలు సంభవించును. కాని యీ ఋతు కుసుమములు ఒక్కసారి పుష్పించినవన్నచో ఇక తిరిగి కనిపించవు. వీనిని గురించియే కాబోలు అబూతాలెబ్ కలీం ఈ విధముగా అభివర్ణించినాడు.

"ప్రపంచక్రమము తిరిగి చూడ గలిగినది కాదు; ఈ ప్రపంచమును వదిలిపెట్టి వెళ్ళినవారు తిరిగి రాలేదు;"

పూవులకు సంబంధించిన రమ్యావలోకనమును అటుంచినచో వీనిలో గల చిత్రవిచిత్రమైన విషయములు గూడ ఇంకెన్నియో ఉన్నవి. ప్రాణికోటి యే విధముగా వివిధమైన ఆకారాలను దాల్చుచు



XI Std Telugu Chap_15.07.2018.indd 24 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కొన్ని కొన్ని ప్రత్యేకతలను కలిగి ఉండునో, వృక్షములు గూడ అదేవిధముగ వింత వింత ఆకారాలను దాల్చుచు చిత్రవిచిత్రమైన విశిష్టతలను కలిగియుండును. కొన్ని కొన్ని నడుము వాల్చి పండుకొనినట్లు ఉండును. మరికొన్నిసార్లు కూర్చుండి ఉన్నట్లుగా కనిపించును. ఇంకొకసారి పొరలుచున్నట్లుగ వంకరలు తిరిగి ఉండును. ఇటువంటి విచిత్రమైన మొక్క మాతోటలో ఒక్కటే ఒక్కటి ఉన్నది. ఇది "గోరి ఒపాసియో వర్చా". ఈ రకములో అయిదు మొక్కలను వేయగా ఒక నాలుగుమాత్రమే నాటుకొన్నవి. ఇప్పుడీ చెట్లు పూలుగూడ పూచుచున్నవి. ఈ పూలు చూచుటకు పూర్తిగా ఒక పదిరోజుల కాలము పట్టగలదు. పూలేవిధముగా క్రమముగా పూచునో తిరిగి అదేవిధమున క్రమక్రమముగా పదిరోజులలో వాడిపోవును. ఈ పూవులు వికసించెడి పదిరోజులు చూచుటకెంతో ముచ్చటగా ఉండును. వీని రంగులు గూడ చాల చిత్రవిచిత్రమైనవి. మొగ్గలు వేసినప్పుడు వీని రంగు పసుపుపచ్చ; మొగ్గలు కొద్దిగ విచ్చుకొను సమయానికి పూర్తిగా పసుపు రంగు; ఇంకను కొద్దిరోజులకు క్రమ క్రమముగా వీనిలో యెరుపు రంగు వచ్చును. క్రమక్రమముగా పసుపురంగు పూర్తిగా పోయి పూలు ఎఱ్ఱగా ఎంతో అందముతో వికసించి హృదయమును చూరగొనును. ఈ రకము ఒక్క మనదేశములోనే ఉండునని ప్రతీతి.

ఏదో ఒకటి రెండు వాక్యాలలో యీ తోటను గురించి చెప్పవలెననుకొని యింత సుదీర్ఘముగా వ్రాసితిని. తిరిగి అసలు కథవంక మరలుదము. ఫిబ్రవరి నెలలో మబ్బులెక్కువగ వచ్చి వానలు కురిసి వాతావరణములో కొంత మార్పు వచ్చినది. మాసము చివర వసంతము ప్రవేశించి ఆహ్లాదకరమైన వాతావరణ మేర్పడినది.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** నమ్రత = అణకువ, వినయం; అనాహూతలు = ఆహ్వానం లేకుండా వచ్చేవాళ్ళు; మధువు = తేనె; నీలిమ = వెన్నెల; శోభాయమానం = అందంగా వుండడం; కుసుమం = పూవు; ప్రతీతి = ప్రసిద్ధి; ఆహ్లాదం = ఉల్లాసం; సాంగత్యము = స్నేహం; విశిష్టత = గొప్పదనం ; వర్ణం = రంగు; కాంక్ష = కోరిక; ఉపమానం = పోలిక; వైఖరి = పద్ధతి.

### ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

మబ్బులెక్కువ

దినోత్సవం

ప్రత్యేకం

రమ్యావలోకనం

నిరాకరణోద్యమం

### ఈ కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసల పేర్లను రాయండి

సూర్యకిరణాలు

ప్రాణులరక్తం



XI Std Telugu Chap_15.07.2018.indd 25 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఆహ్లాదవాతావరణం

చిత్రవిచిత్రాలు

ప్రత్యేక ఋతువు

అహర్నిశలు

తల్లిదండ్రులు

నమ్రతామర్యాదలు

అనాహుతులు

అసాధ్యం

ఉదయవసంతం

యదార్థకథ

## ప్రశ్నలు

1. యథార్థమైన కథ అని దేనిని అంటారు?
2. లేఖను ఎవరు రాశారు? ఎక్కడి నుండి రాశారు?
3. మంచి పంటలు పండుటకు ఏమి కావాలి?
4. పిట్టల మీద ఏ చిట్కా ప్రయోగించారు?
5. మార్నింగ్ గ్లోరీ మొక్కల ప్రత్యేకత ఏమిటి?
6. వసంతంలో వాతావరణం ఎట్లా ఉంటుంది?
7. 'భారత ప్లేటో' అని ఎవరికి పేరు?
8. అబ్దుల్‌కలాంకు 'భారత రత్న' ఏ సంవత్సరంలో వచ్చింది?
9. అనాహూత పక్షులని రచయిత వేటిగురించి అన్నాడు? ఎందుకన్నాడు?
10. "గద్దరాక మనపెద్దలు ఒక అపశకునంలా భావిస్తారు"అని ఎవరు ఎవరితో ఏ సందర్భంలో అన్నారు?
11. వృక్షముల విలశిష్టతలను రచయత ఏమని తెలిపాడు?
12. "ప్రకృతి వైచిత్రి చూచినపుడు మనకెంతో ఆశ్చర్యం కలుగును? అది వర్ణనాతీతం అని రచయిత ఎందుకన్నాడు?
13. రచయిత తన లేఖద్వారా ప్రకృతి వర్ణనను చేసిన విధానాన్ని సొంతమాటల్లో రాయండి?

**విద్యార్థులకు సూచన:** ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించి మీకు నచ్చిన విధంగా చిన్న చిన్న కవితలను రాయండి

**ఉపాధ్యాయులకు సూచన:** ప్రకృతి సంబంధిత విషయాలను, పక్షులను జీవన విధానాన్ని విద్యార్థులకు తెలియజేయండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 26 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 2

# 2.3 ప్రకృతి

-కొడవటిగంటి కుటుంబరావు

## రచయిత పరిచయం

కొడవటిగంటి కుటుంబరావు ఆగష్టు 17, 1980 వ సంవత్సరం తెనాలి, గుంటూరు జిల్లాలో జన్మించారు. జీవితం, చదువు అనే నవలలు, అద్దెకొంప, షావుకారు సబ్బయ్య మొదలైన కథానికలు, సినిమా వ్యాసాలు, సైన్సువ్యాసాలు, సంస్కృతి వ్యాసాలు, తాత్త్విక వ్యాసాలు మొదలగు అనేక రచనలు గావించారు. వీరు అక్టోబరు 28, 1909 వ సంవత్సరంలో స్వర్గస్థులైరి.)







కాటారం బడిలో ప్రార్థన సమావేశంలో పార్వతి చదివిన అంశానికి అభినందలను తెలుపుతూ అందరూ చప్పట్లు కొట్టారు. ఆ చప్పట్లు ప్రకంపనలకు పరిసరాలలో చెట్లమీద ఉన్న రంగురంగుల సీతాకోకచిలుకలు గుంపులు గుంపులుగా, రెక్కలు రెపరెపలాడిస్తూ పైకి లేచాయి. ప్రకృతి అందాన్ని చూసి ఆస్వాదించే మనసు ఉండాలిగాని అది ఎంత అద్భుతంగా ఉంటుందో! ఏ కోణంలో చూసినా అందమైన దృశ్యమే కనపడుతుంది. అందమైన పువ్వులు, వయ్యారంగా తలలూపే కొమ్మలు, రెమ్మలు, రెపరెపలాడే ఆకులు, రంగులన్నీ కలబోసి రకరకాల ఆకృతులను కూర్చినట్లు ఎగురుతూ ఉండే గాలిలో తేలి ఆడుతున్న సీతాకోకచిలుకలు ఎగురుతుంటే, ప్రకృతిలోనే రంగులన్నీ మన కళ్ళముందు నాట్యం చేస్తున్నట్లు ఉంది. ప్రకృతిలో ఎన్ని రహస్యాలున్నాయో...! ఇలాంటివి కొన్ని చూద్దామా ....!

"ప్రకృతి రహస్యాలను అన్వేషించడానికి మనిషికి ఉన్న మూలసాధనాలు జ్ఞానేంద్రియాలు. ఇవి మనిషికి అనుభవాన్ని కలిగిస్తాయి. ఈ అనుభవాలలోని సామ్యాన్ని కనెపెట్టి, బుద్ధికొన్ని సత్యాలను ప్రతిపాదిస్తుంది.



XI Std Telugu Chap_15.07.2018.indd 27 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉదాహరణకు, నిప్పు ఎప్పుడు తాకినా కాలుతుంది. నీరు ఎప్పుడూ పల్లానికే ప్రవహిస్తుంది. తగిన ఉష్ణస్థితి ఉంటే అనేక పదార్థాలు కలుగుతాయి. చలికి నెయ్యి, నూనె పేరుకుంటాయి. ఇలాంటివి తెలుసుకునే శక్తి అన్ని ప్రాణులకూ కొద్దో గొప్పో ఉంటుంది. ప్రకృతి ధర్మాలను గ్రహించిన తర్వాత వాటిని మానవుడు తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతాడు. ఇళ్ళమధ్య నీరు నిలిస్తే, దూరంగా ఉండే పల్లపు ప్రదేశానికి గండిపెట్టి ఆ నీటిని మళ్ళించవచ్చు.

ఆధునిక శాస్త్రవేత్త ఇంత తేలిక మార్గాల ద్వారా సంపాదించే జ్ఞానంతో తృప్తిపడడు. మానవుడు నాగరికత సాధించడానికి ఈ జ్ఞానం చాలదు. కాబట్టి శాస్త్రవేత్తలు మొట్టమొదట జ్ఞానేంద్రియాల హద్దులు తెలుసుకున్నారు. మన కన్ను చూసే కాంతి తరంగాలు చాలా తక్కువ. అంతకు అనేకరెట్లు తరంగాలు రేడియో తరంగాలు మొదలుకొని అతిసూక్ష్మమైన 'గామా' కిరణాలదాకా కంటికి కనిపించవు. కానీ అవికూడా 'కాంతి' తరంగాల జాతికి చెందినవే. వాటిని విద్యుదయస్కాంత తరంగాలు అంటారు.

కొన్ని పరిస్థితుల్లో కన్ను కొన్ని కొన్ని భ్రమలకు లోనవుతుంది. సినిమా చిత్రాలు కదిలే బొమ్మలు, కదలలేని బొమ్మలను తెరమీద అతివేగంగా ఒకదాని తర్వాత మరొకదాన్ని కదిలించి చూపిస్తారు. అవే చలనచిత్రాలయ్యాయి. అప్పుడు కన్ను తాను చూసిన విషయాలను చెరిపెయ్యలేదు. అలాగే చెవులు అన్ని ధ్వనులనూ వినలేవు. మనిషి వినలేని ధ్వనులు కొన్ని కుక్కలకు వినబడతాయట. వినబడని ధ్వనులను శాస్త్రవేత్తలు అనేక ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. చవిరికి చర్మం కూడా భ్రమలకు లోనవుతుంది. చలికాలంలో రాత్రివేళ ఆరుబయట ఉండే కొయ్యబెంచీ తగిలితే చెయ్యి జిల్లుమనదు, ఇనుప బెంచీ తగిలితేనే జిల్లుమంటుంది.

దృష్టి, వినికిడి, వాసనలను పసిగట్టే విషయంలో జంతువులు మానవుని కన్నా ఎంతో ముందున్నాయి. గబ్బిలాల వినికిడి శక్తి మనకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గాలిలోకి విసిరిన వస్తువులలో పురుగో, బంతో, కర్రో సులువుగా చీకట్లో గుర్తించే శక్తి గబ్బిలానికుంది. ఒకే పరిమాణంలో ఉన్న ఆకులు, పురుగులు వంటి వాటిని ఆకారాలనుబట్టి గుర్తించగలదు. ప్రతిధ్వనులను సెకండ్‌కన్నా తక్కువ కాలంలో విశ్లేషించగలదు. తిమింగలాలు, డార్ఫిన్‌లకు ఉన్న ఒకోలికేషన్ శక్తి. విశ్లేషణ శక్తి గబ్బిలాల కన్నా ఎక్కువ.

ప్రకృతిని వైపరీత్యాలను ముందే పసిగట్టగల అద్భుత ప్రాణులు ఈ విశ్వంలో ఎన్నో ఉన్నాయి. భూకంపాలను ముందే అంచనా వేయగల రంగంలో మనకన్నా జంతువులే ముందున్నాయి. క్రీ.పూ వంద సంవత్సరాలకు పూర్వమే, జంతువులు భూకంపాన్ని ముందే పసిగట్టేవని పూర్వీకులు చెబుతున్నారు. "లెనిన్‌కన్" అనే చోట ఒక కర్మాగారం కలుగుల్లోంచి వందలకొలది ఎలుకలు హడావిడిగా బయటకు పరిగెత్తు కొచ్చాయి. వీధులలో వీటిని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అవి అలా వెళ్ళిన కొన్ని గంటలకే ఆ ప్రాంతంలో భూకంపం వచ్చింది. శ్రీలంకలో ఒకసారి ఎన్నో ఏనుగులు పరిగెత్తుతూనే ఉన్నాయి. అలాసుమారు ఐదు కిలమీటర్లు పరిగెత్తాయి. మూడు గంటలు తర్వాత సముద్రంలో సునామి వచ్చింది. తుఫాను, సునామి మొదలైన వాటిని ఏనుగులు 250 కి.మీ. దూరంనుండే ముందే పసిగట్టిగలవని శాస్త్రజ్ఞులు నిరూపించారు.

ఇంద్రియజ్ఞానం మీదనే ఆధారపడివుంటే ఈనాడు మనకు రేడియోలు ఉండేవికావు. విద్యుచ్ఛక్తి ఉండేదికాదు. ఆకాశంలో ఎక్కడో ఉన్న నక్షత్రాలలో ఏఏ పదార్థాలున్నాయో తెలిసేదికాదు. ఇంద్రియ జ్ఞానాన్ని విస్తరించడానికి శాస్త్రజ్ఞులు అనేక వేల సాధనాలు కల్పించారు. టెలిస్కోపులు, మైక్రోస్కోపులు, ఫోటోగ్రఫీ, ఎక్స్‌రేలు, చీకట్లో చూడడానికి వీలైన సాధనాలు, రాడార్ వగైరాలు.



XI Std Telugu Chap_15.07.2018.indd 28 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

శాస్త్రజ్ఞానం ఇంతగా అభివృద్ధి అయ్యిందంటే అది కొన్ని నియమాలను విధిగా పాటించింది. ఆ నియమాలు జ్ఞానానికి సంకెళ్ళుగా పనిచేయక తప్పదు. వాటిని ఊడగొట్టుకోవడం ద్వారా జ్ఞానం ఒక మెట్టుపైకెక్కుతుంది. ఇదే విధంగా శాస్త్రాజ్ఞానాభివృద్ధికి అడుగడుగునా నియమాలు అడ్డుతగులుతూ ఉంటాయి.

శాస్త్రజ్ఞానం అనుభవం నుంచి కొన్ని ప్రతిపాదనలు చేస్తుంది. ఉదాహరణకు లోహాలన్నీ గనపదార్థాల రూపంలో ఉంటాయి. ఈ ప్రతిపాదనను శాస్త్రం పరమ సత్యంగా పరగణించదు. అందువల్ల పాదరసం కూడా లోహమే అని తెలిసినప్పుడు ఆ ప్రతిపాదనకు సవరణ వస్తుంది. శాస్త్ర ప్రతిపాదనలను మళ్ళీ మళ్ళీ ఋజువు చేసిన మీదట అది సిద్ధాంతంగా ఆమోదం పొందుతుంది.

ఈ విధంగా కళాదృష్టిలాగే శాస్త్రదృష్టి కూడా మానవుడికి అడుగడుగునా అక్కరకు వస్తుంది. మానవుడికి ఈ విశ్వంలో గల సంబంధాలన్నింటిమీద ప్రభావం చూపిస్తుంది. శాస్త్రదృష్టి మానవుడి కృషికి ఒక మార్గం చూపి దాన్ని ఫలవంతం చేస్తుంది. ప్రకృతి రహస్యాలను వెల్లడిచేస్తుంది.

## ప్రశ్నలు

1. ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టగలిగే ప్రాణులు ఏవి?
2. శాస్త్రజ్ఞానం వల్ల కలిగే లాభాలు ఏవి?
3. జ్ఞానేంద్రియాలు మానవునికి మూలసాధనం – వివరించండి?



XI Std Telugu Chap_15.07.2018.indd 29 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 3

## 3.1 సుమతీ రత్నాలు

– బద్దెన

### కవి పరిచయం

తెలుగు ప్రజల నాలుకలపై చిరకాలం నానుతూ వారి జీవనంలో ఒక భాగంగా కలిసిపోయిన సుమతీ శతకము, పద్యాలను, సరసమూ, సరళమూ, సామాన్యులకు సైతం సూటిగా సులభంగా అర్థమయ్యే రీతిలో రాసిన గొప్ప పద్యకారుడు బద్దెన. ఈయన కాకతీయ సామ్రాజ్యంలో ఒక చిన్న సామంత రాజు. క్రీ.శ 1260 ప్రాంతంలో జీవించి ఉంటారని భావిస్తున్నారు. తిక్కనకు శిష్యుడుగా భావిస్తున్నారు. కమలాసన బిరుదు వున్నట్లు తెలుస్తుంది. బద్దెన "నీతిశాస్త్రముక్తావళి"ని రచించాడు. శతకములలో సుమతీ శతకం తెలుగువారికి ఇలవేల్పు. సాహిత్యంలో రీతులు, అభిరుచులు మారినా శతకం మాత్రం తరతరాలుగా మనవారిని అలరించి నీతిని అందిస్తూనే ఉన్నది. తెలుగువారికి చాలా సన్నిహితమైన వాటిలో సుమతీ శతకం ఒకటి.






XI Std Telugu Chap_15.07.2018.indd 30 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1* కం॥ శ్రీరాముని దయచేతను
నారూఢిగ సకల జనులు నౌరాయనఁగా
ధారాళమైన నీతులు
నోరూరఁగఁ జవులుపుట్ట నుడివెద సుమతీ!

2 కం॥ అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమున దా
నెక్కిన బాఱని గుఱ్ఱము
గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ!

3 కం॥ అడిగిన జీతం బియ్యని
మిడిమేలపు దొరను గొల్చి మిడుగుటకంటెన్
వడిగల యెద్దుల గట్టుక
మడిదున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ!

4* కం॥ ఇమ్ముగ జదువని నోరును
నమ్మా యని పిలిచి యన్న మడుగని నోరున్
దమ్ముల బిలువని నోరును
గుమ్మరి మనుద్రవ్విన్టి గుంటర సుమతీ!

5 కం॥ ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱగున గలుగు నేర్చు నెయ్యడలం దా
నెత్తిచ్చి కరఁగ పోసిన
నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ!

6* కం॥ ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటికామాటలాడి యన్యులమనముల్
నొప్పింపక, తా నొవ్వక
తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ!



XI Std Telugu Chap_15.07.2018.indd 31 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

7 కం॥ ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ
పాఱకుమీ రణమందున
మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

8* కం॥ ఓడలు బండ్లను వచ్చును
ఓడలు నాబండ్ల మీద నొప్పుగ వచన్చున్
ఓడలు బండ్లను వలెనే
వాడంబడు గలిమి లేమి వసుధను సుమతీ!

9 కం॥ కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు, మఱి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

10* కం॥ తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోఁకనుండు వృశ్చికమునకున్
దల తోక యనకయుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

11 కం॥ నడవకుమీ తెరు వొక్కట
గుడువకుమీ శత్రునింట గూరిమితోడన్
ముడువకుమీ పర ధనముల
నడువకుమీ యొరుని మనసు నొవ్వఁగ సుమతీ!

12 కం॥ పాలను గలసిన జలమును
బాల విధంబుననె యుండు బరికింపంగా
బాలచవి జెరచుఁగావున
బాలసుడగువాని పొందు వలదుర సుమతీ!



XI Std Telugu Chap_15.07.2018.indd 32 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

13 కం॥ మంత్రి గలవాని రాజ్యము
తంత్రము చెడకుండ నిలుచు దఱచుగ ధరలో
మంత్రి విహీనుని రాజ్యము
జంత్రపు గీలూడినట్లు జరుగదు సుమతీ!

14* కం॥ పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా
పుత్రుని కనుగొని పొగడగ
పుత్రోత్సాహము నాడు పొందుర సుమతీ!

## భావాలు

1. సుమతీ! నీతులు మంచి మనసు గల వానికే గనుక సుమతీయని సంబోధనము, లోకమునకు నీతిమార్గము నాచరణచే బోధించిన శ్రీరాముని యనుగ్రహమును పొందిన వాడనై, లోకులు మెచ్చుకొనునట్టియు మరి మరి చదువనాశ గలిగించనట్టియు నీతులను వచించుచున్నాను.
2. పని పడినపుడు పలుకరింపని చుట్టమును, వరమునకై మ్రొక్కినను కోర్కెలీయని దేవుని, స్వారీకుపయోగింపని గుఱ్ఱమును తెలిసినంతనే వదలవలయును.
3. పని చేయించుకొని, అడిగినను జీతమీయని గర్విని కొలిచి సంకట పడుటకంటే, ఎద్దులతో సేద్యము చేసికొనుట మంచిది.
4. తనివితీర చదువునట్టియు, పరస్త్రీని అమ్మాయని పిలిచి యన్న మడుగనట్టియు, తమ్ములను పిలువనట్టియు నోరు నోరుగాక కుమ్మరవాని మట్టిగుంట వంటిదగును.
5. బంగారుతో సరిగా తూచి కరగించి కడ్డీలుగా పోసినను ఇత్తడి బంగారము కానట్లు నీచున కుత్తముని గుణ సంప్రదాయ మెన్నటికిని కలుగదు.
6. సమయమునకు దగిన మాటలనాడుచు ఒకరిని నొప్పించక తాను నొవ్వక వ్యవహరింపగలవాడు ధన్యుడు.
7. పచ్చికాయలను కోయరాదు. చుట్టాలను తిట్టరాదు. యుద్ధము నుండి పారిపోరాదు. గురువు మొదలగు పెద్దల మాటలు దాటరాదు.
8. ఓడలు బండ్లపైనను, బండ్లోడలపైనను వచ్చునటులే కలిమిపై లేమియు లేమిపై గలిమియు గలుగుచునే యుండును. (ఏదైనను జిరకాల ముండదని భావము)
9. ఒకరిపై నొకరిని బ్రేమయుండిన నే తప్పులు నగుపడవు. అదే ప్రేమ తఱిగిపోయినంతనే ప్రతి పనియు తప్పుగానే అగుపడుచుండును.
10. విషజంతువులైన పామునకు కోరలయందును, తేలునకు కొండియందును విషముండగా – దుర్జనునకు దేహమంతట నుండును.



XI Std Telugu Chap_15.07.2018.indd 33 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

11. ఒంటరిగా పోగూడదు, విరోధియింట భుజింపరాదు. ఇతరుల ధనము లపహరింపరాదు, ఒకరి మనస్సు నొచ్చునట్లు మాటాడరాదు.

12. నీరు పాలలో కలిసి పాలవలెనుండి, పాలలోని తీపి చెరిచినట్లు, మంచి వానివలెనే యుండి దుర్మార్గుడు చెలిమి చేయువారిని చెరచునుగాన వాని చెలిమి మానుము.

13. సరియైన మంత్రిగల రాజు పాలనము సక్రమముగా జరుగును. అట్టి మంత్రి యాలోచనలేని రాజ్యము, కీలూడిన యంత్రమువలె నిలిచిపోవును.

14. ఏ తండ్రికైనను కొడుకు పుట్టగానే ఆనందము కలుగదు. ప్రజలు వాని ప్రజ్ఞావిశేషములు చూచి పొగడినప్పుడు నిజమైన పుత్రోత్సాహము తండ్రికి గలుగును.

## అభ్యాసవేదిక

### అర్థాలు

సుమతీ = మంచి మనసు కలవాడా; చవులు = మరల మరల చదవాలన్న అభిరుచులు; మోహరమునన్ =యుద్ధమునందు; వేల్పు = దైవము; మిడిమేలపు = మిడిసిపాటుగల; మిడుకుటకంటెన్ = లోలోన చింతించుట కంటే; చొప్పడకున్నట్టి = ఉండనటువంటి; చొ(సొ)రకుము =ప్రవేశించకూడదు; ఇమ్ముగ =ఇష్టంతో; ఎత్తెఱుగునన్ =ఏ విధముగా, నొప్పింపక =మనస్సును నొచ్చుకున్నట్లు చేయక, కసుగాయలు = పచ్చికాయలు; దూఱకుమీ = దూషించవద్దు; వసుధ = భూమి; లేమి = దారిద్ర్యము; కూరిమిగల =ప్రేమయుండిన దినములలో; వృశ్చికము =తేలు; ఖలుడు =దుర్మార్గుడు; ముడువకుమీ = నీదని దాచుకొనవలదు; పాలసుడు = దుర్మార్గుడు; జంత్రపుకీలు = యంత్రములోనిమర;

### ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

అప్పిచ్చువాడు

అమ్మాయని

ఎయ్యది

ఎత్తెఱుగునన్

వాడంబడు

నేరములెన్నడు

తలతోకయనక

శత్రువింటను

పుత్రోత్సాహము

ఔరాయనగా



XI Std Telugu Chap_15.07.2018.indd 34 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

కసుగాయలు

ఉత్తమ గుణము

ఇతరుల మనసులు

పుత్రోత్సాహము

గురువులాజ్ఞ

జంత్రపుకీలు

కలిమిలేములు

### ప్రశ్నలు

1. మనకు అవసరమునందు ఉపయోగపడని వాటిని విడిచిపెట్టవలెనని కవి చెప్పిన విషయములేవి?
2. మడిదున్నుకుని బ్రతకవచ్చుని చెప్పుటకు కారణమేమి?
3. కుమ్మరి మనుద్రవ్వినట్టిదని దేనితో పోల్చి చెప్పబడింది?
4. దుర్మార్గుని మైత్రి ఎటువంటిది?
5. పుత్రోత్సాహం ఎప్పుడు కల్గును?
6. కలిమిలేములెటువంటివి?
7. ఖలుని ప్రవృత్తి ఎటువంటిది?
8. మంత్రిలేని రాజ్యము ఎట్లుండును?
9. ఎవరు ధన్యుడు?
10. సుమతీ నీతులను వివరించండి?

## విద్యార్థులకు సూచన

1. మరికొన్ని నీతి పద్యాలను నేర్చుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. వేమన పద్యాలు, ఇతర శతక పద్యాలు చెప్పండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 35 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

విభాగం 3

# 3.2 నగర జానపద విజ్ఞానం

డాక్టర్॥ జి.ఎస్.మోహన్

## రచయిత పరిచయం

ఆచార్య జి.ఎస్.మోహన్‌గారు తేది.03.11.1949 అనంతపురం జిల్లాలో జన్మించారు. వీరు బెంగుళూరు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖలో 1974 నుండి 2011 వరకు ఆచార్యులుగా అధ్యక్షులుగా పనిచేశారు. తెలుగు, కన్నడ, ఇంగ్లీషు భాషలలో దాదాపు 70 గ్రంథాలను, మూడు వందలకుపైగా వ్యాసాలను ప్రచురించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురించిన 'వజ్రకోశం' (తెలుగు నిఘంటువు), 'తెలుగు కరదీపిక' సంపాదకులలో ఒకరుగా పనిచేశారు. వీరు కన్నడంలో రాసిన 'వేమన', ఆంగ్లంలో రాసిన 'అన్నమాచార్య, ।పురందరదాస' తెలుగులో రాసిన 'జానపద విజ్ఞానాధ్యయనం', 'కళాప్రపూర్ణ, 'మహామహోపాధ్యాయ' డా.చిలుకూరి నారాయణరావు' అనే గ్రంథాలను ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురించింది.

సి.పి.బ్రౌన్ మెమోరియల్ ట్రస్టు, కడప వారి సాహితీ పురస్కారం (2004), కేంద్ర సాహిత్య అకాడెమీ అనువాద పురస్కారం (2006), తెలుగు విజ్ఞాన సమితి, బెంగుళూరు వారి శ్రీకృష్ణదేవరాయ పురస్కారం (2006), పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం (2008), పాల్కురికి సోమనాథ పురస్కారం (2008), తెలుగు రత్న పురస్కారం (2015), మరెన్నో పురస్కార గౌరవాలకు పాత్రులైన ఆచార్య జి.ఎస్.మోహన్ గారు జానపద విజ్ఞానరంగంలోనూ, తులనాత్మక సాహిత్య రంగంలోనూ, అనువాద సాహిత్య రంగంలోనూ నిష్ణాతులై పలు సంశోధనలను కారకులుగా ప్రేరకులుగా ప్రసిద్ధులు.





XI Std Telugu Chap_15.07.2018.indd 36 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

జానపద విజ్ఞానం కేవలం జానపదాల్లో మాత్రమే ఉందన్న అభిప్రాయం ఉంది. అయితే నగరవాసుల్లో సైతం ఈ జానపదత్వం ఉందన్న సత్యాన్ని మనం గమనించాల్సిన అవసరం ఉంది. జానపద విజ్ఞాన ప్రక్రియలైన జానపదగేయాలు, కళలు, వైద్యం, నమ్మకాలు, సంప్రదాయాలను గమనిస్తే ఈ అంశం స్పష్టమవుతుంది. ప్రతిరోజూ నాగరికుడు సైతం తన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక విధంగా పై జానపద విజ్ఞానాంశాల్ని అలవరచుకుంటూనే ఉన్నాడు. (It is not the folk but the folkishness that matters) అన్న అంశాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి.

గ్రామసీమల్లో జానపద విజ్ఞానాంశాలు కన్పిస్తున్నట్టుగానే నగరాల్లో కూడ జానపద విజ్ఞానం ఉందనే విశ్వాసం ఈ 'నగర జానపద విజ్ఞానం' అనే పారిభాషిక పదసృష్టికి దారితీసిందని చెప్పవచ్చు. 'నగరం' అన్న పదసృష్టి కేవలం నేడు పారిశ్రామిక విప్లవం పరిణామంగా రూపుదిద్దుకొన్నట్టు భావించవచ్చు.

జానపద విజ్ఞానం శాస్త్రీయంగా అధ్యయనం చేసే పద్ధతుల్ని మనం పాశ్చాత్యుల నుండే స్వీకరించాం. అలాగే 'నగర జానపద విజ్ఞానం' అనే పదాన్ని కూడా మనం వాళ్ళనుండే స్వీకరిస్తున్నాం.

మనలో 'మార్గ', 'దేశి' అనే వ్యత్యాసం ఉంది. ఇది 'నగరం', 'గ్రామం' అనే భేదానికి అనుగుణంగా ఉంది. నన్నయాది ప్రాచీన కవుల్లో శిష్టులు, జానపదుల విషయంలో నిర్దిష్టమైన అభిప్రాయం ఉన్నట్టు మనం గమనించవచ్చు. అయితే ఈ అభిప్రాయం కేవలం సాహిత్యానికి సంబంధించిందే కాని జనుల జీవన విధానానికి సంబంధించింది మాత్రం కాదనేది స్పష్టం.

జానపద విజ్ఞానాన్ని నిర్వచించేటప్పుడు 'జానపదం' అనే పదానికి(Country,Which is opposite to the town or city) అనే అర్థాన్ని పరిగణనకు తీసుకున్నాం. అంటే 'గ్రామానికీ' 'నగరానికీ' భిన్నత్వం

ఉందన్నమాట. నగర వాతావరణానికి భిన్నంగా గ్రామాల్లో నివసించేవాళ్ళ జీవన విధానం, సంస్కృతి జానపద విజ్ఞానం అనిపించుకుంటుంది.

పదహారో శతాబ్దం తర్వాత పాశ్చాత్యదేశాల్లో విజ్ఞాన, ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో జరిగిన అభ్యుదయం కారణంగా నగరాలు సమృద్ధంగా పెరగనారంభించాయి. ఇవి జానపదులకు భిన్నంగా నిలిచాయి. ఇలాంటి నాగరికుల్లో కూడా జానపద విజ్ఞానానికి చెందిన ఆ సమానాంశాలు పండితులు గుర్తించడం వల్ల ఇది 'నగర జానపద విజ్ఞానం' అనిపించుకుంటుంది. అజ్ఞాన కర్తృత్వం, నిరక్షరాస్యత అనేవి జానపద విజ్ఞానం విశిష్ట లక్షణాలు, అలాగే నగరాల్లో గోడలమీద వ్రాయబడ్డ వ్రాతలు, బొమ్మలు (mural writings), Jokes, Greeting Cards మొదలైన వాటిని 'లిఖిత జానపద విజ్ఞానం' లేదా ' నగర జానపద విజ్ఞానం'గా అధ్యయనం చేయడం జరుగుతోంది.

ఆంగ్ల భాషాసంస్కృతుల ప్రభావం వల్ల మనదేశంలో కూడా నగరాల్లో సామాజిక వ్యవస్థ కొత్తగా రూపుదిద్దుకున్నది. నగరాల చుట్టూ ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. ఫలితంగా భుక్తికోసం ఉద్యోగాలను వెతుక్కుంటూ గ్రామవాసులు నగరాలకు వలసరావడం ఆరంభించారు. వాళ్ళతోపాటు జానపద విజ్ఞానాంశాలు నగర జానపద విజ్ఞానంగా మారాయి.

నగరాలు ఎంత ఆధునికత్వాన్ని సంపాదించుకొన్నా బాగా ఆలోచిస్తే 'జానపదత్వం' అనేది ఇంకా నగరాలనుండి తొలగిపోలేదు. నేటి అత్యాధునిక విజ్ఞానం నగరవాసుల్ని సుఖమయ ప్రపంచంలోకి



XI Std Telugu Chap_15.07.2018.indd 37 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తీసుకెళ్ళడానికి ప్రయత్నించినా అది పూర్తిగా వాళ్ళని జానపదత్వం నుండి తొలగించలేక పోతోంది. అందువల్లే నగరవాసుల్లో ఉన్న విజ్ఞానాంశాలను అధ్యయనం చేయడం జరుగుతోంది.

సంప్రదాయ బంధంలో మానవుడు అనాదినుంచీ బంధింపబడి వస్తూనే ఉన్నాడు. సంప్రదాయ పంజరంలో చిక్కుకుపోయిన ఈ మానవుడికి నమ్మకాలు, కట్టుబాట్లు, అలవాట్లు, పద్ధతుల్ని త్రెంచుకోవాలనే కోరిక కానీ, అంతకంటే అవకాశం కానీ నేటి ఆధునిక ప్రపంచంలో లభించడంలేదు. అలా అని నగరవాసులందరూ సంప్రదాయాన్ని జీర్ణించుకొన్నవారని చెప్పడానికి వీల్లేదు.

నగర జానపదవిజ్ఞానం నగరాల్లో పుట్టిందికాదు. అయితే దాన్ని నగరానికి ప్రాకిన జానపదంగా భావించాలి. సంప్రదాయం అనేది ఒక విశ్వాసం. రక్తగతంగా మనలో జీర్ణించుకొన్న ఒక నమ్మకం. ఈ సంప్రదాయానికి మూలం జానపదం. జానపదులలాగానే నగరవాసులు కూడా ఈ సంప్రదాయాన్ని తమ జీవితంలో అలవచరుకొంటూ వస్తున్నారనడానికి అనేకంగా ఉదాహరణాలు కన్పిస్తాయి. ఈ జానపద విజ్ఞానాంశాలను గమనిస్తే నగరాల్లోను జానపదత్వం ఎలా వేరుదన్నివుందో గ్రహించవచ్చు.

నగరాల్లో నివసిస్తున్న విద్యావంతుల ఇళ్ళల్లో ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సంప్రదాయబద్ధబమైన ఆచరణ వంశపారపర్యంగా వస్తూండడాన్ని గమనించవచ్చు. నగరవాసుల్లో ఆస్తికులూ ఉన్నారు. నాస్తికులూ ఉన్నారు. దైవభక్తి కలిగి, అత్యాధునికంగా కట్టించుకున్న వాళ్ళ ఇళ్ళల్లో కూడా ప్రత్యేకంగా 'దేవుడిల్లు'ను మనం చూడవచ్చు. ఆ దేవుడింటికి మామిడాకుల తోరణాలను లేదా ప్లాస్టిక్ తోరణాలను, వత్తుల దీపాలను లేదా విద్యుత్ బల్బులను అలంకరింపచేస్తున్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా దేవుడి ఫోటోలను ముఖ్యంగా గణపతి, లక్ష్మిఫోటోలను ఉంచి ఆరాధిస్తున్నారు. శుక్రవారాల్లో మనం ఈ పూజల్ని గమనించవచ్చు. అలాగే దైవ ప్రార్థనతోనే స్కూళ్ళు ప్రారంభం కావడం, ఏ కార్యక్రమం మొదలుపెట్టినా దేవుడి ప్రార్థనతోనే ఆరంభంకావడం నాగరికుల్లో దేవుడిమీదున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని చెప్పకనేచెప్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన 'అష్టగ్రహకూటమి', 'సంపూర్ణ సూర్యగ్రహణం' నగరవాసుల్ని కూడా భయభ్రాంతులకి లోనుచేశాయి. జానపదుల్లో ఉన్నట్టుగానే నాగరికుల్లో శుభాశుభ శకునాలు కన్పిస్తాయి. ఎక్కడికైనా బయల్దేరేటప్పుడు పిల్లి ఎదురవుతే లేదా ఎవరైనా తుమ్మితే అశుభంగా పరిగణించడం నగరవాసుల్లో కూడా కన్పిస్తుంది.

బెంగళూరు గ్రామదేవత అణ్ణమ్మ. అణ్ణమ్మ ఉత్సవాలను బెంగుళూరు నగరం అంతటా జరుపుకుంటూ ఉండడం గమనించదగ్గ విశేషం. ఊరేగింపులో నాట్యంచేయడం, వాద్యాలను ఉపయోగించడం, అలాగే బెంగుళూరు కరగ నృత్యం. ఈ సంప్రదాయం చాలా కాలంగా ప్రాచుర్యంలో ఉంది.

వినాయకుడి ఉత్సవాలను బొంబాయి, హైదరాబాదు, బెంగుళూరు మొదలైన మహానగరాల్లో మహా వైభవంగా జరుపుతారు. జానపదుల నాటకాలు, హరికథలు, నృత్యాలు ఈ ఉత్సవంలో భాగంగా ఉంటాయి. అలాగే కలకత్తా నగరంలో దుర్గోత్సవాలను మహావైభవంగా జరుపుకుంటారు.

వైద్యులు, శాస్త్రజ్ఞులు, విజ్ఞానులు సైతం దసరా పండుగ సందర్భంగా ఆయుధపూజనాడు తమ ఉపకరణాలని శుభ్రంచేసి పూజచేసే పద్ధతిని నేటికీ కొనసాగిస్తున్నారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 38 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

నాగదేవత ప్రతిరూపాలైన శిలలను (రాళ్ళను) ఆరాధించడం. పుట్టల్ని పసుపు కుంకుమలతో పూజించడం, తులసి చెట్లను గృహప్రాంగణంలో ఉంచుకొని రోజూ పూజచేయడం అశ్వత్థ వృక్షానికి ప్రదక్షణ చేయడం కేవలం జానపదులే కాదు నగరవాసులు కూడా చేస్తూ ఉండడం గమనించవచ్చు.

జనపదాల్లో బాలిక ఋతిమతి అయినప్పుడు పెళ్లిళ్ళ సందర్భాల్లోను ఆచరించే ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వేడుకలు, పాడబడే పాటలు, పట్టణాల్లోను, నగరాల్లోను శిష్టులు కూడా ఆచారిస్తూ ఉండడం గమనిస్తే జానపదత్వానికి జనపదాలు, నగరాలు అన్నభేదం లేదని ఋజువుచేస్తాయి.

ప్రతిరోజు ఇంటిముందు నీళ్లు చల్లి ముగ్గులు వేయడం, పండగ పబ్బాల సమయంలో కొత్త గుడ్డలను ధరించి దేవాలయాలను దర్శించడం, మరణించినవాళ్లకి శ్రాద్ధకర్మలు చేయడం, నగరవాసుల్లోను ఉన్న సంప్రదాయాలే. పిల్లలకు పేర్లు పెట్టే సమయాల్లో (నామకరణం) ఊయలను అలంకరించడం, పద్ధతులు, పాటలు పాడడం మొదలైన జానపదుల సంప్రదాయాలు నగరాల్లోను ఉన్నాయి.

'సామెతలేని మాట ఆమెతలేని ఇల్లు'అన్నట్టుగా నాగరకుడు సైతం ఇతరులతో వ్యవహరించేటప్పుడు ఎప్పుడో ఒకప్పుడు సామెతలను ప్రయోగిస్తూనే ఉన్నాడు. జానపద సాహిత్యాన్ని అనుకరిస్తూ నగరాల్లోను నాగరికులు సామెతలనే కాక పొడుపు కథలను కూడా కట్టి ప్రచారంలోకి తీసుకొని వస్తుండడం మనం గమనిస్తున్నాం.

పై విషయాలను గమనిస్తే ఎం.హార్మన్ చెప్పినట్టుగా జానపద విజ్ఞానం ఏ వస్తువులో అయినా, ఏ వ్యక్తిలో అయినా లేదా సమూహంలో అయినా, ఏ సమయంలో అయినా లేదా ఏ స్థలంలో అయినా కన్పించవచ్చు. సి.ఎఫ్.పాటర్ 'Folklore is a lively fossil which refusesto die' అన్న విషయాన్ని మనం ఇక్కడ గమనించాలి

పాశ్చాత్యుల్లో శుద్ధనగరాల్లో లేదా గ్రామాలు "నగరం – జానపదం" అనే పారిభాషిక పదాల కల్పనకు అధిక ప్రాధాన్యం కన్పించినట్టుగా మనలో జనపదాలకు, నగరాలకు పెద్ద తేడా కన్పించదు. ఈ తేడా అంతా ఆధునిక జీవన విధానంలోనే కన్పిస్తుంది. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడానికి మనం ప్రత్యేకంగా "నగరజానపద విజ్ఞానం" అనే పదాన్ని ఉపయోగించవలసి వస్తుంది.

సాహిత్యం, రాజకీయ ఉద్దేశాలకు అనుగుణంగా జానపద మాధ్యమంగా బుర్రకథల్ని విద్యావంతులు ఉపయోగించడం మొదలైన అంశాలను మనం అధ్యయం చేయాల్సిన అవసరం ఉంది. ఇలా నగరాల్లో కూడా ఉన్న జానపద విజ్ఞానాంశాలను మనం గమనించి అధ్యయనం చెయ్యాలి. .

## అభ్యాసవేదిక

### అర్థాలు

విశ్వాసం = నమ్మకం, ఆమెత = విందు, అశ్వత్థవృక్షం = రావిచెట్టు, వ్యత్యాసం = తేడా, ప్రాంగణం = ముంగిట, నాస్తికుడు = దేవునిపై నమ్మకం లేనివాడు, సంప్రదాయం = ఆచారం, పాశ్చాత్య దేశాలు = విదేశాలు, అశుభం = చెడు, మార్గ(కవిత్వం)సాహిత్యం = లక్షణబద్ధమైన (కవిత్వం) సాహిత్యం, ప్రాచుర్యం = వాడుక.



XI Std Telugu Chap_15.07.2018.indd 39 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

అత్యాధునికం

అభ్యుదయం

దేవుడిల్లు

విజ్ఞానాంశం

శుభాశుభం

కార్యాలయం

దుర్గోత్సవం

ప్రత్యేకం

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

శుభాశుభము

అశ్వత్థవృక్షం

దైవభక్తి

జానపద విజ్ఞానం

అష్టగ్రహకూటమి

శుభశకునం

హరికథ

## ప్రశ్నలు

1. జానపదం అనగానేమి?
2. జానపద విజ్ఞానాంశాలు – నగర జానపద విజ్ఞానంగా ఎట్లు రూపొందింది?
3. జానపదులకు – నగరవాసులకు గల పోలికలను రాయండి?
4. 'జానపదత్వం'ఇంకా నగరాలనుండి తొలగిపోలేదు – వివరించండి?
5. నగర జానపద విజ్ఞానం అనగానేమి?

## విద్యార్థులకు సూచన

జానపదుల జీవన విధానాలను తెలిపే గ్రంథాలను చదవండి

## ఉపాధ్యాయులకు సూచన

జానపదుల కళలను సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయండి



XI Std Telugu Chap_15.07.2018.indd 40 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 3

# 3.3 బలిచక్రవర్తి

**ఉపవాచకం**

ఆడినమాటకై తన రాజ్యాన్ని, సర్వస్వాన్ని అర్పించిన దానవీరుడు బలిచక్రవర్తి. ఆడితప్పడం కన్నా పాపం మరొకటి లేదని, సత్యానికి కట్టుబడి బతకడమే మానధనులకు మంచిమార్గమని, గురువుకు తననిశ్చయాన్ని తెలిపిన దానశీలి బలిచక్రవర్తి. సత్యవాక్కు పాలన యొక్క విశిష్టతను బలిచక్రవర్తి వృత్తాంతం మనకు తెలుపుతుంది.



దేవతలు, రాక్షసులూ కలసి పాలసముద్రాన్ని మథింపగా అమృతము లభించింది. దాన్ని దేవతలు విష్ణువు సహాయంతో రాక్షసులను వంచించి తీసుకొన్నారు. అందుకు రాక్షసులు కోపావేశములతో బలి నాయకత్వములో దేవతలును ఎదిరించిరి. బలి హిరణ్యకశిపుడనే రాక్షసుని కుమారుడైన ప్రహ్లాదునికి మనముడు. బలి ప్రహ్లాదుని కుమారుడైన విరోచనునకు కుమారుడు. బలి దేవతలకు ప్రభువగు ఇంద్రునిచే రణరంగమున ఓడిపోయి శుక్రుని శిష్యుడై అతనిని సేవించాడు. బలి గురువుల యెడ మిక్కిలి భక్తిని చూపుచుండెను. శుక్రుడాతనిచే "విశ్వజిద్యాగాన్ని" చేయించాడు. బలికి హెూమాగ్ని నుండి రథమూ, సూర్యుని గుఱ్ఱములు వంటి గుఱ్ఱములూ, సింహపుజెండా, విల్లూ, అమ్ములపొది కవచమూ లభించాయి. బలికి అతని తాత ప్రహ్లదుడు వాడిపోని మాలికనిచ్చెను. పర్వత శిఖరముపై మండుచున్న దావాగ్నివలె ప్రకాశించుచుండెను. బ్రాహ్మణులకు అనేక దానములు చేసి వారి ఆశీస్సులను పొందెను. పెద్దలకు మ్రొక్కెను. విశిష్టదేవతలును భక్తితో హృదయము నందే పూజించెను. పరమ పవిత్రుడైన తన తాతయగు ప్రహ్లదునికి శిరస్సు వంచి నమస్కరించెను. అన్ని ఆయుధములును ధరించి ఇంద్రుని జయింపగోరి అమరావతికి బయలుదేరెను. బలి ఇంద్రునిపై పగతీర్చుకొనడానికి దేవేంద్రుని రాజధాని అమరావతిపై దండెత్తాడు. ఇలాంటి మార్పులు జరుగుతుండగా బృహస్పతి ఇంద్రునికి యుపదేశ వాక్యములు అనేకం చెప్పెను. శత్రువును పోరుటకు సమయము కాదు. ఒకవేళ యుద్ధమునకు పోయిన యెడల శత్రువుతో



XI Std Telugu Chap_15.07.2018.indd 41 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

సమానమున పోరవలెను. విజయము పొందవలెను. లేదా రణరంగమున మరణించాలి. ఇవి ఏవియు నీకు కుదరవు. ఇప్పుడు సమయం కాదు. కావున ఈచోటు విడిచి వెళ్ళిపో అని చెప్పగా కామరూపులైన దేవతలు రాక్షసుల కంట పడకుండ అమరపురిని విడిచి మరొక స్థలమునకు పోయిరి. బలిచక్రవర్తి శత్రువులు విడిచిపెట్టిపోయిన అమరావతిని ప్రవేశించి ముల్లోకాలనూ వశం చేసుకొన్నాడు. బలి విశ్వవిజేయుడై చాలా కాలము రాజ్యము చేయసాగెను. శుక్రుడు బలిచే నూరు అశ్వమేధయాగాలు చేయించాడు.

అదే సమయమునందు దేవతల తల్లి అదితి కశ్యప ప్రజాపతికి భార్య. తన బిడ్డలైన దేవతలు రాజ్యభ్రష్టులయినారని దేవతల పట్టణమును రాక్షసులు లాగికొనుటయు, దేవతలు దిక్కులేక ఇతర స్థలములందు ప్రచ్ఛన్నముగా కాలము గడుపుటయు చూచి మిక్కిలి దు:ఖించింది.

రాక్షసులు అదితికి అక్కయైన దితి సంతానము. 'దితి' కూడా కశ్యపుని భార్యయే. కశ్యపుడు అదితిని విచారించవద్దని చెప్పి, తరువాత విష్ణుమూర్తిని ఆరాధించమని 'పయోభక్షణము' అనే వ్రతాన్ని అదితికి ఉపదేశించాడు. ఆమె భర్త చెప్పిన నియమాదులనుసరించి వ్రతము పూర్తిచేయగా శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమయ్యెను. అప్పుడు అదితి తన కన్నబిడ్డల కష్టాన్ని తీర్చమని విష్ణువును కోరడం జరిగినది. దానికి విష్ణువు రాక్షసులను బలంతో కాక ఉపాయంతో మాత్రమే చంపవచ్చు అని చెప్పి, తాను ఆమెకు కుమారునిగా పుట్టెదనని చెప్పాడు. నీవు విచారింపకుము. నేను నీ భక్తికి మిగుల సంతోషించితిని. నన్ను నీ మనస్సున ఉంచుకొని నీ భర్తను సేవింపుము నేను నీ గర్భమున ప్రవేశింతును. అని విష్ణువు చెప్పి ఆమెకి ఆనతిచ్చి అంతర్ధానయ్యెను.

తరువాత అదితి, కశ్యపుని దయతో గర్భవతి అయ్యెను. శ్రీ మహావిష్ణువు అదితి గర్భం నుండి శ్రావణ ద్వాదశినాడు శ్రవణ నక్షత్రమున అభిజిన్ముహూర్తమున సమస్త లోకాదీశ్వరుడగు శ్రీహరి వామనరూపమున పుత్రుడై జన్మించెను. ఆ దేవుడు శంఖుచక్రాదులతో జన్మించాడు. తరువాత తన దివ్య స్వరూపాన్ని వదిలి, బ్రహ్మచారిగా వామనునిగా రూపం ధరించాడు. కశ్యప ప్రజాపతి వామనునికి ఉపనయనము చేశాడు.

బలిచక్రవర్తి గొప్ప దానవీరుడని తెలిసి వామనుడు బలి చేస్తున్న యజ్ఞశాలకి బయలుదేరటం ప్రారంభించాడు. తల్లితండ్రుల దగ్గర దీవెనలు పొంది శుభముహూర్తమున బయలుదేరెను. దయనీయావస్థలో వున్న ఇంద్రుని రక్షించడానికి నారాయణుడంతటివాడు పేదరికము వహించి బలిచక్రవర్తి వద్దకు భిక్షకై బయలుదేరినాడు. సిరియురమున్ గల ఆ మహానీయుడు ఇంద్రుని కొరకై రాక్షసుని యాచించుటకు పోవలసి వచ్చెను. పరులకి హితము చేయదలచిన ప్రభువులకైనను యాచించుట గొప్ప భూషణము వంటిదే కదా! అపుడు సర్వప్రపంచములను తన కుక్షిలో భరించు ఆ వామనుని బరువును మోయలేక భూమి క్రుంగిపోయినది. భూమిని మోయు సర్పరాజు ఒక ప్రక్కకు వ్రొగ్గెను.

తరువాత వామనుడు బలిచేస్తున్న యజ్ఞశాలకు ప్రవేశింపగా పుట్టువెన్నడను ఎరుగని యా పొట్టి వడుగునకు సభలోకి పోవునపుడు ఉద్గాతలు చేయు సామగానము చెవులకింపుగా వినబడినది. ప్రభూ రాజ్యము వున్నందులకు పూజ్యులైనవారికిని, యాచకులకును, భూసురులకును సమృద్ధిగా దానము చేయవలయును. నేను ఇదివరకెన్నడును నిన్ను యాచించి యెరుగను. నాకు తొలి కోరిక ఇదియే తుది కోరిక ఇదియే! తనకు సొమ్ములూ, భూములు అక్కరలేదనీ నాకు కుటుంబములేదు. ఒంటరివాడును మూడు అడుగులనేల మాత్రము నిమ్ము. నాకు ధనమక్కరలేదు. అది యిచ్చినచో తృప్తిపడతానని వామనుడు బలితో చెప్పాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 42 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఆ పొట్టి బ్రహ్మచారి పలికిన యీ మాటలు విని గొప్పదాతయైన బలిచక్రవర్తి నీవు యడుగునది నాకు సముచితముగా లేదు. దాన మడుగువారు దాత యొక్క గొప్పతనమును గమనించియుండాలి. మూడడుగుల నేల నడుగుట నాకే సిగ్గుచేటగుచున్నది. ఇంకా ఎక్కువగా అడగమనీ బలి చెప్పాడు. ఆశకు అంతులేదని, తనకు మూడు అడుగుల నేల ఇస్తే, అదియే బ్రహ్మాండముగా గ్రహింతును, సంతోషిస్తానని వామనుడు చెప్పాడు.

ఆ పొట్టివటువు యిట్లు పలుకగా బలిచక్రవర్తి యతడు కోరిన భూమిని దానము చేయుటకు జలధారను విడుచుటకై జలకలశమును చేతితో పట్టుకొనగా రాక్షసగురువైన శుక్రాచార్యుడిట్లు పలికెను. వామనుడు బ్రాహ్మణుడుకాదనీ, దేవతల కార్యాన్ని సాధించడానికి విష్ణువే వామనునిగా వచ్చాడనీ, అదితి ప్రార్థన వలన కశ్యపునకు అదితికి పుత్రుడై జన్మించెను. ఈ విషయము తెలియకుండా ఇతడు అడిగిన నేల ఇచ్చెదనని చెప్పితివి. అట్లిచ్చిన యెడల మీ దైత్యసంతతికి ఉపద్రవము కలుగక తప్పదు. నీ సంపద, నీ తేజస్సు, నీ నెలవు నీ యైశ్వర్యము వీటి నన్నింటిని నిన్ను మోసగించి ఇతడు ఇంద్రునకిచ్చును. నీవు దానము చేసినచో ఇతడు తన శరీరము పెంచి తన పాదములతో లోకముల నన్నింటిని ఆక్రమించును. దానివల్ల నీవు సర్వస్వము కోల్పోతావు. అతడు మూడు అడుగులతో లోకాన్ని మొత్తము కొలుస్తాడని చెప్పాడు. కానీ అతనీ మాటలు చెవికి ఎక్కలేదు. దానికి బలిచక్రవర్తి ఆడిన మాట తప్పను అని చెప్పెను. దానికి గురువైన శుక్రాచార్యుడు నా మాటను అతిక్రమించితివి కావున శ్రీఘ్రకాలములోనే పదభ్రష్టుడవవుదువుగాక అని శపించెను. బలియును గురుశాపతప్తుడైన బలిచక్రవర్తి మానవే ధనముగా గల ఉత్తములు ఏ విధమునైనను బ్రతకగలరు. లేమి కలిగిన సహించగలరు. జీవితము, ధనము నశించినను సరే – మాట తప్పను. అని చెప్పి తరువాత రాక్షసరాజు భార్యయగు వింధ్యావళి ఆ వటుని కాళ్ళు కడుగుటకు బంగారు కలశముతో జలమును తెచ్చెను. బలియును వామనమూర్తిని చూచి ఇటురమ్ము.! నీ వాంఛితమును తప్పక యిత్తును. నీ పాదములను కడుగవలెను ఇటు రారమ్ము! అని పిలువగా శ్రీహరి తన పాదములను చాచెను. ఆయన పాదములును బలి కడిగి, ఆ జలమును శిరస్సుపై చల్లుకొని అతని పూజించి "బ్రహ్మార్పణమస్తు" అని మూడడుగుల నేలను ధారపోసెను. ఆ సందర్భములో ప్రకృతి ఆశ్చర్యపడినది. ఆ సమయమున కలశము నుండి నీటిధార పడకుండా కలశరంధ్రమున శుక్రుడడ్డముగా వుండి ఆపివేసినాడు. ఆ సంగతి తెలుసుకొని వామనుడు కుశాగ్రముతో అతని నేత్రమును పొడిచాడు. అందువల్ల శుక్రునకు ఒక కన్నుపోయింది. తరువాత ఆటంకము లేకుండా బలి ధారపోశాడు. కొద్ది కొద్దిగా మార్పులు సంభవించుతుండగా బలిచక్రవర్తి వచ్చినవాడు విష్ణువని తెలుసుకున్నాడు. శుక్రుని మాటలు విని తనకు చేటు కలుగుతుందని గ్రహించి అయినప్పటికీ ఆ దానము యోగ్యమయినదని భావించి దానం చేశాడు.

లోకంలో బలిచక్రవర్తి వంటి మహాదాత మరొక్క చోట ఉండడు. విష్ణువు అన్ని భూతాలకు అధిపతి, ఆయనకు బలిచక్రవర్తి దానము చేయగానే అన్ని దిక్కులు కళకళలాడాయి. పంచభూతాలు "బలి బలి" అని పొగిడాయి.

భూదానమును ఇచ్చువాడును ఆ దానమును పట్టువాడును కూడా పాపములు నశించి నూరేండ్లు స్వర్గ లోకమున ఇంద్రభోగములు అనుభవింతురు. అందువల్ల ఏ దానమూ భూదానంతో సమానము కాదు. భూదానమిచ్చిన నీకు ఉభయ లోకాల్లోనూ పుణ్యకీర్తులు లభిస్తాయి. నేను అడిగానని చింతించకుండా భూదానము ఇయ్యి. మనస్సులో సంకోచముతో ప్రశ్నింపక ధారపోయుము. సత్యము తప్పక



XI Std Telugu Chap_15.07.2018.indd 43 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కోరినదాని – నిచ్చుట వల్ల మీ కీర్తి నిల్చును. ఈ మూడు అడుగులూ ఇస్తే మాకు ముల్లోకములు ఇచ్చునంతటి సంతోషం కల్గించును అని వామనుడు బలితో అన్నాడు. ఆ పలుకులకు బలిచక్రవర్తి మిక్కిలి ఆనందమును పొంది ఈ "పొట్టి బ్రహ్మచారి ఈ చిట్టి బద్ధులను, తాను పుట్టిన తర్వాతనే నేర్చుకొన్నాడో! లేక పుట్టక ముందే నేర్చుకొన్నాడో? ఇతని పొట్టనిండా మాయలే ఉన్నాయి"అంటూ బలి నవ్వి సంతోషముగా భూమిని దానమొనరించెను.

బలిచక్రవర్తి భూమిని ధారాదత్తము చేయగా గ్రహాలు, మునీంద్రులు, సిద్ధ గంధర్వులూ, యక్షకిన్నరులూ, గరుడులూ, దేవతలు, నాగులు అతని త్యాగమును పొగిడి బలిచక్రవర్తిపై పూలవానలు కురిపించారు. దేవతల విజయదుందుభులు మ్రోగాయి. దానము తీసుకొనిన పిదప ఆ వామనుడు కొంచెం కొంచెం పెరిగి పెద్దవాడై ఆకాశమంత ఎత్తు పెరిగిపోయాడు. చంద్రమండలమును, ధ్రువమండలమును అతిక్రమించి సత్యలోకము వరకును వ్యాపించెను. వామనుడు బ్రహ్మాండమంతా నిండిపోతున్న సమయములో సూర్యబింబము క్రమక్రమంగా అతనికి గొడుగుగా తర్వాత శిరోమణిగా, తర్వాత మకర మండలంగా, తర్వాత కంఠాభరణంగా,ఆ తర్వాత బంగారు భుజకీర్తిగా, అటు తర్వాత కాంతులు చిమ్మే చేతి కంకణంగా తర్వాత మొలలోని గంటగా ఆపైన మేలయిన కాలి అందెగా, చివరకు పాదపీఠంగా ప్రకాశించింది.

## ప్రశ్నలు

1. శుక్రాచార్యునితో బలిచక్రవర్తి జరిపిన ప్రసంగం గురించి రాయండి?
2. వామనునికి బలిచక్రవర్తి దానము చేసిన విధమెట్టిది?
3. వామనుడు విశ్వరూపమును పొందిన విధమెట్టిది?
4. వామనావతార పరమార్థాన్ని వివరించండి?

## రచయిత పరిచయం



XI Std Telugu Chap_15.07.2018.indd 44 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 4

## 4.1 ముత్యాలసరాలు

– గురజాడ అప్పారావు



గురజాడ అప్పారావు 1862 సెప్టెంబరు 21న విశాఖపట్టణం జిల్లా, ఎలమంచిలి తాలుకా, రాయవరం గ్రామంలో కౌసల్యమ్మ వెంకటరామదాసు అనే పుణ్యదంపతులకు జన్మించాడు. 1882లో మెట్రిక్యులేషన్, 1886లో బి.ఏ. పూర్తి చేశారు. 1884లో విజయనగరం మహారాజు కళాశాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పదవి నిర్వహించారు. 1885 అప్పల నరసమ్మతో వివాహం జరిగింది. 1915 సంవత్సరం నవంబరు 30న స్వర్గస్థులయ్యారు.

గురజాడ ముత్యాల సరాలు వెతికి చూచినకొద్దీ రత్నాలు లభించే కవిత్వ సముద్రం. ముత్యాల సరాలలో మూఢ విశ్వాసాలను ఖండించడం, సంఘ సంస్కరణాభిలాష ప్రధానంగా కనిపిస్తాయి. కులభేదాలు, దురాచారాలను శక్తివంతంగా ఎదుర్కొన్నారు. ఆనాడు తోకచుక్క లోకానికి అశుభం కల్గించేదన్న భావన విన్పించేది. ముత్యాల సరాలు ద్వారా ఆ భావన సరికాదని స్పష్టం చేశారు.

'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్న నవయుగ వైతాళికుడు గురజాడ. సమాజంలో మార్పు రావాలంటే స్త్రీలు చైతన్యవంతులు కావాలని విశ్వసించిన సంఘసంస్కర్త.

శ్రీశ్రీ "ఆణిముత్యాలు" పేరుతో రాసిన పీఠికలో 'ఆదికాలంలో తిక్కన, మధ్యకాలంలో వేమన, ఆధునిక కాలంలో గురజాడ ఈ ముగ్గురే మహాకవులని తన దృష్టిలో కవిత్రయాన్ని ప్రకటించారు.

గురజాడకి శాశ్వత కీర్తి తెచ్చినవి 'కన్యాశుల్కం, కొండు భట్టీయం, బిల్హణీయం' అనే నాటకాలు, 'దిద్దుబాటు, మీ పేరేమిటి, పెద్దమసీదు, మెటిల్డా, సంస్కర్తహృదయం' అనే కథానికలు,' దేశభక్తి, పూర్ణమ్మ, కన్యక, మనిషి' మొదలయిన ప్రసిద్ధమైన గేయకథలు. నాది ప్రజల ఉద్యమం అని ఎవరికోసమూ తాను రాజీపడనని చెప్పిన వ్యావహారిక భాషావాది. భాష, భావం, ప్రక్రియ అన్నింటిలోనూ ఆధునికుడు గురజాడ అప్పారావు.

గురాజాడ పుట్టి 2012 సెప్టెంబరు 21 నాటికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురజాడ జయంతిని 'ఆధునిక సాహిత్య దినోత్సవం'గా ప్రకటించింది.

ముత్యాల సరాలు
గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తేటైన మాటల
కొత్త పాతల మేలు కలయిక
క్రొమ్మెరంగులు జిమ్మగా



XI Std Telugu Chap_15.07.2018.indd 45 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మెచ్చనంటా వీవు; నీవిక
మెచ్చుకుంటే మించి పాయెను
కొయ్య బొమ్మలె మెచ్చు కళ్ళకు
కోమలులు సారెక్కునా?

తూర్పు బలబల తెల్లవారెను,
తోక చుక్కయు, వేగు చుక్కయు
ఒడయుడౌ వేవెల్గు కొలువుకు
వెడలి మెరసిరి మిన్ను వీధిని

వెలుగు నీటను గ్రుంకె చుక్కలు
చదల చీకటి కదలబారెను
యొక్కడనొ వొక చెట్టు మాటున
నొక్క కోకిల పలుకసాగెను

మేలుకొలుపులు కోడి కూసెను
విరులు కన్నులు విచ్చి చూసెను
ఉండి, ఉడిగియు, ఆకు లాడగ
కొసరెనోయన గాలి వీచెను

పట్టమున పదినాళులుంటిని
కార్యవశమున పోయి; యచ్చట
సంఘ సంస్కరణ ప్రవీణుల
సంగతుల మెలగి,

యిల్లు జేరితి నాటి వేకువ
జేరి ప్రేయసి నిదుర లేపితి
"కంటివే" నేనంటి, మింటను
కాముబాణం బమరియున్నది

తెలిసి దిగ్గనలేచి, ప్రేయసి
నన్నుగానక, మిన్నుగానక
కురులు సరులను కుదురు జేయుచు
ఓరమోమిడ, బల్కితిన్

ధూమకేతువు కేతువనియో
మోము చందురుడలిగి చూడడు?
కేతువాయది? వేల్పులలనల
కేలి వెలితొగ కాంచుమా!

అరుదుగా మిను చప్పరంబున
చొప్పు తెలియని వింత పొడమగ
చన్న కాలపు చిన్న బుద్ధులు
బెదరి యెంచిరి కీడుగా

అంతె కాని రవంతయైనను
వంతనేగతి కూర్చ నేర్చునె
నలువ నేరిమి కంతు యిదియన
నింగి తొడవయి వ్రేలుచున్

కవుల కల్పన కలిమి నెన్నో
వన్నె చిన్నెలు గాంచు వస్తువు
లందు వెట్టి పురాణ గాథలు
నమ్మ జెల్లునె పండితుల్

కన్ను కానని వస్తుతత్త్వము
కాంచనేర్చరు లింగిలీజులు
కల్లనొల్లరు; వారి విద్యల
కరచి సత్యము నరసితిన్

దూర బంధువుయితడు భూమికి
దారి బోవుచు చూడవచ్చెను
దెబ్బ దెనుబది యేండ్ల కొక తరి
నరుల కన్నుల పండువై

తెగులు కిరవని కతల పన్నుచు
దిగులు జెందు టదేటి కార్యము
తలతు నేనిది సంఘ సంస్కరణ
ప్రయాణ పతాకగాన్



XI Std Telugu Chap_15.07.2018.indd 46 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చూడు, మునుమును మేటి వారల
మాటలనెడి మంత్ర మహిమను
జాతి బంధములన్న గొలుసులు
జారి సంపద లబ్బెడున్

యెల్లలోకము వొక్క యిల్లై
వర్ణభేదము లెల్లకల్లై
వేల నెరుగని ప్రేమ బంధము
వేడుకలు కురియ

మతము లన్నియు మాసిపోవును
జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును
అంత స్వర్గ సుఖంబు లన్నవి
యవని విలసిల్లున్

మొన్న పట్టణమందు ప్రాజ్ఞులు
మొట్ట మొదటిది మెట్టు యిది యని
పెట్టినా రొక విందు జాతుల
జేర్చి, వినవైతే

అంటినే నిట్లంత ప్రియసఖి
యేమి పలుకక యుండి యొక తరి
పిదరు కన్నుల నీరుకారుచు
పలికె నీ రీతిన్

వింటి, మీ పోకిళ్ళు వింటిని
కంట నిద్దుర కానకుంటిని
యీ చిన్న మనసును చిన్న బుచ్చుట
యెన్నికని యోచించిరో

తోటి కోడలు దెప్పు; పోనీ
సాటి వారోదార్చె; పోనీ
మాటలాడక చూచినవ్వెడి
మగువకే మందున్

తోడు దొంగని అత్తగారికి
తోచెనేమో యను గుందితి
కాలగతి యని మామలెంతో
కలగ సిగ్గరినై

చాలునహా! మీ చాకచక్యము
చదువు కిదె కాబోలు ఫలితము
ఇంత యగునని పెద్ద లెరిగిన
యింగిలీషులు చెపుదురా?

కోట పేటల నేల గలరని
కోటి విద్యలు మీకు కరిపిరి
పొట్ట కూటికి నేర్పు విద్యలు
పుట్టకీట్లు కదల్చెనా

కట్టుకున్నది యేమికానీ
పెట్టి పొయ్యక పోతె, పోనీ
కాంచి పెంచిన తల్లిదండ్రుల
నైన కనవలదో?

కలసి మెలగిన యంత మాత్రనె
కలుగబోదీ యైక మత్యము
యేదొవొక కన్నె నెవతెనొ
మరులుకొన రాదో?

అనుచు కోపము నాపజాలక
జీవితేశ్వరి సరులు నామై
చరచి చనె క్రొమ్మెరుగు చాడ్పున
మనసు వికలముగాన్

తూర్పు బల్లున తెల్లవారెను
తొకచుక్క యదృశ్యమాయెనా
లోకమందలి మంచి చెడ్డలు
లోకు లెరుగుదురా?

## భావాలు



XI Std Telugu Chap_15.07.2018.indd 47 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1 తేటయైన మాటలను ఏరుకొని, కొత్తపాతలను చక్కగా కలిపి కొత్త కాంతులు వెదజల్లేటట్లు ముత్యాలసరాలను గుచ్చుతాను

2. కొత్తపాతలను కలిపి ముత్యాలసరాలు రాస్తే, కొందరు మెచ్చుకోరని అంటావు. వారు మెచ్చుకోకపోతే పోయిందేమీ లేదు. కర్రబొమ్మల్ని చూసి మెచ్చుకొనే కళ్ళకు అందమైన స్త్రీల సౌందర్యము నచ్చదు కదా!

3. తూర్పున భళ్ళుమని తెల్లవారింది. తోకచుక్క, వేగుచుక్క ఆకాశ వీధిలో ప్రత్యక్షమయ్యాయి. తమ ప్రభువైన సూర్యుని సేవకు అవి బయలుదేరాయి.

4. నక్షత్రాలు వెలుగు అనే నీటిలో మునిగాయి. అనగా నక్షత్రాలు అస్తమించాయి. ఆకాశం నుండి చీకటి ప్రయాణం కట్టింది. చెట్టు చాటునుండి కోకిల కూసింది.

5. కోడిమేలుకొలుపులు పాడింది. పూవులు కళ్ళు విప్పి చూచాయి. కదలుదామా, వద్దా అన్నట్లు ఆకులు కదిలాయి. గాలి మెల్లగా వీచింది.

6. పట్టణానికి పనిమీద వెళ్ళి పదిరోజులు అక్కడ ఉన్నాను. అక్కడ సంఘసంస్కార వాదులతో శ్రేష్ఠులతో కలిసిమెలసి తిరిగాను.

7. ఆ రోజు తెల్లవారుజామున ఇంటికి వచ్చాను. నా ప్రియురాలిని లేపాను. ఆకాశంలో మన్మథబాణం కనబడుతోంది చూశావా? అని నేను నా నెచ్చెలిని అడిగాను.

8. నా నెచ్చెలి వేగంగా లేచింది నా వంకా, ఆకాశం వంకా చూడకుండా ముఖం పక్కకు తిప్పుకుంది. అప్పుడు నేను ఇలా అన్నాను.

9. చెలీ! ఆకాశంలో కనబడేది కేతుగ్రహం అనుకున్నావేమో? అందుకేనేమో, నీ ముఖం అనే చంద్రుడు కోపించి, నా వైపు చూడడం లేదు. అది కేతువు కాదు. అది దేవతాస్త్రీలు ఆటలాడుకునే తెల్లని కలువపువ్వు అటువైపుచూడు.

10. ఆకాశమనే పందిరిపై వింతగా జాడతెలియని వింత (తోకచుక్క) కనబడితే. మందబుద్ధులు దాన్ని చూసి భయపడి, అది కీడు కల్గిస్తుందని భావించారు.

11. తోకచుక్క కొంచమైనా కీడుచేయదు. ఇది బ్రహ్మసృష్టిలో నేర్పరితనానికి పొలిమేర. తోకచుక్క ఆకాశానికి అలంకారమై ఒప్పుచున్నది.

12. ప్రాచీనపురాణాలనూ, దానిలో చెప్పినట్లు తోకచుక్క కీడును కల్గిస్తుందని నమ్మకూడదు. పురాణాలలో చెప్పినవి వెర్రికథలు.

13. ఆంగ్లేయులు మనము కన్నులలో చూసితెలుసుకోలేని వస్తువుల స్వభావాన్ని తెలిసికోవడంలో గొప్పనేర్పు కలవారు. వారు అబద్ధాన్ని అంగీకరించరు. నేను ఆంగ్లేయ విద్యలను నేర్చుకుని సత్యాలను తెలుసుకున్నాను.

14. ఈ తోకచుక్క మన భూమికి దూరపు చుట్టము. ఈ దారినే పోతూ, మనలను చూడ్డానికి వచ్చాడు. మనుషులకన్నులకు పండగ చేస్తూ 70 లేక 80 ఏళ్ళకు ఒకసారి ఇతడు భూమికి వస్తాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 48 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

15. తోకచుక్కవల్ల రోగాలు వస్తాయని భయపడడం మంచిదికాదు. నేను ఈ తోకచుక్కను సంఘసంస్కరణ యాత్రలో చేతధరించే జెండాగా భావిస్తున్నాను.

16. గొప్పవారి మాటలు అనే మంత్రాల మహిమతో, ప్రపంచంలోని వివిధజాతుల మధ్య సంబంధాలు అన్న గొలుసు బంధాలు తెగిపోయి సంపదలు విస్తరిస్తాయి.

17. లోకాలన్నీ ఒకే ఇల్లుగా కలిసి, కులబేధాలు అన్నీ నశించి హద్దులు లేని పరస్పర ప్రేమబంధము, సంతోషాన్ని కలిగించగా

18. ప్రపంచంలోని మతములన్నీ నశించి అందరూ ఒకటైపోతారు. ఒక్క జ్ఞానము మాత్రము వెలుగులను ఇస్తుంది. అప్పుడు భూమిపై జనానికి స్వర్గ సుఖాలు కలుగుతాయి.

19. ఈ మధ్య పట్టణంలో, ప్రజలందరిలో ఐక్యతను తీసుకురావడానికి ఇదే మొదటి మార్గమని భావించి వివిధ జాతులవారికి అందరికీ ఒకే చోట విందుకు ఏర్పాటుచేశారు.

20. నేను పైన చెప్పినట్లు నా భార్యతో చెప్పాను. అప్పుడు నా నెచ్చెలి ఏమీ మాట్లాడకుండా ఉండిపోయింది. ఒకసారి కన్నుల నుండి కన్నీరు కారుస్తూ నాతో ఇలా అంది.

21. మీ చెడు నడవళ్ళను గురించి నేను విన్నాను. విన్ననాటి నుండి నాకు కంటికి నిద్రరావడం లేదు. ఈ నా చిన్న మనస్సును చిన్నబుచ్చుటం వల్ల మీకు కీర్తి వస్తుందని భావించారా?

22. నా తోడికోడలు నన్ను దెప్పిపొడిచింది. పోనీలెండి నా సాటివాళ్ళు నన్ను ఓదార్చారు. అవన్నీ ఎలాగో ఓర్చుకున్నాను. కానీ, ఒకామె ఏమీ మాట్లాడకుండా, నన్ను చూసి నవ్వింది. ఆ బాధను ఎలా సహిస్తానో చెప్పండి.

23. నేను మీతోపాటు తోడుదొంగను అని అత్తగారికి అనిపించిందేమో! అని బాధపడ్డాను. ఇదంతా కాలంలో వచ్చిన మార్పు ప్రభావమని మామగారు లోలోపల కలత చెందుతుండగా సిగ్గువిడిచి ఉన్నాను.

24. ఆహా! మీ చాకచక్యము ఇంక చాలించండి. మీరు చదువుకున్న చదువుకు ఇదా ఫలితము. మీరు ఇలా అవుతారని తెలిస్తే ఇంగ్లీషు చెప్పించేవారేనా! చెప్పండి.

25. మీరు కోటలనూ, పేటలనూ పాలించగలరని తలచి మీకు పెద్దలు ఇన్ని విద్యలు నేర్పించారు. తిండి తిప్పలకోసం నేర్చుకున్న విద్యలు పుట్టగోడలనే కూల గొట్టాయి.

26. మీరు మీ భార్యను పట్టించుకోవడం లేదు. పోనీలేండి. ఆమెకు ఏమీ నగలు వగైరా పెట్టలేదు. పోనీలేండి. నేను ఎలాగో సర్దుకుంటాను. కానీ మీరు మిమ్మల్ని కనిపెంచిన తల్లిదండ్రుల గురించయినా పట్టించుకోవాలి కదా!

27. ప్రజలందరూ కలసిమెలసి విందు భోజనం చేసినంత మాత్రం చేత ఐకమత్యం కలుగదు. ఏదో ఒక పరాయి పిల్లను ప్రేమించి పెళ్ళిచేసుకుంటే మంచిదేమో! అప్పుడు ఐకమత్యం కలుగుతుందేమో.

28. అంటూ కోపం ఆపుకలేక నా భార్య తన మెడలోని హారాలు నా శరీరానికి తగిలేలా కొట్టి, కొత్త మెరుపులా వెళ్లిపోయింది. నా మనస్సంతా చెదిరిపోయింది.



XI Std Telugu Chap_15.07.2018.indd 49 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

29. తూర్పుదిక్కున హఠాత్తుగా తెల్లవారింది. తోకచుక్క కనబడకుండా పోయింది. ప్రజలు లోకంలోని మంచి చెడులను తెలిసికొనేరోజు వస్తుందా?.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** మిన్ను = ఆకాశం; విరులు = పువ్వులు; ప్రాజ్ఞులు = పండితులు; కేలి = ఆట; వెలితొగ = కలువపువ్వు; కల్ల = అబద్ధం; పతాకం = జెండా; చాకచక్యము = నేర్పరితనం; కామబాణం = మన్మథబాణం; గ్రుంకె = మునిగె; క్రొమ్మెరుంగులు = కొత్తకాంతులు, దుగువ = స్త్రీ; సరులు = హారాలు;

### ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

జీవితేశ్వరి

పొరెక్కున్నా

మాటలాడక

మెచ్చుకుంటె

పట్టణమందు

### ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

కాముబాణం

మంచిచెడ్డలు

కోటివిద్యలు

ప్రేమబంధం

కొయ్యబొమ్మలు

### ప్రశ్నలు

1. 'ముత్యాల సరాలు' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి?
2. గురజాడ వర్ణించిన ప్రేమ బంధం గురించి వివరించండి?
3. గురజాడ రచనలు పేర్కొనండి?
4. గురజాడకు శాశ్వత కీర్తి తెచ్చిన నాటకం ఏది?
5. గురజాడ సంఘసంస్కరణాభిలాషను వివరించండి?

### విద్యార్థులకు సూచన

గురజాడ గారి రచనలను సేకరించి చదవండి

### ఉపాధ్యాయులకు సూచన


దేశభక్తి రచనలను గావించిన కవులను కొందరిని గురించి విద్యార్థులకు తెలపండి





XI Std Telugu Chap_15.07.2018.indd 50 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com


www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 4 4.2 ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలు


ధన్వంతరి


పతంజలి


చరకుడు


సుశ్రుతుడు

మానవుడు ప్రాచీనయుగంలో ప్రకృతిలోని విషయాల్ని గమనించాడు. తర్వాత కాలంలో ప్రకృతిని పరిశీలించి విషయాల్ని అవగాహన చేసుకున్నాడు. ఆ తరువాత కొందరు పరిశోధనలు చేశారు. ఫలితాలు ప్రకటించారు. వాటికి మూఢనమ్మకాలు అడ్డు వచ్చాయి. ఆ మూఢనమ్మకాలు పోవటానికి కొంతకాలం పట్టింది. శాస్త్రీయ అన్వేషణలు సమస్యల్ని పరిష్కరిస్తాయని ప్రజలు నిశ్చయానికి వచ్చారు. సత్యాన్వేషణ చేయటం – ప్రయోగాల ద్వారా పరిశీలించి విశ్లేషించి, ఫలితాన్ని, సిద్ధాంతాల్ని ప్రకటించటం శాస్త్రజ్ఞులు పాటించారు. వాళ్ళు కనుగొన్న శాస్త్రజ్ఞానం మన నిత్య జీవితాల్ని సుఖమయం చేస్తున్నాయి.

శాస్త్రజ్ఞుడు కేవలం విజ్ఞానశాస్త్ర పరిశోధకుడే కానక్కరలేదు. ప్రజోపయోగమైన ఏ రంగంలోనైనా, సమాజానికీ భావితరాలకూ, మేలు చేసే నూతనాంశాలను కనుగొనడమో లేదా పరిశోధనల ద్వారా మరుగున పడివున్న శాస్త్రాంశాలను వెలుగులోకి తీసుకురావడమో చేసిన వ్యక్తులు శాస్త్రవేత్తలు అనబడతారు.

ఒకప్పటి ప్రాచీన యుగానికి నేటి అణుయుగంలోని మనకు ఎంతో తేడా వుంది. ఈనాడు ఎన్నో సాధనాలు – పరికరాలు – యంత్రాలు మనకు అందుబాటులో వున్నాయి. ఇంకా అత్యంత ఆధునికమైన సాధనాలు కావాలని ఆరాటపడుతున్నాం. మనం ఇంత సుఖంగా బతకటానికి ప్రధాన కారకులు ఎవరు అని అడిగితే–వాళ్ళేశాస్త్రజ్ఞులు.

భారతీయ సంస్కృతి మహోన్నతమైనది. భారతదేశం వేదభూమి. మన దేశంలో అణువణువూ సస్యశ్యామలమే! భరతభూమి ఎందరెందరో తపోధనులైన ఋషివరేణ్యులకు, మహా మునీశ్వరులకూ, యోగి పుంగవులకూ పుణ్యభూమి. ప్రపంచంలోని ఏ ఇతర జాతులు పుట్టకముందే లక్షల సంవత్సరాలుగా మన దేశంలో సనాతన ధర్మ సంప్రదాయాలు వేళ్ళూనుకున్నాయి.



XI Std Telugu Chap_15.07.2018.indd 51 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ప్రాచీన కాలంలో భారతదేశంలో వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా చెలామణి అయిన కొంతమంది శాస్త్రవేత్తలు:

**ధన్వంతరి:** మన పురాణాల ప్రకారం ఆయుర్వేదానికి మొట్ట మొదట మూల పురుషునిగా 'ధన్వంతరి' పేరు చెబుతారు. 'ధన్వంతరి' నామంతో ముగ్గురు వైద్యులు ఉన్నట్లు చరిత్రకారులు అభిప్రాయం. ఈ ముగ్గురి జీవితకాలాలు స్పష్టంగా తెలియరాకున్నప్పటికీ శాస్త్రకారులకు అందిన లెక్కల ప్రకారం 5000 సంవత్సరాలకు పూర్వమే పలు గ్రంథాల్లో ధన్వంతరి ప్రస్తావన వుంది.

ఏది ఏమైనప్పటికీ మానవాళికి శస్త్రచికిత్సను మొదటిగా పరిచయం చేసినది ధన్వంతరి. ప్రకృతి సిద్ధంగా గాయం కుళ్లకుండా ఆపే సాధనం (ఏంటిసెప్టిక్)గా పసుపును మనిషికి ప్రసాదించింది ధన్వంతరే! అలాగే నిల్వవుంచే సాధనంగా ఉప్పును, సర్వరోగ నివారిణిగా వేపను పరిచయం చేశారు ధన్వంతరి. ప్రపంచంలో ప్రప్రథమంగా ప్లాస్టిక్ సర్జరీని ధన్వంతరి ప్రయోగించి నిరూపించాడు. శరీరంలో అనేక రకాలైన వ్యాధులకు సహజసిద్ధంగా ప్రకృతిలో లభించే ఔషధాలను రోగులకు ఇచ్చి పూర్తి ఆయుర్వేద వైద్య విధానం ప్రవేశ పెట్టినవాడు ధన్వంతరి.

ధన్వంతరి ఆలయాలు:– భారతదేశంలో అనేక చోట్ల ఆయుర్వేద పితామహుడైన ధన్వంతరి ఆలయాలు వున్నాయి. ముఖ్యంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఎక్కువగా వున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని కాశీ విశ్వవిద్యాలయంలో, దేశరాజధాని ఢిల్లీలో, తమిళనాడులోని శ్రీరంగం ఆలయంలో ధన్వంతరి విగ్రహాలు వున్నాయి. ఎందుకంటే యిప్పటికి కూడా వేదకాలంనాటి ఆయుర్వేద వైద్య విధాన ప్రక్రియల్ని యధాతథంగా ఎలాంటి మార్పులకు తావు యివ్వకుండా పాటిస్తున్నారు కేరళ ఆయుర్వేద శిఖామణులు! కాబట్టి ప్రపంచంలో వున్న పెద్ద పెద్ద మేధావులు సైతం వైద్యంకోసం కేరళాకే వస్తారు. అనితర సాధ్యమైన, సంపూర్ణ ఆరోగ్యప్రదాయిని అయిన ఆయుర్వేదాన్ని మానవాళికి అందించిన ధన్వంతరి భారతీయులందరికీ, ఆ మాటకొస్తే ప్రపంచ ప్రజలందరికీ ఆరాధ్యనీయుడు. ఇప్పుడున్న అన్ని సంప్రదాయ ఆధునిక వైద్య విధానాలన్నిటికీ మూలం ఆయుర్వేదమే.

## పతంజలి

పతంజలి క్రీ.పూ 200 సంవత్సరాల ప్రాంతానికి చెందినవారుగా భావిస్తున్నారు. మన భారతీయుల లెక్కల ప్రకారం పతంజలి శ్రీకృష్ణుడు జీవించిన కాలానికి కొద్ది అటు యిటుగా జీవించినవాడు.

ఈ రోజులల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న యోగాకు మూల కారకుడు. యోగా, యోగాసనాలు, శ్వాసమీద ధ్యాస, ప్రాణాయామం యిలా మార్గాలు వేరయినా అన్నింటికీ పతంజలి చెప్పిన యోగసూత్రాలే – ఆధారం.

శారీరక, మానసిక ఆరోగ్యాలు రెండూ కలిస్తేనే సంపూర్ణ ఆరోగ్యమని భారతీయులు ఏనాడో గ్రహించారు. పూర్వం ఋషులు "శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి యోగా" అని చెప్పారు. పతంజలి ఈ రెండింటిని సమన్వయపరిచి తన యోగసూత్రాలను నిర్వచించారు. ఈయన చెప్పిన సూత్రాలను క్రోడీకరించి ఆధునిక కాలంలో భారతీయ, పాశ్చాత్య పండితులు అనేక రకాలుగా యోగాభ్యాస ప్రక్రియలను, యోగాసనాలను ఒక పద్ధతిలా అమర్చి సామాన్య ప్రజలకు శిక్షణనిస్తున్నారు.

పతంజలి మహర్షి తమ 'యోగ సూత్రములు' గ్రంథాన్ని బ్రాహ్మీలిపిలో రాశారు. కొంతకాలం తరువాత బ్రాహ్మీలిపిలో పండితులు కొన్ని మార్పులు తీసుకుని వచ్చారు. పరంపరగా లిపిలో మార్పులు సంభవించడంలో యోగ సూత్రాలు చెప్పడంలో ఎవరికి అర్థమైన రీతిలో వారు ఇష్టానుసారంగా గ్రంథరచన చేయడంతో కొంత



XI Std Telugu Chap_15.07.2018.indd 52 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గందరగోళం జరిగింది. 19వ శతాబ్దం నాటికి యోగ సూత్రాలను పరిశోధకులు, పరిశీలించి అందరికి అర్థమయ్యేరీతిలో ఆచరించడానికి వీలైన మార్గం ఏర్పరిచారు.

పతంజలి అనేక యోగ రహస్యాలన్నింటిని తన యోగసూత్రాలలో పొందుపరిచారు. పతంజలి సూత్రరీతి విషయాలను నిత్యజీవితంలో పాటించి ప్రయోజనాలు పొందాలి. మహర్షి భారతీయులకే కాకుండా లోకంలో ఉన్న ప్రజలందరికి ఆధ్యాత్మిక, యోగ విశేషాలను పరిచయం చేసిన యోగ పుంగవుడు.

## చరకుడు

చరకుడు ఆయుర్వేద శాస్త్రానికి వెన్నెముక వంటివాడు. భారతీయ ఆయుర్వేదానికి అనితర సాధ్యమైన పరిపూర్ణత సాధించి పెట్టిన చరకుడు క్రీ.పూ॥ 3వ శతాబ్దానికి చెందినవాడు.

మన పురాణాలలో "చరకులు" అంటే సంచరిస్తూ వైద్యం చేసేవారుగా చెప్పబడింది. చరకుడు తన శిష్యవైద్యులతో గ్రామాలు తిరుగుతూ అక్కడి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేవాడని ఆయుర్వేద గ్రంథాలు చెబుతున్నాయి. ఏమైనప్పటికీ చరకుడు గొప్ప ఆయుర్వేద శిఖామణి. చరకడు "చరక సంహిత" అనే గొప్ప ఆయుర్వేద సమగ్ర విజ్ఞాన గ్రంథం రచించాడు. చరకుని ఆయుర్వేద పరిజ్ఞానం మహోత్కృష్టమైనది. "చరక సంహిత" క్రీ.శ 987లో అరబ్, పర్షియన్ భాషలల్లోకి అనువదించబడినది.

శరీరానికి కలిగే వ్యాధులు ముఖ్యంగా వాత, పిత్త, శ్లేష్మ దోషాలవల్లే కలుగుతాయని సిద్ధాంతీకరించాడు చరకుడు. అదే విధంగా వ్యాధికి జరిపే చికిత్సకంటే ముందు వ్యాధి కారణాలను కనుగొనడం ముఖ్యమని ప్రతిపాదించాడు చరకుడు. క్యాన్సర్ కణాలకు, పక్షపాతం మూర్ఛ, కుష్టువ్యాధి, చూపుమందగించడం లేదా పూర్తిగా పోవడం వంటి వ్యాధులకు అతి సులభమైన నివారణోపాయాలను చరకుడు తన గ్రంథంలో పొందుపరిచాడు.

మనిషి రోగాన్ని తగ్గించే శక్తి పాదరసానికి వుందని లోకానికి చాటి చెప్పాడు. అనేక మొండి రోగాలకు పాదరసాన్ని పటంపెట్టి చరకుడు వైద్యప్రయోగం చేసి రోగం నయంచేసిన తీరు పెద్ద పెద్ద వైద్యులను సైతం విస్మయానికి గురిచేసింది.

చరకుడు తన శిష్యులతో చర్చిస్తూ, పల్లె పల్లె తిరుగుతూ వైద్యసహాయం అందించాడు. చరకుని వల్ల ఆయుర్వేదం వైద్యం భారతదేశంలో బహుళవ్యాప్తి పొందింది. ఆధునిక వైద్యులు నేటికి చరక సంహితలోని వైద్య సూత్రాలను, సూక్ష్మాలను గ్రహించి వైద్యసేవలు అందించడం విశేషం.

**సుశ్రుతుడు:** ఆయుర్వేద వైద్యవిజ్ఞానానికి గుండెకాయ వంటివాడు. ప్రపంచంలోని ఇతర దేశాలు కళ్ళు తెరవక ముందే భారతదేశంలో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఎందరి ప్రాణాలనో కాపాడిన అపర ధన్వంతరి సుశ్రుతుడు. ఇతను క్రీ.శ. 800 ప్రాంతానికి చెందినవాడుగా చరిత్రకారులు భావిస్తున్నప్పటికీ, మన భారతీయ పురాణేతిహాసాల ప్రకారం 5వేల ఏళ్ళకంటే పూర్వంవాడే! గంగానదీతీరాన వెలసిన వారణాసి పట్టణం సుశ్రుతుడి నివాసస్థానం. సుశ్రుతుడు విశ్వామిత్ర మహర్షి కుమారుడు. కాశీరాజైన ధన్వంతరి శిష్యుడు.

తెగిన శరీరభాగాలను అతికించడం, పుచ్చిన దెబ్బతిన్న దంతాలను తొలగించడం, వరిబీజం రోగికి హాని కలుగకుండా శస్త్రచికిత్స చేసి వేరు చేయడం ఇవన్నీ ప్రపంచవైద్యులకు పరిచయం చేసింది సుశ్రుతుడే!. శస్త్రచికిత్స అనంతరం పుట్టేనొప్పిని తగ్గించేదిగా ఆల్కహాల్ (మదిర)ను గుర్తించాడు.

ప్రపంచానికి ప్లాస్టిక్ సర్జరీని పరిచయం చేసింది సుశ్రుతుడే. తెగిన భాగాలను శరీరంలోని వేరొక అవయం నుండి కొంత భాగం తీసి తెగినచోట అమర్చి పూర్వరూపానికి తీసుకురావడమే ప్లాస్టిక్ సర్జరీ!



XI Std Telugu Chap_15.07.2018.indd 53 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించిన మూల సూత్రాలను సుస్పష్టంగా వివరించాడు సుశ్రుతుడు. అతి సున్నితమైన శరీరభాగాల నుండి చర్మాన్ని వేరుచేసి కొత్త చర్మంతో కప్పడం, కండరాలను తిప్పి దెబ్బతిన్న భాగాలపై మేకప్‌చేయడం, పూర్తిగా కాలిన చర్మాన్ని తొలగించి కొత్త చర్మం కప్పడం వంటి ప్లాస్టిక్ సర్జరీ శస్త్రచికిత్సా విధానాన్ని గురించి వైద్యులకు స్పష్టమైన అవగాహన కలిగించారు.

## అభ్యాసవేదిక

అర్థాలు :– అవగాహన = అర్థంచేసుకోవడం; వ్యర్థం = ప్రయోజనం లేనిది; శతాబ్దం = నూరు సంవత్సరాలు; మహర్షి = గొప్ప ఋషి; మూల పురుషుడు = యుగానికి మొదటివాడు; అన్వేషణ = వెదకుట; కామము = శరీరం; వైదుష్యం = పాండిత్యం; చరకుడు = సంచరిస్తూ వైద్యం చేసేవాడు; శల్యము = ఎముకలు; రుగ్మతులు = వ్యాధులు; వ్రణము = కురుపు; శస్త్రచికిత్స = వైద్యంలో ఒక భాగం (సర్జరీ); పాశ్చాత్యులు = పశ్చిమదేశాలవారు;

### ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

పదార్థం

శతాబ్ధం

పరోపకారం

యోగాభ్యాసములు

ప్రజోపయోగమైన

### ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

శాస్త్ర విజ్ఞానము

వేల సంవత్సరాలు

మహర్షి

శాస్త్రాధికారులు

### ప్రశ్నలు

1. శాస్త్రవేత్తలు అంటే ఎవరు? వారి సేవలు ఏవి?
2. మన పురాణాల ప్రకారం ఆయుర్వేదానికి మూల పురుషుడు ఎవరు? అతను చేసిన సేవలు ఏవి?
3. మానవునికి యోగాభ్యాసాలు చెప్పిన పతంజలిమహర్షిని గురించి రాయండి
4. చరకుడు, సుశ్రుతుడు ఆయుర్వేద శాస్త్రానికి చేసిన సేవలను వివరించండి
5. మన పురాణాలలో 'చరకులు' అంటే ఎవరు? చరకుని శిష్యులు ఏమి చేసేవారు?

### విద్యార్థులకు సూచన

1. భారతీయ విజ్ఞాన శాస్త్రజ్ఞులు కనిపెట్టిన ప్రయోగ విధానాలు, సాధనాలు తెలుసుకోవటం

**ఉపాధ్యాయులకు సూచన** విద్యార్థుల్లో శాస్త్రవిజ్ఞానం పెంపొందించండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 54 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 4

# 4.3 ఆషాడభూతికథ

**ఉపవాచకం**

'పంచతంత్రం' ప్రపంచసాహిత్యానికి భారతదేశం అందించిన గొప్ప రచనలలో ఎన్నదగిన నీతికథల సమాహారం వింధ్యాగంధ శూన్యులగు అమరశక్తి మహారాజు కుమారులకు మానవ జీవనంలో అవసరమైన ఎన్నో ధర్మాలను, రాజ నీతిసూత్రాలను చక్కటి కథల రూపంలో, ఆసక్తికరమైన కథనంతో విష్ణుశర్మ బోధించాడు. సమాజం గురించి, వ్యవస్థ, మానవధర్మం గురించిన ఎన్నో విషయాలు కథలలో మిళితమైవస్తాయి. పంచతంత్రం ఒక ప్రాంతానికి, ఒక కాలానికి పరిమితం కాని చిరస్థాయిగా నిలిచిపోయే సార్వత్రిక విజ్ఞానం, సర్వసంగ పరిత్యాగుల మంటూ ప్రజలను మోసం చేసే కపట సన్యాసులగురించి అతి వినయాన్ని, నటిస్తూ సమాజంలో తిరిగే ధూర్తుల గురించి ఈ 'ఆషాఢభూతి" కథవల్ల తెలుస్తుంది.

అనగనగా ఒక ఊరిలో ఒక సన్యాసి ఉండేవాడు. అతని పేరు దేవశర్మ. అతడు నిజమైన సన్యాసి కాదు. దొంగ సన్యాసి. భౌతిక సుఖాలు, డబ్బు మున్నగు వాటిపైన వ్యామోహంలేదని చెబుతూనే డబ్బుకోసం అనేక వేషాలు వేసేవాడు. ఊరూరూ తిరుగుతూ వేదాంతాన్ని బోధించేవాడు. అతడి ప్రసంగాలకు ప్రజలు తండోపతండాలుగా వచ్చేవారు. అతడి ప్రసంగాలకు ముగ్ధులై ప్రజలు ఎన్నో కానుకలు, దక్షిణలూ సమర్పించేవారు. వద్దంటూనే వాటిని స్వీకరిస్తూ, పట్టించుకోనట్లుగా పక్కనపడేసేవాడు. చీకటి పడ్డాక భక్తులంతా వెళ్ళిపోయాక వచ్చిన కానుకలన్నీ లెక్కగట్టి మరీజాగ్రత్త చేసేవాడు. కొంతకాలానికి దేవశర్మ దగ్గర చాలా ధనం పోగయ్యింది. ఆ ధనాన్నంతటినీ ఒక బొంతలో దాచి ఆ బొంతను ఎప్పుడూ దగ్గరుంచుకునేవాడు. ఈ విషయాన్నంతా ఒక దొంగ గమనించి ఎలాగయినా దేవశర్మ దగ్గరున్న ధనాన్నంతా కాజేయాలనుకున్నాడు. అనుకున్న వెంటనే ఆ దొంగ ఒక పరమభక్తుని వేషం ధరించి దేవశర్మను దర్శించుకున్నాడు. ఆ సమయానికి దేవశర్మ భక్తులకు వేదాంతాన్ని బోధిస్తూ ఉన్నాడు. వేదాంతాన్ని బోధిస్తూ మధ్యలో ఊపిరి తీసుకోవడానికి ఆగాడో లేదో ఆ దొంగ దేవశర్మ కాళ్లమీద పడి "ఎంత అద్భుతంగా సెలవిచ్చారు." అని ఎంతో మెచ్చుకున్నాడు. తరువాత లేచి నిలబడి చేతులు కట్టుకుని నిలబడి ఎంతో వినయ విధేయతలను కనబరిచాడు. దేవశర్మ ప్రసంగిస్తుంటే "ఆహా ఓహో" అంటూ చప్పట్లు కొడుతూ తన్మయత్వంతో కళ్ళుమూసుకుంటూ, అంతలోనే చేతులు జోడిస్తూ దేవశర్మ కళ్లల్లో పడడానికి ప్రయత్నం చేసాడు. దేవశర్మ వేదాంత బోధ చేస్తున్నప్పుడు భక్తులు ఎవరైనా మాట్లాడుతుంటే మాట్లాడవద్దన్నట్టుగా సైగలు చేసేవాడు. బోధ ముగిసినప్పటికీ గురువుగారి పట్ల భక్తితో భక్తులు అక్కడినుంచి కదలలేదు. ఇంకా అక్కడే కూర్చున్నారు. అప్పుడు దొంగ కలుగ చేసుకొని "గురువుగారు అలసిపోయారు, విశ్రాంతి తీసుకోవాలి. మీరంతా వెళ్లిరండి" అని చెప్పి అందరిని సాగనంపాడు. అప్పుడు అక్కడ దేవశర్మ దొంగ ఇద్దరే ఉన్నారు. దొంగ దేవశర్మకు విసనకర్రతో విసరసాగాడు. అతిని భక్తికి వినయ విధేతలకు ఎంతో పొంగిపోయి దేవశర్మ అతనిని ఈ విధంగా అడిగాడు. "ఎవరు నువ్వు? నన్నెందుకు ఇలా సేవిస్తున్నావు? అని అడగగానే, నా పేరు ఆషాడభూతి. ఎవరు నువ్వు అని అడిగారే అది తెలుసుకుందామనే ఇక్కడికి వచ్చాను. మీకు సేవలు చేసి మీ దగ్గరున్న జ్ఞాన సంపదను పొందాలని ఎంతో ఆశతో వచ్చాను. దయచేసి మీ శిష్యునిగా స్వీకరించి భాగ్యాన్ని నాకు కల్పించండి." అని దొంగ అనగానే వాడి మాటల్ని దేవశర్మ పూర్తిగా నమ్మేశాడు. అప్పటినుండి దేవశర్మను అంటిపెట్టుకునేవుంటూ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నాడు. దేవశర్మ ఎక్కడికి వెళితే అక్కడకు నీడలా వెళ్ళేవాడు. దేవశర్మతో పాటుగా ఊరూరా తిరుగుతూ, గురువుగారి అవసరాలన్నీ తీరుస్తూ ఉండేవాడు. ప్రతిక్షణం వినయం, భక్తి వైరాగ్యాలను నటించేవాడు. ఒకనాడు గురుశిష్యులిద్దరూ కాలినడకన ఒక గ్రామంనుండి మరొక గ్రామానికి వెళుతున్నారు. గురువు ఏదో బోధిస్తున్నాడు. దొంగ వింటు వింటూనే కెవ్వున కేక వేశాడు. "ఏమైందయ్యా? అని అడిగాడు దేవశర్మ."

దానికి దొంగ "గురువుగారు మహాపరాధం జరిగిపోయింది చూడండి" అంటు తన పంచెకు అంటుకున్న ఒక గడ్డిపరకను తీసి చూపించి, ఈ గడ్డిపరక రాత్రి మనం బస చేసిన చూరిది. ఇది ఎలానో నా పంచెకు అంటుకుంది. ఇది నాది కాదు వారిది. వారిది వారికి ఇచ్చివేయాలి. ఇప్పుడే వస్తానంటూ వెనుతిరిగాడు. దొంగ





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

"దానికి దేవశర్మ పరవాలేదయ్యా ఇది గడ్డిపరకే కదా" అని నచ్చచెప్పబోయాడు. దానికి దొంగ వద్దండి పరుల సొమ్ము పాము వంటిది మనకెందుకది? అని చెప్పి మీరు నడుస్తూ ఉండండి నేను ఇట్టే వెళ్లి అట్టే వస్తాను" అంటూ పరుగుతీస్తాడు. అది కాదు ఆషాడభూతి! మరీ అర్థంలేకుండా మాట్లాడుతున్నావు. గడ్డిపరక తిరిగివ్వడం ఏమిటి? అనగానే దొంగ అర్థం ఉంది గురువుగారు. మనది కానిది ఏదీ మనం ఉంచుకోకూడదని మీరే ఈ విషయాన్ని మొన్న చెప్పారు. మర్చిపోయారు. అంటూ రివ్వున వెళ్లిపోయాడు. పరుగున వెళ్లి ఒక చెట్టు నీడకు చేరుకుని అక్కడ గడ్డిపరక పడేసి, కాసేపు విశ్రాంతి తీసుకుని ఎంత వేగంతో వెళ్లాడో అంతే వేగంతో వచ్చిచేరాడు. చెమటలు పట్టి ఒగరుస్తున్నాడు ఆషాడభూతి. అతని నిజాయితీకి ఎంతో పొంగిపోయాడు దేవశర్మ. ఇక ఆషాడభూతిని ఎలాంటి సందర్భాలలోను అనుమానించనక్కరలేదనుకున్నాడు. ఎందుకలా అనుకున్నాడంటే డబ్బు కానుకలు దాచిన బొంత రోజు రోజూ బరువు పెరుగుతుంది. మోయలేకపోతున్నాడు. పైగా వయసుకూడా పైబడుతున్నది. సత్తువ రోజు రోజుకు తగ్గిపోతుంది. "నాయనా ఆషాడభూపతి నాకు ఒక సాయం చేయాలి అయ్యా అని అడిగాడు దేవశర్మ." దానికి దొంగ ఆజ్ఞాపించండి గురువుగారు అనగానే దేవశర్మ ఇకనుంచి ఈ బొంతను నువ్వే మొయ్యాలి. ఇది మొయ్యడం నావల్ల కావడంలేదు అన్నాడు దేవశర్మ. దానికి ఆషాడభూతి ఆ మూటను ఆనందంగా అందుకున్నాడు. బొంతను మోస్తూ దేవశర్మ పరవమన్నప్పుడల్లా పరుస్తూ, శుభ్రం చేస్తూ కొన్నాళ్లు గడిపాడు దొంగ. దేవశర్మకు మరింత నమ్మకాన్ని కలుగజేసాడు.

ఒకరోజు రెండు పొట్టేళ్ళు భీకరంగా కొట్టుకుంటూ కన్పించాయి. రక్తం కారుతున్నా పట్టించుకోవట్లేదు. "అయ్యయ్యో" తట్టుకోలేనట్లుగా కళ్ళు మూసుకున్నాడు దొంగ. దేవశర్మ కుతూహలంగా చూడసాగాడు. అతన్ని చూడవద్దన్నట్లుగా సైగచేసి గురువుగారూ మనకెందుకీ పోట్లాట "అనగానే దేవశర్మ బాగుంది కదయ్యా కాసేపు చూడనీ" అని పొట్టేళ్ళ పొట్లాటను ఆసక్తిగా గమనించసాగాడు. పోట్టేళ్ళు తలలు బలంగా నిలబెడుతూ పరుగున వచ్చికొట్టుకుంటున్నాయి. రక్తం కారి గడ్డగడుతుంది. అంతలో ఒక నక్క ఆ రక్తాన్ని మాంసం ముద్ద అనుకుని అక్కడికి వచ్చింది. పొట్టేళ్ళు వెనక్కి వెళ్ళినప్పుడు మాంసం కోసం వెతికింది. ఎక్కడా ముక్క అన్నది లేదు. అంతా గడ్డకట్టినరక్తం. నక్క తిరిగివెళ్ళబోయేంతలో పరుగున వచ్చాయి పొట్టేళ్ళు. వాటి తలల మధ్య ఇరుక్కుని చచ్చిపోయింది నక్క. పాపం అన్నాడు దేవశర్మ.

"దీనినే మోసపోవడం అంటారు. అందుకే చూసీ చూడగానే దీన్ని నమ్మరాదంటారు. రక్తాన్ని మాంసం అని నమ్మి పాపం నక్క ప్రాణాలు పోగొట్టుకుందో చూసావా ఆషాడభూతి అని దేవశర్మ అనగానే శిష్యుని వద్దనుండి సమాధానం లేదు. 'విన్నావా' అంటూ తిరిగి చూసేసరికి ఇంకెక్కడి ఆషాడభూతి దేవశర్మ పొట్టేళ్ళ పొట్లాటను ఆసక్తిగా చూస్తున్నప్పుడే అదే అదనుగా సొమ్ములున్న బొంతను చంకనెట్టుకుని చల్లగా జారుకున్నాడు. కనబడని ఆషాఢభూతి గురించి కనిపించిన వారందరినీ అడిగాడు. ఫలితం లేదు. ఆషాడభూతి గురించి ఆనవాలు తెలియలేదు. "నక్కని చూసి జాలిపడ్డాడు. దేనినీ నమ్మరాదన్నాను కానీ నేను చూసిందేమిటి? ఆషాఢభూతిని నమ్మి సర్వం పోగొట్టుకున్నాను." అని తలపట్టుకున్నాడు దేవశర్మ. ఈ కథలోని నీతి ఏమిటంటే "అతి వినయం ధూర్తలక్షణం" అతివినయం చూపే వారిని ఎటువంటి సమయంలోను నమ్మరాదు.

## ప్రశ్నలు

1. దేవశర్మ ఎటువంటివాడు?
2. ఆషాఢభూతి దేవశర్మ వద్ద శిష్యునిగా ఎలా చేరాడు?
3. ఈ కథలోని నీతి ఏమిటి?
4. ఆషాఢభూతి ఎవరు? వాని గుణాలెట్టివి?



XI Std Telugu Chap_15.07.2018.indd 56 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

విభాగం 5

# 5.1 ప్రహ్లాదుని విద్యాభ్యాసం

– బమ్మెరపోతన

**కవి పరిచయం** బమ్మెరపోతన క్రీ.శ 15వ శతాబ్దానికి చెందినవారు. సహజకవిగా పేరుగాంచిన పోతన ఇంటి పేరు బమ్మెర. ఇతని జన్మస్థలం 'తెలంగాణలో' ఏకశిల నగరంగా ప్రసిద్ధిగాంచిన వరంగల్లుకు సమీపంలో ఉన్న 'బమ్మెర' గ్రామం. ఇతని తల్లి లక్కమాంబ, తండ్రి కేసన. 'సహజపాండిత్య ' బిరుదాంకితుడు. సంస్కృతంలో వేదవ్యాసుడు రచించిన మహాభాగవతాన్ని పోతన తెనిగించారు. భాగవతంతోపాటు భోగినీదండకము, వీరభద్రవిజయము, నారాయణశతకాలను రచించారు. పోతన కవిత్వం సహజ సుందరమై మృదుమధురమై నవరస భరితంగా వుంటుంది. పోతన భాగవతంలో కొన్ని పద్యాలైనా తెలియని ఆంధ్రుడు ఉండడంటే అతిశయోక్తి కాదు.

## పాఠ్యభాగ సందర్భం:

ప్రస్తుత పాఠ్యభాగం "ప్రహ్లాదుని విద్యాభ్యాసం" ఆంధ్ర మహాభాగవతంలోని సప్తమ స్కంధంలోనిది. ఈ స్కంధంలోని కథలన్నీ నారదమహర్షి ధర్మరాజుకు చెప్పినట్లు శుకమహర్షి పరీక్షిన్మహారాజుకు వినిపిస్తాడు. ధర్మరాజు చేసిన రాజసూయయాగంలో శిశుపాలుని తలను శ్రీకృష్ణుడు తన చక్రంతో ఖండిస్తాడు. అప్పుడు శిశుపాలుని శరీరం నుంచి ఒక దివ్యతేజం వాసుదేవుని శరీరంలో ప్రవేశించి లీనమవుతుంది. అది చూసి ధర్మరాజు ఆశ్చర్యపడి సభలో ఉన్న నారదుని ఇలా అడుగుతాడు– మహర్షీ! శ్రీకృష్ణునికి శత్రువు, పరమ దుర్మార్గుడు అయిన శిశుపాలుడు విష్ణు సాయుజ్యం పొందాడే! ఇది ఎలా సాధ్యమయింది!". అప్పుడు నారదుడు ధర్మరాజుకు వివిధ రకాల భక్తిమార్గాల వల్ల భగవంతుని ఎలా చేరకోవచ్చో తెలిపి, వైరభక్తితో భగవంతునికి చేరువైన హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల వృత్తాంతాన్ని చెప్తాడు. పూర్వజన్మ సుకృతం వల్ల హరిభక్తుడు, విద్యావినయశీలుడు, సత్యవంతుడు, పవిత్రుడు అయిన కుమారునిమీద హిరణ్యకశిపుడు వైరం పెంచుకున్నాడు. లోకోత్తరుడైన పుత్రుని చంపడానికి భటులను పంపించాడు అని చెబుతాడు. అప్పుడు ధర్మరాజు నారదునితో మహర్షీ! సద్గుణ వంతుడైన ప్రహ్లాద కుమారుని హిరణ్యకశిపుడు ఎందుకు చంపడానికి ప్రయత్నిస్తున్నాడు అన్నాడు. అప్పుడు నారదుడు ధర్మరాజుతో రాజా! విష్ణుభక్తుడైన ప్రహ్లాదుని తన మార్గంలోకి తీసుకురావడానికి హిరణ్యకశిపుడు విశ్వప్రయత్నం చేశాడు. కానీ సాధ్యం కాలేదు. చివరగా వారికి చదువు చెప్పిస్తే బాగుపడతాడేమో అని భావించి తన కుమారుని తన దగ్గరకు పిలిపించు కోవటంతో పాఠ్యభాగం మొదలవుతుంది.

1 *ఉ॥ ఎల్ల శరీరధారులకు నిల్లను చీఁకటినూతిలోపం
ద్రెళ్లక వీరు నే మను మతిభ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వమున్నతిని దివ్యకళామయ మంచు విష్ణునం
దుల్లముఁజేర్చి తా రడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ.



XI Std Telugu Chap_15.07.2018.indd 57 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

2 వ॥ అని కుమారుం డాడిన ప్రతిపక్షానురూపంబులయిన సల్లాపంబులు విని దానవేంద్రుండు నగుచు నిట్లనియె

3 క॥ ఎట్టాడిన నట్టాడుదు,
రిట్టిట్టని పలుక నెఱఁగ రితరుల
దట్టించి యెవ్వ రేమని.
పట్టించిరొ బాలకునకుఁ బరపక్షంబుల్

4 శా॥ నాకుం జూడఁగఁజోద్య మయ్యెడిఁగదా నా తండ్రి యీ బుద్ధిదా
నీకున్ లోపలఁ దోఁచెనో పరులు దుర్నీతుల్ పఠింపించిరో
యే కాంతంబున భార్గవుల్ పలికిరో యీ దానవశ్రేణికిన్
వైకుంఠుండు కృతాపరాధుఁ డతనిన్ వర్ణింప నీకేటికిన్.

5 మ॥ సురలం దోలుటయో సురాధిపతులన్ స్రుక్కించుటో సిద్ధులం
బరివేధించుటయో మునిప్రవరులన్ బాధించుటో యక్షకి
న్నరగంధర్వవిహంగ నాగపతులన్ నాశంబు నొందించుటో
హరి యంచున్ గిరి యంచు నేల చెడ మెహాంధుండవై పుత్రకా.

6 వ॥ అనినఁ దండ్రిమాటలకుఁ బురోహితు నిరీక్షించి ప్రహ్లాదుం డిట్లనియె, మోహ నిర్మూలనంబుసేసి యెవ్వనియందుఁ దత్పరులయి యెఱుకగల పురుషులకుం బరులు దా మనియెదు మాయాకృతంబయిన యసద్గ్రాహ్యంబగు భేదంబు గానంబడ దట్టి పరమేశ్వరునకు నమస్కరించెద.

7 శా॥ అజ్ఞుల్ గొందఱు నేము దా మనుచు మాయంజెంది సర్వాత్మకుం
బ్రజ్ఞాలభ్యు దురన్వయక్రమములన్ భాషింపఁగా నేర రా
జిజ్ఞాసాపథమందు మూఢులు గదా చింతింప బ్రహ్మాదివే
దజ్ఞుల్ తత్పరమాత్ము విష్ణు నితరుల్ దర్శింపఁగా నేర్తురే.



XI Std Telugu Chap_15.07.2018.indd 58 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

8 తే॥ ఇను మయస్కాంతసన్నిధి నెట్లు భ్రాంత,
మగు హృషీకేశుసన్నిధి నా విధమునఁ
గరంగుచున్నది దైవ యోగమునఁజేసి,
బ్రాహ్మణోత్తమ చిత్తంబు భ్రాంతమగుచు.

9 *సీ॥ మందారమకరందమాధుర్యమునఁ దేలు
మధుపంబువోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికలఁ దూఁగు
రాయంచ చనునె తరంగిణులకు
లలితరసాలపల్లవఖాదియై చొక్కు
కోయిల చేరునే కుటజములకుఁ
బూర్ణేందుచంద్రి కాస్ఫురితచకోరకం
బరుగనే సాంద్రనీహారములకు.

10 తే॥ నంబుజోదరదివ్యపాదారవింద,
చింతనామృతపాన విశేషమత్త
చిత్త మే రీతి నితరంబుఁ జేరనేర్చు,
వినుతగుణశీల మాటలు వేయు నేల.

11 వ॥ అనిన విని రోషించి రాజసేవకుండైన పురోహితుండు ప్రహ్లాదుం జూచి తిరస్కరించి యిట్లనియె.

12 ఉ॥ పంచశరద్వయస్కుఁడవు బాలుఁడ వించుకగాని లేవు భా
షించెదు తర్క వాక్యములు చెప్పిన శాస్త్రములోని యర్థ మొ
క్కించుకయైనఁ జెప్ప వసురేంద్రుని ముందట మాకు నౌదలల్
వంచుకొనంగఁ జేసితివి వైరివిభూషణ వంశదూషణా.

13 చ॥ తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్యచం
దనవనమందుఁ గంటకయుతక్షితిజాతముభంగిఁ బుట్టినాఁ
డనవతరంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండు దం
డనమునఁగాని శిక్షలకు డాయఁడు పట్టుఁడు కొట్టుఁ డుద్ధతిన్



XI Std Telugu Chap_15.07.2018.indd 59 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

14 కII ఈ పాపనిఁ జదివింతుము
నీపాదము లాన యింక నిపుణతదోడం
గోపింతుము దండింతుము
కోపింపకుమయ్య దనుజకుంజర వింటే.

15 వII అని మఱియు నా రాచపాపనికి వివిధోపాయంబులం బురోహితుడు వెఱపుఁ జూపుచు
రాజసన్నిధిం బాపి తోడుకొనిపోయి యే కాంతంబున.

16 కII భార్గవనందునుఁ డతనికి
మార్గము చెడకుండఁ బెక్కు మాఱులు నిచ్చల్
వర్గత్రితయము చెప్పె న
నర్గళమగు మతివిశేష మసుర నరేంద్రా.

17 వII మఱియు గురుండు శిష్యునకు సామదానభేదదండో పాయంబులన్నియు నెఱింగించి నీతికోవిదుం
డయ్యెనని నమ్మి నిశ్చయించి తల్లికి నెఱింగించి తల్లిచేత నలంకృతుం డయిన కులదీపకు
నవలోకించి.

18 ఉII త్రిప్పకుమన్న మా మతము దీర్ఘములైన త్రివర్గపాఠముల్
దప్పకుమన్న నేడు మన దైత్యవరేణ్యునిమ్రోల నేము మున్
చెప్పినరీతి గాని మఱి చెప్పకుమన్న విరోధినీతులన్
విప్పకుమన్న దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థజాలముల్.

19 వII అని బుజ్జగించి దానవేశ్వరుని సన్నిధికిం దోడితెచ్చిన.

20 సీII అడుగడ్డునకు మాధవానుచింతన సుధా
మాధుర్యమున మేను మరచువాని
నంభోజగర్భాదు లభ్యసింపఁగ లేని
హరిభక్తి పుంభావమైన వాని
మాతృగర్భము సొచ్చి నున్నది మొదలుగాఁ
జిత్తమచ్యుతమీఁదఁ జేర్చువాని
నంకించి తనలోన నఖిలప్రపంచంబు
శ్రీవిష్ణుమయమని చెలఁగువాని.



XI Std Telugu Chap_15.07.2018.indd 60 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

21 తే॥ వినయ కారుణ్యబుద్ధివివేకలక్ష
ణాదిగుణముల కాటపట్టయినవాని
శిష్యబుధలోకసంభావ్యుఁజీరిగురుఁడు
ముందటికి దొబ్బితండ్రికి మొక్కుమనుచు.

22 క॥ శిక్షించితి మన్యములగు,
పక్షంబుల మాని నీతి పారగుఁడయ్యెన్
రక్షోవంశాధీశ్వర,
వీక్షింపుము నీకుమారు విద్యాబలమున్.

23 వ॥ అని పలికిన శుక్ర కుమారకువచనంబు లాకర్ణించి దానవేంద్రుడు దనకు దండ ప్రణామంబుసేసి
నిలుచున్న కొడుకును దీవించి బహుదండంబు సాఁచి దిగ్గనన్ దగ్గఱం దిగిచి
గాఢలింగనంబుసేసి తన తొడలమీద నిడుకొని చుంచుదువ్వి చుబుకంబుఁ బుడికి చెక్కిలి
ముద్దగొని శిరంబు మూర్కొని ప్రేమాతి రేకసంజనిత బాష్పసలిలబిందుసఁ దోహంబుల నతని
వదనారవిందంబుఁ దడుపుచు మందమధురాలాపంబుల నిట్లనియె.

24 *శా॥ చోద్యం బయ్యెడి నింతకాల మరిగెన్ శోధించి యేమేమి
వేద్యాంశంబులు సెప్పిరో గురువు లేవెంటం బఠింపించిరో
విద్యాసార మెఱుంగఁగోరెద భవద్విజ్ఞాతశాస్త్రంబులోఁ
బద్యం బొక్కటి సెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా.

25 శా॥ నిన్నున్ మెచ్చరు నీతిపాఠమహిమన్ నీతోడి దైత్యార్భకుల్
గన్నా రన్నియుఁ జెప్పనేర్తురు గదా గ్రంథార్థముల్ దక్షులై
యన్నా యెన్నఁడు నీవు నీతివిదుఁ డౌ దంచున్ మహావాంఛతో
నున్నాఁడన్ ననుఁ గన్నతండ్రి భవదీయోత్కర్షము జూపవే.

26 వ॥ అనినం గన్న తండ్రికిఁ బ్రియనందనుండయిన ప్రహ్లాదుం డిట్లనియె,



XI Std Telugu Chap_15.07.2018.indd 61 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

27 ॥ చదవించిరి నను గురువులు
చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు,
చదువులలో మర్మమెల్ల జదివితిఁ దండ్రీ.

28 *మ॥ తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మిస
జ్జనుడై యుండుట భద్రమంచుఁ దలఁతున్ సత్యంబు దైత్యోత్తమా.

29 *శా॥ అంధేందూదయముల్ మహాబధిరశంఖారావముల్ మూకస
ద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసకవధూకాంక్షల్ కృతఘ్నావళీ
బంధుత్వంబులు భస్మహవ్యములు లుబ్ధద్రవ్యముల్ క్రోడస
ద్గంధంబుల్ హరిభక్తివర్జితుల రిక్తవ్యర్థసంసారముల్.

30 సీ॥ కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ
సురరక్షకునిఁ జూచు చూడ్కులు చూడ్కులు
శేష శాయికి మ్రొక్కు శిరముశిరము
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు
మధువైరిఁ దవిలిన మనము మనము
భగవంతు వలగొను పదములు పదములు
పురుషోత్తముని మీఁది బుద్ధి బుద్ధి.

31 తే॥ దేవదేవునిఁ జింతించు దినము దినము
చక్రహస్తునిఁ బ్రకటించు చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి గురుఁడు గురుఁడు
తండ్రి హరిఁ జేరుమనియెడి తండ్రి తండ్రి.



XI Std Telugu Chap_15.07.2018.indd 62 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

32 సీ॥ కంజాక్షునకుఁ గానికాయంబు కాయమే
పవనగుంఫితచర్మభస్త్రి గాక
వైకుంఠుఁ బొగడని వక్త్రంబు వక్త్రమే
ఢమఢమధ్వనితోడి ఢక్కగాక
హరిపూజనము లేనిహస్తంబు హస్తమే
తరుశాఖనిర్మిత దర్విగాక
కమలేశుఁ జూడనికన్నులు కన్ను లే
తనుకుడ్యజాల రంధ్రములు గాక.

33 ఆ॥ చక్రి చింత లేని జన్మంబు జన్మమే
తరళ సలిలబుద్బుదంబుగాక
విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుఁడే
పాదయుగముతోడి పశువుగాక.

(కాబట్టి దానవేంద్రా! వేయి మాటలు ఎందుకు అన్ని శాస్త్రాలూ చదివినాను. ఈ సంసారం అంతులేని సముద్రం లాంటిది. ఇందులో భార్యా పుత్రులు తిమింగలాలు. కామ, క్రోధ, మద, మాత్సర్యాదులు పొంగిపొరలే తరంగాలు, ఇలాంటి భయంకరమైన సముద్రాన్ని తరించాలంటే అతి తెలివితేటలతో సాధ్యంకాదు. హరిభక్తి అనే నౌక ఒక్కటే దీనిని దాటించగలదు. ఇతర విద్యలు ఎందుకూ చాలవు అని తను నేర్చిన విద్యలోని సారాన్ని వివరించాడు.)

## భావాలు:

1. ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపునితో ఇలా చెప్పాడు. "ఓ రాక్షస రాజా! మానవులు అందరూ, అజ్ఞానులు, అవివేకులు. వారు సంసారము అనే చీకటి బావిలో పడి బయటపడలేరు. మీరు వేరు, మేము వేరు అనుకుంటూ, భ్రమతో బ్రతుకుతూ ఉంటారు. వారు ఆ విధంగా భేదభావంతో భావించకుండా, ఇది అంతా, ఆ భగవంతుని విచిత్రమైన లీలా విలాసం అని తెలిసికొని, తమ మనస్సును ఆ భగవంతుడైన విష్ణుమూర్తిపై నిలిపి, ఆయననే ధ్యానిస్తూ, అడవిలో నివసించినా మంచిదే".

2. ఈ విధంగా తన కొడుకు, తన శత్రువును మెచ్చుకొనే మాటలు అంటూ ఉంటే విని, హిరణ్యకశిపుడు నవ్వుతూ ఇలా అన్నాడు.

3. ఇతరుల పిల్లలు, గురువులు ఎలా చెపితే అలాగే నేర్చుకొని మాట్లాడతారు. అది అలాగా,ఇది ఇలాగా అంటూ ఎదురు చెప్పరు. ఈ పిల్లవాడికి ఎవరు, ఏమి బెదిరించి నేర్పారో కానీ, శత్రువులకు అనుకూలములైన వాదములు, బాగా నేర్పారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 63 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

4. “నాయనా! ప్రహ్లాదా! నాకు చూస్తే, వింతగా ఉంది. ఈ విష్ణుమూర్తి మీద బుద్ధి, నీకు అంతట నీకే పుట్టిందా? మనకు గిట్టని వాళ్ళు చెప్పారా! లేక రహస్యంగా గురువులు చండమార్కులు నీకు బోధించారా? మన రాక్షసులకు, విష్ణువు పెద్ద ద్రోహం చేశాడు. అటువంటి వాణ్ణి స్తుతించవలసిన పని నీకు ఏముంది?”అని హిరణ్యకశిపుడు కుమారుని ప్రశ్నించాడు.

5. “పుత్రకా! ప్రహ్లాదా! దేవతలను తన్ని తరిమివేయడం, దేవతాధిపతులను బాధించడం, సిద్ధులను వేధించడం, మునీశ్వరులను శిక్షించడం, యక్షులనూ, కిన్నెరులనూ గంధర్వులనూ ఏడిపించడం, నాగరాజులనూ, గరుడులనూ నాశనం చేయడం వంటి పనులు, మన రాక్షసులు చేయవలసిన ఘనకార్యాలు. ఈ విధంగా వాళ్ళను బాధించి వేధించడమే మన విధి. అంతేకాని, “హరి, గిరి”అంటూ మూఢునిలాగా, అజ్ఞానం అనే అంధకారంలో పడి చెడిపోవద్దు.

6. అని తండ్రి హిరణ్యకశిపుడు చెప్పగానే, ప్రహ్లాదుడు గురువుల వంక చూచి ఇలా అన్నాడు. “మోహమును తొలగించుకొని, పరమాత్మయందు ఆసక్తి కలిగి జ్ఞానులయిన వారికి, ఇతరులూ, తాము అనే మాయ వల్ల కలిగే భేదభావము ఉండదు. అటువంటి సమదృష్టిని ఇచ్చే పరమాత్మకు నమస్కరిస్తున్నాను.

7. ప్రహ్లాదుడు తన తండ్రి అయిన హిరణ్యకశిపునితో ఇలా చెప్పాడు. “అజ్ఞానంలో పడిన కొంతమంది, “మీరు వేరు, మేము వేరు, అనే మాయాభ్రాంతిలోపడి, సర్వాత్మకుడూ, జ్ఞానమునకు మాత్రమే స్వాధీనుడూ అయిన విష్ణువును గూర్చి తమ తెలివితో, పాండితితో తెలిసికోలేరు. పరమాత్మను తెలిసికొనే విషయంలో, బ్రహ్మవంటి వేదమూర్తులు కూడా అసమర్థులే. అటువంటప్పుడు, సామాన్యులయిన ఇతరులు, పరమాత్ముడయిన ఆ విష్ణువును దర్శింపలేరు కదా!”.

8. బ్రాహ్మణోత్తమా! గురువర్యా! ఇనుము అయస్కాంతము వైపు ఆకర్షింపబడినట్లు, దైవయోగం వల్ల నా మనస్సు ఆ శ్రీహరివైపు ఆకర్షింపబడి, ఆయన సన్నిధిలోనే విహరిస్తోంది.

9,10. మంచి గుణశీలములు గల గురుదేవా! వేయి మాటలు ఎందుకు? మందార పుష్పంలోని మకరంద మాధుర్యాన్ని అనుభవించే తుమ్మెద, ఉమ్మెత్త పూలవైపుకు పోతుందా? స్వచ్ఛమైన ఆకాశగంగా తరంగాలపై విహరించే రాజహంస, వాగుల దగ్గర, వంకల దగ్గర, తిరుగుతుందా? తియ్య మామిడి లేత చిగుళ్ళ తిని, పులకించి పాటలు పాడే కోయిల, కొండమల్లెల చెంతకు చేరుతుందా? నిండుపున్నమి పండు వెన్నెలలో విహారం చేసే చకోరం, దట్టమైన మంచుపొరల వైపుకు మరలుతుందా? లేదు. వెళ్లలేదు. ఆ విధంగానే నా మనస్సు కూడా దివ్యమైన విష్ణుమూర్తి పాదపద్మాలు ధ్యానించడంలోనే, ఆ అమృతం గ్రోలడంలోనే, పరవశించి ఆనందం పొందుతోంది. అటువంటి శ్రీహరి పదములయందు లగ్నమైన నా చిత్తము, ఇతర విషయాల మీదకు ఏ మాత్రమూ పోవటంలేదు.



XI Std Telugu Chap_15.07.2018.indd 64 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

11. ప్రహ్లాదుడు చెప్పిన మాటలు రాజ సేవకుడూ పురోహితుడూ అయిన ప్రహ్లాదుని గురువు విని ప్రహ్లాదుని మాటలను తిరస్కరించి ఇలా చెప్పాడు.

12. ప్రహ్లాదుని గురువు ప్రహ్లాదునితో ఈ మాటలు చెప్పాడు. "ఓరి శత్రుహితుడా! వంశదూషకా! ప్రహ్లాదా! నీవు చూస్తే, ఐదు సంవత్సరాల పిల్లవాడివి. ఇంత మాత్రం కూడా లేవు. తర్కశాస్త్ర వాక్యాలు, మాట్లాడుతున్నావు. మేము నీకు నేర్పిన శాస్త్రములోని విషయాన్ని ఒక్కటీ, మీ తండ్రి ముందు చెప్పడంలేదు. రాక్షసాధిపతి హిరణ్యకశిపుని ఎదుట, మేము తలలు వంచుకొనేటట్లు చేశావు.

13. ప్రహ్లాదుడు, హిరణ్యకశిప మహారాజులకు పుత్రుడు కాడు. శత్రువు. వీడు రాక్షస వంశమనే చక్కని మంచి గంధపు తోటలో ముండ్ల మొక్కలాగా పుట్టాడు. ఎప్పుడూ వీడు మన రాక్షసవంశ నాశకుడైన విష్ణువునే స్తోత్రం చేస్తూ ఉంటాడు. వీణ్ణి శిక్షిస్తే కాని, మన విద్యల దారికి రాడు. వీణ్ణి పట్టుకొని కొట్టండి' అని పురోహితుడు అన్నాడు.

14. ఓ రాక్షసాధిపా! మాపై కోపపడవద్దు. మేము చెప్పిన మాటలు విను. ఈ నీ కుమారుణ్ణి, ఇకమీదట నేర్పుగా చదివిస్తాము. మీ పాదములపై ఒట్టు. ఈ బాలుడిపై కోపం చూపిస్తాము. శిక్షిస్తాము.

15. అని గురువు రాజుతో చెప్పి, రాజకుమారుడైన ప్రహ్లాదునికి రకరకాలుగా భయంచెప్పి, అక్కడి నుంచి తీసుకొని వెళ్ళి, రహస్యంగా నీతులు చెప్పసాగాడు.

16. శుక్రాచార్యుని కుమారుడైన ఆ గురువు రాజకుమారుడైన ప్రహ్లాదునికి వారి సంప్రదాయానికి అనుగుణంగా, బాలుడు పక్కదారి పట్టకుండా ఉండేటట్లు, నిత్యమూ పెక్కు పర్యాయాలు బోధించాడు. ధర్మశాస్త్రం, అర్థశాస్త్రం, కామశాస్త్రం చక్కగా బోధించాడు. అనర్గళమైన తన తెలివితేటలతో గురువు ప్రహ్లాదునికి నేర్పాడు.

17. ఆ విధంగా గురువు, శిష్యుడగు ప్రహ్లాదునికి సామము, దానము, భేదము, దండము అనే నాలుగు విధాలైన ఉపాయాలను అన్నింటినీ తెలిపాడు. ప్రహ్లాద కుమారుడు రాజనీతియందు పండితుడయినాడని తాను నమ్మి, నిర్ణయించి, ఆ విషయము ప్రహ్లాదుని తల్లి లీలావతికి తెలియపరచాడు. లీలావతి ప్రహ్లాదుణ్ణి చక్కగా అలంకరించింది. ఈ విధంగా అలంకరింపబడిన వంశదీపకుడైన ప్రహ్లాదుణ్ణి చూసి, గురువు ఇలా అన్నాడు.

18. ప్రహ్లాదునితో ఇలా చెప్పాడు. "నాయనా! ప్రహ్లాదా! మీ తండ్రిగారి దగ్గర మేము చెప్పిందే చెప్పు, మేము చెప్పిన దానికి వ్యతిరేకంగా మాట్లాడకు. గొప్పవైన ధర్మ, అర్థ, కామశాస్త్ర విషయాలు మరచిపోకుండా, సరయిన జవాబు చెప్పు. మేము నేర్పిన నీతిపాఠాలు మాత్రమే చెప్పు. మన విరోధియైన విష్ణుమూర్తి మాట మాత్రం ఎత్తకు. దుష్టమైన విష్ణు కథలనూ, ఆ చరిత్రలనూ గురించి, అసలు మాట్లాడనేవద్దు.



XI Std Telugu Chap_15.07.2018.indd 65 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

19. గురుపుత్రుడు ప్రహ్లాదుని లాలించి, హిరణ్యకశిపుని ముందునకు బాలుణ్ణి తీసుకొని రాగా–

20,21. ప్రహ్లాదుడు అడుగడుగునా మాధవుణ్ణి ధ్యానిస్తూ, ఆ ధ్యానామృత మాధుర్యంలో తన్ను తానే మరచిపోతున్నాడు. బ్రహ్మవంటి వారికి కూడా అలవికాని హరిభక్తి, తానుగా పురుషరూపం ధరించినట్లు ఉన్నాడు. అతడు పుటినప్పటి నుండి, ఆ పురుషోత్తముని మీదనే తన మనస్సును లగ్నం చేశాడు. ఆ సమస్త ప్రపంచమూ విష్ణుమయము అని అనుకుంటూ, అతడు ఆనందిస్తూ ఉంటాడు. వినయము, వివేకము, సద్బుద్ధి, దయాదాక్షిణ్యాలు వంటి మంచి లక్షణాలకు అతడు పెట్టింది పేరు. అటువంటి సుగుణవంతుడైన శిష్యుణ్ణి గురువు తన దగ్గరికి రమ్మని పిల్చి, మెల్లగా తన శిష్యుణ్ణి తండ్రి పాదాల ముందుకు త్రోసి, "తండ్రిగారికి నమస్కారం చెయ్యి" అని గురువు గారు చెప్పారు.

22. " ఓ రాక్షసవంశాధిపతీ! నీ కుమారుని చక్కగా శిక్షించి అన్ని విద్యలూ నేర్పాము. ఇతడు శత్రుపక్షములు వదలి, నీతి శాస్త్రములో మంచి పండితుడయ్యాడు. నీవు నీ కుమారుని విద్యాబలాన్ని పరీక్షించుము" అని గురువు హిరణ్యకశిపునితో చెప్పాడు.

23. శుక్రకుమారుడు చెప్పిన మాటలు హిరణ్యకశిపుడు విన్నాడు. వినయంగా తనకు నమస్కరిస్తున్న కుమారుణ్ణి చూసి ఆనందపడ్డాడు. ప్రేమతో దీవించాడు. చేయి చాచి పుత్రుణ్ణి ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు. వాణ్ణి కౌగిలించుకొని తన ఒళ్ళో కూర్చోపెట్టుకున్నాడు. ప్రేమతో వాడి జుట్టు నిమిరాడు. ఒళ్ళంతా స్పృశించాడు. గడ్డం పట్టుకున్నాడు. చెక్కిలిని ముద్దుపెట్టుకున్నాడు. తలను మూర్కొని, దగ్గరకు చేర్చుకున్నాడు. అమితమైన ప్రేమవల్ల ఆ కన్నతండ్రి కళ్ళవెంట ఆనందబాష్పాలు స్రవించాయి. అవి ఆ చిన్ని కుమారుని ముఖపద్మము మీద పడ్డాయి. అపుడు తండ్రి మెల్లగా, తియ్యగా కుమారునితో ఇలా చెప్పాడు.

24. "నాయనా! ఆశ్చర్యం వేస్తోంది. నీవు చదువుకోడానికి వెళ్ళి, చాలాకాలం అయ్యింది. మీ గురువులు పరిశోధించి తెలిసికోదగిన ఏయే విషయాలు చెప్పారో? ఏ పద్ధతిగా నిన్ను చదివించారో? నీ విద్యల సారాన్ని తెలిసికోవాలని నాకు కోరికగా ఉంది. కాబట్టి నీకు తెలిసిన శాస్త్రములో ఒక పద్యాన్ని చదివి, దానికి అర్థాన్నీ, తాత్పర్యాన్నీ కూడా చెప్పు". అని హిరణ్యకశిపుడు ప్రహ్లాద కుమారుని అడిగాడు.

25. హిరణ్యకశిపుడు,తన కుమారుడైన ప్రహ్లాదునితో ఇలా చెప్పాడు. "నాయనా! ప్రహ్లాదా ! నీతో చదవడం మొదలుపెట్టిన నీ ఈడుగల రాక్షస బాలురు, నీతి పాఠంలో నిన్ను మెచ్చుకోవడంలేదు. వారు నీ కంటె గొప్పవారయ్యారు. వారు అన్ని గ్రంథాల అర్థాన్నీ కూడా చదివారు. వారు సమర్థతతో ఆ గ్రంథార్థములను, వివరించి చెప్పగలరు. నీవు ఎప్పుడు పండితుడవు ఔతావో అని, నేను పెద్ద ఆశతో ఉన్నాను. నా కన్నతండ్రీ! చదువులలో నీకు గల గొప్పతనాన్ని నా ఎదుట చూపించు?".

26. అని ఎంతో ఆశతో అడిగిన కన్నతండ్రితో, కుమారుడయిన ప్రహ్లాదుడు ఇలా అన్నాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 66 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

27. తండ్రీ! నన్ను గురువులు చదివించారు. ధర్మశాస్త్రం, రాజనీతిశాస్త్రం మొదలయిన అన్ని శాస్త్రాలూ చదివాను. నేను చదివిన విషయాలు అనేకములు ఉన్నాయి. చదువులలోని సారమునంతా గ్రహించాను.

28. ప్రహ్లాదుడు తండ్రికి చదువులలోని సారమును ఇలా వివరించాడు. "దైత్య చక్రవర్తీ! సఖ్యము, శ్రవణము, ధ్యానము, వందనము, అర్చనము, సేవనము, ఆత్మనివేదనము, కీర్తనము, చింతనము అని భక్తి మార్గాలు మొత్తం తొమ్మిది విధాలు. ఈ భక్తి మార్గాలను మనస్సు చేత, మాట చేత, క్రియచేత ఒకే విధంగా నెరవేరుస్తూ లోకనాయకుడయిన ఆ శ్రీహరిని నమ్ముకొని, మానవుడు ఉత్తముడుగా ఉండడం మంచిది, అని నాకు అనిపిస్తోంది. ఇది తప్ప మరొక సత్యం నాకు కన్పించలేదు.

29. ప్రహ్లాదుడు తండ్రికి విష్ణుభక్తిలేని వారి సంసారములు వ్యర్థములని, ఇలా చెప్పాడు. "లోకంలో గ్రుడ్డివానికి వెన్నెల విలు తెలియదు. చెవిటివానికి శంఖధ్వని వినబడదు. మూగవానికి పుస్తకపఠనం సాధ్యపడదు. నపుంసకునకు స్త్రీ మీద కోరిక ఫలించదు. కృతఘ్నులలో బంధుత్వం కుదరదు. బూడిదలో చేసిన హోమద్రవ్యాలు ఫలితాన్ని ఇవ్వవు. పిసినారి వాని సంపద పనికి వచ్చేది కాదు. పందికి సువాసనలు తెలియనే తెలియవు. ఆ విధంగానే, హరిభక్తి లేనివారి జీవితాలు కూడా నిస్సారములూ వ్యర్థములూ అవుతాయి.

30,31. తండ్రీ! విష్ణుమూర్తిని పూజించే, చేతులే చేతులు. విష్ణుమూర్తిని కీర్తించే, నాలుకయే నాలుక. శ్రీపతిని చూచే, చూపులే చూపులు. మిగిలిన చూపులకు విలువలేదు. శేషశాయి పాదాలకు మ్రొక్కే, శిరస్సే శిరస్సు. చక్రధారి కథలు వినే, చెవులే చెవులు. మధుసూదనుణ్ణి తలచే, మనస్సే మనస్సు. పరమాత్మకు ప్రదక్షిణం చేసే, పాదములే పాదములు. పద్మనాభుని భావించే బుద్ధే నిజమైన బుద్ధి. లేకపోతే అది సద్బుద్ధి కాదు. దేవదేవుడైన శ్రీమహా విష్ణువును, ధ్యానించే దినమే సుదినము. చక్రధరుని గూర్చి తెలియపరచే చదువే మంచి చదువు. గోవిందుని గూర్చి బోధించే, గురువే గురువు. నాయనా! విష్ణువును సేవించమని చెప్పే, తండ్రియే మంచి తండ్రి.

32,33. విష్ణుమూర్తి సేవకు ఉపయోగింపని శరీరము. శరీరము కాదు. అది గాలితో నిండిన తోలుతిత్తి. విష్ణునామ కీర్తన లేని నోరు, నోరు కాదు. అది ఢమఢమ అని మ్రోగే ఒక వాద్యము. హరిని పూజింపని చేయి, చేయి కాదు. అది చెట్టుకొమ్మతో చెక్కిన కొయ్యతెడ్డు. విష్ణుమూర్తిని దర్శింపని కన్నులు, కన్నులు కావు. అది శరీరము అనే గోడకు ఉన్న కిటికీలు. విష్ణుధ్యానము లేని జన్మ, జన్మకాదు. అది కదిలే నీళ్ళపై ఉన్న నీటిబుడగ వంటిది. విష్ణుభక్తిని లేని పండితుడు, పండితుడు కాదు. అతడు రెండు కాళ్ళ పశువు.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** అసురులు = రాక్షసులు; సత్కరించు = గౌరవించు; సురారి = దేవతలకు శత్రువు; నీతికుశలము = నీతిశాస్త్రము; దనుజరాజు = రాక్షసరాజు; రూపించు = వివరించు; కరములు = చేతులు; మర్మము = రహస్యము; క్రోధము = కోపం; విభుదుడు = పండితుడు; హస్తము = చేయి; తనువు = శరీరం; నిర్మలమైన = స్వచ్ఛమైన; మందాకిని = ఆకాశగంగ; భస్మము = బూడిద; నిరూఢము = భ్రమ; మిథ్య = అసత్యము; దనుజరాజు = రాక్షసరాజు; రిక్తము = నిస్సారం; కంజాక్షుడు = శ్రీకృష్ణుడు; కాయం = శరీరం; కర్ణము = చెవి; తాత్పర్యములు = భావములు;



XI Std Telugu Chap_15.07.2018.indd 67 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ కింది వానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

కంజాక్షుడు

ఇందూదయము

దైత్యోత్తమ

దండోపాయము

వివిధోపాయములు

పరమేశ్వరుడు

## ఈ క్రింది వానికి విగ్రహవాక్యాలు రాసి, సమాసముల పేర్లను రాయండి

సురాధిపతి

దివ్యకళామయము

విద్యాబలము

మహాత్ములు

అసుర కుమారులు

## ప్రశ్నలు

1. ప్రహ్లాదుడు వివరించిన విష్ణుభక్తి మహిమను తెలియజేయండి?
2. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని గురువులకు అప్పగించిన సంఘటనను వివరించండి?
3. ప్రహ్లాదుని మీద గురువుకు కోపం ఎందుకు వచ్చింది? ఏమన్నాడు?
4. ప్రహ్లాదునికి గురువులు ఏమి బోధించారు? అతను ఎలా నేర్చుకున్నాడు?
5. ప్రహ్లాదుని తన మార్గానికి తిప్పుకొనటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాలను తెలపండి?
6. ప్రహ్లాదుని విద్యాభ్యాస వృత్తాంతాన్ని వివరించండి?

## విద్యార్థులకు సూచన

1. పోతన భాగవతాన్ని చదివి అందలి భక్తితత్వం ఏ విధంగా వుందో తెలుసుకోవడం

## ఉపాధ్యాయులకు సూచన

1. భాగవతములో గల నీతి పద్యములను సేకరించి విద్యార్థులకు చెప్పుట.



XI Std Telugu Chap_15.07.2018.indd 68 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 5

## 5.2 ఆటలు, వేడుకలు, వినోదములు

– మల్లంపల్లి సోమశేఖరశర్మ

రచయిత పరిచయం ఈ పాఠ్యభాగం విజ్ఞాన సర్వస్వం మూడవ సంపుటైన 'తెలుగు సంస్కృతి' మొదటి భాగం నుంచి గ్రహించబడింది. ఈ వ్యాసకర్త మల్లంపల్లి సోమశేఖరశర్మ. ఈయన పశ్చిమ గోదావరిజిల్లా మినుములూరుచిపాడు గ్రామంలో 1891 డిసెంబరు 24న జన్మించాడు. తల్లి నాగమ్మ. తండ్రి భద్రయ్య. మెట్రిక్యులేషన్ మాత్రం పూర్తిచేసిన ఈయన దాన్ని తగలబెట్టి స్వాతంత్ర్యోద్యమంలోకి అడుగేశాడు. కట్టమంచి రామలింగారెడ్డి ఆహ్వానంతో 1940 నుంచి 1949 వరకు, 1957 నుంచి 1963 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపన్యాసకుడిగా పనిచేశాడు. చిలకమర్తివారి 'దేశమాత' పత్రికకు సహాయ సంపాదకుడిగా వ్యవహరించాడు. ఆంధ్రదేశ చరిత్రను అధ్యయనం చేయడంకోసం 'ఆంధ్ర అభ్యుదయ గ్రంథమాల'ను స్థాపించాడు. మద్రాసులోని తెలుగు భాషాసమితి సభ్యుల కోరిక మేరకు తెలుగు విజ్ఞాన సర్వస్వం – సంస్కృతి సంపుటానికి సంపాదకత్వం వహించాడు. 1963 జనవరి 7వ తేదీన స్వర్గస్థుడయ్యాడు.

ఈయనకు చాలా ఇష్టమైన పని శాసనాలపై పరిశోధన. ఈయన సంపాదకత్వం వహించి పరిష్కరించిన 62 శాసనాలు భారతి పత్రికలో ప్రచురితాలు. ప్రఖ్యాత 'ఎపిగ్రాఫికా ఇండికా' ఈయన కృషే. చరిత్ర, సంస్కృతి, భాష, కళల వంటి విషయాలపై ఈయన 133 పరిశోధక వ్యాసాలు రాశాడు. అమరావతి స్తూపం, హిందుదేశ చరిత్ర, ఆంధ్రవీరులు, ప్రాచీన విద్యా పీఠములు, రోహిణీ చంద్రగుప్తము, అరణ్యరోదనము, పాదుకాపట్టాభిషేకం, చారిత్రక వ్యాసములు ఈయన రచించిన గ్రంథాలు. ది హిస్టరీ ఆఫ్ రెడ్డి కింగ్‌డమ్స్, ఫర్గాటన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ మొదలైన ఆంగ్ల రచనలు కూడా చేశాడు. ఆంధ్రరాష్ట్ర అవతరణ తర్వాత ఈయన రచించిన 'సంక్షిప్త ఆంధ్రదేశ చరిత్ర' అనే గ్రంథం ఈయనకు తెలుగుపట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుంది. 'విజ్ఞాన సర్వస్వం' మొదటి సంపుటంలో తెలుగు వాళ్ల ఆటల్ని, వేడుకలను, వినోదాలను తెలియజేస్తూ ఈయన రాసిన వ్యాసమే ఈ పాఠ్యాంశం.

ఆటల్లో పిల్లలాడుకొనేవే ఎక్కువ. వాటిలోని హావభావాది చేష్టల కనుగుణంగా పాటలు కూడా తోడైఉంటాయి. ప్రాచీనాంధ్ర కావ్యాల్లో ఈ ఆటల ప్రసక్తి కన్పిస్తుంది. పెద్దల ఆటలలో చతుష్షష్టి విద్యలలో భాగాలైన ధనుర్విద్య, సాముగారిడీలు, గుర్రపుస్వారి, మల్లవిద్య, చదరంగం మొదలైనవి పేర్కొనదగ్గవి. ఒకప్పుడు శ్రీమంతులు ఆడే ఆటల్లో జూదం ఒకటి. వేడుకలలో కోడిపందాలు, వసంతోత్సవాలు, శరదుత్సవాలు చెప్పుకోదగ్గవి. వీధి నాటకాలు, భాగవతాలు, దొమ్మరాటలు, తోలుబొమ్మలాటలు వినోదాన్ని అందించడంలో ముందుంటాయి. గ్రామాల్లో వీటిని నిర్వహించడానికి మాన్యాలుండేవి. పలు పండుగలలో భాగంగా వేడుకలు జరుపుకునేవారు. ఆటల వల్ల శరీర వ్యాయామమేగాక ఉత్సాహం కలుగుతుంది. సంఘీభావం ఏర్పడుతుంది. వేడుకలు, వినోదాలు మనసుకు ఆహ్లాదాన్ని కల్గిస్తాయి.

దేశకాల పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఆటలు, వేడుకలు, వినోదాలు చాలావరకు అంతరించాయి. ఒకప్పటి మన సంస్కృతిలో భాగమై, క్రమంగా మరుగున పడిపోతున్న సంప్రదాయ బద్ధమైన ఆటల్ని, వేడుకల్ని, వినోదాల్ని గుర్తుచేసి వాటి విలువను భావి పౌరులైన విద్యార్థులకు తెలియజేసి, సమైక్యతకు దోహదం చేసే వాటిపట్ల ఆసక్తిని కల్గించాలనే ఉద్దేశంతో ఈ పాఠం నిర్ణయించబడింది.



XI Std Telugu Chap_15.07.2018.indd 69 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఆటలు, వేడుకలు, వినోదములు

ఆంగ్లేయులకు క్రికెట్టు మొదలైనవి వున్నట్లు తెలుగువారికి ప్రసిద్ధములైన జాతీయ క్రీడలు తక్కువ; లేవన్నను అది సత్యదూరము కాదు. వయసు వచ్చిన యువజను లాడునట్టి ఆట లరుదు. అట్లని మొదలే లేవని కాదు. మన ప్రబంధములలో బాల బాలిక లాడు క్రీడ లనేకము వర్ణితములైనవి. అట్టి వానిలో ఇప్పటికిని చాలా క్రీడలు వాడుకలో నున్నవి. సాధారణముగా పూర్వము ఏడేనిమిదేండ్లు పదేండ్లు వచ్చు వరకు మనదేశములో బాలురును బాలికలును కలిసియే ఆడుకొనేవారు.

ప్రబంధములలో వర్ణితములై ఒక శతాబ్దము క్రిందటివరకు వాడుకలో నుండిన ఆటలలో అనేకము ఎట్లాడుదురో ఎవరికినీ తెలియదు. వీనిలో కొన్ని ఇంటిలో ఆడుకొనునవి. మరికొన్ని ఇంటి వెలుపల అరుబయట ఆడుకొనునవి. బాలబాలికలు కలసి ఆడుకొనుచుండినను ప్రత్యేకము బాలికలు మాత్రమే ఆడునట్టివియు, ప్రత్యేకము బాలు రాడునట్టివియు లేకపోలేదు. అచ్చనగండ్లు సాధారణముగా బాలికలు నాడునాటయే; కోతికొమ్మచ్చులు కేవలము బాలకులాడు ఆట. కుందికట్టు, కంబలాట, పుంట్లచెండ్లు, దాగిలిమూతలు మొదలైనవి బాలబాలికలు ఉభయులును ఆడుదురు. ఈ యాటలలో చాలావానికి పాటలుకూడా నుండును. పాటలు పాడుచు, ఆటలాడుట పూర్వపు పద్ధతి. పూర్వపు ఆటలతోపాటు చాల పాటలను అంతరించినవి. ఒకటే యాట కొక ప్రాంతము ఒకపేరును, మరొక ప్రాంతమున ఇంచుక వ్యత్యాసముతో మరొక పేరును ఉండుటకూడా కలదు. కోతి కొమ్మచ్చికి కోలక్రోతులని, కుందికట్టుకు కుందికాళ్లు, కుందెగినవి, కుందెన గుడి అని ఇట్లే కొన్ని కొన్ని ఆటలకు నామాంతరములు కలవు.

తెలుగువారికి జాతీయమైన ప్రసిద్ధి క్రీడలు లేకపోయినను వ్యాయామకృషి లేకపోలేదు. ప్రతి నగరములోను, పురములోను తుదకు పెద్ద గ్రామమలోకూడా సాముగరిడీశాల లుండెడివి. గరిడి కూటములలో మల్లవిద్య, కత్తిసాము, బాణవిద్య, లోడీలు త్రిప్పుట, దండెములు తీయుట మొదలైనవి సాధనచేయువారు. ధనుర్విద్య, కత్తిసాము, బాణవిద్య, గుర్రపుస్వారి – వీనిని సర్వసామాన్యముగా అందరును అభ్యసించువారు. పూర్వోక్త విద్యలను స్త్రీలు కూడా అభ్యసించు చున్నారనుటకు ఆధారములు కలవు. కాకతి రుద్రమదేవి, కోట గణపమదేవి రాజ్యపాలన మొనరించిన రాణులు. వీరు అశ్వ, గజ శిక్షలయందును, సమరతంత్రమునందు నిపుణులు. విజయనగరాధీశ్వరుడైన శ్రీకృష్ణ దేవరాయల రాజ్యకాలములో విజయనగరమునకు వచ్చిన పేయస్ అను విదేశయాత్రికుడు రాయల అంత:పురమున మల్లవిద్యలోను, కత్తిసాములోను, డాలును వాడుటలోను నేర్పరులైన స్త్రీలు పంద్రెండువేలమంది ఉండినట్లు వ్రాసియున్నాడు. అట్టిచో ఇక పురుషులమాట వేర చెప్పవలెనా? గుర్రపుస్వారిలో అందెవేసిన రౌతులు అనేకులు. రాజమహేంద్రవర రాజ్యమును పరిపాలించిన వీరభద్రారెడ్డి సోదరుడు దొడ్డారెడ్డి గుర్రపుస్వారిలో ఉద్దండుడట. అత డొకమారు పురోపకంఠమున వాహ్యాళి ప్రదేశమునందు తన గుర్రమును ఇరువైనాలుగు మూళ్ల మేర దాటించెనట. కత్తిసాములో గొప్ప ప్రజ్ఞ సంపాదించిన వారు వ్రేటుకు ఆరు తునకులుగా నరకగల సమర్థులు.

ఒకవేళ ఇప్పుడు జాతీయక్రీడలన్నీ చెప్పవలెనన్న చెడుగుడు, ఉప్పనబట్లు మాత్రమే చెప్పుకొనవలెను. ఉప్పన బట్టెలు (ఉన్నట్లు), చెడుగుడాట, బొంగరాలయాట, గాలిపటము ఎగురవేయుట, అచ్చనగండ్లయాట, ఓమన గుంటలు, జూదము, పులిజూదము, చదరంగము (చతురంగము) మొదలైనవి అరేడువందల సంవత్సరములకు పూర్వమునుండి ఉన్న యాటలు. వీనిలో కొన్ని ఇంటి వెలుపల ఆరుబయట ఆడునాటలు; మరికొన్ని ఇంటిలోపలను ఆడుకొను ఆటలు; ఇక కొన్ని ఇంటిలోపలను వెలుపలను ఆడునట్టివి. పూర్వోక్త క్రీడలలో జూదమును, మల్లవిద్యను, విలువిద్యను, గజాశ్వశిక్షణ విద్యలను పూర్వులు కొందరు చతుష్షష్టి విద్యలలో చేర్చియున్నారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 70 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com






పైనచెప్పిన ఆటలలో చదరంగము నిజముగా జాతీయ క్రీడయని చెప్పుకొనదగినది. మానవజాతికి చదరంగము అను ఆటను ప్రసాదించినది భారతదేశము. ఈ యాట నాడు పలకకు అష్టాపదమని పేరు. ఈయాట హిందూదేశము నుండి పడమట పెర్షియా, అరేబియా దేశములకును, తూర్పున చీనాదేశమునకును వెళ్లినది. దీనిని అరబ్బులు ప్రాయికముగా పదవ శతాబ్దము చివర అయిరోపాలోని స్పెయిను దేశమునకు తీసికొని వెళ్లిరి. పదనొకండవ శతాబ్దాంతమునకు అది అయిరోపాలో ఎల్లరకు సుపరిచితమైన ఆటయైనది. మన దేశములో ఈయాటను పూర్వము ఉన్నత కులములవారు – అందు ముఖ్యముగా భూమీశులు – ఎక్కువగ ఆడుచుండిరి. విజయనగరాధీశ్వరుడు డయిన కృష్ణదేవరాయలకు చతురంగక్రీడ యన్న అమితప్రీతి. రాయలవారు తరచుగా నందవరవంశ్యుడును, కౌశిక గోత్రుడును, కవీశ్వరుడును అయిన కొప్పోలు గ్రామకరణము బొడ్డుచర్ల తిమ్మనతో చదరంగ మాడువారట. రాయల పక్షమున నెంద రాలోచించి ఎత్తులు వేయుచుండినను తిమ్మన ఒక్కడే ఎవరి ఆలోచనయు, ఎవరి సాయమును లేక ఎదురెత్తి వేసి ఆట గెల్చుకొని 'వేయార్లు' పందెము కొనుచుండువాడట. తిమ్మన ఆటనైపుణికి మెచ్చుకొని రాయలవారు కొప్పోలు గ్రామమునకు కృష్ణరాయపురమని పేరుపెట్టి సర్వాగ్రహారముగా ధారవోసిరని ఐతిహ్యము. పూర్వపురాజులు యుద్ధమునకు పోకపూర్వము ఈ యాటను ఆడి 'ఎత్తుపై ఎత్తులు' ఆలోచించు కొనుచుండిరని చెప్పుదురు. పూర్వపు సంస్థానాధీశులకు ఈ యాటలోగల అభినివేశమును గురించి, ఆట యాడుటలోని నైపుణిని గురించి పూర్వపు తరములవారు చెప్పుకొను చుండిన కథలు గాథలు చాల అంతరించి పోయినవి. ఇటీవల ఈ చదరంగము జాతీయములైన పందెపుటాటలలో ఒక్కటయినది. అప్పటికిని ముందు చెప్పి ఆట కట్టించగల ప్రజ్ఞావంతులు తెలుగుదేశములో అనేకులు ఉన్నారు.

పూర్వకాలములో వేడుకలు, వినోదములు ఎట్లు ఉండెడివో, పండుగ పబ్బములలో ప్రజలు ఎట్లు కాలము గడుపుచు వచ్చిరో తెలిసికొనుటకు ఆధారములు లేవు. అయినను మన ప్రాచీన ప్రబంధములు ననుసరించి కొంత తెలిసికొనుటకు అవకాశము కలదు. ప్రాచీనకాలములో వసంతోత్సవ, శరదుత్సవ దినములు గొప్ప వేడుక దినములు. వసంతోత్సవము మనదేశములో ఇప్పటికి వేయి సంవత్సరములకు పూర్వమునుండి జరుగువచ్చినను కొండవీటిని పరిపాలించిన రెడ్డిరాజుల కాలమునుండి దానికి క్రొత్త యందమును, అపూర్వశోభయు వచ్చినది. వసంతోత్సవమునకు పిదప చెప్పదగిన ఉత్సవము శరదుత్సవము. శరదృతువులలో జరుగు ఈయుత్సవములకు మహాలక్ష్మి పండుగలని, దేవీ నవరాత్రములని పేరు. ఈ పండుగ దినములలో జనులు ఉన్నంతలో మంచి బట్టలు


Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కట్టుకొని, అలంకరించుకొని వేడుకలు వినోదములతో కాలము గడుపుదురు. గ్రామములో నివసించు ప్రజలకు ఆ గ్రామమలోని దేవుని కళ్యాణోత్సవమును, గ్రామదేవత జాతరయు కూడా ఉత్సాహముతో పాల్గొనుటకు అవకాశమిచ్చు పండుగల వంటివే. సాధారణముగా ఈ పండుగ దినములలోను, ముఖ్యముగా స్వామి కళ్యాణోత్సవ దినములలోను, వీధినాటకము లాడెడు భాగవతులు, తోలుబొమ్మలవాండ్రు, దొమ్మరవాండ్రు మొదలైనవారు వచ్చి ఆటల నాడి ప్రజలను ఆనందింపజేసి పోవుట ఆచారము. పూర్వము ప్రతి గ్రామమమునందును 'గ్రామ సమైహి మాన్యము' అని యొకమాన్య ముండెడిది. ఆ మాన్యము గ్రామములోని ఏ యొక్కరిదియు కాదు. అది గ్రామస్థులందరికి చెందిన ఉమ్మడి మాన్యము. దానిమీద వచ్చు రాబడిని – ధాన్యరూపమయినదైననేమీ, రొక్కము రూపమయినదైననేమి – మొత్తముమీద గ్రామపయోగకర కార్యములనిమిత్తమును, గ్రామస్థులకు పైనచెప్పిన యట్టి ప్రదర్శనములను ఇచ్చి ఆనందింపజేయు ఆటపాటవాండ్ర నిమిత్తమును వినియోగించుచుండువారు.

వసంతోత్సవములు, శరదుత్సవములు స్వామికళ్యాణోత్సవము మొదలగు వానివలెనే మకరసంక్రమణము (సంక్రాంతి) కూడా గొప్ప పండుగ. దీనికి పెద్దపండుగ అనిపేరు. అప్పటికి వరి కోతలై ధాన్యలక్ష్మి ఇంటికి వచ్చు శుభదినములలో వచ్చు పండుగ ఇది. గ్రామమలోని ప్రతి గృహమును పసుపు కుంకుమలతో, సున్నపు పూతలతో, రకరకములైన ముగ్గులతో కలకలలాడుచు నేత్రపర్వము కావించు పండు దినములవి – బోగి, పెద్దపండగ, కనుము అను మూడు దినములును. తెలుగుదేశము వ్యవసాయప్రధానమైన దగుటవలన ప్రజలజీవన మంతయు పాడిపంటలమీదను, పశుసంపద మీదను ఆధారపడియుండెను. వ్యవసాయమునకు బలిష్ఠమైన మంచి వృషభజాతి ఆవశ్యకము. మేలుజాతి ఎద్దులను తయారుచేయుటకు తెలుగుదేశమును పూర్వము కొన్ని గ్రామాలలో గ్రామస్థులు ఒక మాన్యమును ఏర్పాటు చేసికొనినట్లు స్థానిక చరిత్రవలన తెలియుచున్నది. ఈ మాన్యమునకు 'గెలుపెద్దుల మాన్య' మని పేరు. కనుమ పండుగనాడు పశుప్రదర్శనమును, ఎద్దుల పందెములు జరుగును. పరుగు పందెమునకు ఇప్పటి గుర్రపుపందెములలో వలెనే ఒక కొంత దూరము నిర్ణీతమగును. ఈ పరుగు పందెములలో ఎవనియెద్దు గెలుచునో 'గెలుపెద్దులమాన్య' మాయేటికి ఆ గెలుపెద్దుల యజమానిది. మరుసటి సంవత్సరము మరొకరియెద్దు గెలిచినచో ఈ మాన్యము ఆ యాసామికి పోవును. ఆ మాన్యము ఇప్పటి పందెములలోని 'రోలింగ్ కప్' వంటిది. 'గెలుపెద్దుల మాన్యములు', ప్రతి గ్రామమునందు లేకపోయినను పశువుల నలంకరించి తెచ్చుట, కనుమునాడు వేడుకలు జరుపుకొనుటమాత్రము ఉండెడిది.

పూర్వము జనులు వినోదించు వేడుకలు, కోడిపోరు వంటివి ఇంకను పెక్కులున్నవి. ఇవి క్రీడాభిరామము, భోజరాజీయము మొదలైన గ్రంథములలో పేర్కొనబడినవి. భూనాథులకు ప్రియమై పూర్వము వాడుకలో నుండిన మరియొక క్రీడ వేట. ఈ వేటలో పాదివేట, విడివేట, తెరవేట, దామెనవేట అని పలురకములు కలవు. ప్రబంధములోని అష్టాదశ వర్ణనలలో వేట యొకటి.

పైన చెప్పినవే పూర్వము తెలుగుదేశములో ముఖ్యముగా వాడుకలో నుండిన వేడుకలు, వినోదములు. దేశపరిస్థితి, కాలము మారుటతో పూర్వము వాడుకలోనుండిన వేడుకలు, వినోదములు చాలా అంతరించినవి.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** క్రీడలు = ఆటలు; దాగిలిమూతలు = దాగుడు మూతలు; వ్యత్యాసము = తేడా; ప్రబంధము = ప్రకృష్టమైన బంధము; శతాబ్దము = వందసంవత్సరాలు; వాహ్యాళి = విహారము; ప్రజ్ఞ = పాండిత్యము; గజము = ఏనుగు; అశ్వము = గుర్రము; చతుష్షష్టివిద్యలు = అరవైనాలుగు విద్యలు; అష్టాదశవర్ణనలు = పద్దెనిమిది వర్ణనలు; వృషభం = ఎద్దు; అభినివేశము = పట్టు; రౌతు = గుర్రమును స్వారీ చేసేవాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 72 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ క్రిందివానిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రములను రాయుము

వసంతోత్సవం

స్వాతంత్రోద్యమం

భూమీశులు

సర్వాగ్రహారం

విజయనగరాధీశ్వరుడు

సమైక్యత

అభ్యుదయం

## ఈ క్రిందివానికి విగ్రహ వాక్యములు రాసి, సమాసముల పేర్లను రాయుము

ప్రసిద్ధక్రీడలు

వేయిసంవత్సరాలు

చతుష్షష్టికళలు

అష్టాదశ వర్ణనలు

విందువినోదాలు

భూనాథుడు

అమితప్రీతి

## ప్రశ్నలు

1. మల్లంపల్లి సోమశేఖర శర్మకి ఇష్టమైన పనియేది?
2. సంక్రాంతిని ఎలా జరుపుకుంటారు?
3. గుర్రపుస్వారీలో ఉద్దండుడెవరు?
4. గ్రామ సమూహి మాన్యమును వివరించండి?
5. గెలుపెద్దుల మాన్యం అంటే ఏమిటి?
6. రాయల కాలంలో విజయనగరానికి వచ్చిన విదేశీయ యాత్రికుడు ఎవడు?
7. ఆంగ్లేయుల జాతీయ క్రీడ ఏది?
8. చదరంగం గురించి రాయండి?
9. బాలబాలికల ఆటలను గురించి తెలపండి?
10. తెలుగువాళ్ల ప్రసిద్ధ క్రీడావిశేషాల్ని కొన్నిటిని పేర్కొనండి?

### విద్యార్థులకు సూచన

మన సంస్కృతిలో భాగమైన ఆటలను, వేడుకలు, వినోదాలు గురించి తెలుసుకోండి.

### ఉపాధ్యాయులకు సూచన

నానాటికి కనుమరుగై, అంతరించిపోతున్న ఆటలను, పాటలను, వేడుకలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 73 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


విభాగం 5

# 5.3 సంజీవనీ విద్య

**ఉపవాచకం**

విద్యా సముపార్జనకు విద్యార్థి సత్ప్రవర్తన దోహదం చేస్తుందనీ, వినయ విధేయతలతో గురువును సేవించి మన్నన పొందిన విద్యార్థి ఆశించిన విద్యను పొందగలడని, అసూయ పరులైన తోటి విద్యార్థుల విద్రోహాలు గురువు మన్నన పొందిన విద్యార్థిని ఏమీ చేయలేమని, కనుక విద్యార్థి పట్టుదలతో విద్య నేర్చుకోవాలని ఈ పాఠ్యాంశం మనకు ఉపదేశం చేస్తుంది. అలాగే సురాపానం వలన కలిగే నష్టాలను తెలియ చెప్పడం, దానిని నిరసించడం, శుక్రాచార్యుడు శపించడం, అలాగే సురాపానం శుక్రాచార్యుల వంటి విజ్ఞులను కూడా విచక్షణా రహితులుగా చేస్తుంది. కాబట్టి సురాపానానికి దూరంగా ఉండాలనే ఉపదేశం కూడా ఈ పాఠ్యాంశం ద్వారా మనకు తెలుస్తుంది.

పూర్వం వృషపర్వుడనే రాక్షసరాజు ఉండేవాడు. శుక్రాచార్యుడు రాక్షసుల గురువు. ఆయన అన్ని విధాల రాక్షసులకు నీతిని, ఉపాయాలను బోధిస్తూ సంతోషం కలుగజేసేవాడు. దేవదానవ యుద్ధంలో మృతులైన రాక్షసులను తన మృతసంజీవనీ విద్యచేత బతికించేవాడు. అందువల్ల దేవతలు రాక్షసులని జయించలేక ఎలాగయినా శుక్రుని వద్దనుండి మృతసంజీవనీ విద్యను నేర్చుకొని తిరిగి రాగల సమర్థుడెవ్వరని ఆలోచించి బృహస్పతి కుమారుడైన కచుని వద్దకు వెళ్ళి ఈ విధంగా అన్నారు. యుద్ధంలో రాక్షసులు చనిపోయినా మృతసంజీవనీ విద్యద్వారా చావకుండా వున్నారు. అందువలన వారిని జయించడం మనకు సాధ్యంకావడం లేదు. మనవారు ఎంతటి బలవంతులైనా రాక్షసుల చేత చంపబడి మృత సంజీవిని లేకపోవడం వల్ల యముని వాసానికి పోతున్నారు. కాబట్టి ఓతపోధనా శుక్రాచార్యుని నుండి మృతసంజీవిని పొంది ఆ సంజీవినీ విద్యా బలంతో దేవగణాలను కాపాడాలి అని కచునికి చెప్పి అతడిని శుక్రాచార్యునివద్దకు పంపారు.





XI Std Telugu Chap_15.07.2018.indd 74 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కచుడు శుక్రాచార్యుని వద్దకు వెళ్ళి ఓ మహానుభావా! నా పేరు కచుడు. నేను బృహస్పతి కుమారుడను. మీకు శుశ్రూషచేసి సేవించడానికి వచ్చాను అని నమస్కరించాడు. శుక్రాచార్యుడు కచుని ప్రియవచనాలను, వినయ విధేయతలనూ, అతని ముఖంలో ప్రశాంతతను చూచి ఇతనిని పూజిస్తే దేవగురువును పూజించినట్లే అని తలచి తన శిష్యుడిగా స్వీకరించాడు. కచుడు గురువు మాట జవదాటకుండా ఏ పని చెప్పినా బదులు చెప్పకుండా త్రికరణ శుద్ధిగా శుక్రాచార్యుని సేవిస్తూ ఉండేవాడు. అదే విధంగా దేవయానిపట్ల మిక్కిలి విధేయుడై వుండి ఎన్నో సంవత్సరాలు గురువును, గురుపుత్రిని సేవించి వారి ఆదరాన్ని చూరగొన్నాడు. ఈ విధంగా కచుడు తన శుశ్రూషవలన శుక్రుడికి ప్రియశిష్యుడుగా వుండటం సహించలేక దేవగురువు బృహస్పతితో తమకున్న వైరంవలన కోపించి, ఒక రోజు కచుడు హోమధేనువులను కాస్తూ, ఒంటరిగా వుండగా అతడిని చంపి ఒక చెట్టుకు కట్టి వెళ్ళిపోయారు. సూర్యాస్తమయం తరువాత హోమధేనువులు తిరిగి ఇంటికి వచ్చాయి. కచుడు ఎంతకీ రాకపోయేసరికి దేవయాని కలవరపడుతూ తన తండ్రి వద్దకువెళ్ళి తండ్రీ! చాలా పొద్దుపోయింది. కచుడు ఇంకా తిరిగిరాలేదు. ఒకవేళ అడవిలో మృగ, సర్పాల బారినడ్డాడేమో అని దేవయాని చెప్పగా శుక్రుడు తన దివ్యదృష్టితో రాక్షసులచేత చంపబడిన కచుడిని తెలిసికొని మృతసంజీవిని విద్యతో అతడిని (కచుడిని) బ్రతికించాడు. కచుడిని చూసి శుక్రాచార్యుడు దేవయాని ఎంతో సంతోషించింది.

ఇలా కొన్ని రోజులు గడిచిన తర్వాత పూజకై పువ్వులు తెచ్చేందుకు అడవికి వెళ్ళిన కచుడిని మళ్ళా చంపారు. అంతటితో ఆగకుండా అతడిని రూపురేఖల్లేకుండా కాల్చి బూడిద చేసి మద్యంలో కలిపి శుక్రాచార్యుని చేత తాగించారు. శుక్రుడు మద్యం తాగడం చేత (మైకం) మోహాన్ని పొందాడు. దేవయాని మరలా కచుడు యింకారాలేదు, అయ్యో! ఒకవేళ రాక్షసుల చేత చంపబడ్డాడేమో అని చింతించగా ఆమెతో శుక్రుడు ఈ విధంగా పలికాడు. అమ్మా! రాక్షసులు అధికగర్వంతో సంజీవిని విద్యగొప్పదనాన్ని ఆలోచించకుండా అతనితో శత్రుత్వాన్ని పెంచుకుని అతడిని చంపారు. అతడు ఉత్తమగతికి వెళతాడు. దీనికి ఎందుకు బాధపడుతావు, దుఃఖిస్తావు అని అడుగగా దేవయాని మహానుభావా! తండ్రీ అంగిరసుని మనుమడూ, బృహస్పతి కుమారుడు, సత్యనిష్ఠపరాయణుడు, నీకు ప్రియశిష్యుడును అయిన కచుడు కారణం లేకుండా రాక్షసులచేత చంపబడితే నేనెట్లా దుఃఖించకుండడా వుండగలను అంటూ ఆ కచుడిని చూస్తేగానీ భోజనం తిననని దేవయాని ఏడుస్తుండగా శుక్రాచార్యుడు తన దివ్యదృష్టితో మద్యంలో కలిసిన బూడిద రూపాన తన పొట్టలో వున్న కచుడిని చూచి ఆహా మద్యం సేవించడం వల్లనే కదా ఇలా జరిగింది. ఒక్క మద్యం వల్ల ఎన్నో జన్మల పుణ్యం నశిస్తుంది కదా. కాబట్టి ఈ నాటి నుండి ప్రజలు (జనులు) మద్యం సేవిస్తే దుర్గతిని పొందుతారు అని శుక్రాచార్యుడు శాపమిచ్చాడు. తన పొట్టలో వున్న కచుడిని వెంటనే బతికిస్తాడు. అప్పుడు కచుడు పొట్టలో నుండే పుణ్యాత్ముడువైన, ఓ శుక్రుడా! నీ అనుగ్రహం వలన దేహాన్ని, ప్రాణాన్ని, బలాన్ని పొందాను. మీరు నాకు దయతో మీ కడుపులో నుండి బయటికి రావాలో తెల్పండి అని కచుడు అడుగగా శుక్రాచార్యుడు నా కడుపు బద్దలయితే తప్ప కచుడు బయటకు రాలేడు అని తలచి కచునికి సంజీవనీ విద్యనుపదేశించగా ఆ కచుడు తన కోరిక నెరవేరినవాడై పొట్టరంధ్రం నుండి బయటకు వచ్చాడు. తరువాత కచుడు ప్రాణంపోయిన శుక్రుని తిరిగి సంజీవనీ విద్య చేత బతికించాడు. ఈ విధంగా కచుడు మిక్కిలి కష్టపడి శుక్రుని వద్దనుండి సంజీవనీ విద్యను పొంది, చాలాకాలం వుండి ఒకనాడు స్వర్గానికి శుక్రుని అనుమతి తీసుకుని వెళుతూ, దేవయానికి ఆ వార్త చెప్పగా ఆమె అతడి ఎడబాటుకు మిక్కిలి



XI Std Telugu Chap_15.07.2018.indd 75 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దు:ఖించి ఈ విధంగా పలికింది. ఓ కచుడా! నీవు బ్రహ్మచారివి, నేనును కన్యను కావున నీవునన్ను వివాహం చేసుకో అని అడుగగా కచుడు గురుపుత్రికవు నాకు సోదరితో సమానం అని తిరస్కరించెను. దానికి ఆమె కోపంతో "నీవు నా కోరికను తిరస్కరించావు కాబట్టి నీకు సంజీవినీ విద్య ఉపయోగ పడకుండును గాక అని శాపమిచ్చెను. కచుడు నేను ధర్మం తప్పనివాడను. నీ శాపం చేత నాకు సంజీవనీ విద్య పనిచేయకపోయినా నా చేత ఉపదేశం పొందినవారికి పనిచేస్తుంది గాక. కానీ నీవు ధర్మం తప్పి సోదరసమానుడైన తండ్రి శిష్యుడిని పెళ్ళాడాలని తలచావు కాబట్టి నిన్ను బ్రాహ్మణుడు పెళ్ళాడకుండును అని ప్రతిశాపమిచ్చెను. స్వర్గానికి వెళ్ళిన దేవతలకు సంజీవినీ విద్యనుపదేశించాడు.

ఈ విధంగా కచుడు శుక్రుని వద్దనుండి సంజీవనీ విద్యను గ్రహించి దేవతలకు మేలు చేశాడు.

## ప్రశ్నలు

1. సంజీవినీ విద్య ప్రభావం ఏమిటి?
2. కచుడు శుక్రాచార్యుని వద్దకు వచ్చుటకు గల కారణమేమి?
3. శుక్రాచార్యుని వద్ద కచుడు ఎట్లు సంజీవినీ విద్యను గ్రహించెను?
4. దేవయాని కచునితో ఏమని పలికెను?
5. కచుడు దేవయాని కోరికను ఎందుకు నిరాకరించెను? దాని వలన కలిగిన పర్యవసానమేమి?
6. రాక్షస శిష్యులు కచుని చంపుటకు గల కారణమేమి?



XI Std Telugu Chap_15.07.2018.indd 76 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 6

# 6.1 భూమి పుత్రుడు

– దువ్వూరి రామిరెడ్డి

## కవి పరిచయం

శ్రీ దువ్వూరి రామిరెడ్డి గారు 09.11.1895న నెల్లూరు జిల్లాలో జన్మించారు. ఈయన 19 ఏట సాహిత్యరంగంలో ప్రవేశించి నలజారమ్మ, వనకుమారి, కృషీవలుడు, జలదాంగన, యువకస్వప్నము, కడపటి వీడ్కోలు, పానశాల, కావ్యాలను రచించాడు. సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచి, లాటిన్, జర్మన్, బెంగాలీ, పర్షియన్, ఉర్దూ, తమిళభాషలలో పండితులు. ఈయన 11.09.1947 నాడు కన్నుమూశారు. వీరికి "కవికోకిల" అను బిరుదు కూడా ఉంది.దువ్వూరి వారి శైలి సరళసుందరంగా వుంటుంది. పాతకొత్తల, ప్రాక్పశ్చిమాల కలయికతో అందాన్ని సంతరించుకున్నది. విశ్వశాంతి, దేశభక్తి, మానవతావాదం, అభ్యుదయం ఈయన రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తూ మనకు మేలుకొలుపు పాడుతూ వుంటాయి.

రైతు తొలకరితో వ్యవసాయక్షేత్రంలో ప్రవేశించి విత్తువిత్తి, కలుపుతీసి, మందుచల్లి, నీరుగట్టి పసిబిడ్డలా పైరును పోషించుకుంటాడు. పంటపొలాన్ని ఇంటికి తెచ్చి చేర్చే దాక రైతు మనకే కాక పశుపక్ష్యాదులకు కూడా ఆహారాన్ని ప్రసాదిస్తున్నాడు. అలాంటి రైతును గురించి తెల్పడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

ప్రస్తుత పాఠం దువ్వూరిరామిరెడ్డి గారు రాసిన 'కృషీవలుడు' అనే కావ్యం లోనిది.

1 *॥చ॥ మనుజ సమాజనిర్మితి సమంబుగ నీ కొక ముఖ్యమైన వృ
త్తి నియత మట్టి ధార్మికవిధిం జిరకాలము గౌరవంబుతో
మనిచిరి నీ పితామహుల మాంద్యసుశీలురు సర్వవృత్తిపా
వన కృషిజీవనైక పరిపాలన లోకహితార్థకాంక్షులై.

2 ॥తే॥ శ్రమలు లేకయె ఫలములు దుముకబోవు
పిండికొలదియె రొట్టె, యోపిన విధాన
కష్టపడుము కృషీవలా, కలుగు సుఖము
ఉత్తయాసలకన్న మేలుద్యమంబు.

3 ॥తే ॥ నేలనూతుల కుగ్గాల నిలుపువారు
బోడితలకు మోకాళ్ళకు ముడులు వెట్టు
వారు, చిటికెల పందిళ్ళు పన్నువారు
నిన్నుఁబోలరు, తమ్ముడా, యెన్నడైన.



XI Std Telugu Chap_15.07.2018.indd 77 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4 ॥తే॥ సైరికా, నీవు భారతక్ష్మాతలాత్మ
గౌవర పవిత్రమూర్తివి! శూరమణివి!
ధారుణీపతి పాలనదండ మెపుడు
నీహలంబు కన్నను బ్రార్థనీయ మగునె?

5 ॥తే॥ దైనికావశ్యకమ్ముల దాటిపోవ
వెగుర ఔక్కలురాని నీ యిచ్చలెపుడు;
పైరుపచ్చలె యవధిగా బ్రాకుచుండు
నీ విచారము, నూహయు, నిపుణతయును.

6 *॥తే॥ ప్రొద్దు వొడిచిన దాదిగా ప్రొద్దుగ్రుంకు
వఱకు కష్టింతువేగాని యిరుగుపొరుగు
వారి సంపదకై యాసు గూరబోవ
వెంట నిర్మలమోయి, నీ హృదయకళిక!

7 ॥తే॥ ఉండి తిన్నను లేక పస్తున్నగాని
యాసచేయవు పరుల కష్టార్జితంబు!
నాకలెత్తగ నీ పంచ కరుగు నతిథి
తినక, త్రావక, పోయిన దినములేదు.

8 ॥తే॥ కృషి సకల పరిశ్రమలకు కీలుచీల;
సత్పరిశ్రమ వాణిజ్య సాధనంబు
అఖిల వాణిజ్యములు సిరికాటపట్లు
సిరియె భోగోలపబ్ధికి జీవగఱ్ఱ.

9 ॥తే॥ కావున కృషీవలా, నీవె కారణమవు
సాంఘిక కోత్కృష్ట సౌభాగ్య సౌఖ్యములకు;
ఫల మను భవించు వారలు పరులు; నీకు
గట్టc గుడువను కఱవె యెక్కాలమందు!

10 *॥మ॥ ఫలముల్మెక్కెడివారు తత్ఫల రసాస్వాద క్రియా లోలురై
పలుమాఱమ్మధురత్వమున్నుతుల సంభావింతురేగాని, త
త్ఫల హేతుక్రమ వృక్షముం దలపరెవ్వారైన, నట్లే రమా
కతీతుల్భోగములన్ భుజించుచు నినుం గన్నెత్తియుంజూతురే?



XI Std Telugu Chap_15.07.2018.indd 78 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

11 ॥ఉ॥ అట్టి కృతఘ్నులన్ మనమునందుఁ దలంపక సేద్యనాద్యపున్
ఘట్టన నస్థిపంజరముగా తనువెండినగాని, వర్షముల్
పట్టినగాని, క్షామములు వచ్చినగాని శరీరసత్వమే
పట్టుగ స్వశ్రమార్జితము పట్టెడు నన్నము దిందు వెప్పుడున్!

12 ॥తే॥ ఓ కృషీవల! నీవు కష్టోత్కటంపు
దుర్భరావస్థ యందె తోదోపువడగ
నెవరు శాసించువారు, నీ కేమికొదవ?
ఆత్మవిజ్ఞానమయముగా నలవరింపు.

13 ॥తే॥ జీవనస్పర్థ సామన్య చేష్టయైన
కాలమున వ్యక్తివాద మగ్రత వహించు
సత్త్వవిరహితు దన్యభోజ్యత నశించు
నర్హజీవియె యంతరాయముల దాటు.

14 ॥తే॥ కాన జీవనసంగ్రామ కార్యమందు
విజయి వగుటకు శౌర్యంబు, విద్య, బుద్ధి
సత్యసంధత, యాత్మవిశ్వాస మనెడు
నాయుధంబుల విడవకు హాలికవర్య.

## భావాలు

1. మానవ సమాజ నిర్మాణంలో భాగంగా నీకొక ముఖ్యమైన వృత్తిని అప్పగించడం జరిగింది. అది వ్యవసాయ వృత్తి. వృత్తులకెల్లా ఇది ఉత్తమమైనది. ప్రపంచానికి మేలు చేకూర్చడానికి నీ పూర్వీకులు ధర్మబుద్ధితో, చాలా గౌరవంతో ఈ వృత్తిని నిర్వహిస్తూ వచ్చారు.
2. కృషీవలా! శ్రమ చేయకుండా ఫలితాలు రావు. పిండికొద్దీ రొట్టె కదా! శక్తి వంచన లేకుండా కష్టపడు. నీకు సుఖం కలుగుతుంది. కేవలం ఉత్త ఆశలతో జీవించడంకన్నా ప్రయత్నం చేయడం మంచిది.
3. తమ్ముడా లోకంలో కొందరు చిత్రంగా ఉంటారు. వీరిలో కొందరు చిన్నతాడు కట్టిన చిన్నె చెంబుతో నేల నూతిలో నీళ్ళు తోడేవారు. కొందరు తలకు, మోకాలికీ ముడిపెట్టేవారు. ఇంకొందరు చిటికెలతో పందిళ్లు అల్లేవారు. (అంటే వీరంతా కేవలం మాటల చమత్కారంతో అరచేతిలో స్వర్గం చూపిస్తారు) కాని చేతలతో సమాజసేవ చేస్తున్న నీకు వీరెవ్వరూ సాటిరారు.
4. హాలికుడా! నీవే భారతదేశ ఆత్మగౌరవాన్ని ప్రకటించే పవిత్ర రూపానివి. శూరులలో శ్రేష్ఠుడివి. రాజు చేతిలోని ధర్మదండం కన్నా నీ చేతిలోని నాగలి గొప్పది. రాజదండంలో దండించే గుణం, నీ హలంలో పండించే గుణం ఉన్నది.



XI Std Telugu Chap_15.07.2018.indd 79 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

5. నిత్యావసరాలు గడిచిపోతే చాలని చూస్తావే తప్ప అంతకుమించిన ఆశలు నీకు లేవు. నీ ఊహలను, ఆలోచనలను, నైపుణ్యాలన్నీ పంటలను పండించడానికే వినియోగిస్తావు.
6. దినమంతా కష్టపడతావేగాని, పక్కవారి సంపదల గూర్చి అసూయపడవు. నీ మనసెంత స్వచ్ఛమైనది.
7. నీవు తిన్నా, తినకున్నా, నీ ఇంటికి వచ్చిన అతిథి కడుపునిండా తిని తృప్తిగా వెళతాడు.
8. వ్యవసాయమే పరిశ్రమలన్నింటికీ మూలం. పరిశ్రమలు వ్యాపారానికి సహాయపడతాయి. వ్యాపారం వల్ల సంపద కలుగుతుంది. సంపద వల్ల సుఖం లభిస్తుంది.
9. ఓ హాలికుడా! సమాజం సుఖసంతోషాలతో ఉండడానికి నీవే కారణం. నీ కష్టఫలితాన్ని ఇతరులు అనుభవించి సుఖపడుతున్నారు. నీకు మాత్రం తిండికీ, బట్టకూ ఎప్పుడూ కొరతే.
10. పండ్లను తినేవారు వాటి తియ్యదనాన్ని పొగడుతూ తింటారేకాని ఆ పండ్లనిచ్చిన చెట్టును గూర్చి ఎప్పుడైనా ఆలోచిస్తారా? అలాగే నీ కష్టంతో భోగభాగ్యాలను అనుభవించే సంపన్నులు నిన్ను కన్నెత్తి అయినా చూడరు. కదా!
11. చేసిన మేలు మరచే అలాంటి వారిని నీవు అసలు పట్టించుకోవు. వ్యవసాయాన్ని చేయడంలో నీశరీరం ఎముకల గూడుగా మారినా, వానలు ముంచెత్తినా, కరువు పీడించినా వాటిని లెక్కచేయవు.కాయకష్టాన్నే నమ్ముకున్నవాడివి. నీ శరీర శ్రమతో లభించిన పట్టెడన్నమే తింటావు.
12. కష్టాలు కన్నీళ్లలో కూరుపోయిన నిన్ను శాసించేదెవరు? నీకేమి తక్కువ? నీ గొప్పదనాన్ని నీవు తెలుసుకో.
13. పోటీతత్త్వం మామూలు అయిపోయిన ఈ కాలంలో వ్యక్తిత్వమే ముందు నిలుస్తుంది. ఏ ప్రయత్నమూ చేయనివాడు ఇతరులపై ఆధారపడి జీవిస్తూ నాశనమవుతాడు. కాని శ్రమను నమ్ముకున్నవాడు ఎలాంటి అడ్డంకులనైనా దాటగలడు.
14. కాబట్టి ఓ రైతు శ్రేష్ఠుడా! జీవితమనే యుద్ధంలో విజయం పొందడానికి శక్తి,చదువు, తెలివి, సత్యము, నీపై నీకు నమ్మకము అనే ఆయుధాలను ధరించి ముందుకు నడువు!

## అభ్యాసవేదిక

**అర్థాలు:** క్షేత్రం = స్థలం, చోటు,భూమి; కర్షకులు = రైతులు; కాంక్ష = కోరిక; అస్థిపంజరము = ఎముకలగూడు; చిరకాలము = చాలా సంవత్సరాలు; వృత్తి = పని; అతిథి = బంధువులు, చుట్టములు; కృషీవలుడు = రైతు; నూతులు = బావులు; క్షామము = కరువు, అనావృష్టి; నశించు = నాశనమవు; లోకహితార్థులు = లోకంలో ఉన్న వారికి మంచి చేసేవారు; సంపన్నులు =ధనవంతులు; దుర్భరం = దారిద్ర్యం.

## ఈ కింది వాటిని విడదీసి సంధి పేర్లను రాసి , సూత్రం రాయండి

కష్టార్జితంబు
లోకహితార్థకాంక్షులై
కోటీశ్వరుడు



XI Std Telugu Chap_15.07.2018.indd 80 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రశ్నలు

1. తన పంచనచేరిన అతిధిని రైతు ఎలా ఆదరిస్తున్నాడు?
2. కవి రైతును ఏమి తెలుసుకోమన్నాడు?
3. కర్షకుని గొప్పతనాన్ని గురించి కవి ఏమని చెప్పాడు?
4. భూమి పుత్రుడు పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి?

## విద్యార్థులకు సూచన

1. దేశానికి రైతే వెన్నెముక ఎలా అన్న అంశాన్ని తెలుసుకోండి
2. రైతు పంటలు పండించే విధానాన్ని గురించి తెలుసుకోండి

## ఉపాధ్యాయులకు సూచన

రైతులను గురించి ఇతర కవితలను గురించి చెప్పండి

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 81 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## విభాగం 6 — 6.2 రాయబారులు చిత్రించిన రాయలు

–డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్

డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ 1959, సెప్టెంబర్ 17న చిత్తూరు జిల్లాదేవళంపేట – కమ్మపల్లె గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం బోడిదేవరపల్లెలోను, హైస్కూలు విద్యాభ్యాసం కొత్తపల్లెమిట్టలోను జరిగింది. చిత్తూరు పి.సి.ఆర్.కాలేజీలో ఇంటర్‌మీడియట్, ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో 1985లో ఎం.ఎ తెలుగు చేశారు. అక్కడే 'ఎరుకల – తమిళ బంధువాచకాలు – సామాజిక భాషాశాస్త్ర విశ్లేషణ' అన్న అంశంపై 1986లో ఎం.ఫిల్. చేశారు. 'ఎరుకల భాషకు వర్ణనాత్మక వ్యాకరణం' రాసి మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి 1990లో పిహెచ్.డి. పట్టా పొందారు. మధుర, రామనాథపురం జిల్లాలో తెలుగు భాష, జానపద సాహిత్యం అనే అంశంపై యు.జి.సి. ప్రాజెక్టుకోసం పరిశోధన చేశారు 1990 నుంచి దశాబ్దంపైగా ఈనాడు, ఉదయం, వార్త, విజేత తదితర పత్రికల్లో సబ్ ఎడిటర్ నుంచి న్యూస్ ఎడిటర్ స్థాయివరకు పనిచేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాహిత్య అంశాలపై వందలాది వ్యాసాలు రాశారు, అనువాదాలు చేశారు. వ్యంగ్య, విమర్శనాత్మక రచనలు చేశారు. వివిధ ధోరణుల్లో విరివిగాకవిత్వం రాశారు. తెలుగు సాహిత్యం, భాషాశాస్త్రం, తులనాత్మక సాహిత్యం, జానపద సాహిత్యం, జర్నలిజం, అనువాదం ప్రీతిపాత్రమయిన అంశాలు. సరళమయిన రచనావిధానం, సామాజిక న్యాయం వైపుమొగ్గుచూపడం వీరి దృక్పథానికి సంబంధించిన విషయాలు. ప్రస్తుతం వీరు మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులుగా ఉంటున్నారు.

విజయనగర సామ్రాజ్యకాలం చరిత్రలో స్వర్ణయుగం. అందులో శ్రీకృష్ణదేవరాయల కాలం మహోత్కృష్టమైంది. విజయనగర సామ్రాజ్యకాలంలో అనేకమంది విదేశీయులు ఇక్కడికి వచ్చి, చూసింది, విన్నది, అనుకున్నది రాశారు.

రాయల చరిత్రను, సాధనలను తెలుసుకోవడానికి శాసనాల తరువాత మనకు ఉపయోగపడేది ఈ విదేశీయుల యాత్రావిశేషగ్రంథాలే. ఇప్పటి వరకు రాయలగురించి లభించిన ముఖ్యమయిన విశేషాల్లో ఎక్కువ భాగం ఈ గ్రంథాలనుంచే లభించాయన్నది గుర్తించదగ్గ విషయం. అవి నిర్దిష్టమైన ఆకరాలు కూడా. అపూర్వ విశేషాలను తెలియజేస్తాయి.

రాయల విశేషాలను రాసిన వాళ్ళలో టాంపిరేస్, బార్బొసా, డొమింగో పయాస్, కేస్టన్ షెడాన్యూనిజ్ ముఖ్యమైన వారు. వీళ్ళు కాకుండా అహమ్మద్ నగర్ నిజాంషాల ఆస్థానంలో ఉండి బిజపూంరాజుల చరిత్రను క్రీ.శ.1596లో రాసిన పర్షియాకు చెందిన ఫిరిస్తా న్న వ్యక్తి కూడా రాయలగురించి కొన్ని విషయాలు రాశాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 82 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

రాయల్ని, విజయనగర సామ్రాజ్య చరిత్రను సరిగా తెలుసుకోవడానికి చాలా సహాయకారులుగా ఉన్నవాళ్ళు ఇద్దరు – డొమింగో పయాస్, న్యూనిజ్. వీళ్ళిద్దరూ పోర్చుగీసు యాత్రికులు. వీళ్ళలో పయాస్‌రాయలు రాజ్యమేలుతున్న కాలంలోనే (1520) వచ్చినవాడు. అది విజయనగరం ఉచ్ఛస్థితిలో ఉన్న కాలం. పయాస్ రాయలను అనేకసార్లు నేరుగా చూసి ఆయన్ను గురించి, ఆయన వైభవాన్ని గురించి, అప్పటి ప్రజల సంస్కృతి, ఆచార వ్యవహారాల గురించి రాశాడు. న్యూనిజ్ క్రీ.శ.1536–37లో వచ్చాడు. అప్పుడు అచ్యుతరాయలు రాజ్యమేలుతున్నాడు. ఇతను అచ్యుతరాయల గురించి, ఆయనకు ముందున్న రాజుల గురించి తాను తెలుసుకొన్న విషయాలను రాశాడు. ఫిరిస్తా మహమ్మదీయుల దృష్టికోణంలో కథనాలను రాస్తే, న్యూనిజ్, ఫయాజ్ విజయనగర కోణంలోనే రాశారు. విజయనగరం పేరును అనేకమంది యాత్రికులు అనేక విధాలుగా పేర్కొన్నారు. పోర్చుగీసు యాత్రికులు బిస్‌నగర్, బిద్నజగర్, బిజనఘర్, బిజనఘేర్ అని; రష్యాకు చెందిన నికొటిన్ బిజనేగేర్ అని; ఇటలీకి చెందిన నికోలోకాంటి బిజనేగాలియా అని రాశారు. కొందరు దీన్ని నరసింగరాజ్యమనీ పేర్కొన్నారు. ఎక్కువమంది యాత్రికులు నరసింగరాజ్యమనే చెప్పారు.

రాయలకు ముందు రాజ్యమేలినవాడు మొదటి నరసింహరాయలు. క్రీ.శ.1505 నుంచి 1509 వరకు నాలుగేళ్ళు రాజ్యమేలాడు. వాస్కోడిగామా మొదటి సారి ఇండియాకు వచ్చినప్పుడు రాజ్యాధికారి ఈయనే. అందువల్ల పోర్చుగీసులు ఇతని పేరుతోనే రాజ్యాన్ని పిలిచారు. ఈయన 1509లో మరణించిన తరువాత రాయలు రాజ్యాధికారి అయ్యాడు. 1509 ఆగష్టు 8న కృష్ణాష్టమినాడు రాయల పట్టాభిషేక మహోత్సవం మహావైభవంగా జరిగింది. ఆయన చాలా చిన్న వయసులోనే రాజయ్యాడు.

రాయలు రాజ్యాభిషిక్తుడైనప్పుడు విజయనగర సామ్రాజ్య స్థితిగతులు సరిగాలేవు. ఈయనకు ముందు వీరనరసింహుల కాలంలో ఆంతరిక బాహ్య పరిస్థితులు చాలా హీనంగా ఉండేవి. ఆయన వాటిని చక్కదిద్దే అవకాశంలేకుండా పోయింది. ఒకపక్క ఒరిస్సా రాజు ప్రతాపరుద్రుడు గోల్కొండ సుల్తానుతో చేరి విజయనగరం ఆధీనంలో ఉన్న కొండవీడు, ఉదయగిరులను వశపరచుకోవడానికి కుట్రచేస్తున్నాడు. ఇంకో పక్క బహమనీ రాజ్యం అయిదు స్వతంత్ర దేశాలుగా విడిపోయింది. వాళ్ళందరూ విజయనగరంపై దాడిచేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. దీనికి రెండు ముఖ్యమైన కారణాలున్నాయి.

1. ఈ ప్రదేశంలో ఉన్న అపారమైన సంపద.

2. రెండో మహమ్మదు చుట్టు పక్కలున్న ముస్లిమేతర రాజ్యాలపై ప్రతి సంవత్సరం తప్పని సరిగా 'జీహాద్ ఆక్రమణ', చెయ్యాలని జారీ చేసిన నిబంధన.

ఇవి కాక బిజాపూర్ ఆదిల్‌షాహి వంశానికి చెందిన యాసుఫ్ ఆదిల్‌ఖాన్ విజయనగరంపై ఆక్రమణ చెయ్యడానికి సదా పొంచి ఉన్నాడు. ఇవన్నీ గాక పోర్చుగీసు వారు పశ్చిమ తీరప్రాంతాన్ని తమ వశం చేసుకొని, తమ వాణిజ్య కేంద్రంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇవన్నీ రాజ్యం బయటి పరిస్థితులు. రాజ్యంలోపల చాలా మంది శత్రువులు, సామంతులు, ముట్టడి చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాభిషిక్తుడైన రాయలు సుమారు ఒక సంవత్సరం వరకు రాజధానిలోనే ఉండి అన్నిటినీ సూక్ష్మంగా గమనించి సరిగా అర్థం చేసుకొన్నాడు. భవిష్యత్తులో ఏ సందర్భంలోనైనా తాను ఏమి చెయ్యాలన్న విషయంపై కచ్చితమైన నిర్ణయం తీసుకోవడానికి ఈ సంవత్సర కాలాన్ని ఉపయోగించుకొన్నాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 83 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఇటువైపు ముస్లిము సుల్తానులైన మహమ్మద్ షా, యూసుఫ్ ఆదిల్ ఖాన్ ఇద్దరూ ఒక్కటై పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని ముస్లిము రాజులందరినీ ఒకటి చెయ్యడానికి ప్రయత్నం చేశారు. కొత్తగా రాజ్యానికి వచ్చిన రాయలకు ఇంత పెద్ద సైన్యాన్ని ఎదిరించడానికి కావలసిన సామర్థ్యంలేదని భావించారు. అయితే షా, ఖాన్ సైన్యాలను రాయలు మొదటిసారే జయించేశాడు. సుల్తాను షా ఓడిపోయి రాజధాని బీదరుకు వెళ్ళిపోయాడు. యూసుఫ్ ఖాన్ యుద్ధంలో మరణించాడు. రాయలు ఈ యుద్ధంలో ఉన్నప్పుడు బీజాపూర్‌లో ఇస్మాయిల్ ఆదిల్ షా విజయనగరంలో భాగమైన రాయచూరును వశపరచుకొన్నాడు. ఆగ్రహించిన రాయలు వాడిపై యుద్ధం చేసి ఓడించాడు. షా మూడు సార్లు యుద్ధం చేశాడు. మూడో సారి పూర్తిగా ఓడిపోయాడు. ఓడిపోయిన సుల్తాను మొండితనంగా కృష్ణదేవరాయలకి "తన దగ్గర నుంచి వశపరచుకొన్న రాయచూరు, ఇతర ప్రదేశాలను తిరిగి ఇవ్వాల"ని రా రులను పంపాడు. రాయలు దానికి "నా కాలికిలముద్దు పెట్టి క్షమించమని అడిగితే ఆ ప్రదేశాలను తిరిగి ఇచ్చేస్తా" నని బదులు పంపాడు. దీని అంతరార్థం తెలుసుకొన్న సుల్తాను వస్తానని చెప్పి, బీజాపూరుకు పారిపోయి ప్రాణాలు నిలుపుకొన్నాడు. రాయలు మళ్ళీ బీజాపూరుకు వెళ్ళడానికి కారణం దొరకడంతో బీజాపూరుకు వెళ్ళాడు. ఈ నెపంతో బీజాపూర్‌ని ముట్టడించి జయం పొందాడు. ఆ సమయంలో ఆయన నాలుగు రోజులు బీజాపూర్‌లో ఉన్నాడు. అక్కణ్ణించి గుల్బర్గాపై దండయాత్ర చేశాడు. అక్కడ చెరలో ఉన్న బహమని మహమ్మద్ ముగ్గురు కొడుకులను విడిపించి పెద్దవాణ్ణి సింహాసనం మీద కూర్చోబెట్టి మిగిలిన ఇద్దరిని తన సామ్రాజ్యానికి తీసుకొనివచ్చాడు. ఇలా రాజకువ రారులనుతాను చెప్పినట్టు వినే సామంతులుగా చేసుకొన్నాడు. రాయచూరు, గుల్బార్గాలను 1512లో వశపరచుకున్నాడు. ఈ రెండు యుద్ధాల గురించి ప్రతి యాత్రికుడు తమకు తెలిసిన విషయాలను ప్రస్తావించారు.

ఈ యుద్ధాన్ని గురించి ఫిరిస్తా – బీజనగర రాజు నుంచి ముదకల్, రాయచూరులను తిరిగి వశంచేసుకోవడానికి సుల్తాన్ షా తన దండుతో ముందుకు సాగుతాడు. రాయలు కూడా భారీ సైన్యంతో కృష్ణానదీ తీరంలో విడిది చేశాడు. ఆయనకు సహాయంగా అనేక మంది సామంతులు, పాలేగాళ్ళు సైన్యంతో సహావచ్చి చేరారు. అపార అశ్వసైన్యం, పడవలతో రాజు యుద్ధ సన్నద్ధం అయ్యాడు. సుల్తాను డేరాల్లో సైన్యంతో తగిన సహాయంకోసం వేచిచూస్తున్నాడు. సుల్తాన్ ఒక రోజు రాత్రి మత్తులో ఉండి రాత్రికి రాత్రి రాయలపైదాడి చేశాడు. అయితే రాయల అపారసైన్యం ముందు అపజయం పాలయ్యాడు.

రాయల అపారసైన్యం గురించి, కృష్ణానది దాటి ఇస్మాయిల్ ఆదిల్ షా సైన్యం వెళ్ళినతీరు,రాత్రికి రాత్రి మత్తులో వివేచన లేకుండా నదిని దాటిన దుందుడుకు తనం, షా సైన్యం ధైర్యంగా పోరాడినా సంఖ్య తక్కువ ఉండడంవల్ల ఓడిపోవలసి రావడం, నదిని దాటేప్రయత్నంలో సుల్తాను సైన్యానికి చెందిన అనేకులు ప్రాణాలు పోగొట్టుకొన్న తీరు– ఈ అన్ని వివరాలను ఫిరిస్తా సవివరంగా వివరించాడు. అతను చెప్పిన అన్ని విషయాలు సరిగానే ఉన్నాయి. అయితే ఈ యుద్ధం నడవడానికి ముందు రాయచూరుకోట సుల్తాను ఆధీనంలో ఉందని ఇతర యాత్రికులు చెబుతుంటే, ఫిరిస్తా ముదుగల్, రాయచూర్‌ల కోసమే యుద్ధానికి దిగిన ట్టు చెబుతున్నాడు. బహుశా ఇతను యుద్ధం జరిగిన చాలా కాలం తరువాత రాసినందువల్ల ఈ విషయంలో అంతరం ఏర్పడి ఉంటుంది.



XI Std Telugu Chap_15.07.2018.indd 84 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఈ యుద్ధానికి వచ్చిన రాయలసైన్యం ఎంతపెద్దదన్న వివరాలు న్యూనిజ్ చెప్పినవి ఆశ్చర్యంగొల్పుతాం ట. 2,03,000 కాల్బలం, 32,000 అశ్వదళం, 551 ఏనుగులు, అసంఖ్యాక సేవకులు మొదలైన వాళ్ళు సైన్యంతో వెళ్ళినట్లు న్యూనిజ్ రాశాడు. ఇంత పెద్ద సైన్యం రాయల దగ్గర ఉందా అన్న ఆశ్చర్యం మనకు కలుగుతుంది. ఆ సైన్యాన్ని సమకూర్చుకొన్న విధానాన్ని గురించి కూడా న్యూనిజ్ రాశాడు. మొత్తం విజయనగర సామ్రాజ్యాన్ని వివిధ ప్రాంతాలుగా విభజించి, ఆ ప్రాంతాలను ఉపప్రాంతాలుగా విభజించారు. వీటిలో ప్రతిప్రాంతాధికారి తనదైన సైన్యాన్ని సదా తమ దగ్గర ఉంచుకొనేవారు. రాజు పిలుపుమేరకు ఆ సైన్యం వచ్చి చేరింది. వాటి నేతృత్వాన్ని ఆయా పాలెగాళ్ళు, ప్రాంతాధికారులు చూసుకుంటారు. ఈ నిర్ణాయక యుద్ధం కోసం రాజు తన సామ్రాజ్యంలోని అన్ని శక్తులను ఒకటిగా చేసి ఉంటే ఈ సంఖ్యబలాన్ని అంగీకరించక తప్పదు. విజయనగర సామ్రాజ్యంలో సుమారు 200 మంది సామంతులు, ప్రాంతాధికారులు ఉన్నారు. వాళ్ళ దగ్గరున్న సైన్యం వివరాలు ఇలా ఉన్నాయి- కాల్బలాలు 1,71,000, అశ్వదళం 19,000, ఏనుగులు 633. ఇవికాక రాయల దగ్గరున్న సైన్యం, బయటి దేశాల నుంచి తీసుకున్నవి వేరు.

విజయనగర సామ్రాజ్యం ఎంతో విస్తారమైంది. అవసరమైనప్పుడు రాజు ఒకటేమిటి రెండులక్షల సైన్యాన్ని కూడా వెంటనే సేకరించగల సామర్థ్యం ఉందని కేస్టన్ హెడా చెప్పాడు. ఈయన రాయల చివరి దశలో వచ్చాడు. రాజధానిలోనే ఒకలక్ష యోధులు, నాలుగు వేల ఏనుగులు ఉన్నట్లు చెబుతున్నాడు. ఈ వివరాలను బట్టి చూస్తే రాయలు తనకు అవసరమైనప్పుడు ఎంత సైన్యాన్నయినా సేకరించగలడని తెలుస్తోంది . ఏనుగు దంతాలకు కొడవళ్ళు కట్టి యుద్ధంలో పోరాడే విధంగా శిక్షణ ఇస్తారని న్యూనిజ్ చెప్పాడు. యుద్ధ సమయంలో ఇంటికొక్కరు చొప్పున యుద్ధంలో పాల్గోనేవారని చెబుతారు. ఒకటోదేవరాయల కాలంలో విజయనగర సామ్రాజ్యాన్ని దర్శించిన అబ్దుల్ రజాక్ విజయనగర రక్షణ వ్యవస్థ చాలా బందోబస్తుతో కూడి ఉండేదని రాశారు. రాజును చూడాలంటే ఏడు వాకిళ్ళు, కాపలాదారులను దాటి వెళ్ళి, చివరకు రాజును చూడవలసి ఉంటుంది. రాజభవనానికి ఎదురుగా టంకశాల ఉంది. దానికి సమీపంలోనే రాజ్యపాలకుడి గృహం ఉంది. రాజభవనంలో మాత్రం 12,000 మంది పహారా ఉంటారు. వీళ్ళ ద్వారా కోటలో జరిగే ప్రతి విషయం రాజుకు తెలుస్తూ ఉంటుంది. ఇలాంటి వ్యవస్థ రాయల కాలంలో కూడా ఉండేది.

## టామ్‌ఫిరేస్:

టామ్‌ఫిరేస్ అనే పోర్చుగీసు యాత్రికుడు 'ది సుమా ఓరియంటల్' అనే తన ప్రవాస కథనాన్ని 1512లో రచించాడు. 1944లో దాని ఇంగ్లీష్ అనువాదం లండన్‌లో వెలువడింది. బార్బోసా కన్నా కొంత ముందు ఈయన విజయనగరాన్ని సందర్శించాడు. ఫిరేస్ విజయనగరం గురించి, రాయలగురించి అనేక విషయాలనుపొందుపరిచాడు. ఈ సామ్రాజ్యానికి రాజధాని విజయనగరం. ఇందులో ప్రసిద్ధుడైన రాజు శ్రీకృష్ణదేవరాయులు. ఆయన ఆస్థానంలో తెలుగు భాషను మాట్లాడేవారు. దీనికి తోడు ఇంకా అనేక భాషలుండేవి. అయితే ఆయన భాష కన్నడం. ఆయన మంచి యోధుడు. ఆయన యుద్ధానికి వెళ్ళేటప్పుడు 40,000 సైన్యం, ఇంకాఅనేక కాల్బలాలు వెళ్ళేవి. ఆయన దగ్గర 500 ఏనుగులుండేవి. ఇందులో 200 ఏనుగులను యుద్ధానికి తీసుకెళ్ళేవారు. ఆయన ఎప్పుడూ యుద్ధంలో ఉండేవాడు. కొన్నిసార్లు ఒరిస్సాలో, కొన్నిసార్లు దక్కనులో,కొన్నిసార్లు తన దేశంలోనే యుద్ధంలో పాల్గొనేవాడు. ఆయన విశ్రాంతి



XI Std Telugu Chap_15.07.2018.indd 85 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తీసుకొనేది విజయనగరంలోనే. విజయనగర జనాభా 20,000. ఆయన సామంతుల ఇళ్ళు అలంకారాలతో శోభిల్లుతూ వుండేవి. చక్రవర్తి రాజప్రసాదం చాలా విస్తారమైంది. చక్రవర్తిని అందరూ గౌరవంగా చూసేవారు. ఆయన ఆస్థానంలో 1000 మంది నర్తకీమణులు, గాయకులు ఉన్నారు. నాలుగైదు వేలమంది పురుషులు ఇదేవృత్తిలో ఉన్నారు. వీళ్ళంతా తెలుగు వాళ్ళే. వీళ్ళు రాజ్యంలోని ఇతర ప్రజలకన్నా లలితకళల్లో నిష్ణాతులు. వీళ్ళు సామ్రాజ్యంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి నివసించేవారు. శ్రీకృష్ణదేవరాయలు తుళునాడుకు చెందినవాడు. ఆయన భాష కన్నడ. ఆస్థానంలో తెలుగు భాషను ఉపయోగించేవారు. అంత:పురంలో ఉండేవాళ్ళు తెలుగువారే.

## బార్బోస్:

బార్బోస్ క్రీ.శ. 1504-1514 మధ్యకాలంలోని విజయనగర సామ్రాజ్యం గురించి రాశాడు. గోవా, బహమని రాజ్యాల యాత్ర ముగించుకొని 'నరసింగరాజ్యం'లోకి వచ్చాడు.

విజయనగరం చాలా విస్తారమైంది. ఇక్కడి జనసంఖ్య అపారం. దేశీయ వజ్ర వ్యాపారానికి ఇది నెలవు. వివిధ దేశాలనుంచి వచ్చే మాణిక్యాలు, మలబారు నుంచి వచ్చే రస సింధూరం, కర్పూరం, కస్తూరి, శ్రీగంధం మొదలైన వాటి వ్యాపారం ఇక్కడ జరుగుతుంది. పోర్చుగీసులు నరసింగరాజ్యమని పిలిచి విజయనగరజ సామ్రాజ్యాన్ని బార్బోస్ పోర్చుగీసు భాషలో 'జెంటైల్' అన్నాడు. అంటే -క్రైస్తవ, మహమ్మదీయులకానివారని అర్థం. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు అందరూ జెంటైలర్లే. మహమ్మదీయులను 'మూరరు' అంటాడు. మహమ్మదీయుల్లో తురకలు, అరబ్బులు, పర్షియన్లు ఉన్నారు. దక్కను ప్రభువులకు, నరసింగరాజులకు అప్పుడప్పుడు యుద్ధాలు జరిగేవి. నరసింగరాజ్యంలో ద్వంద్వ యుద్ధం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విషయాన్ని న్యూనిజ్, మార్కోపోలో కూడా ధ్రువీకరించారు.

## డొమింగో పయస్:

పోర్చుగీసు భాషలో పయస్, న్యూనిజ్ రాసిన పుస్తక ప్రతులను గోవానుంచి ఒకడు పోర్చుగల్‌కి పంపించాడు. లిస్బన్ నగరంలోని ప్రసిద్ధ చరిత్రకారుడు బరోష్ దీన్ని అందుకొన్నాడు. దీన్ని పంపిన వ్యక్తి ఒక ఉత్తరం రాశాడు. "నేను గోవాలో ఉండి మీరు చెప్పిన పనిచెయ్యడానికి ప్రయత్నిస్తున్నాను. విజయనగరానికి వెళ్ళినవాళ్ళెవరని వెతికి తెలుసుకొని, వాళ్ళ రచనలను పంపమని మీరు అడిగారు. అక్కడికి వెళ్ళినవాళ్ళు, అక్కడి విషయాలు రాసినవాళ్ళ గురించి ఇక్కడ తెలియడంలేదు. డొమింగో పయస్ అనే అతను కృష్ణదేవరాయల కాలంలో విజయనగరానికి వెళ్ళాడు. ఆయన రాసిన విషయాలను సేకరించి మీకు పంపిస్తున్నాను. దీంతోపాటు గుర్రాల వ్యాపారంకోసం విజయనగరం వెళ్ళి, మూడు సంవత్సరాలు అక్కడ ఉన్న న్యూనిజ్ రాసిన విషయాలను కూడా పంపిస్తున్నాను. ఒకరు రాసింది ఇంకొకరు రాయడంలేదు. ఒకరే అన్ని విషయాలను రాయడంలేదు. అందువల్ల ఇద్దరు రాసిందీ పంపిస్తున్నాను మీకు ఏది కావాలంటే అది తీసుకోండి" అని ఆ ఉత్తరంలో రాశాడు. ఈ ఉత్తరం రాసిందెవరన్నది మాత్రం తెలియడంలేదు.

విజయనగర రాజ్యం, రాజధాని, ఉత్పత్తులు, వ్యాపారులు, పద్ధతులు మొదలైన వివరాలు, ఇతరులకన్నా ఎక్కువ వివరాలను వీళ్ళు రాశారు. అందువల్ల విజయనగరం గురించి తెలుసుకోవడానికి పయస్, న్యూనిజ్ రచనలు ఎంతో ఉపయోగపడతాయి.



XI Std Telugu Chap_15.07.2018.indd 86 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పయస్ 1520 ప్రాంతంలో విజయనగర సామ్రాజ్యానికి వెళ్ళాడు. తాను చూసిన వాటిని ఉజ్వలంగా వర్ణించాడు. ఈయన రాయల్ని ప్రత్యక్షంగా చూసి తన అభిప్రాయాలను రాశాడు. ఈయన అభిప్రాయం ప్రకారం శ్రీకృష్ణదేవరాయలు చాలా ప్రభావం చూపేవ్యక్తి. కేవలం పేరుకు మాత్రం రాజుకాడు, రాచరికం ఉట్టిపడే వ్యక్తి. తనను చూడ్డానికి వచ్చే వాళ్ళపై విపరీతమైన ప్రభావం చూపేవాడు. సహజంగానే శక్తిశాలి అయిన రాయలు వ్యాయామం ద్వారా తన శక్తిని మరింత ఇనుమడింపజేసుకున్నాడు. ప్రతిరోజు ఉదయాన్నే లేచి, తనగద, కత్తి తీసుకొని సాధన చేస్తాడు. తరువాత వ్యాయామం చేస్తాడు. గుర్రపు స్వారీ చేస్తాడు. యుద్ధ సమయంలో తన బృహత్ సైన్యానికి తానే నేతృత్వం వహిస్తాడు. రాజకీయ ఆలోచనల్లో సమర్థుడు, కఠినంగా ఉంటాడు. అంతరంగంలో మృదు స్వభావం, ఉదారవాది.

ఆయన బాహ్య సౌందర్యం, గుణగుణాల గురించి చెబుతూ అతి శ్రేష్ఠుడైన రాజు. న్యాయానికి కట్టుబడినవాడు, అంతపొడవు కాదు, పొట్టీకాదు, చామన ఛాయ, అంత లావూ కాదు, సన్నం కాదు, మితంగా ఉంటాడు. ఉత్తమ దేహ దారుఢ్యం, ముఖం మీద మచ్చలు. ఈయన పేరు వింటే శత్రువులు భయభీతులవుతారు. కొన్ని సార్లు చాలా కోప్పడుతాడు. తరువాత చాలా మృదువుగా మాట్లాడుతాడు. విదేశీయులను చాలా సౌజన్యంతో ఆదరించే ఈ పరమశ్రేష్ఠుడైన సార్వభౌముడు నయన మనోహర మందస్మితుడు. విదేశీయులను విశ్వాసంతో పలకరించి ఆతిథ్యమిచ్చి, సత్కరించి, యోగక్షేమాలను తెలుసుకోనే సౌజన్యమూర్తి. కృష్ణదేవరాయలంతటి దూరదృష్టికలిగిన, శూరుడైన, ఆలోచనా పరుడైన రాజు ఈ భూమ్మీద ఇంకొకర్ని ఎక్కడా చూడలేదు, చూడబోవడం దుర్లభమే.

ఇలా శ్రీకృష్ణదేవరాయలను గురించి విదేశీరాయబారులు అనేక విషయాలను రాశారు. ఈ విషయాలనుబట్టి చూస్తే శ్రీకృష్ణదేవరాయలు ఎలాంటివాడన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

## అభ్యాసవేదిక

**అర్థాలు:-** స్వర్ణం = బంగారం; అశ్వం = గుర్రం; సూక్ష్మంగా = నిశితంగా; నెపం = వంక, కారణం; వివేచన = ఆలోచన; డేరా = గుడారం; దండు = సైన్యం; అపజయం = ఓడిపోవడం; యోధులు = యుద్ధ వీరులు ;కస్తూరి = పరిమళ ద్రవ్యం; శ్రీగంధం = మంచిగంధం; అంతరంగం = మనసు;మందస్మితుడు = నవ్వుముఖం కలవాడు; దుర్లభము = లభ్యంకానిది; అంత:పురము = రాణివాసము; నిష్ణాతులు = నేర్పరులు; రాయబారి = దూత; సదా = ఎల్లప్పుడు; టంకసాల= నాణేలు ముద్రించేచోటు.

## ఈ కిందివానిని విడదీసి సంధి పేర్లనురాసి, సూత్రం రాయండి

కృష్ణాష్టమి
రాజ్యాధికారి
మహోత్కృష్టం
మహోత్సవం
రాజ్యాభిషిక్తుడు
ప్రత్యక్షం



XI Std Telugu Chap_15.07.2018.indd 87 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ప్రాంతాధికారి

## ఈ కింది వానికి విగ్రహ వాక్యములు రాసి, సమాసముల పేర్లను రాయండి

రాయలసైన్యం

రాజకుమారుడు

అపారసైన్యం

మృదుస్వభావం

స్థితిగతులు

నాలుగేళ్ళు

అపూర్వం

అసంఖ్యాకం

## ప్రశ్నలు

1. విజయనగర సామ్రాజ్య స్థితిగతులను గురించి రాయండి?
2. రాయల్ని, విజయ నగర సామ్రాజ్యాన్ని గురించి తెలుసుకోవడానికి సహకరించిన వారెవరు?
3. టామ్‌ఫిరేస్‌ను గురించి రాయండి?
4. డోమింగ్, పయాస్‌లు ఎవరు? వారు ఏమి చేశారు?
5. శ్రీకృష్ణదేవరాయల గుణగణాలను రాయండి?
6. రాయబారులు తెలిపిన విజయనగర సైన్యసంపదను తెలపండి?

## విద్యార్థులకు సూచన:

1. రాయలు రాసిన ఆముక్తమాల్యద ప్రబంధాన్ని గురించి తెలుసుకోండి

## ఉపాధ్యాయులకు సూచన :

1. రాయలు తెలుగ భాషకు చేసిన సేవను గురించి చెప్పండి
2. అష్టదిగ్గజ కవులను గురించి వివరించండి

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 88 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 6 — 6.3 పర్యావరణ విద్య - ప్రాధాన్యత

## ఉపవాచకం

మానవుని మనుగడకు మూలాధారం ప్రకృతి. ప్రతి అవసరానికి మనిషి ప్రకృతిపై ఆధారపడాల్సిందే. ఈ క్రమంలో ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రకృతిని అన్ని వైపుల నుంచీ దాడి చేస్తూ కొల్లగొడుతున్నారు. ఈ చర్యలన్నీ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రారంభంలో పరిశ్రమలు, తర్వాత శాస్త్ర సాంకేతిక విప్లవం, విస్తారమైన వ్యవసాయ క్షేత్రాలు, సింథటిక్ ఉత్పత్తుల వినియోగం, వాటి ఉత్పత్తి పద్ధతులు ఇవన్నీ ప్రకృతికి విఘాతం కలిగిస్తూ క్రమంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయి. మనలో ప్రతి ఒక్కరికి మన చుట్టూ ఉన్న పరిసరాలతో పరిచయం ఉంటుంది. ఈ పరిసరాలే జీవుల మనుగడ మీద ప్రభావం చూపిస్తాయి. మనుగడకు అవసరమైన బాహ్య పరిస్థితుల (భూమి, గాలి, నీరు, ఆహారం, వెలుతురు, వేడి, చలి) లభ్యతనే పర్యావరణం అంటారు. జీవుల మనుగడకు ముప్పు వాటిల్లే విధంగా పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తే నివారణకు మానవుడు చేపట్టే చర్యలే పర్యావరణ పరిరక్షణ. ఇలా పర్యావరణ పరిరక్షణ గురించి గాని ఈ పరిరక్షణ వల్ల కలిగే ప్రయోజనాల గురించి పర్యావరణ నాశనం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకొని పర్యావరణ పరిరక్షణకై పాటుపడడం ప్రతి ఒక్కరి బాధ్యత.



'పర్యావరణం' అనే పదం ఆంగ్లంలోని 'ఎన్విరాన్‌మెంట్'(Environment) అన్నదానికి సమానమైంది. ఎన్విరాన్‌మెంట్ అనే పదం 'ఫ్రెంచ్ పదమైన' ఎన్విరానర్ అనే పదం నుంచి గ్రహించబడింది.

'విద్య' అనే పదం ఒక వజ్రం లాంటిది. వజ్రాన్ని వివిధ కోణాలనుంచి చూసినప్పుడు వివిధ



XI Std Telugu Chap_15.07.2018.indd 89 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

రంగుల్లో కన్పిస్తుంది. అలాగే విద్యావిధానాలు పలురీతులుగా ఉన్నప్పటికి మానవ జీవనానికి అత్యంత ఆవశ్యమైనది పర్యావరణ విద్య.

అరిస్టాటిల్ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సును సృష్టించడమే విద్య. ఒక వ్యక్తి మానసిక, శారీరక ఆరోగ్యం కలిగి ఉండాలంటే అతడు నిత్యం మనుగడ సాధించే పరిసరాలే పరిశుభ్రముగా, స్వేచ్ఛంగా ఉండాలి. అప్పుడే అతడిలో మానసిక వికాసం పెంపొందుతుంది.

ప్రకృతిలో భాగమైన మానవుడు తన చుట్టూ ఉన్న పరిసరాలని అవగాహన చేసుకొని అవసరమయ్యే వైఖరులను, నైపుణ్యాలను అభివృద్ధిగావించుకొని పర్యావరణ సంబంధమైన విలువలను గుర్తించి రక్షించుకొనే విధానాలను అభ్యసించి ఆచరించడమే పర్యావరణ విద్య.

Environment Education అనే పుస్తకంలో ఆర్.సి.శర్మగారు పర్యావరణ విద్యను ఇలా నిర్వచించారు. 'పర్యావరణ విద్యను పరిసరాల ద్వారా, పరిసరాలను గురించిన, విద్యగా వర్ణించవచ్చు. ప్రకృతిని పొగుడుతూ కాళిదాసు, వర్డ్స్‌వర్త్ మరియు ఇతరులు చెప్పిన విషయాలన్నీ ఈ భావనలో చేరినవే. మన వనరులను పరిరక్షించడానికి మన అంశాలగురించి పరిసరాలను సుందరాతి సుందరంగా చేయటాన్ని మనం చెప్పేవి, చేసేవి మన భావనలో ఉంటాయి' అని చెప్పారు.

పర్యావరణ శాస్త్రవేత్త ఎడ్వర్డ్ గోల్డ్‌స్మిత్ రాసినట్లు అనేక అవసరాలకి తాను ఆధారపడ్డ ప్రకృతిని ఆధునిక మానవుడు వేగంగా నాశనం చేస్తున్నాడు. అడవులను నరికివేస్తున్నాడు. బంజర్లను దుర్వినియోగం చేస్తున్నారు. పంటపొలాలు నాశనం అవుతున్నాయి. ఎడారులుగా మారిపోతున్నాయి. బీడుభూములు బీళ్ళుగా మారిపోతున్నాయి. త్రాగేనీరు, గాలి, నదులు, సముద్రాలు, నదిముఖద్వారాలు, జలప్రవాహాలు, తినేతిండి ఇలా అన్నింటిలో కాలుష్యం నేడు సర్వసాధరణమైపోయింది.

నేడు భూగోళంపై ఉన్న ప్రతి జీవి శరీరంలోకి వెళుతున్న పారిశ్రామిక, వ్యవసాయ రసాయనాలు, క్యాన్సర్, వ్యాధి కారకాలుగా భావించబడుతున్నాయి. అంతేకాక ఆమ్లవర్షం, అడవులలో కార్చిచ్చులు, ఓజన్ పొర క్షీణత, భూమి వేడెక్కడం వంటి సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పర్యావరణ సమతుల్యానికి తూట్లు పొడుస్తున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళికి మొత్తం ప్రాణికోటికే ముప్పువాటిల్లుతుంది. ఈ ముప్పును నివారించడానికి ప్రజాచైతన్యం ఎంతైన అవసరం. అందుకు పర్యావరణ విద్యేశరణ్యం. పిన్నల నుండి ముదుసలి వరకు అందరూ పర్యావరణ పరిరక్షణోద్యమంలో పాల్గొనాలి. పరిసరాల పరిరక్షణ లో మానవుడు తన పరిధిని గుర్తెరిగి పర్యావరణానికి ఏ విధంగానూ నష్టం కలిగించకుండా మసలుకోవాలి. వ్యాధి వచ్చాక నయం చేసుకోవడానికి ప్రయత్నించే పద్ధతిలో కాక సమస్యలు ఉత్పన్నం కాకమునుపే పరిసరాలకు విఘాతం కలగకుండా దాని సమతౌల్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. దీనికి పర్యావరణ విద్య ఎంతైనా తోడ్పడుతుంది.

## పర్యావరణ విద్య ప్రాముఖ్యతను గురించి కొన్నింటిని ఇక్కడ తెలుసుకుందాం.

* వ్యక్తిని సంరక్షించడమేగాక మొత్తం మానవజాతిని కాపాడుతుంది.
* ప్రకృతిలోను పర్యావరణ సమతౌల్యతను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుంది.
* మానవ మనుగడకు, ఇతర జీవుల మనుగడకు ప్రకృతి ఉపయోగతను మెచ్చుకోవడానికి, అవగాహన



XI Std Telugu Chap_15.07.2018.indd 90 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చేసుకోవడానికి తోడ్పడుతుంది.

* తరుగుతున్న సహజవనరులు, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలను గుర్తించి వీటిని పరిష్కరించడానికి పద్ధతులను సూచిస్తుంది.
* పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకుంటున్న స్వచ్ఛంద సమస్యల కార్యక్రమాలను తెలుసుకొని అవి నిర్వహిస్తున్న ఉద్యమాల్లో పాల్గొనుటకు స్ఫూర్తినిస్తుంది.
* తోటి జీవుల పట్ల కరుణ, దయ భావనలు కలగటానికి తోడ్పడుతుంది.
* పర్యావరణ విలువలు గురించి తెలుసుకోవటానికి ఉపకరిస్తుంది.
* వన, జంతు రక్షణకు తోడ్పడుతుంది.

"నువ్వు జీవించు .........మరొకరు జీవించేందుకు అవకాశం ఇవ్వు" అనే కనీస ఆదర్శాన్ని పర్యావరణ విద్య వల్ల మనిషి వంటపట్టించుకొంటాడు.

ఇంత ప్రాముఖ్యత, ఇన్ని ప్రయోజనాలు పర్యావరణ విద్యకు వుండబట్టే 1986 జాతీయ విద్యా విధానం "పర్యావరణ పరిరక్షణ"ను ఇతర మౌలిక (Core) విలువలను చేర్చి తదనుగుణంగా అన్ని విద్యాదశలలోని పాఠ్యప్రణాళికను సంస్కరించాలని సూచించింది. కాబట్టి పర్యావరణ విద్య నేటి సమాజంలో ప్రధాన పాత్ర వహిస్తున్నది.

## ప్రశ్నలు

1. "ఎడ్వర్డ్ గోల్డ్ స్మిత్" ప్రకృతిని గురించి ఏమని రాశాడు?
2. పర్యావరణ ప్రాముఖ్యతను గురించి రాయండి?
3. ఆర్.సి.శర్మగారు 'పర్యావరణ విద్య'ను ఏమని నిర్వచించారు?
4. అరిస్టాటిల్ వ్యక్తి యొక్క మానసిక వికాసం ఏ విధంగా పెంపొందుతుంది అని చెప్పాడు?



XI Std Telugu Chap_15.07.2018.indd 91 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 7

## 7.1 అస్త్రవిద్యా కౌశలం

– నన్నయ

### కవి పరిచయం

ఆదికవి, వాగనుశాసన బిరుదాంకితుడు కవిత్రయంలో మొదటివాడైన నన్నయ, రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. ముద్గలగోత్రజుడు, అవిరళజపహోమతత్పరుడు. రాజరాజనరేంద్రుని కోరికమేరకు వ్యాసమహాభారతాంధ్రీకరణకు పూనుకొని ఆది, సభా, అరణ్య పర్వంలో సగభాగం వరకు స్వతంత్రానువాదం చేశాడు. ఇది కావ్యేతిహాసం నన్నయ మరొక రచన "ఆంధ్రశబ్దచింతామణి"ఇది సంస్కృత భాషలో రాసిన తెలుగు వ్యాకరణం. చాముండికావిలాసం, చౌడేశ్వరి విలాసం, నవనాథచరిత్ర, ఇంద్రవిజయం మున్నగునవి నన్నయ అలభ్యరచనలు. నన్నయ తన కవితారీతులను ప్రథమపురుషలో రాయబడిన తన భారతావతారికలో 1. ప్రసన్నకథా కలితార్థయుక్తి 2. అక్షరరమ్యత 3. నానారుచిరార్థసూక్తినిధిత్వంగా తెలిపాడు. నన్నయ తాను రచించిన 'నందంపూడి శాసనం"లో తన సహాధ్యాయి అయిన "నారాయణభట్టును", "సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషానుకవి శేఖర" అని సంభోదించాడు. నన్నయ ఆంధ్ర శబ్దాన్ని భాషా వాచకంగా తొలిసారి ఈ శాసనంలోనే ప్రయోగించాడు. నన్నయ అస్తవ్యస్తంగా వున్న తెలుగును, సంస్కృతాంధ్ర పదాలను అర్థవంతంగా వాడి ఉభయవాక్ప్రౌడిని రసానుగుణంగా ప్రయోగించి ఆంధ్రభాషకు స్థిరత్వాన్ని కలిగించాడు. తరువాత తరాలవారికి ఆదర్శప్రాయుడై నిలిచాడు.

ప్రస్తుత పాఠ్యభాగం ఆదిపర్వం - షష్ఠాశ్వాసం నుండి గ్రహించబడినది. ద్రోణాచార్యుడు శస్త్రాస్త్రవిద్యలు నేర్చుకున్న కురుపాండవ రాకుమారుల విద్యానైపుణ్యాన్ని వ్యాస, భీష్మాది పెద్దలముందు ప్రదర్శింపచేయాలని ధృతరాష్ట్రునికోరగా ధృతరాష్ట్రుడు సమ్మతించి కుమారుల అస్త్ర విద్యా ప్రదర్శనను ఏర్పాటుచేశారు. ఇందు భీమదుర్యోధనుల గదాకౌశలం, అర్జునుని విలువిద్యా నైపుణ్యం ప్రదర్శన యిందలి యితివృత్తం.

1 వ॥ అక్కథకుండు శౌనకాది మహామునులకుం జెప్ప; నట్లు కృతాస్త్రశస్త్రులయిన రాజకుమారుల విద్యాకౌశలంబు వ్యాస గాంగేయ విదుర కృప శల్య శకుని సోమదత్తాదుల సమక్షంబునం జూప సమకట్టి యొక్కనాడు ద్రోణుండు ధృతరాష్ట్రుకిట్లనియె.

2 క॥ ఘోరాస్త్ర శస్త్ర విద్యల
నారూఢత మిగుల నిపుణ లైరి కుమారుల్
మీరలు వీరల విద్యా
పారము సను టెఱుఁగవలయు భవదీయ సభన్



XI Std Telugu Chap_15.07.2018.indd 92 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3 వ॥ అనిన నట్ల చేయుదు నని ధృతరాష్ట్రుండు 'గుమారుల విద్యాసందర్శన రంగంబు రమ్యంబుగాఁ జేయింపు' మని విదురం బంచిన, నతండును దాని శాస్త్రవిహిత ప్రమాణోపేత వృత్తాయామంబును, నపాకృత వృక్ష గుల్మ వల్మీకంబును, నంగీకృత పూర్వోత్తరప్లవంబును సమీకృత నిమ్నోన్నత ప్రదేశంబును, దూరీకృత కంటక పాషాణ శల్య శకలంబును, విరజీకృత రజోధూసర స్థలంబును, విరచిత బహువిధ ప్రేక్షాగారాంచిత మణిమయమంచ ప్రపంచంబును, నానాధ్వజ నవపల్లవ రంభాస్తంభమాలాంకృత ద్వారతోరణంబున, బ్రతిదిశ నిర్వర్తిత శాంతిక బలివిధానంబునుంగాఁ జేయించినం, బంచాంగ శుద్ధదినశుభముహూర్తంబును ధృతరాష్ట్రుండు గాంధారీపురస్కృత దేవీశతపరివృతుండై, వివిధభూషణ భూషితానేక విలాసినీనివహంబుతోఁ జనుదెంచి, విలంబిత కదంబక స్థూలముక్తాఫలదామ రమణీయం బై, యాబద్ధ మరకత వజ్ర వైడూర్య పద్మరాగ ప్రవాళ ప్రభాప్రకర వ్యతికర విచరితాపూర్వ సురచాపచారుగౌరవం బై యతిమనోహరం బైన శాతకుంభమయ ప్రేక్షాగారంబున నున్న.

4 తే॥ అందుఁ గరమొప్పి సుందరీబృంద మఖిల
రత్నరాజితకనకధరాధరేంద్ర
కందరాంతరమున నున్న సుందరామృ
తాశనాంగనాబృదంబు ననుకరించె

5 *తే॥ సుతులవిద్యాప్రవీణతఁ జూచువేడ్క
నెంతయును సంతసంబునఁ గుంతిదేవి
రాజసన్నిధి గాంధారరాజపుత్రి
కెలన నుండె నున్మీలితనలిననేత్ర

6 వ॥ మఱియును

7 సీ॥ వ్యాసపురస్కృతావనిదేవ నివహంబుఁ
గృప శల్య శకుని గాంగేయ విదుర
సోమదత్తాది భాసుర గురుబాంధవ
మిత్రవర్గంబు, నమేయ మంత్రి
సామంత మండలేశ్వర సమూహంబును,
గాయక వైతాళికప్రవరులుఁ
దమతమ నియమిత స్థానంబులం దోలి
నుండిరి; బోరన నులిసె భేరు;



XI Std Telugu Chap_15.07.2018.indd 93 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఆ॥ లస్త్రదర్శనాగతాఖిల క్షత్రియ
వైశ్య శూద్ర వివిధవర్ణజనుల
కలకలంబు ప్రళయకాల సంక్షోభితాం
భోనిధి స్వనంబుఁ బోలెఁ జెలఁగె

8 వ॥ అట్టియవసరంబున నాచార్యుండు శుక్లాంబరాభరణమాల్యానులేపన యజ్ఞోపవీతపలితకేశశ్మశ్రు శోభిత దేహుం డై రంగమధ్యంబున నశ్వత్థామసహితుం డై, విముక్తజలదజాలవియన్మధ్యంబున నంగారకసహితుండైన యాదిత్యుండునుంబోలె నున్న, నగణ్యభూసురవరేణ్యపుణ్యాహవాచనా నంతరంబున

9 శా॥ ద్రోణాచార్యపిఱుంద నొప్పి దృఢహస్తుల్, బద్ధగోధాంగుళీ
త్రాణుల్, మార్గణపూర్ణతూణులు, మహాధన్వుల్ కుమారుల్ తను
త్రాణోపేతులు రంగమధ్యమున నంతన్ నిల్చి రుద్యద్గుణ
శ్రేణీరమ్యులు ధర్మజప్రముఖు లై జ్యేష్ఠానుపూర్వంబుగన్

10 వ॥ అట్లు నిలిచి, రక్తచందనదిగ్ధాంగులు ర్తమాల్యాంబరాభరణులు రక్తపతాకులు రక్తాంతలోచను లై యాచార్యు ననుమతంబున

11 సీ॥ అసిచర్మకౌశలం బమరంగఁ జూపెడు
వారును, దృఢసౌష్ఠవంబు లొప్పఁ
దమతమనామాంకితము లైన శరముల
నేర్పడ లక్ష్యంబు లేయువారు
హయ మదద్విరద రథారూఢ దక్షతఁ
బ్రకటించువారును, బ్రాసశక్తి
కుంత తోమర గదాకుశలత్వ మెఱిఁగించు
వారునుగా నిట్లు వసుధలోని

ఆ॥ రాజసుతులతోడ రమణఁ బాండవధృత
రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ
దద్దయును ముదమునఁ దమతమవిద్యలు
మెఱసి రెల్లజనులు మెచ్చి పొగడ

**భీమదుర్యోధనులు తమ గదాకౌశలంబు సూపుట**

12 వ॥ అంత ననంతబలపరాక్రమలగు భీమదుర్యోధనులుద్యద్గదాహస్తులయి మహామత్సరంబుతో నేక శృంగసముత్తుంగశైలద్వయంబు ననుకరించుచు వశానిమిత్తక్రుద్ధగంధసింధురంబులుంబోలె నొండురులం దాకి సవ్యాపసవ్యచిత్రమండలమార్గంబుల గదాకౌశలంబు మెఱయునెడ



XI Std Telugu Chap_15.07.2018.indd 94 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

13 *మ॥ అవనీచక్రము పాదఘాతహతి నల్లాడంగ నత్యుగ్రబై
రవహుంకార రవంబునన్ వియదగారంబెల్ల భేదిల్లఁ బాం
డవకౌరవ్యగదావిఘట్టన మకాండప్రోత్థ మై భావిపాం
డవకౌరవ్యరణాభిసూచన పటిష్ఠంబయ్యె ఘోరాకృతిన్

14 క॥ ఆ రాజసుతులవిద్యా
పారగపటుచేష్టితములఁ బరువడినగ్గాం
ధారీధృతరాష్ట్రుల కతి
ధీరుఁడు విదురుండు సెప్పి తెలుపుచునుండెన్

15 వ॥ అంత భీమదుర్యోధనుల గదా కౌశలంబు సూచుజనుల పక్షపాత జనిత పరస్పర క్రోధ
వచనంబులు విని ద్రోణుండు రంగ భంగ భయంబున నశ్వత్థామం బంచి వారి నిద్దఱ వారించి,
వారాశియుం బోలె బోరన మ్రోయుచున్న వాదిత్రశబ్దంబు లుడిపి. 'నా ప్రియ శిష్యుండయిన
యర్జును ధనుర్విద్యా కౌశలంబుఁజూడుం' డనిన నయ్యాచార్యు వచనానంతరంబున

16 *ఉ॥ హరివిచిత్రహేమకవచావృతుఁ, డున్నతచాపచారుదీ
ర్ఘోరుభుజుండు, భాస్వదసితోత్పలవర్ణుఁడు, సేంద్రచాపశం
పారుచిమేఘమో యనఁగ బాండవమధ్యముఁ డొప్పి బద్ధతూ
ణీరుఁడు రంగమధ్యమున నిల్చె జనంబులు దన్నుఁ జూడఁగన్

17 క॥ నరు నింద్రాత్మజు నింద్రా
వరజసఖున్ వీరుఁ బాండవప్రవరు ధను
రరుఁ జూచి, చూపఱెల్లం
బరమాద్భుతచిత్తు లగుచుఁ బలికిరి తమలోన్

18 తే॥ వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్రవిద్యలందు
వీఁడె యగ్రగణ్యుడు ధర్మవిదులన,
వీఁడె భరతవంశం బెల్ల వెలుఁగఁగుంతి
కడుపు చల్లఁగాఁ బుట్టిన ఘనభుజుండు

19 క॥ అని పలుకుజనులపలుకులు
విని గొంతి యనంతహర్షవిస్తారితలో
చన యై నందను నృపనం
దనసంఘములోనఁజూచి తద్దయుఁ బొంగెన్



XI Std Telugu Chap_15.07.2018.indd 95 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

20 కII చారుమనస్సమ్మదరస
పూరము వెలివేర్చునట్లు పొలఁతికి విగళ
ద్వారిస్తనజనితపయో
ధారలు నానందబాష్పధారలు నొప్పెన్

21 వII అయ్యర్జునుస్తుతివచనంబు లొక్కట జనసంఘంబువలన నెగసి వియత్తల విదళనం బయిన
నమ్మహాధ్వని విని యదరిపడి ధృతరాష్ట్రుం 'డిది యేమి రభసం?' బని విదురు నడిగిన నాతం
డి ట్లనియె

22 కII భూరిభుజుం డర్జునుఁడతి
శూరుఁడు దనయస్త్రవిద్యఁ జూపఁగ రంగ
ద్వారంభుఁ డయిన నతని న
వారితముగఁ బొగడుజనరవం బిది యధిపా!

23 కII అనవుడు ధృతరాష్ట్రుఁడు దన
మనమున సంతోషమంది మానుగ వీనుల్
గనిన ఫల మిపుడు గంటిన్
వినఁ గంటినఁ బాండు సుతుల విద్యా శక్తుల్

24 కII భూరినిజద్యుతితోడఁ బృ
థారణిసంభూతపాండవాగ్నిత్రితయం
బారఁగ నస్మత్కులదురి
తోరుతరాణ్యదాహ మున్నతిఁ జేయున్

**అర్జునుండు తనయస్త్ర విద్యాకౌశలంబు సూపుట**

25 వII అని పొగడుచుండ నర్జునుం డాచార్యుననుమతంబున నస్త్రలాఘవవైచిత్ర్య ప్రకాశనపరుం డయి
యెల్లవారును జూచుచుండ

సీII ఆగ్నేయశరమున నతిభీకరాగ్నియు
వారుణాస్త్రమున దుర్వారజలము
ననిలబాణంబున నధికానిలంబును
మేఘాస్త్రమున మహామేఘచయముఁ
బుట్టించు, మఱియును భూమిబాణంబున
భూప్రవిష్టుం డగు, భూరిఘోర
శైలబాణంబున శైలరూపము దాల్చు
వీరుఁ, డదృశ్యాస్త్రవిద్యఁ పేర్మిఁ



XI Std Telugu Chap_15.07.2018.indd 96 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

26 ఆ॥ దా నదృశ్యదేహుం డగుఁ దత్క్షణంబ
హ్రస్వుఁడగు దీర్ఘుఁడగు సూక్ష్ముఁ, డగు రయంబు
తోడ రథమధ్యగతుఁ డగు ధూర్గతుండు
నగు మహీతలగతుఁ డగు నద్భుతముగ

## భావాలు

1. శౌనకుడు మొదలైన మహామునులకు మహాభారత కథను చెబుతున్న రోమహర్షుడు (రౌమహర్షణి) - ఆ విధంగా శస్త్రాస్త్ర విద్యలు నేర్చుకున్న కురు పాండవ రాకుమారుల విద్యా నైపుణ్యాన్ని - వ్యాసుడు, భీష్ముడు, విదురుడు, కృపుడు, శల్యుడు, శకుని, సోమదత్తుడు మొదలైన పెద్దలముందు ప్రదర్శింప చేయాలనుకున్న ద్రోణాచార్యుడు ధృతరాష్ట్రునితో ఇట్లన్నాడు.

2. భయంకరాలైన శస్త్రాస్త్రవిద్యలను సమగ్రంగా అభ్యసించి, కౌరవులు, పాండవులు ఆ విద్యలలో మిక్కిలి నైపుణ్యం సంపాదించారు. మీరు సభలో వారి నైపుణ్యాన్ని తెలుసుకోవాలి.

3. ఆ విధంగా ద్రోణాచార్యుడు చెప్పగా అట్లే చేస్తానని ధృతరాష్ట్రుడుకురుకుమారుల శస్త్రాస్త్ర విద్యా ప్రదర్శనకు అందమైన రంగస్థలాన్ని సిద్ధం చేయించమని విదురుడిని ఆజ్ఞాపించాడు. విదురుడు శాస్త్ర ప్రకారం చుట్టు కొలత, పొడవు ఉండేటట్లు, చెట్లను, పొదలను, పుట్టలను తీసివేయించి, అవయవాలవలె అంటి ఉండేటట్లు తూర్పుభాగంలో, ఉత్తరభాగంలో వాటమైన పల్లపుప్రదేశాలను ఏర్పాటుచేయించి, మిట్టపల్లాలను చదును చేయించి, ముళ్ళను, రాళ్ళను, ఎముక ముక్కల్ని ఏరివేయించి, దుమ్ము అణగగొట్టించి, ప్రేక్షకులు కూర్చొని చూడడానికి పలువిధాలైన ఇండ్లను, మణులతో అలంకరించిన మంచెలను నిర్మింపజేశాడు. లోపలి వాకిళ్ళను వెలుపల వాకిళ్ళను జెండాలతో, అరటిస్తంభాలతో, క్రొత్త చిగుళ్ళతో, పూలమాలలతో అలంకరింపజేసి, అన్ని దిక్కులలో శాంతి పూజలు జరిపించాడు. రంగస్థలాన్ని సర్వాంగసుందరంగా సిద్ధంచేయించాడు. పంచాంగం ప్రకారం మంచిరోజున, శుభముహూర్తంలో ధృతరాష్ట్రుడు గాంధారీ ముందునడుస్తుండగా వందమంది భార్యలతో పలువిధాలైన నగలు ధరించిన పెక్కుమంది స్త్రీలతో వచ్చి అందమైన పెద్ద ముత్యాలతో కూర్చిన దండలతో చూడముచ్చటయినదీ, నవరత్న కాంతుల కలయికతో అపూర్వమైన ఇంద్రధనుస్సు అందాన్ని మించినది. మనోహరమైనది, బంగారంతో నిర్మించినదీ అయిన ఇంటిలో ఉండగా (కురుకుమారుల అస్త్ర విద్యా ప్రదర్శనను లోపలకూర్చొని చూడడానికి నిర్మించిన ఇంటిలో ఉండగా)

4. ఆ ఇంట్లో ఉండే స్త్రీల సమూహం సకలరత్న కాంతులతో ప్రకాశించే మేరుపర్వత గుహలో ఉన్న సుందర దేవతా స్త్రీల సమూహాన్ని పోలియున్నది.

5. వికసించిన తామరపూవుల వంటి కనులున్న కుంతీదేవి, తనకుమారుల విద్యానైపుణ్యాన్ని చూడాలన్న కుతూహలంతో ధృతరాష్ట్రుని సన్నిధినున్న గాంధారి పక్కన ఎంతో సంతోషంతో ఉంది.

6. ఇంకా



XI Std Telugu Chap_15.07.2018.indd 97 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

7. వ్యాసమహర్షిని ముందుగా గల పండిత సమూహం, కృపాచార్యుడు, శల్యుడు, శకుని, భీష్ముడు, విదురుడు, సోమదత్తుడు మొదలైన ప్రముఖ గురు బంధుమిత్రుల సమూహం, అపరిమితమైన మంత్రి సామంత మండలాధిపతుల సమూహం, గాయక వైతాళిక శ్రేష్ఠులు ఎవరికి నియమించిన స్థానాలలో వాళ్ళు వరుసగా కూర్చున్నారు. భేరులు మోగాయి. అస్త్రవిద్యా ప్రదర్శనోత్సవం చూడడానికి వచ్చిన వివిధ రకాల జనుల కల కలకలం ప్రళయకాల సముద్రఘోషవలె ఉంది.

8. అప్పుడు ద్రోణాచార్యుడు - తెల్లని వస్త్రాలతో, సొమ్ములతో, పూలదండలతో, గంధంతో, నెరసిన వెంట్రుకలతో, గడ్డంతో, మీసంతో ప్రకాశిస్తున్న దేహంతో రంగమధ్యంలో అశ్వత్థామతో కలసి వున్న ద్రోణాచార్యుడు నిర్మలమైన ఆకాశమధ్యంలో అంగారక గ్రహంలో కూడియున్న సూర్యునిలా ఉన్నాడు. పండితుల పుణ్యాహవాచనం తరువాత.

9. బలమైన చేతులు కలవాళ్ళు, అల్లెతాటి దెబ్బతగలకుండా, ఉడుముతోలుతో కుట్టిన కవచాలు వేళ్ళకు తొడుకున్నవాళ్లు, అమ్ములపొదల నిండుగా బాణాలు కలవాళ్ళు, గొప్ప, ధనుస్సులు, కవచాలు ధరించినవాళ్ళు, ఉన్నత గుణాలు కల పాండవులు, కౌరవులు, ద్రోణాచార్యుని వెనుక, ధర్మరాజు ప్రక్కన వయసును బట్టి రంగమధ్యంలో నిలిచారు.

10. ఆ విధంగా నిలబడి - ఎర్రగంధాన్ని వంటికి పూసికొని, ఎర్రటి పూలదండలు, బట్టలు, సొమ్ములు ధరించిన, ఎర్రజెండాలు చేతితో పట్టుకుని, ఎర్రబడ్డ కనులతో ఉన్నవాళ్ళు - ద్రోణచార్యుని ఆజ్ఞతో.

11. పాండవులు, కౌరవులు చూడముచ్చటగా లోకంలోని రాకుమారులతో కలసి - కత్తి, డాలు విన్యాసాలలో (తాము గడించిన) తమ పేర్లు పొదిగిన బాణాలు వేసి లక్ష్యాన్నీ ఛేదించడంలో సాధించిన సామర్థ్యాన్ని, గుర్రాలను, ఏనుగులను, రథాలను అధిరోహించడంలో నైపుణ్యాన్ని, ఈటె మొదలైన ఆయుధాలను ప్రయోగించటంలో తమ కౌశలాన్ని ప్రజలందరూ కొనియాడుతుండగా పెద్దరాజుల ముందు ప్రదర్శించారు.

12. తర్వాత మిక్కిలి బల పరాక్రమాలు గల భీమ, దుర్యోధనులు, గదలు చేతబట్టుకుని, మిక్కిలి కోపంతో ఒకే శిఖరం వున్న చాలా ఎత్తైన పర్వతాల జంటవలె కోపించిన మదపుటేనుగుల జంటవలె, ఒకరినొకరు తాకి, ఎడమ నుండి కుడికి, కుడినుండి ఎడమకు చిత్రమైన వలయాకార పద్ధతులతో తిరుగుతూ, గదాయుద్ధ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

13. బలమైన కాళ్ళ దెబ్బలతో భూమండలం చలించగా, భయంకరమైన హుంకారధ్వనితో ఆకాశమనే ఇల్లంతా బద్దలయ్యేటట్లు వున్న భీమదుర్యోధనుల గదల తాకిడి, అకాలంలో ఏర్పడి ముమ్ముందు రాబోయే కురుక్షేత్ర యుద్ధాన్ని ఇప్పటికిప్పుడే స్పష్టంగా సూచించేదయింది.

14. ఆ రాకుమారుల విద్యా పారంగత్వాన్ని తెలిపే విద్యా ప్రదర్శనలను గూర్చి విద్యాంసుడైన విదురుడు వరుసగా గాంధారీ ధృతరాష్ట్రులకు చెబుతూ వున్నాడు.




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

15. అప్పుడు భీమ, దుర్యోధనుల గదాకౌశలం చూస్తున్న ప్రజలు పక్షపాతంతో కోపావేశాలు పెంచుకుని, ఒకరినొకరు అనుకుంటున్న మాటలు విని, అస్త్ర విద్యా ప్రదర్శనరంగం భగ్నమవుతుందున్న భయంతో, ద్రోణాచార్యుడు అశ్వత్థామను పంపి, ఆ భీమ దుర్యోధనులను అక్కడినుండి పంపి, సముద్రఘోష వలె మోగుతున్న వాద్యధ్వని మాన్పించి నా ప్రియశిష్యుడైన అర్జునుని ధనుర్విద్యా నైపుణ్యాన్ని చూడండని ప్రకటించాడు. తర్వాత

16. ప్రకాశిస్తున్న నల్లకలువ వన్నెవాడు. పాండవులలో మధ్యముడు అయిన అర్జునుడు. అందమైన వింత వింత రంగుల బంగారు కవచం తొడుక్కొని పొడవైనది, శ్రేష్ఠమయినది అయిన తన చేతికి అందమిచ్చిన ఎత్తైన విల్లు ధరించి, అమ్ములపొదులు కట్టుకొని, జనులంతా తనను చూస్తుండగా, హరివిల్లుతో మెరుపుకాంతితో కూడిన మేఘమా అన్నట్లు రంగమధ్యంలో అందంగా నిలిచాడు.

17. నరుడు, ఇంద్రతనయుడు, ఉపేంద్రుడయిన శ్రీకృష్ణుని స్నేహితుడు, వీరుడు, పాండవ శ్రేష్ఠుడు, ధనుర్ధరుడు అయిన అర్జునుడిని చూచి అమితాశ్చర్యంతో ప్రేక్షకులు తమలో తాము ఇట్లనుకున్నారు.

18.అర్జునుడే అస్త్రవిద్యలన్నింటిలో నేర్పరి. ఇతడే ధర్మం తెలసిన వాళ్ళలో మొదట లెక్కపెట్టడానికి తగినవాడు. ఈతడే భరతవంశానికంతటకీ కీర్తి ప్రతిష్ఠలు వచ్చేటట్లు కుంతి కడుపున పుట్టిన మహావీరుడు.

19. అలా పలుకుతున్న జనుల మాటలు విని, కుంతీదేవి అంతులేని ఆనందంతో విప్పారిన కళ్ళతో రాకుమారుల సమూహంలో తన కుమారుడైన అర్జునుడిని చూచి సంతోషించింది.

20. మనస్సులో సంతోష జల ప్రవాహం బయటికి వచ్చినట్లు కుంతీదేవి కన్నులనుండి బాష్పధారలు బయటికి వచ్చాయి.

21. ఆ అర్జునుని గూర్చిన పొగడ్తలు ఒక్కసారిగా జనుల గుంపునుండి పైకి లేచి ఆకాశాన్ని బద్దలు చేసేటట్లు ఉండగా, ఆ మహాధ్వనిని విన్న ధృతరాష్ట్రుడు భయపడి ఇదేమి 'సంతోషం' అని విదురుని అడగగా విదురుడు అతనితో ఇట్లా అన్నాడు.

22. ఓ రాజా! ఇది గొప్ప భుజ పరాక్రమాలు కలిగిన అర్జునుడు తన అస్త్రవిద్యా ప్రదర్శనను, శోభాయమానంగా ప్రారంభించగా అతడిని ఎడతెరపి లేకుండా ప్రశంసించే ప్రజలధ్వని.

23. అని విదురుడు చెప్పగా ధృతరాష్ట్రుడు తన మనస్సులో సంతోషించి "చెవులున్న ఫలాన్నిప్పుడు పొందాను. పాండు కుమారుల విద్యాశక్తులను గురించి ఇప్పుడు వినగలిగాను అన్నాడు".



XI Std Telugu Chap_15.07.2018.indd 99 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

24. కుంతి అనే అరణిలో పుట్టిన అగ్నులు మూడు (అంటే ధర్మరాజు, భీముడు, అర్జునుడు) తమ గొప్పకాంతితో నా వంశంయొక్క పాప మనే పెద్ద అడవిని పూర్తిగా కాల్చివేయగలవు.

25. అని ధృతరాష్ట్రుడు పొగుడుతూ ఉండగా అర్జునుడు ద్రోణాచార్యుని అనుమతితో మంత్రప్రధానాలైన గొప్ప గొప్ప అస్త్రాలను ప్రయోగించే విద్యలో గల అద్భుత నైపుణ్యాలను ప్రదర్శించడంలో ఆసక్తి కలవాడై అందరూ చూస్తుండగా

26. వీరుడైన అర్జునుడు అందరికీ ఆశ్చర్యం కలిగేటట్లు ఆగ్నేయాస్త్రంతో అతిభయంకరమైన అగ్నిని, వారుణాస్త్రంతో ఆప సాధ్యంగాని నీటిని, వాయవ్యాస్త్రంచేత విపరీతమైన గాలిని, మేఘాస్త్రం చేత మహామేఘ సమూహాన్ని పుట్టించాడు. అంతేగాక భౌమాస్త్రం చేత భూమిలో ప్రవేశించాడు. శైలాస్త్రం చేత పర్వతరూపాన్ని పొందాడు. అదృశ్యాస్త్రం చేత కనబడకుండాపోయాడు. అప్పటికప్పుడు పొట్టివాడయ్యాడు. పొడుగు వాడయ్యాడు. సన్నని వాడయ్యాడు.మహావేగంగా రథమధ్యంలోకి వెళ్ళాడు. వెంటనే నొగలపై కూర్చున్నాడు. నేలమీద నిలిచాడు.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** వల్మీకము = పుట్ట; ఉన్మీలితనళిన నేత్ర = విప్పారిన తామరల వంటి కన్నులు గలది; బద్ధగోధాంగుళీ త్రాణుల్ = కట్టుబడిన ఉడుము చర్మపు వ్రేళ్ళ కవచాలు కలవాళ్ళు; అసి,చర్మకౌశలము = కత్తులలోని, డాలులోని నేర్పును; ఒండరులు = ఒకరికొకరు; అకాండప్రోత్థమై = అకాలంలో లెస్సగాపుట్టిందై; విముక్తజలదజాల వియస్మధ్యయంబు = విడువబడిన మేఘాల సమూహం గల ఆకాశం యొక్క మధ్య ప్రదేశం; విఘట్టనము = తీవ్రమైన తాకిడి; కృతహస్తుడు = నేర్పరి; దుర్వారజలము = ఆపడానికి శక్యంగాని నీరు; నుతి వచనంబులు = పొగడ్తలు; భుజాస్ఫాలనం = భుజంచరచుటం; లాఘవం = నులువు; వారాశి = సముద్రం; హయము = గుఱ్ఱము; యజ్ఞోపవీతము = జందెము; పాదఘాతహతిన్ = పాదాలతొక్కిళ్ళ దెబ్బలతో; రవము = ధ్వని; ఏమిరభసంబు = ఇదేమి సంతోషం; ధృతి = ధైర్యం; పొలతి = స్త్రీ; సాలప్రాంశు = మద్దిచెట్టువలె పొడవైనవాడిని; సవ్యసాచి = అర్జునుడు; నొగ = బండి ఇరుసు మధ్యభాగం.

## ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

రజోధూసర

నిమ్నోన్నత

అక్కథకుండు

కందరాంతరము

సుందరామృత

అత్యుగ్ర



XI Std Telugu Chap_15.07.2018.indd 100 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఘోరాకృతి

ప్రోత్థము

అగ్గాంధారీ

ధనుర్విద్య

అయ్యర్జునుడు

మండలేశ్వర

## ఈ కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసల పేర్లను రాయండి

భీమ దుర్యోధనులు

అసితోత్పలము (నల్లకలువ)

పాండవమధ్యముడు

బద్ధతూణీరుడు

భూరిభుజుడు

ప్రియశిష్యుడు

ధనుర్ధరుడు

ధనుర్విద్యాకౌశలం

వృద్ధరాజు

ఇంద్రాత్మజుడు

**విద్యార్థులకు సూచన:** మహాభారతాన్ని పూర్తిగా చదవండి.

**ఉపాధ్యాయులకు సూచన:** మహాభారతం యొక్క గొప్పదనాన్ని విద్యార్థులకు తెలయచేయండి.

www.Padasalai.Net





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 7

## 7.2 చారిత్రక క్షేత్రాలు

భారతదేశాన్ని స్వాతంత్ర్యం రాకముందు అనేక రాజవంశీయులు పరిపాలించారు. రాజులు, రాజ్యాలు, రాజవంశాలు భూగర్భంలో కలిసిపోయినా వారి ప్రస్తావన లేకపోయినా వారు నిర్మించినటువంటి కట్టడాలు, కోటలు వారి గుర్తుగా ఇంకా నిలిచివున్నాయి. అవి ఆనాటి జనజీవనానికి, ఆర్థిక స్థితిగతులకు ఆధారాలుగా మిగిలే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలలో కోటలకు, రాజ భవనాలకు కొదువ లేదు. ముఖ్యంగా చెప్పాలంటే ఎన్నో అద్భుత కళాఖండాలు, క్షేత్రాలు మన తెలుగు రాష్ట్రాల సొంతం. ఇక్కడున్న ప్రసిద్ధ చారిత్రక క్షేత్రాలు మన దేశానికే తల మానికం. ఇవి విజ్ఞాన భాండాగారానికి, సాంస్కృతిక సంపదకు చిహ్నాలు. అంతేకాదు వీటిని పరిరక్షించడం, భావితరాల వారికి అందించడం ఒక భారతీయ పౌరుడిగా మన నైతిక హక్కు. తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా చూడవలసిన క్షేత్రాలు. మన దేశం పూర్వకాలం నుండి గొప్ప నాగరికతకు, సంస్కృతికి ప్రసిద్ధి చెందినదని గ్రహించాం. ఈ నాగరికతా, సంస్కృతులను బాగా అవగాహనచేసుకొనుటకు కొన్ని చారిత్రక కట్టడాలకు సంబంధించిన అధ్యయనం చాలా అవసరం. అవి మన మహోత్తర ప్రాచీన వారసత్వాన్ని జ్ఞాపకం చేస్తాయి. అందువలన కొన్ని చారిత్రక కట్టడాల గురించి మనం తెలుసుకుందాం.

### అమరావతి

అమరావతి ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత ప్రాచీన చారిత్రక స్థలం. ఇది గుంటూరు జిల్లాలోని గుంటూరు పట్టణానికి సుమారు ముప్పది రెండు కిలోమీటర్ల దూరంలో కృష్ణానదితీరాన ఉన్నది. ఇక్కడే ఆంధ్రదేశమును పరిపాలించిన శాతవాహనుల రాజధాని "ధరణికోట" ఉన్నది. ప్రసిద్ధికెక్కిన అమరావతి స్థూపం ఇక్కడే నిర్మింపబడింది. ఇది బుద్ధుని పవిత్ర అవశేషాలతో నిర్మించబడి బౌద్ధమత క్షేత్రంగా ప్రసిద్ధిచెందినది. ఇంతవరకు లభించిన కొన్ని శిల్పాలను అమరావతి, హైదరాబాద్, మద్రాసు, లండన్, ప్యారిస్ మ్యూజియంలలో భద్రపరిచారు.

నాజుకైన అంగసౌష్టం, భావవ్యక్తీకరణ ఈ శిల్పాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అందువలనే అమరావతి శిల్పము ప్రపంచ ప్రసిదికెక్కింది. ఆగ్నేయాసియా దేశాలలో కూడా ఈ శిల్పరీతులను చూడవచ్చును. అమరావతి హిందువులకు కూడా మిక్కిలి పవిత్ర స్థలమైంది. ఇచ్చట అమరలింగేశ్వరస్వామి ఆలయము ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోగల పంచ రామస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని కూడా చూడవచ్చును. ప్రస్తుతం అమరావతిని ఆంధ్రరాష్ట్రం రాజధానిగా పిలుస్తున్నారు.





XI Std Telugu Chap_15.07.2018.indd 102 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ద్రాక్షారామం

ఆంధ్రరాష్ట్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ద్రాక్షారామం ఒకటి. ఇది తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్ర పురం సమీపంలో ఉన్నది.దక్ష ప్రజాపతి యజ్ఞంచేసిన దక్ష వాటికయే ద్రాక్షారామం అయినదని జనప్రతీతి. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పంచ ఆరామాల్లో మిక్కిలి ప్రసిద్ధి చెందినది. ఇచ్చట భీమేశ్వరస్వామి ఆలయం ప్రాచీన కాలంనుండి పేరుగాంచినది. సప్తఋషులు ఈ భీమేశ్వరస్వామిని ఆరాధించారని ఒక గాథ ప్రచారంలో ఉన్నది. చరిత్రను అనుసరించి భీమేశ్వరస్వామి ఆలయం మొదటి చాళుక్య భీముడు నిర్మించాడు. దీనికి రెండు అంతస్తులుంటాయి. ఇందలి శివలింగం ఆరుమీటర్ల ఎత్తు ఉంటుంది. ఇది 'ఏకస్పటిక శిల'తో నిర్మితమైనది. ద్రాక్షారామ ఆలయం వాస్తుకళకేగాక శిల్ప కళకు కూడా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అనేక శాసనాలు లభించాయి. వాటినిబట్టి చాళుక్యులు, చోళులు, కాకతీయులు, గజపతులువంటి అనేక రాజవంశాల వారు ఈ క్షేత్రాన్ని వృద్ధి పరిచినట్లు తెలుస్తున్నది. సుప్రసిద్ధ తెలుగు కవి శ్రీనాథుడు తాను రచించిన "భీమేశ్వరపురాణము"లో ద్రాక్షారామ క్షేత్ర మహిమను గురించి వివరించాడు.



## లేపాక్షి

అనంతపురం జిల్లాలో హిందూపురానికి పదిహేను కిలోమీటర్ల దూరంలో లేపాక్షి గ్రామం ఉన్నది. జటాయువు పక్షి రావణునితో యిక్కడే యుద్ధం చేసిందనీ, శ్రీరాముడు ఆ పక్షిని ఓదారుస్తూ 'లే పక్షి" అన్నాడనీ అందువలననే ఈ గ్రామానికి 'లేపాక్షి' అని పేరు వచ్చిందనీ పురాణగాథ. ఈ గ్రామం వద్దనున్న "కూర్మశైలము" అనే కొండమీద దేవాలయాలున్నాయి. వీటిని 'విరూపణ, వీరణ్ణ అనే ఇరువురు సోదరులు పదహారవ శతాబ్దంలో నిర్మించారు. వీరిరువురూ విజయనగర రాజులకు సామంతులుగా ఉండేవారనీ, ప్రభుత్వ ధనముతో వారు ఈ దేవాలయములను నిర్మించారనీ, అందుకు వారిని విజయనగర రాజులు శిక్షించినారని గాథ ఉంది. లేపాక్షి శిల్పసంపదకు నిలయం. ఇచ్చటి 'ఏకశిలానంది' మిక్కిలి ప్రసిద్ధి చెందినది. దీని పొడవు 8.1 మీటర్లు, వెడల్పు 4.5 మీటర్లు, జీవకళకు, అలంకారానికి, భావవ్యక్తీకరణకు ఈ నంది విగ్రహం చాలా పేరు గాంచినది. ఆ నాటి శిల్పాచార్యుల విశేషనైపుణ్యానికి ఇది ఒక ప్రత్యక్ష చిహ్నం. అందువలనే ఇది భారతదేశంలోని నంది విగ్రహాలలో విశిష్టమైనదిగా గుర్తించబడింది. పంచ శిఖర నాగలింగం, ఇక్కడున్న మరొక శిల్పం. పై కప్పునుండి వ్రేలాడే గోపురం ఇచ్చటి ఆకర్షణీయమైన వాస్తు నిర్మాణంలో ముఖ్యమైనది. లేపాక్షి శిల్పాలకే గాక, వర్ణచిత్రాలకు కూడా ప్రసిద్ధి చెందినది. విరూపణ్ణ జీవితచిత్రాలు, శివుని అర్జునునికి సంబంధించిన కథల ఈ చిత్రములు లేపాక్షిలో చూడవచ్చును. అందువలననే కళలకు కాణాచియైన లేపాక్షి కళాభిమానులైన ప్రజలకు దర్శనీయ స్థలమైంది.





XI Std Telugu Chap_15.07.2018.indd 103 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


## తిరుపతి

భారతదేశంలోని ప్రధాన పుణ్యక్షేత్రాలలో 'తిరుపతి' ఒకటి. ఈ నగరం ఆంధ్రరాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలోనున్నది. తిరుమలలోని ఏడుకొండలపైన ఉన్న ప్రధాన దైవం 'శ్రీనివాసుడు శ్రీనివాసుడినే 'వేంకటేశ్వరస్వామి'గా 'బాలాజీ'గా పిలుస్తారు. ఆలయానికి వెళ్ళడానికి, తిరిగి అచ్చటి నుండి దిగిరావడానికి మెట్లదారి, రెండు ఘాటురోడ్లు ఉన్నాయి.

తిరుమల కొండపై ఉన్న శ్రీనివాసునికి ప్రతినిత్యం అనేక రకాల పూజలు జరుగుతాయి. అంతేగాక సంవత్సరం పొడవునా వివిధ రకాల ఉత్సవాలు కూడా జరుగుతాయి. వాటిలో బ్రహ్మోత్సవాలు ముఖ్యమైనవి. దేవుని దర్శించుటకు పూజలలోను, ఉత్సవాలలోను పాల్గొనడానికి ప్రతిదినం వేలాది మంది భక్తులు తిరుమలను దర్శిస్తుంటారు. కానుకులను కూడా అర్పిస్తారు. ఈ కొండపై వరాహస్వామి వంటి ఇతర దేవతలకు కూడా ఆలయాలున్నాయి.

తిరుమల కొండ ప్రకృతి సౌందర్యానికి నిలయం. దట్టమైన అడవులు, వీటిలో అనేక రకాల వన్యమృగాలు ఉన్నాయి. వాతావరణం మిక్కిలి ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక్కడి పర్యావరణాన్ని పరిరక్షించడానికి తగిన చర్యలు తీసుకొంటున్నారు. తిరుమల కొండపైకి వెళ్ళుటకు క్రిందికి దిగుటకు వేయబడిన రెండు ఘాటురోడ్లు ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రసిద్ధిచెందినవి. ఇచ్చట పాపవినాశం అనే జలపాతం ఉన్నది. కొండ దిగువన ఉన్న తిరుపతి నగరంలో అనేక దేవాలయాలు ఉన్నవి. వాటిలో గోవిందరాజస్వామి ఆలయము, అలివేలుమంగ ఆలయం, కపిలతీర్థం, మంగాపురంలోని కల్యాణ శ్రీనివాసుని ఆలయం ముఖ్యమైనవి. ఆలయములను తిరుమల - తిరుపతి దేవస్థానం నిర్వహిస్తూ ఉంది. ఇప్పటి తిరుమల - తిరుపతి ఆలయాలకు యాత్రికుల నుండి భారీఎత్తున నిధులు లభిస్తున్నాయి. వీటిని ధార్మిక, సాంస్కృతిక, విద్యాసంబంధిత కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు.

గతంలో శ్రీనివాసుడు అనేక రాజవంశాలవారికి ఆరాధ్యదైవం. అందువలన ఈ తిరుమల శ్రీనివాసుని ఆలయం పల్లవుల, చోళులు, పాండ్యుల, విజయనగర పరిపాలకుల ఆదరణను పొందింది. ఆలయ గోపురమునకు బంగారు పూత పూయించబడినది. శ్రీకృష్ణ దేవరాయలు ఆయన ఇద్దరు భార్యలు ఈ స్థలమును దర్శించిన చిహ్నముగా దేవాలయ ప్రాంగణంలో వారి విగ్రహముల నేర్పాటుజేశారు. తిరుపతికి సమీపములోనున్న చంద్రగిరి సుప్రసిద్ధ చారిత్రక స్థలము. ఇది కొంతకాలము విజయనగర సామ్రాజ్యమును పరిపాలించిన ఆరవీటి వంశస్థులకు రాజధానిగా నుండెడిది. ఇచ్చట ఆనాటి కట్టడములలో కొన్నింటిని ఇప్పటికీ దర్శించవచ్చును.



తిరుమల - తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రముగా, పర్యావరణ రూపేణా - చారిత్రకంగాను మన దేశములో ప్రముఖస్థానము కలిగియున్నది. అందువలన భక్తులు పర్యాటక ఆస్తకికల వారందరు ఈ క్షేత్రమును దర్శిస్తారు. వీరిలో అనేక వర్గాల ప్రజలను మనం చూడవచ్చును. ఈ విధముగా తిరుమల - తిరుపతి జాతీయ సమైక్యతా భావనకు దోహదము చేయుచున్నది.

## రామప్ప దేవాలయం

వరంగల్ జిల్లాలోని పాలంపేట గ్రామం వద్ద వున్న రామప్ప దేవాలయం మిక్కిలి సుప్రసిద్ధమైనది. వరంగల్ పట్టణానికి ఇది సుమారు డెబ్బై కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇచ్చట ప్రధాన దైవం



XI Std Telugu Chap_15.07.2018.indd 104 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

రామలింగేశ్వరస్వామి. ఈ దేవాలయాన్ని కాకతీయ చక్రవర్తి గణపతిదేవుని వద్దనున్న సేనాధిపతులలో ఒకరైన రేచర్లరుద్రుడు కట్టించాడు. ఈ దేవాలయంలో కాకతీయ శిల్పకళా ప్రభావాన్ని చూడవచ్చును. ఈ దేవాలయ శిల్పాలను 'రామప్ప' అనే శిల్పి మలిచినాడనే ప్రతీతి ఉంది.

రామప్ప ఆలయాన్ని ఇటుకలతో నిర్మించారు. ఇది నక్షత్రాకారంగా ఉండే వేదికపై నిర్మితమైనది. ఇందలి విగ్రహములు నల్లసున్నపు రాతితో చేయబడినవి. ఆలయ గోడలపై ఏనుగుల, పుష్పలతల, గంధర్వుల, నాట్యకత్తెల పురాణగాథల చిత్రములు చెక్కబడినవి. ఈ ఆలయములో విశేషముగా ఆకర్షించునవి నాగినీ విగ్రహము, నంది విగ్రహము ఎంతో మనోహరమైనది. అవి జీవము ఉట్టిపడునట్లు ఎంతో ఆకర్షణీయముగా ఉన్నవి. ఈ దేవాలయములోని కొన్ని శిల్పాలలో సప్తస్వరాలు వినిపిస్తాయి. దేవాలయపు ఇటుకలు నీటిలో నానకుండా తేలే సాంకేతిక నైపుణ్యం ఆ కాలంలో ఉన్నట్లు తెలుపుచున్నవి.



## శ్రీశైలం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో కృష్ణానదీ తీరాన శ్రీశైలము ఉన్నది. ఇది పురాతనమైన సుప్రసిద్ధ శైవక్షేత్రము. ఈ దేవాలయము గిరిజనులు నివసించు అటవీ ప్రాంతంలో ఉండడంవల్ల వారు దీనిని అతి పవిత్రమైనదిగా భావిస్తారు. పురాణములలో ఈ క్షేత్రాన్ని శ్రీగిరి, శ్రీపర్వతము, రుద్ర పర్వతముగా పేర్కొన్నారు. ఇచ్చటి ప్రధాన దైవము మల్లికార్జునస్వామి. ఆయన దేవేరి భ్రమరాంబ. వీరికి వేరు వేరు దేవాలయాలున్నవి. ఇచ్చట కృష్ణానదిని 'పాతాళ గంగ' అంటారు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీశైలములోని మల్లికార్జున ఆలయంలో ఘనంగా ఉత్సవం జరుగుతుంది. భ్రమరాంబ ఆలయంలో దసరా సందర్భంగా ఉత్సవాన్ని జరుపుతారు.

శ్రీశైలము అనేక రాజవంశములవారి ఆదరణను పొందినది - కాకతీయ వంశపాలకులు, విజయనగర పరిపాలకులు, శివాజీ నిర్మించిన కట్టడములు, గోపురములు, మంటపములు ఈనాటికి కనిపిస్తాయి. ఆలయం చుట్టూ ప్రహరిగోడ చాలా ఎత్తుగా ఉంటుంది. ఇది అందమైన శిల్పాలతో పౌరాణిక గాథలను తెలిపే చిత్రాలతో నిండి ఉన్నది.ఇచ్చట అనేక చారిత్రక శాసనాలు లభించాయి. ప్రాచీన కాలంలో మౌర్య చంద్రగుప్త చక్రవర్తి దీనిని సందర్శించాడని ప్రతీతి. శ్రీశైల దేవాలయములు "నల్లమల కొండ"లపై దట్టమైన అడవులలో ఉన్నవి. ఈ ప్రాంతము వైద్యమూలికలకు ప్రసిద్ధి. దేవాలయములను సందర్శించుటకు యాత్రికుల సౌకర్యార్థము ఘాటురోడ్డు వేయబడినది. కృష్ణానదిపై కట్టబడిన జలవిద్యుత్ కేంద్రము ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతగానో దోహదము చేయుచున్నది. అందువలన శ్రీశైలమును భారతదేశములోని అన్ని ప్రాంతములనుండి భక్తులేగాక పర్యాటకులుకూడా సందర్శిస్తుంటారు.





XI Std Telugu Chap_15.07.2018.indd 105 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వేములవాడ

తెలంగాణా రాష్ట్రంలో 'వేములవాడ' చారిత్రకంగాక పుణ్యక్షేత్రంగా కూడా ప్రసిద్ధిచెందినది. ఇది కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణానికి సుమారు 36 కిలోమీటర్ల దూరములో నున్నది. ఇచ్చట సుప్రసిద్ధ 'రాజరాజేశ్వర దేవాలయమున్నది. ఇచ్చటి ప్రజలు రాజరాజేశ్వర దేవాలయములోని 'నందిని'ని అతి ముఖ్యమైనదిగా మరియు పవిత్రమైనదిగా భావిస్తారు. అందువలనే నంది ఆరాధనకు ఇది నిలమైనది. దైవ దర్శనార్థము వచ్చే ప్రజలు కోడెలను దేవుడికి దానము చేయు సంప్రదాయము ఇచ్చట ఇప్పటికి కొనసాగుచున్నది. ఈ పద్ధతి మన దేశములోని ఏ దేవాలయములోను కానరాదు. శివరాత్రి పర్వదినమున ఇచ్చట పెద్ద ఉత్సవము జరుగుతుంది. ఈ సందర్భమున వేలకొలది యాత్రికులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తారు. ఈ ఆలయ ప్రాంగణములోనే పవిత్ర 'లక్ష్మీగణపతి' ఆలయం ఉన్నది. ఇచ్చట ఒక 'దర్గా' కూడా ఉన్నది. దీనిని హిందువుల, ముస్లింములు దర్శిస్తారు. ఈ విధముగా వేములవాడ మతసామరస్యమునకు ప్రతీకగా నిలుచుచున్నది. వేములవాడ సుప్రసిద్ధ చారిత్రక స్థలము. మధ్యయుగములో ఉత్తర తెలంగాణములోని కొన్ని ప్రాంతాలను పరిపాలించిన వేములవాడ చాళుక్యవంశమునకు ఇది కొంత కాలము రాజధానిగా ఉండెడిది. కన్నడ సాహిత్యంలో సుప్రసిద్ధుడైన 'పంపమహాకవి' తన 'విక్రమార్జున విజయము' అనే కన్నడ మహాభారతమును ఇచ్చటనే రచించాడని జనప్రతీతి. ఈ స్థల ప్రాముఖ్యతను తెలియజేసే అనేక శాసనములు యిచ్చట లభించినవి.



## చార్‌మినార్

నేటి తెలంగాణలోని కొన్ని ప్రాంతాలను పదహారు, పదిహేడు శతాబ్దములలో కుతుబ్‌షాహి వంశస్థులు పరిపాలించారు. వారి రాజధాని గోల్కొండ. ఈ వంశానికి చెందిన మహమ్మద్ కులీకుతుబ్‌షా హైదరాబాదు నగరమును నిర్మించాడు. ఆయన క్రీ.శ 1591 సంవత్సరములో చార్‌మినార్ ను కూడా నిర్మించాడు. అంటు జాడ్యము నుండి హైదరాబాదు బయటపడిన సందర్భములో దాని జ్ఞాపక చిహ్నముగా ఈ కట్టడమును నిర్మించినట్లు తెలియుచున్నది.



చార్‌మినార్ పేరునుబట్టి ఇది నాలుగు ఎత్తైన గోపురములు గల కట్టడమని తెలియుచున్నది. ఈ కట్టడము ఎత్తు సుమారు 58 మీటర్లు. దీనిలో నాలుగు దిక్కులకు అభిముఖముగా నాలుగు ఆర్చ్‌లు ఉన్నవి. వీటిమధ్య నాలుగు మూలలలో గోపురములున్నవి. పైకి ఎక్కడానికి వీటిలో నుండి మెట్లు నిర్మించబడినది. చార్‌మినార్ కట్టడము పైనుండి హైదరాబాదు నగరములోని గణనీయ భాగము శోభాయమానముగా కనిపిస్తుంది. క్రీ.శ 1687 సంవత్సరంలో పిడుగుపాటు వలన దీనిలోని ఒక గోపురము శిథిలమైనది. ఆ తరువాత దీనిని పునఃనిర్మించారు



XI Std Telugu Chap_15.07.2018.indd 106 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చార్‌మినార్ పర్షియన్‌ల, చైనీయుల, ఆర్మేనియన్, టర్కీయుల, భారతీయుల శిల్పకళల సమ్మేళనము అయినను ప్రధానంగా ఇది హిందూ ముస్లిం వాస్తురీతుల కలయికకు నిదర్శనంగా చెప్పవచ్చును. ఈ నాటికి చార్‌మినార్ కట్టడము వేలాది పర్యాటకులకు ఆకర్షించుచున్నది.

## అభ్యాసవేదిక

**అర్థములు:** క్షేత్రము = స్థలము, చోటు; పర్వదినము = పండుగ, పబ్బము; సౌందర్యము = అందము; కానుకలు = బహుమతులు; వన్యమృగములు = అడవి జంతువులు; ప్రజాపతి = ప్రజలకు అధిపతి (ప్రజలకు రాజు); కోడెలు = ఎద్దులు; జీవకళ = నివసించే కళ; వర్ణచిత్రములు = రంగు బొమ్మలు; శిల్పాచార్యులు = శిల్పకళ యందు నైపుణ్యము కలవారు; కూర్మశైలము = వరాహ ఆకారంలో వున్న పర్వతము.

### ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

1. దేవాలయం
2. రాజేశ్వర
3. శిల్పాచార్యులు
4. బ్రహ్మోత్సవాలు

### ఈ కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసల పేర్లను రాయండి

1. వన్యమృగాలు
2. పుణ్యక్షేత్రాలు
3. పంచ శిఖర నాగలింగము
4. చార్‌మినార్

### ప్రశ్నలు

1. అమరావతి సుప్రసిద్ధ పర్యాటక కేంద్రమగుటకు కారణమేమిటి?
2. ద్రాక్షారామమునకు ఆ పేరు ఎందులకు వచ్చినది?
3. లేపాక్షి ఆలయాలను ఎవరు కట్టించారు?
4. తిరుమలను సందర్శించిన సుప్రసిద్ధ విజయనగర పరిపాలకుడు ఎవరు?
5. రామప్పదేవాలయ శిల్పాలను ఎవరు మలిచారు?
6. పురాణములలో శ్రీశైలమునకు గల వివిధ పేర్లేమిటి?
7. వేములవాడ చారిత్రక ప్రాధాన్యత ఏమిటి?
8. చార్‌మినార్ ఏ సందర్భంలో కట్టించారు?

### విద్యార్థులకు సూచన

1. రామప్ప దేవాలయ చిత్రాలు, లేపాక్షికి సంబంధించిన చిత్రాలను సేకరించండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. అమరావతి, ద్రాక్షారామ ప్రాశస్త్యమునకు సంబంధించిన అదనపు సమాచారాన్ని విద్యార్థులకు తెలియజేయుట



XI Std Telugu Chap_15.07.2018.indd 107 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 7

## 7.3 కూచిపూడి (నృత్యం)

### ఉపవాచకం

కూచిపూడి నృత్యం ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఒక భారతీయ నాట్యం. ఓంకార నాదాంకృతమైన చతుర్వేదాల నుండి 64 కళలు ఉద్భవించాయని పెద్దలు చెపుతారు. అందులో కవిత్వం, సంగీతం, సాహిత్యం, నాట్యం, శిల్పం, చిత్రలేఖనం మొదలైనవి లలిత కళలు. వీటికే చిత్రకళలని, సరసకళలని పర్యాయపదాలు ఉన్నాయి. నాట్యకళ మిగిలిన కళలను తనలో లీనం చేసుకొని సంపూర్ణమైన దృశ్యప్రబంధంగా విరజిల్లుతోంది. కూచిపుడి నృత్యం కూచిపుడి గ్రామంలో ఆవిర్భవించింది. కాబట్టి ఈ నృత్యానికి "కూచిపుడి" అని నామసార్థక్యం కలిగింది.



**కూచిపూడి: –** 'కూచిపూడి' గ్రామం కృష్ణాజిల్లాలోని దివి తాలుకాకు చెందిన ఒక గ్రామం. ఇది కృష్ణానది తీర ప్రాంతంలో విజయవాడకు 50 కి.మీ. దూరంలో వుంది. కూచిపుడి గ్రామానికి తూర్పుదిక్కు చివరి భాగంలో హిందూ మహాసముద్రం, దక్షిణ భాగంలో ప్రసిద్ధ బౌద్ధక్షేత్రం ఘంటశాల, ఆంధ్రరాజ్య రాజధాని శ్రీకాకుళం, చివరగా హంసలదీవి అనే సముద్ర తీరప్రాంతం, పశ్చిమ దిక్కున కృష్ణానది, ఉత్తరాన భీమనది ప్రవహిస్తూ ఉంది. క్రీ.పూ 2వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి చెందిన బ్రాహ్మణులు ఈ శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించటంతో దీనికి ఈ పేరు రావడం జరిగింది. ఇది దక్షిణ భారతదేశం అంతటా పేరుగాంచింది. ప్రస్తుతం దక్షిణ దేశం అంటే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక ప్రాంతాలు. భరతనాట్యం (తమిళనాడు), కూచిపూడి నాట్యం (ఆంధ్రప్రదేశ్), కథాకళి, మోహిని ఆట్టం (కేరళ), కర్ణాటకసంగీతం (కర్ణాటక) ప్రసిద్ధి చెందిన దక్షిణాది కళలు. నాట్యం అంటే మనకి గుర్తుకి వచ్చేది కూచిపూడి. ఈ నాట్యం 'కూచిపూడి' గ్రామంలో ప్రారంభమైంది.



XI Std Telugu Chap_15.07.2018.indd 108 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**నాట్యచరిత్ర:** నాట్యం భరతమునిచే ప్రచారం గావించబడింది. కాబట్టి భారతీయ నాట్య కళాపితామహుడు భరతముని. పూర్వం నాలుగు విధాలైన నృత్యం ఉన్నట్లు గోచరిస్తూ ఉంది. వీటిలో దక్షిణ భారతానికి చెందిన దాక్షిణాత్య కూచిపూడికి పూర్వవిధానమని తెలుస్తున్నది. ప్రాచీన రాజవంశాలు ఈ కళకు గొప్ప ఆరాధకులుగా ప్రసిద్ధి గాంచారు. దశాబ్దాలుగా ఈ నాట్య ప్రదర్శనలు వైష్ణవారాధనకే అంకితమైనాయి. అందుకే ఈ రూపాన్ని భాగవతమేళనాటకం అంటారు. చాలాకాలం వరకు కూచిపూడి నృత్యం దేవాలయాలలో ప్రదర్శింపబడేది. ఆ రోజుల్లో అత్యంత పవిత్ర దేవాలయమైన ఆంధ్రవిష్ణు దేవాలయం ఆవరణలో లభ్యమైన శాసనాల ప్రకారం దాదాపు మూడువందల మంది "దేవదాసీలు" రాజమర్యాదలు అందుకునేవారు. ఇక్కడ దొరికిన శిల్పాలు కూడా ఆ నృత్య కళాకారిణుల అపురూప భంగిమలకు సంబంధించినవే. సంప్రదాయం ప్రకారం, పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు. అందువలన వీరిని కూచిపూడి భాగవతులు అంటారు. ఇక్కడ భాగవతులు అనగా భగవంతుని కథలు ప్రచారం చేసేవారు.

క్రీ.పూ. 3వ శతాబ్దంలో విష్ణువు అనే అతను శ్రీకాకుళాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించేవాడు. శ్రీకాకుళం కూచిపూడి గ్రామానికి దక్షిణ భాగంలో ఉంది. ఆ రోజులలో 'దేవదాసీలు' ఉత్సవ సమయాలలోను, పండుగలలోను నాట్యం చేసేవారు. వారంతా సుశిక్షతులైన గురువుల దగ్గర నాట్యం అభ్యసించేవారు. గురువులకు రాజులు మంచి మర్యాదలు ఇచ్చేవారు. కూచిపూడి గురువులు గ్రహణ – ధారణా సమర్థులుగా వుండేవారు. వేదవేదాంగ తత్త్వజ్ఞులు. వీరివలన కూచిపూడి గ్రామం నాట్యకళలో ప్రసిద్ధి చెందినది.

15వ శతాబ్దంలో సిద్ధేంద్రయోగి, కూచిపూడి నాట్యంలో ఆడవారు నాట్యం చేయడానికి అనుగుణంగా, కొన్ని మార్పులు చేసి దానిని పరిపుష్టం గావించాడు. సిద్ధేంద్రయోగి అనుచరులైన బ్రాహ్మణులు కూచిపూడిలో స్థిరపడి ఈ నాట్యాన్ని అభ్యసించటంతో ఆ ఊరిపేరే ఈ నాట్యానికి సిద్ధించింది. తరువాత వేదాంత లక్ష్మీనారాయణశాస్త్రి, చింతాకృష్ణమూర్తి, తాడేపల్లి పేరయ్య, భాగవతుల విస్సయ్య మొదలైన కూచిపూడి నృత్య కళాకారులు దీనిని విస్తరించి వ్యాప్తి చేశారు.

**విధానం:** కూచిపూడి నృత్య ప్రదర్శన గణేశస్తుతి, సరస్వతీస్తుతి, లక్ష్మీస్తుతి, పరాశక్తి స్తోత్రాలతో మొదలవుతుంది. ఆ తరువాత ఒక్కొక్క పాత్ర వేదికను అలంకరించి (ఒక చిన్న సంగీత మరియు నాట్యరూపంతో) స్వీయపరిచయం చేసుకొంటారు. దీని తరువాత కథ ప్రారంభమవుతుంది. పక్కన ఒక గాయకుడు, కర్ణాటక సంగీతశైలిలో కీర్తనలను పాడుతాడు. దీనినే నట్టువాంగం అంటారు. ఇందులో మృదంగం, వయోలిన్, వేణువు మరియు తంబురా వంటి వాద్య పరికరాలను వాడుతారు. ఇక్కడ లయబద్ధంగా కదిలే పాదాలు, శిల్ప సదృశ్యమైన దేహభంగిమలు, హస్తాలు, కళ్ళతో చేసే కదలికలు ముఖంలో చూపించే భావాలు, ముఖాభినయంతో కూచిపూడి నృత్య కళాకారులు స్వాతికాభినయం, భావాభినయం చేయడంలో ఉద్దండులు. నృత్యకారులు ధరించే ఆభరణాలు తేలికగా ఉండే బూరుగు అనబడు చెక్కతో చేస్తారు.

**శైలి:** కూచిపూడి భరత నాట్యానికి దగ్గరగా ఉంటుంది. ఇందులోని గాత్రాలలో జాతిస్వరం మరియు తిల్లానాలు ఉంటాయి. నృత్యంలో అయితే భక్తుడు దైవంలో ఐక్యమయ్యే కాంక్షను తెలియజేసే సాహిత్యంతో కూడి ఉంటుంది. శైలిలో దీన్ని భరతనాట్యంతో పోల్చినప్పుడు కొన్ని భేదాలతో బాటు, కూచిపూడిలో ప్రత్యేక నాట్యరీతులు ఉన్నాయి.



XI Std Telugu Chap_15.07.2018.indd 109 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కూచిపూడి వారి నాట్య ప్రదర్శనలు చాలా ఉన్నాయి. వాటి అన్నింటిని కలాపాలని, భాగవత నాటకాలని రెండు రకాలుగా విభజించవచ్చు. దీనిలో కలాపాలు మూడు వుంటాయి.

1. సత్యభామా కలాపయి
2. గొల్ల భామా కలాపం
3. చోడిగాని కలాపం

ఈ కలాపంలోని విశేషమేమంటే కథగాని కథ ఒకటి వుంటుంది. దీనిలో భామవేషం వేసెడి పాత్ర ఒక్కటే ప్రధానం. సూత్రధారుడు అనగా విదూషకుడు నాట్యాన్ని నడిపిస్తాడు. కూచిపూడి వారిది లాస్యకళ. సత్యభామాకలాపం దశావిధలాస్యాంగాలతో ప్రదర్శించబడును. కలాపమందలి నాట్యగత్తె తాను స్వయంగా పాడుతూ అభినయిస్తుంది. ఈ కలాపాలు ఉపరూపకాల కోవకు చెందినవి.

ఉదా।। కృష్ణుని భార్య అయిన సత్యభామను అనుకరించి చేసే నాట్యం భామాకలాపం. ఇది ఉపరూపకం.

ఆదికాలం నుండి ఆంధ్రదేశంలో నృత్యశైలిని రెండు రకాలుగా విభజించడం జరిగింది. 1. నట్టువమాల 2. నాట్యమాల

**1. నట్టువమాల:** భరత నాట్యానికి పునాది అయిన నట్టువమాలు రెండురకాలు. దేవాలయాలలో జరిగే ఆరాధనా నృత్యాలు లేక పూజానృత్యాలు (గుడిలో బలిపీఠంపై ప్రదర్శించబడేది) ఇది మొదటి రకానికి చెందినది. రెండవది కాళికానృత్యం. కళ్యాణ మండపంలో ప్రదర్శించేది.

**2. నాట్యమాల:** భరత నాట్యానికి పునాది అయిన నాట్యమాల పురుష సమూహం చేసే నృత్యరూపకం. ఇందులో స్త్రీ పాత్రలు కూడా పురుషులే అభినయిస్తారు. ఇది మూడు రకాలు.

1. సాంప్రదాయిక నృత్యం – దేవతలకై ఉద్దేశింపబడ్డది
2. కాళికా నృత్యం – మేధావులకై ఉద్దేశింపబడ్డది
3. సాధారణ నృత్యం – భాగవతులకు సంబంధించింది.

## భరత నాట్యం–కూచిపూడి : భేదాలు

కూచిపూడికి భరతనాట్యానికి ఉన్న భేదం ఏమంటే భరతనాట్యంలో సొగసైన లాస్యానికి ప్రాముఖ్యత అధికంగా ఉంటుంది. కూచిపుడిలో వాక్యార్థ అభినయం వుంటుంది. భరతనాట్యంలో ప్రతిపదాన్ని ముద్ర ద్వారానే అభినయంచటానికి అధిక ప్రాముఖ్యం ఉంటుంది, పదార్థ అభినయం ఉంటుంది. కొన్ని కదలికలే కాక వాచిక అభినయ పదాలు మరియు సంభాషణలు కూడా కూచిపుడిలో ఉంటాయి.

## అంతర్జాతీయంగా కూచిపూడి

కూచిపూడి నాట్యం అంతర్జాతీయంగా అన్ని నృత్య సంప్రదాయాలకు చెందిన కళాకారులచే ఆరాధింపబడుతున్నది. ఇది సుమారు నాలుగైదు వందల సంవత్సరాల నుంచి బాగా వ్యాప్తిలో ఉంది. ఈ కళాపకేళిక కృష్ణ, గుంటూరు జిల్లాలలో ప్రచారంలో ఉంది. 2014 సంవత్సరంలో తెలంగాణా, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో హైదరాబాద్‌లో 4వ అంతర్జాతీయ కూచిపూడి నాట్యసమ్మేళనం 6327 మంది కూచిపూడి కళాకారులతో జరిగింది. ఈ అపురూప కళ విశ్వవేదికల మీద ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలను



XI Std Telugu Chap_15.07.2018.indd 110 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నమోదుచేసింది. ఈ ప్రదర్శన గిన్నిస్ ప్రపంచ రికార్డులో చేర్చబడింది. అంతరించిపోతున్న కూచిపూడి కళను నేటి తరానికి సగర్వంగా పరిచయం చేసే బృహత్తర యజ్ఞం ఇది. నాట్యసమ్మేళనం చూసేందుకు వేలాదిమంది సందర్శకులు హైదరాబాద్‌కి తరలివచ్చినారు. కళాకారులు ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేయడం జరిగింది. ప్రధానంగా శివపార్వతి నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కూచిపూడి కళాకారులు క్రమంగా సంవత్సరంలో ఆరుమాసాలు పర్యటన చేస్తూ వుండేవారు. పర్యటన చేసే సమయంలో నియమ నిష్ఠలను పాటించేవారు. సిద్ధేంద్రయోగి కూచిపూడి భాగవతులకు కూచిపూడి నాట్యాన్ని వరంగా ప్రసాదించిన మూలపురుషుడు అని చెప్పవచ్చును. సిద్ధేంద్రుడు ప్రారంభించిన నాట్యం మీద గౌరవంతో ఆంధ్రులకి సొంతమైన కూచిపూడినాట్యాన్ని బతికించుకోవడం కోసం కూచిపూడిలో 'సిద్ధేంద్ర కళాక్షేత్రము' అనే పేరుతో నృత్య కళాశాలను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం స్థాపించింది. అక్కడి విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం విద్యార్థులకి స్కాలర్‌షిప్‌లు, ఉచితవసతిని అందించి ప్రోత్సహిస్తూ ఉంది . సిద్ధేంద్రయోగిపై భక్తి ప్రపత్తులను చూపుతూ ఉంది. ఈ కళను స్థిరంగా బతికించుకోవాలంటే ప్రజలు మిక్కిలి ఆసక్తి చూపాలి. లేకపోతే మహత్తరమైన ఈ నాట్యకళ అంతరించిపోతుంది.

## ప్రశ్నలు

1. కూచిపూడి ఎక్కడ పుట్టింది? నాట్య చరిత్ర ఏమిటి?
2. కూచిపూడి నాట్యం గురించి వివరించండి?
3. కూచిపూడి విధానం, శైలిని వివరించండి?
4. భామా కలాపాన్ని గురించి రాయండి?
5. కూచిపూడి నాట్యాన్ని గిన్నిస్‌బుక్‌లో ఎందుకు చేర్చారు?
6. కూచిపూడి నృత్యం ఏ విధంగా ప్రసిద్ధిపొందింది?



XI Std Telugu Chap_15.07.2018.indd 111 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 8

# 8.1 దేశచరిత్రలు

- శ్రీశ్రీ

## కవి పరిచయం

1940 సంవత్సరం తరువాత ఒక దశాబ్దంపాటు ఆంధ్ర సాహిత్యలోకాన్ని ఉత్తేజమొనర్చిన, అభ్యుదయ కవితోద్యమ మూల విరాట్టు శ్రీశ్రీ. వాస్తవికతతో పాటు, అధివాస్తవికతను, వ్యక్తి చైతన్యంతో బాటు సమాజ చైతన్యాన్ని సమానాధికారంతో ప్రవచించిన ప్రవక్త.

శ్రీశ్రీ పూర్తిపేరు శ్రీరంగం శ్రీనివాసరావు. 1910వ సంవత్సరంలో గురజాడ కవి 'ముత్యాలసరాలు" రచించిన సమయంలోనే శ్రీశ్రీ విజయనగరంలో జన్మించారు. అభ్యుదయ కవిత్యోద్యమ నాయకులుగా, యుగకర్తగా ప్రసిద్ధులు. పీడిత జనులకోసం కవిత్వాన్ని నడిపించిన మానవతావాది. 1969 వ సంవత్సరం వరకు అభ్యుదయ రచయితల సంఘానికి, ఆ తర్వాత విప్లవ రచయితల సంఘానికి అధ్యక్షులు. వివిధ సాహిత్య ప్రక్రియలలో రచనలు చేసి బహుముఖ ప్రజ్ఞావంతులనిపించుకున్నారు. వీరి రచన 'ఖడ్గసృష్టి'కి సోవియట్టు భూమి పత్రికావారి నెహ్రూ బహుమతి లభించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ, మద్రాసు రాజ్యలక్ష్మి ఫౌండేషను వారి బహుమతులు అందుకొన్నారు. మహాప్రస్థానం, సిరి సిరి మువ్వశతకం, ఖడ్గసృష్టి, ప్రాసక్రీడలు, మూడు యాభైలు, పరిణయ రహస్యం, లిమబుక్కులు మొదలయినవి వీరిరచనలలో పేర్కొనదగినవి.

మానవ సమాజంలో శ్రామిక వర్గ చైతన్యాన్ని .చరిత్రలోనలిగిపోతున్న జీవిత సత్యాలను కవితావస్తువులుగా తీసుకుని. "దేశచరిత్రలు"రచించారు

ఏదేశచరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం

నరజాతిచరిత్ర సమస్తం
పరస్పరాహరణోద్యోగం;
నరజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహాసిక్తం

భీభత్సరస ప్రధానం
పిశాచగణ సమవాకారం!
నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకు తినడం





XI Std Telugu Chap_15.07.2018.indd 112 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

బలవంతులు దుర్బలజాతిని
బానిసలను కావించారు;
నరహంతులు ధరాధి పతులై
చరిత్రమున ప్రసిద్ధికెక్కిరి

రణరంగం కానిచోట భూ
స్థలమంతా వెదికిన దొరకదు;
గతమంతా తడిసె రక్తమున
కాకుంటే కన్నీళులతో

చల్లారిన సంసారాలు
మరణించిన జన సందోహం
అసహాయుల హా హాకారం
చరిత్రలో మూలుగుతున్నవి

చీనాలో రిక్షావాలా,
చెక్ దేశపుగని పనిమనిషీ,
ఐర్లాండున ఓడ కళాసీ
అణగారిన ఆర్తులందరూ–

హాటెన్‌టాట్, జూలూ, నీగ్రో
ఖండాంతర నానా జాతులు
చారిత్రక యధార్థతత్త్వం
చాటిస్తారొక గొంతుకతో

ఏ యుద్ధం ఎందుకు జరిగెనో?
ఏ రాజ్యం ఎన్నాళ్ళుందో?
తారీఖులు, దస్తావేజులు
ఇవి కావోయ్ చరిత్రసారం

ఇతిహాసపు చీకటి కోణం
అట్టడుగున పడి కాన్పించని
కథలన్నీ కావాలిప్పుడు!
దాచేస్తే దాగని సత్యం




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నైలునదీ నాగరికతలో
సామాన్యుని జీవనమెట్టిది?
తాజమహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?

సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సాహసమెట్టిది?
ప్రభువెక్కిన పల్లకి కాదోయ్,
అదిమోసిన బోయీలెవ్వరు?

వైషమ్యం, స్వార్థపరత్వం,
కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్థలు
మాయలతో మారు పేర్లతో
చరిత్రగతి నిరూపించినవి

జెంఘిజ్‌ఖాన్, తామర్లేనూ
నాదిర్షా, ఘజ్నీ, ఘోరీ,
సికిందరో ఎవడైతేనేం?
ఒకొక్కడూ మహాహంతకుడు

వైకింగులు, శ్వేత హూణులూ
సిధియాన్లూ, పారశీకులూ
పిండారులు, థగ్గులు కట్టిరి
కాలానికి కత్తుల వంతెన

అజ్ఞానపు టంధయుగంలో
ఆకలిలో, ఆవేశంలో–
తెలియని ఏ తీవ్రశక్తులో
నడిపిస్తే నడిచి మనుష్యులు–

అంతా తమ ప్రయోజకత్వం,
తామే, భువి కధినాధులమని,
స్థాపించిన సామ్రాజ్యాలూ,
నిర్మించిన కృత్రిమ చట్టాల్



XI Std Telugu Chap_15.07.2018.indd 114 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఇతరేతర శక్తులులేస్తే
పడిపోయెను పేకమేడలై!
పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను

చిరకాలం జరిగిన మోసం,
బలవంతుల దౌర్జన్యాలూ,
ధనవంతుల పన్నాగాలూ,
ఇంకానా! ఇకపై చెల్లవు.

తక్షశిలా, పాటలీపుత్రం,
మధ్యధరా సముద్రతీరం,
హరప్పా, మొహెంజొదారో,
క్రో - మాన్యాన్ గుహాముఖాల్లో.

చారిత్రక విభాత సంధ్యల
మానవకథ వికాస మెట్టిది?
ఏదేశం ఏ కాలంలో
సాధించిన దే పరమార్థం

ఏ శిల్పం? ఏ సాహిత్యం?
ఏ శాస్త్రం? ఏ గాంధర్వం?
ఏ వెల్గుల కీ ప్రస్థానం?
ఏ స్వప్నం? ఏ దిగ్విజయం?

## పాఠ్యాభాగసారాంశం

ఏ దేశచరిత్ర చూసినా గర్వించదగ్గ అంశం ఏమీలేదు. చరిత్ర సమస్తం ఇతరులను పీడించడమే. ఒకరినొకరు దోచుకోవడం, యుద్ధాలలో రక్త ప్రవాహాలు జరగడమే కానీ వేరేమి లేదు. అంతటా భీభత్సం, పిశాచాలు ఆడే సమవకారం (దశవిధ రూపకాల్లో ఒకటి), దరిద్రులను కాల్చుకుని తినడమే.

బలవంతులు రాజ్యాలను ఏలి దుర్బల జాతులను పట్టి బానిసలుగా చేసికొన్నారు. ఊడిగం చేయించుకున్నారు. నరహంతకులే ధరాధిపతులై (రాజులై) చరిత్రలో గొప్పవాళ్ళుగా ప్రసిద్ధికెక్కారు. భూమి అంతా వెదికినా యుద్ధం జరిగని చోటు, గొడవలు లేని చోటు కొంచెం కూడా (కనబడదు) ఉండదు. మన గతమంతా రక్తంతో తడిసింది కాదంటారా? కన్నీళ్ళతో అయినా తడిసి ఉంటుంది. ఎన్నో సంసారాలు



XI Std Telugu Chap_15.07.2018.indd 115 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చల్లారి పోయాయి. (కూలి పోయాయి). ఎంతోమంది ప్రజలు మరణించారు. చరిత్రలో అసహాయుల హాహా కారాలు మూలుగుతున్నాయి. వైషమ్యం (విషమత్వం), స్వార్థపరత్వం, కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్థలు, పోటీలని, చాతుర్యమని, రాజకీయమని మారుపేర్లతో మాయలతో చరిత్రలో నిలిచిపోయాయి.

జెంఘిజ్‌ఖాన్ (మంగోలియను చక్రవర్తి), తామర్లేనునాదిర్షా (పర్షియా), ఘజ్నీ, ఘోరీ (ఆఫ్ఘనిస్తాన్), సికిందర్ (అలెగ్జాండర్) ఎవరైతేనేమి? వీరు ఒక్కక్కరు మహాహంతకులే.

వైకింగులు, శ్వేతహూణులు, సిథియన్లు, పారశీకులు, పిండారులు, థగ్గులు ఆయాకాలాలలో కాలాన్ని ముందుకు వెళ్ళనీయకుండా కత్తులతో వంతెనలు కట్టారు. అజ్ఞానంలో, ఆకలితో, ఆవేశంతో ఏవేవో తీవ్రశక్తులు నడిపిస్తే నడిచి మనుష్యులు అంతా మత ప్రయోజకత్వం వల్లే జరిగిందని తామే రాజాధిరాజులమని కొన్ని సామ్రాజ్యులు స్థాపించారు. కృత్రిమ చట్టాలు నిర్మించారు. అయితే ఇతరేతర శక్తులు (కర్షక కార్మికులు) మేలుకొన్నాయంటే వారి రాజ్యాలు పేకమేడలై పడిపోతాయి. చరిత్ర అంటేనే పరస్పర సంఘర్షణల వల్ల పుట్టిందే అవుతుంది.

ఎంతో కాలంగా జరిగిన మోసం, బలవంతుల దౌర్జన్యాలు ధనవంతుల పన్నాగాలు ఇక ముందు చెల్లనే చెల్లవు. ఒక వ్యక్తి మరో వ్యక్తిని, ఒకజాతి వేరొక జాతిని పీడించే సాంఘిక ధర్మం ఇకపై సాగదు.

చైనాలో రిక్షావాలా, చెక్ దేశపు గనిమనిషి, ఐర్లండున ఓడకళాసి – ఇట్లాంటి అణిగారిన శక్తులంతా – హాటెన్‌హాట్, జూలూ, నీగ్రో ఖండాంతర నానాజాతులు చారిత్రక యధార్థతత్త్వం ఒక గొంతుకతో చాటిస్తారు.

ఏ యుద్ధం ఎందుకు జరిగిందో, ఏ రాజ్యం ఎన్నాళ్ళుటుందో తారీఖులు దస్తావేజులు ఇవి కావోయ్ చరిత్ర కర్థం. ఈ రాణి ప్రేమ పురాణం, ఆ ముట్టడికైన ఖర్చులు, మతలబులు, కైఫీయతులు చరిత్రసారం ఎన్నటికి కావు.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** నరజాతి = మానవజాతి; ధరాధిపతి = రాజు; రణరంగం = యుద్ధరంగం; అసహాయులు = బలహీనులు; అంధయుగం = చీకటియుగం; సమవాకారం = దశవిధరూపకాలలో ఒకటి; వికాసం = పరిణామం; పెరుగుదల = అభివృద్ధి; కౌటిల్యం = కుటిలత; పరపీడనం = ఇతరులను బాధించడం; భీభత్సరసం = నవ రస్లాల్లో ఒకటి; హాహా కారం = పెడబొబ్బలు; మోసం = కపటం; స్వప్నం = కల; ఈర్ష్య = అసూయ; స్పర్థ = గొడవ; రణరక్త, ప్రవాహాసిక్తం = రక్త ప్రవాహమైన యుద్ధభూమి.

## ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లు, సూత్రమురాసి రాయండి

అభ్యుదయం

ధరాధిపతి

కథలన్నీ

రాళ్ళెత్తిన

హరణోద్యోగం

బోయిలెవ్వరు



XI Std Telugu Chap_15.07.2018.indd 116 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

స్వార్థపరత్వం

ఇతరేతర

కవితోద్యమం

## ఈ కింది వాటికి విగ్రహవాక్యాలు రాసి సమాసాల పేర్లు రాయండి

అంధయుగం

తీవ్రశక్తులు

ధరాధిపతి

దుర్బలజాతి

యదార్థతత్త్వం

గుహాముఖం

## ప్రశ్నలు

1. నరజాతి చరిత్ర ఎట్టిది?
2. చరిత్ర గతిని ఏవి నిరూపించాయి?
3. శ్రీశ్రీ ఇకపై ఏవేవి సాగవని శ్రీశ్రీ చెప్పారు?
4. చరిత్రకు అర్థమేమిటి?
5. నైలునది, తాజ్‌మహల్, బోయి వారి ప్రసక్తి శ్రీశ్రీ ఎందుకు చేశారు?
6. చరిత్ర ఎట్లా పుడుతుంది?
7. చరిత్రలో ఎవరెవరు ప్రసిద్ధికెక్కారు?
8. నరహంతకులుగా కవి ఎవరిని పేర్కొన్నాడు?
9. శ్రీశ్రీని గురించి రాయండి?
10. మానవకథ వికాసమెట్టిదని శ్రీశ్రీ అభిప్రాయం?

## విద్యార్థులకు సూచన

1. శ్రీశ్రీ మహాప్రస్థానంలోని గేయాలు చదవండి.
2. శ్రీశ్రీ సినిమా పాటలు వినండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. శ్రీశ్రీ ఇతర రచనలను పరిచయం చేయండి.

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 117 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 8

# 8.2 సుబ్రహ్మణ్యభారతి

డా॥. డి. చంద్రశేఖర రెడ్డి

## రచయిత పరిచయం

డా॥ చంద్రశేఖర రెడ్డిగారు 1949 సంవత్సరంలో వెంకటప్పారెడ్డి, నాగేంద్రమ్మ దంపతులకు జన్మించారు. వారి విద్యాభ్యాసమంతా నిజామాబాదు, హైదరాబాదులందు జరిగింది.

ఈయన ఆంధ్రసారస్వత పరిషత్తు ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాలుగా పదవిని నిర్వహించి విశ్రాంతి తీసుకొన్నారు. మనభాష సంహిత, తెలుగు పీఠికలు, దువ్వూరి రామిరెడ్డి మున్నగు రచనలు చేశారు. ప్రస్తుత పాఠ్యాంశం వారు ఏర్చికూర్చిన మన జాతి నిర్మాతలు అనే గ్రంథంలోనిది.



విరియ గాచిన వెన్నెల రాత్రిలో
చేర దేశపు చెలులు వెంటరాగా
సుందరాంధ్ర పదమ్మును పాడుతూ
సింధు నదిని పడవ నడుపుచు నాడుదాం.

తమిళులు తమ జాతీయ కవిగా భావించే సుబ్రహ్మణ్యభారతి కేవలం తమిళదేశానికే జాతీయ కవికాడు. ఆయన మొత్తం భారతదేశానికి సంబంధించినవాడు. ఈ శతాబ్దం ప్రారంభంలో భారత జాతిని మేల్కొలిపిన వైతాళికులలో ఒకడు. పై పాటను చూస్తే ఆయన జాతీయతా దృష్టి స్పష్టమవుతుంది.

సుబ్రహ్మణ్యభారతి 1882 డిసెంబరు 11వ తేదీన తమిళనాడులోని తిరునల్వేలి జిల్లాలోని ఎట్టాయపురంలో జన్మించాడు. తండ్రి చిన్నస్వామి అయ్యర్. తల్లి లక్ష్మీ అమ్మాళ్. భారతికి చిన్నతనంలోనే అంటే ఆయన ఐదవ ఏటనే తల్లి మరణించింది. ప్రాథమిక విద్య ఎట్టాయపురంలోనే ఆంగ్లో – వెర్నాక్యులర్ పాఠశాలలో సాగింది. చిన్న వయస్సులోనే తమిళ కావ్యాలతో పరిచయం కలిగించుకున్నాడు. పదేళ్ళు నిండకముందే తమిళంలో కవిత్వం చెప్పడం ప్రారంభించాడు. హైస్కూలు చదువుకోసం తండ్రి తిరునల్వేలి పంపించాడు. కుమారుణ్ణి పెద్ద చదువులు చదివించాలనీ, ఇంజినీర్నో, ఆఫీసర్నో చేయాలనీ చిన్నస్వామి అయ్యర్‌కోరిక. భారతి తెలివైనవాడూ, చురుకైనవాడూ అయినప్పటికీ చదువుమీద తగినంత ఆసక్తి చూపకపోవడం వల్ల మెట్రిక్యులేషన్ పరీక్షకు ఎన్నిక కాలేదు. జూన్ 1897లో పదిహేనో ఏట వివాహం జరిగింది. భార్య చెల్లమ్మాళ్.

చిన్నస్వామి అయ్యర్ ఎట్టాయపురం జమీందారుగారి వద్ద ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. భారతి కూడా జమీందారీ కొలువులో చేరాడు. 1898 జూన్‌లో చిన్నస్వామి అయ్యర్ మరణించాడు. దీంతో కుటుంబం ఇబ్బందులు పాలయింది. భారతి బెనారస్‌లో ఉన్న మేనత్త ఇంటికి చేరుకున్నాడు. 1901 దాకా బెనారస్‌లోనే ఉన్నాడు. బెనారస్‌లో ఉన్న కాలంలోనే భారతి వ్యక్తిత్వం ఒక రూపుదిద్దుకొన్నది. సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు భాషల్లో పాండిత్యం సంపాదించాడు. అలహాబాదు విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఇక్కడ అనీబిసెంట్ ఉపన్యాసాల ప్రభావం ఆయన మీద పడింది. వేషంలో మార్పు వచ్చింది. సిక్కుల తల పాగా, మీసకట్టూ వేషంలో భాగమయ్యాయి.



XI Std Telugu Chap_15.07.2018.indd 118 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1901లో మళ్ళీ ఎట్టాయపురం చేరుకున్నాడు. 1902 నుంచి 1904 దాకా రెండేళ్ళు జమిందారు వద్ద సహచరుడుగా ఉద్యోగం చేశాడు. ఈ ఉద్యోగం ఆయనకు నచ్చలేదు. ఉద్యోగం వదిలివేసి మదురై చేరుకున్నాడు. సేతుపతి హైస్కూలులో తాత్కాలిక తమిళ పండితుడిగా నాలుగు నెలలు పనిచేశాడు.

జూలై 1904లో సుబ్రహ్మణ్యభారతి తమిళ కవిత 'ఏకాంతం' వివేకభానులో ప్రచురితమైంది. భారతి కవితలలో ప్రచురణ పొందిన మొదటి కవిత ఇది. జర్నలిస్టుగా భారతి జీవితం ఈ సంవత్సరమే మొదలయింది. 'స్వదేశమిత్రన్' అనే తమిళ దిన పత్రిక సంపాదకుడు జి.సుబ్రహ్మణ్య అయ్యర్‌తో కలిగిన పరిచయం పత్రికలో ఉప సంపాదకుడి ఉద్యోగాన్ని సంపాదించిపెట్టింది. ఇది సుబ్రహ్మణ్యభారతికి నచ్చిన ఉద్యోగం, ఆర్థికంగా పెద్ద లాభదాయకం కాకపోయినా తనకు నచ్చిన పని చేస్తున్నాననే తృప్తి కలిగింది. తిలక్, వివేకానందుడు, అరవిందుడు మొదలైన వారి ఉపన్యాసాల్ని తమిళంలోకి అనువదించే అవకాశం వచ్చింది. జాతీయ రాజకీయరంగంతో సాన్నిహిత్యం ఏర్పడింది. సహజంగా భావుకుడైన భారతి కాంగ్రెసులో అతివాదుల పక్షాన్నే అవలంబించాడు. 1905లో బెంగాల్ విభజన జరిగింది. భారతి ఆ ఏడు బెనారస్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సమావేశానికి హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో సోదరి నివేదితను కలకత్తాలో కలుసుకున్నాడు. భారతి జీవితంలో ఇది ఒక ప్రముఖ సంఘటన. ఆయన అభిప్రాయాల మీద, భవిష్యజ్జీవితం మీద నివేదిత ప్రభావం చాలా ఉంది. ఒక విధంగా ఆమెను గురువుగా భావించాడు. తన కవితల్ని కూడా అంకితం చేశాడు.

సుబ్రహ్మణ్యభారతి కాంగ్రెసులో అతివాద పక్షానికి చెందినవాడు "స్వదేశమిత్రన్" పత్రిక మితవాద పత్రిక. అందువల్ల ఆయన అభిప్రాయాలను సంపూర్ణంగా స్వేచ్ఛగా వెలువరించే అవకాశం లేకపోయింది. మందాయం సోదరులు 1906లో 'ఇండియా' అనే విప్లవాది వార పత్రికను స్థాపించారు. "స్వదేశమిత్రన్" ఉప సంపాదన పదవిని విడిచి పెట్టి భారతి 'ఇండియా' సంపాదకత్వ బాధ్యతను స్వీకరించాడు. భారతి ఆవేశపూరితమైన కలానికి ప్రోత్సాహం లభించింది. స్వాతంత్రోద్యమాన్ని బలపరుస్తూ, ఉద్యమంలో పాల్గొని 1907 సూరత్ కాంగ్రెసు సభలకు హాజరయ్యారు. ఇక్కడే అతివాద, మితవాద వర్గాల చీలిక ఏర్పడింది.

అతివాద రాజకీయ నాయకుల మీదా, పత్రికల మీదా నిర్బంధం పెరిగింది. తిలక్, చిదంబరం పిళ్ళై, అరవింద ఘోష్ మొదలైన అతివాద నాయకులంతా జైళ్ళపాలయ్యారు. సుబ్రహ్మణ్యభారతి మీద కూడా అరెస్టు వారెంటు జారీ అయింది. మిత్రుల సలహా మీద భారతి అప్పుడు ఫ్రెంచి వాళ్ళ అధికారంలో ఉన్న పాండిచ్చేరికి వెళ్ళాడు. ఇది 1908లో జరిగింది. భారతి 1908 నుంచి 1918 వరకు పాండిచ్చేరిలోనే ఉన్నాడు. ఆయనతో పాటు ఆయన పత్రిక 'ఇండియా' కూడా పాండిచ్చేరి చేరింది. 'విజయ', 'కర్మయోగి', 'బాల భారత' అనే కొత్త పత్రికలు కూడా ప్రారంభమయ్యాయి. కాని ఎక్కువకాలం నడవలేదు. 1910లో 'ఇండియా' పత్రిక మూత పడింది. అరవిందుడు పాండిచ్చేరి చేరుకున్నాడు. చాలామంది ప్రముఖులు పాండిచ్చేరిలో నివాసం ఏర్పరచుకొన్నారు. పత్రికలు మూత పడుటతో భారతి నిరుద్యోగి అయ్యాడు. దారిద్ర్యం ఆయనకు కొత్తకాదు. కాని పాండిచ్చేరిలో ఆర్థికంగా చాలా దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కోవలసి వచ్చింది. చాలామంది పెద్దలతో సాహచర్యం, మిత్రులతో సంభాషణలు, సముద్రం ఈ బాధల్లో ఆయనకు ఊరట కల్గించినవి. తన కవిత్వంలో అధికభాగం ఇక్కడే రాశాడు. 1908లో 'స్వదేశ గీతంగళ్', 1909లో జన్మభూమి, 1910లో 'మాతమణివాచకమ్' 1912లో 'పాంచాలి శపథమ్' మొదటిభాగం. 1914లో బంగారుతోకగలనక్క', 1917లో కణ్ణన్ పాటు రాశాడు.

www.Padasalai.Net





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1918 నవంబరులో భారతి అరెస్టయ్యాడు. కాని కొద్ది రోజుల్లోనే అనీబిసెంట్ సి.పి.రామస్వామి అయ్యర్ మొదలైన ప్రముఖుల జోక్యం వల్ల విడుదలయ్యాడు. 1918 నుంచి 1920 దాకా రెండు సంవత్సరాలు భార్య స్వగ్రామమైన కడయంలో నివాసం ఏర్పరచుకొన్నాడు. 1919 మార్చిలో రాజాజి ఇంట్లో గాంధీగారిని కలుసుకునే అవకాశం కలిగింది. ఈ కలయిక భారతి రాజకీయాభిప్రాయం మీదా చాలా ప్రభావాన్ని కలిగించింది. అంతకు ముందటి అతివాద ధోరణి చాలా వరకు తగ్గిపోయింది. గాంధీగారి బోధనలవైపు దృష్టి మళ్ళింది. అహింస, సహాయ నిరాకరణం లాంటి గాంధీ సూత్రాల మీద నమ్మకం ఏర్పడింది. ఆహ్వానాల మీద ఊళ్ళు తిరిగి ఉపన్యాసాలిచ్చేవాడు. 1920లో 'స్వదేశమిత్రన్' పత్రిక ఆయన్ని మళ్ళీ ఆహ్వానించింది. పత్రిక ఉపసంపాదక బాధ్యతను స్వీకరించాడు.

1921 ఆగష్టులో ఒక రోజు సాయంకాలం తిరువళ్ళిక్కేణి దేవాలయానికి వెళ్ళిన సుబ్రహ్మణ్యభారతి అక్కడి ఏనుగుకు కొబ్బరికాయ అందించాడు. ఆ ఏనుగు తొండంతో ఆయన్ని కొట్టింది. స్పృహతప్పి పడిపోయాడు. మిత్రుడు రక్షించి ఇంటికి చేర్చాడు. ఈ దెబ్బ నుంచి కోలుకోకుండానే భారతి 1921 సెప్టెంబరు 12వ తేదీన కన్నుమూశాడు.

తమిళ సాహిత్యంలో ఇంకా భారతి యుగం కొనసాగుతూనే ఉంది. వచనంలో భారతి మార్గాన్ని, స్థాయిని అందుకున్న రచయితలు చాలామంది తమిళంలో వచ్చినా, కవిత్వం విషయంలో మాత్రం ఇంకా భారతిదే నాయకత్వం.

భారతి కవిత్వంలో ప్రధాన భాగం గీతాలు. ఆయన కవిత్వం అంతా చిన్నా, పెద్దా పాటలు సముదాయం. ఆయన వ్రాసిన కొన్ని మహాకావ్యాలు కూడా గీతికాతరంగాలుగానే కనిపిస్తాయి.

భారతి భక్తి పాటలలో చెప్పుకోదగిందికణ్ణన్‌పాట్టు ఇందులో ఇరవై మూడు గీతాలున్నాయి. వైష్ణవ కవులైన ఆళ్వారుల భక్తి తత్త్వంతో కలిగిన పరిచయం, ఆయన్నీవైపుకు లాగింది. ముఖ్యంగా పెరియాళ్వార్ "పాశురములు" ఆయన్ని బాగా ఆకర్షించాయి. భగవంతుణ్ణి ప్రియుడిగా భావించడం భాగవతంలో ఉండనే ఉంది. పెరియాళ్వార్ శిశువుగా కూడా దర్శించాడు. భక్తులు సర్వచరాచర ప్రకృతిలోను భగవంతుణ్ణే దర్శించారు. ప్రపంచంలో మనకు సంబంధం ఉన్న వ్యక్తుల్లో భగవంతుణ్ణి అన్వేషించే ప్రయత్నం భారతి చేశాడు. తండ్రులు, కొడుకులు, ప్రేమికులు, స్నేహితులు, యజమానులు, సేవకులు, ఇలా విభిన్నరూపాల్లో భగవంతుణ్ణి దర్శించే ప్రయత్నం భారతి చేశాడు. కణ్ణన్‌పాటు ఈ విధమైన గీతాలు.

భారతి మహాభారతం నుంచి ద్రౌపది శపథాన్ని ఇతివృత్తంగా తీసుకొని 'పాంచాలి శపథం' అన్న కావ్యాన్ని రచించాడు. ఇందులో ద్రౌపది 'భరతమాత' కు ప్రతీక. రాజకీయంగా అవమానాలనూ, బాధలనూ అనుభవించింది. పరాయి పాలకులు, కౌరవులు మాయద్యూతంలో బందీలైన పాండవులు జాతీయోద్యమంలో కారాగారాల్లో బందితులైన దేశభక్తులు. భరతమాత ఈ అవమానాన్ని ఎదిరించి బానిస సంకెళ్ళను తెంచి వేయడానికి ప్రతిన పూనింది. ద్రౌపది కేవలం భరతమాతకే గాక మూఢాచారాల మధ్య అజ్ఞాన తిమిరంలో ఉంది. ఎదురు తిరిగి చైతన్యవంతమౌతున్న ఆధునిక మహిళకు కూడా ప్రతీకయే.

భారతి వ్రాసిన 'కుయిల్ పాట్టు' (కోయిల పాటలు) ఒక కథాకావ్యం. ఇందులో అందమైన కల్పన చేసాడు కవి. ఇది ఒక పగటికల అన్నాడు. దీనికి నాయిక ఒక కోయిల. ఈ కోయిల గాన మాధుర్యాన్ని కవి వలచాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 120 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పాండిచ్చేరిలో ఉన్నప్పుడు భారతి ఎదుర్కొన్న బాధల ఫలితంగా వచ్చిన వచన కవితలు దృశ్యం. శక్తి, పవనం, సాగరం పృథివీదృశ్యం. స్వేచ్ఛ అని ఆరు గుచ్ఛాలుగా రూపొందాయి. బాధలనుంచి వచ్చినా ఆశా భావంతోనే ముగుస్తాయవి.

భారతి పత్రికలలో వ్రాసిన వ్యాసాలు ఎన్నో ఉపన్యాసాలు అనువాదాలు నివేదికలు, కథలు ఎన్నో వ్రాసాడు. వీటిలో చాలాభాగం అనేక మారు పేర్లతో వ్రాసినవి ఆయన వ్రాసిన ఒకే ఒక నవల 'చంద్రికాయిన్ కథై' (చంద్రిక కథ) ఇది అసంపూర్ణం. ఈ నవలలో కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఒక పాత్రకావడం విశేషం స్త్రీ పునర్వివాహం, విద్య, బాల్య వివాహాల విమర్శ ఈ నవల ఉద్దేశించింది. వితంతు వివాహం అనగానే దక్షిణ భారతదేశంలో వీరేశలింగం పంతులుగారే గుర్తుకు వస్తారనడానికి ఈ నవల ఒక నిదర్శనం. భారతికి పంతులుగారితో ప్రత్యక్ష పరిచయం ఉన్న ఆధారాలులేవు. కాని భారతికి పంతులుగారి మీద అపారమైన గౌరవం ఉన్నట్లు ఈ నవల వల్ల తెలుస్తుంది

ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో దక్షిణదేశంలో ఉన్న కొద్దిమంది అభ్యుదయ భావాలు కలిగిన రచయితల్లో సుబ్రహ్మణ్యభారతి ఒకడు. దేశంలో రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక స్వాతంత్ర్య ఉన్నతికోసం భారతి సాగించిన కృషి గణనీయమైనది.

భారతిలో జాతి కుల భాషాపరమైన సంకుచితత్వం అసలు లేనేలేదు. ఆయన భారతమాత ఎన్ని వైవిధ్యాలున్నా ఒకటే అందుకే.

ముప్పైకోట్ల ముఖాలున్నాయి ఆమెకు
కాని హృదయం ఒకటే
పద్దెనిమిది భాషలు మాట్లాడుతుందామె
కాని ఆమె మనస్సు ఒకటే – అని అంటాడు – జాతీయ కవి సుబ్రహ్మణ్యభారతి

## అభ్యాసవేదిక

**అర్థాలు:** విరియగాంచిన = నిండుగావున్న; వైతాళికుడు = సంఘసంస్కర్త; ప్రథమశ్రేణి = మొదటి తరగతి; దుర్భర = కష్టమైన; తిమిరం = చీకటి; పవనం = గాలి; సాగరం = సముద్రం; పృధివి = భూమి; కారాగారము = జైలు; చరణాలు = పాదాలు; సమర్థుడు = నేర్పరి; జీవం = ప్రాణం.

## ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లురాసి, సూత్రము రాయండి

విద్యాలయం
సుందరాంధ్ర
స్వాతంత్ర్యోద్యమం
ప్రత్యేకత
పునర్వివాహం



XI Std Telugu Chap_15.07.2018.indd 121 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మేనత్త

భవిష్యజ్జీవితం

## ఈ కింది వాటికి విగ్రహవాక్యాలు రాసి సమాసాల పేర్లు రాయండి

1. సుందరాంధ్ర
2. తమిళ సాహిత్యం
3. మాయాద్యూతం

## ప్రశ్నలు

1. సుబ్రహ్మణ్యభారతి బాల్యము, విద్యాభ్యాసమును వివరింపుము?
2. సుబ్రహ్మణ్య భారతి నడిపిన పత్రికలేవి?
3. పత్రికారంగంలో సుబ్రహ్మణ్యభారతి సేవలను వివరింపుము?
4. సుబ్రహ్మణ్య భారతి మరణానికి గల కారణాలేవి?
5. సుబ్రహ్మణ్యభారతి ఆరాధ్య దేవుళ్ళెవరు?
6. సుబ్రహ్మణ్య భారతి రచనలలో వెల్లిడియగు జాతీయతా భావాలను పేర్కొనండి?
7. భారతి దృష్టిలో భారతమాత ఎలాంటిది?

## విద్యార్థులకు సూచన

1. భారతియార్ కవితలను చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. భారతియార్ స్వాతంత్ర్య పోరాటాన్ని గురించి తెలపండి.

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 122 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 8 2025

**రచయిత్రి పరిచయం** **– మాలతీచందూర్**

మాలతీ చందూర్ కృష్ణాజిల్లాలోని నూజీవీడులో 1930లో జన్మించారు. తెలుగులో పాతిక దాకా మహిళా ప్రధాన నవలలు రాయడమే కాకుండా 300కు పైగా ఆంగ్ల రచనలను తెలుగులోనికి అనువదించారు. ఈవిడ నవలా రచయిత్రిగా, మహిళా వృత్తాంతాల కాలమిస్టుగా అనేక పురస్కారాలు అందుకున్నారు. ఈవిడ చంపకం – చదపురుగులు అనే కథా సంపుటిని వెలువరించారు. ఈమె తన సాహితీ వ్యాసంగ మంతా మద్రాసు, మహా నగరంలోనే జరిగింది. ఈమె 2013 ఆగష్టు 21వ తేదీన పరమపదించారు. ప్రకృతి దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం. కాని నేడు మానవుడు సాంకేతిక అభివృద్ధితో పాటు పరుగులెత్తుతూ ప్రకృతిని, ప్రకృతిలో భాగమైన చెట్లను కూడా విస్మరిస్తున్నాడు. ప్రకృతిని ధ్వంసం చేస్తే భవిష్యత్తులో దాని పర్యవసానం ఎలా ఉంటుందో ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు.

మనిషికో కారు – పడవల్లా వున్న పెద్ద పెద్ద కార్లు ఆ వీధిలో ఆగి వున్నాయి. ఒక్కొక్క కారులోంచి ఆడామొగా అంతా దిగారు. అందులో ఆడవాళ్ళెవరో మొగవాళ్ళెవరో గుర్తుపట్టడానికి వీలు లేకుండా వుంది. ఒక్కామె మాత్రం ఆమెకి సుమారు అరవై ఏళ్ళుంటాయి. చీర కట్టుకుని స్లీవ్‌లెస్ బ్లౌజ్ వేసుకునింది. బాబ్ చేసుకున్న జుట్టు, నుదిటి మీద తళుక్కుమంటున్న నీలపురంగు బొట్టు, చేతిలో హేండ్‌బాగ్. మిగతా అయిదుగురిలో ముగ్గురు మొగవాళ్ళు, యిద్దరు ఆడవాళ్ళు అందరూ నీలం జీన్స్ – ఆ జీన్స్ టైట్‌గా పట్టుకుని వున్నాయి. చేతులు లేని శాండో బనియన్స్, ఆ బనియనులు ఆడపిల్లల వంటికి మొగవాళ్ళ వంటికీ గుత్తంగా పట్టుకుని వుంటం చేత వెనక నుండి ఆడా మొగా తేడా తెలియక పోయినా, ముందు నుంచి స్త్రీలన్న విషయం వారి వక్షోజాల వుబుకు కనీ కనపడనట్లు స్పష్టం చేసున్నది. ఇంతమంది మనిషికో కారుతో పెద్ద పెద్దకార్లు వేసుకుని రావడం ఆ వూళ్ళో ఎవరూ వింతగా చూడలేదు విడ్డూరమూ అనుకోలేదు. ఎందుకంటే యిల్లాంటి కార్లు ప్రతి యింటిముందు వున్నాయి. అవి పెట్రోల్ అక్కర్లేకుండా ఎలక్ట్రిసిటీతో నడిచేకార్లు. పగలంతా బాట్రీలు ఎండలో పెడితే వాటంతట అవే సోలార్ ఎనర్జీతో శక్తిని పుంజుకుని నలభై ఎనిమిది గంటలు నడుస్తాయి ఢోకా లేకుండా. ప్రతి యింటి గుమ్మం ముందు కుప్ప మీదా పూల తొట్టెలకు బదులు సోలార్ బాటరీ సెట్స్ కనిపిస్తున్నాయి.

యాభైఏళ్ళ క్రితం ఈ ఊరు మాదిరి పల్లెగా పరిగణింపబడినా ఈనాడు అది బస్తీ అయింది. ఊరు నిండా జనం కంటే కార్ల సంఖ్యే ఎక్కువ వుంది. రోడ్డుకిరువైపుల పూర్వకాలంలో చెత్త ఉండేది. ఇప్పుడు చెడిపోయిన కార్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, వాషింగ్‌మెషిన్లు, టెలిప్రింటర్ డొక్కులు ఎక్కడికక్కడే ఖాళీ డబ్బాల్లాగా దొర్లుతున్నాయి. నెలకోసారి కార్పొరేషన్ వారు పట్టుకుపోతుంటారు. ఈ కుప్పల మధ్య నుంచి అతి నేర్పుగా డ్రయివ్ చేసుకుంటూ అందరూ తమ కార్లని ఆ యింటి ముందు నిలబెట్టారు.

కార్లోంచి చీర కట్టుకున్న స్త్రీ, ఆవిడ పేరు 'ఈగా' దిగింది. గత శతాబ్దిలో ఈడ్పుగంటి గాయత్రి అన్న పేరు గలిగిన ఆ 'ఈగా' గారి కొడుకు 'జె' పెళ్ళి చూపులకి వచ్చాడు ఈ వూరు. ఈ 21వ శతాబ్దిలో పేర్లు కుదించి



XI Std Telugu Chap_15.07.2018.indd 123 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఒక్క అక్షరంలో క్లుప్తంగా పేర్లు పెట్టుకోవటం రివాజయింది. ఒక్క అక్షరం అయితే కంప్యూటర్ ప్రోగ్రామ్ తేలిగ్గా సెట్ అవుతుంది. అన్నరు టక్కున వచ్చేస్తుంది.

'జె' ఆ వూరులో సూరయ్యగారి మనుమరాలు 'యస్' ని ప్రేమించాడు. పెళ్ళి చేసుకునే ముందు సూరయ్య గారూ, ఆయన అక్కగారు వెంకాయమ్మా ఈ యిద్దరినీ మొగ పెళ్లివారి తాలూకు వారు వచ్చి చూసి వెళ్ళాలని కోరిక. సూరయ్య గారికి తొంభై అయిదేళ్ళు. భార్య పోయి చాలా రోజులయింది. ఆయన అక్కగారు వెంకాయమ్మ పూర్వ సువాసిని – ఆమె సెంచరీ చేసి ఆరేళ్ళు అయింది. నూట అరేళ్ళు వయసున్నా కాస్త నడుం వంగినా చూపు శుభ్రంగా వుంది. ఒకసారి చత్వారం వచ్చిపోయింది. అంచేత దగ్గిర వస్తువులూ, దూరం వస్తువులూ కూడా స్పష్టంగా కనిపిస్తుంటాయి వెంకాయమ్మ గారికి. ఆవిడకు బాల్యంలోనే భర్తపోయాడు. చిన్నప్పటి నుంచీ తమ్ముడయిన సూరయ్యగారి దగ్గరే వుంది. ఆవిడకు పెళ్ళి కూతురు 'యస్' అంటే ప్రాణం. ఆ పిల్లని చేసుకోబోయే పెళ్ళికొడుకూ, అత్తమామలూ, ఆడబడుచూ, మరిదీ ఎలా వుంటారో చూడాలని కోరిక. వాళ్ళని వెంటబెట్టుకొచ్చింది పెళ్ళికూతురు 'యస్'.

వస్తూనే ఈ పెళ్ళివారు వీధిగుమ్మంలో నిల్చుండియారు. అందరి దృష్టిఆ యింటి ముందున్న పూలమొక్కలూ వీధి గుమ్మంలో కాంపౌండు లోపల వున్న పెద్ద మామిడి చెట్టు మీద నిల్చిపోయింది. ఒక్క అడుగు కూడా ముందు వెయ్యలేరు ఆ వచ్చినవాళ్ళు.

'మమ్ ఇదేమిటి' కీచు గొంతుతో అడిగాడు 'జె'. 'జె'కి గాని ఆ యింట్లో వాళ్ళకిగాని తెలుగురాదు. 'జె' తల్లిదండ్రులకి తెలుగు వచ్చుగాని నగరాల్లో వుంటంచేత తెలుగు పూర్తిగా మర్చిపోయారు. ఇంట్లో వాడుక భాష ఇంగ్లీషు అవటం చేత తెలుగు అవసరం ఎవరికీ లేదు.

"అది ట్రీ" అంది ఈగా.

"ట్రీ – అంటే ఇలా ఉంటుందా"

అడిగాడు 'జె', అతని చెల్లెలూ ఆత్రంగా వాళ్ళెప్పుడూ చెట్టు చూసి ఎరుగరు. వాళ్ళు పుట్టాక – పచ్చని చెట్లు చూడడం – యిదే మొదటిసారి. 'ట్రీ' గురించి చదివారు. సినిమాల్లో పెయింటింగ్స్‌లో చూశారు. లీవ్స్, ఫ్రూట్స్, స్టెమ్స్, రూట్స్ వీటితో చెట్టు వుంటాయని చదివి తెలుసుకున్నారు గాని కళ్ళారా చూడటం యిదే మొదటిసారి. పాతికేళ్లు లోపున్న వీరు "ట్రీ" అనే ఒక అద్భుతం ఉన్నదని ఆనాడే తెలుసుకున్నారు.

"మమ్– ఈ ట్రీ ని తీసుకెళ్ళిపోదాం. 'యస్'కి వాళ్ళ గ్రాండ్ ఫా డొవరీ యిస్తామంటున్నారుగా! ట్రీని డొవరిగా అడుగు' అంటూ అశ్వద్ధ ప్రదక్షణ చేసినట్లు చెట్టు చుట్టూ తిరుగుతున్న కొడుకుని చూసేటప్పటికీ, మాతృప్రేమ పొంగి పొరలింది 'ఈగా'కి.

'జె' ఈ చెట్టు మన రూమ్‌లో పెరగదురా" అంది ఆవిడ విచారంగా. వాళ్ళు పట్నంలో ఆరడుగుల పొడవూ వెడల్పు గల గదుల్లో వుంటున్నారు. నలుగురికి నాలుగు గదులు. వాళ్ళకి రాజకీయపు పుల్స్ వున్నాయి కాబట్టి ఆ మాత్రపు ఫ్లాట్ దొరికింది.

'జె' నిరాశగా తల్లి వంక చూసి, చెట్టు చుట్టూ తిరుగుతూనే వున్నాడు. ఆ పచ్చని ఆకుల్నీ నీడనీ వదలలేనట్టు.

ఈ లోగా ఇంటి వెనకవైపు నుంచి 'అంబా' అన్నకేక, ఆ కేక విని భయంగా తల్లి వెనక నక్కాడు పెళ్ళికొడుకు, "వాట్ వాట్" అని అడిగి!



XI Std Telugu Chap_15.07.2018.indd 124 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

"అది మా యింటి మాలక్ష్మి నాయనా. దాని పాలే మా జీవనాధారం" అంది బోడి తలమీద వున్న చెంగు సవరించుకుంటూ పెళ్ళికూతురి అమ్మ మేనత్త – అంటే సూరయ్యగారి అక్కగారు వెంకాయమ్మ.

ఆవిడను చూడటంతోటే "నమస్కారం బామ్మగారూ" అంది 'ఈగా'గారూ, తెలుగుని ఇంగ్లీషు వాళ్ళలా మాట్లాడుతూ.

బామ్మగారి మాటలు పెళ్ళికొడుక్కి అర్థం కాలేదు. సరిగదా ఆవిడ వలన నోరు తెరుచుకుని, మరో గ్రహం నుంచి వచ్చిన మనిషిని చూసినట్లు వింతగా చూస్తున్నాడు.

"మమ్" అని తల్లిని శరణుజొచ్చాడు. ఎవరీ వింత జంతువు అన్నట్లు ప్రశ్నార్థకంగా మొహం పెట్టి.

"నీ వుడ్‌బికి, గ్రానీరా" అంది ఆవిడ ఆపేక్షగా కొడుకు వైపు చూస్తూ, 'జె' నాలుగు మెలికలు తిరిగాడు, బామ్మగారి బారిగాలవంటి తీక్షణమైన చూపులకి తట్టుకోలేక.

"నాయనా – నువ్వెప్పుడూ ఆవుని చూడలేదా ఆవు...కౌ" అంది ఆవిడ యీ పిల్లవాడికి బోధపరచే విధంగా.

'కౌ' అంటే

"మిల్క్...మిల్క్" అంది ఆవిడ ఇంటి వెనకవైపుకి దారితీస్తూ. ఇంచుమించు బామ్మగారి వయసులోనే వున్న ఒక ముసలి పాలేరు – చెంబు రెండు మోకాళ్ల మధ్యా వుంచుకుని పాలు పిండుతున్నాడు. పాల ధారలు చెంబులో పడుతూ తుమ్మెద ఝుంకారం చేస్తున్నాయి.

"వాట్...వాట్, మమ్,వాట్"

అంటూ పాలవాడి పక్కకెళ్లి కూచోబోతున్న 'జె'ని చూసి ఆవు ఒక విదిలింపు విదిల్చి వెనక కాలుతో తన్నబోతున్న సమయంలో బామ్మగారు రెక్కపట్టుకుని యివతలికి లాగారు కాబోయే పెళ్ళికొడుకుని!

ఆవిడ పట్టుకున్న జబ్బని చేత్తో రాసుకుంటూ భయం భయంగా చూస్తున్న పెళ్ళికొడుకుని చూసి "ఏం పిల్లలర్రా వుఫ్‌న గాలికి ఎగిరిపోతూ..అంటూ నవ్వి పాలచెంబు అందుకుంది పాలేరు చేతుల్లోంచి వెంకాయమ్మ.

'జె' కాలిబొటన కొనవేళ్ళ మీద నిల్చుని పాల చెంబులోకి కుతూహలంగా చూసి, "మమ్మీ – మిల్క్ – మిల్క్" అంటూ ఆశ్చర్యగా అరిచాడు. "మమ్మీ, మిల్క్! బాటిల్స్‌లో వుంటుంది గదా. ఈ 'కౌ'లోకి ఎల్లా వచ్చింది చాలా ఆశ్చర్యంగా వుందే! మమ్మీ. ఈ 'కౌ'ని మనం పట్టుకెడదాం. మా ఫ్రెండ్సు చెప్పినా నమ్మరు. మిల్క్ కార్టన్స్‌లో తప్ప, ఎక్కడా వుండదంటారు" గారాలు పోతున్నాడు పెళ్ళికొడుకు.

అందరూ హాల్లో కూచున్నారు. పెళ్ళివారికి ఆ యిల్లు, ఆ యింట్లో సామాను, యింటి చుట్టూ చెట్లు, దూరంగా ఎత్తుగా కనిపిస్తున్న గడ్డివాము. ఇదంతా కొత్తగా, వింతగా, ఆత్యాశ్చరకరమైన విషయాలుగా కనిపిస్తున్నాయి. సూరయ్యగారింట్లో వున్న కుర్చీలు, ముఖ్యంగా ఆయన కూర్చుని వున్న నర్సారావుపేట వాలు కుర్చీ వంక, పెళ్లికొడుకు తండ్రి మూర్ఛపోయినట్లు, పరిసరాలు చూస్తూ కూచున్నాడు. అసలు కర్రతో సామాను, కుర్చీలు వగైరా చేస్తారన్న విషయం పెళ్ళికొడుకూ అతని చెల్లెలూ వాళ్ళకి తెలియనే తెలియదు. వాళ్ళు ప్లాస్టిక్ ఫర్నీచర్ తప్ప కర్ర సామాను చూసి ఎరుగరు.

"డాడీ, ఈ చైర్ కూల్‌గా వుంది కదూ" అడుగుతోంది కూతురు. ఆ అమ్మాయి బాబ్ చేసుకుని, బ్లూ జీన్స్ మీద లూజ్ బనీను వేసుకుని వుంది. 'హిప్' జేబులోంచి సిగరెట్ తీసి అంటించి – ఘాటుగా పొగ పీల్చి వదుల్తోంది. బామ్మగారు గుండు మీద కొంగు సవరించుకుంటూ కోపమూ – అసహ్యమూ మిళితమైన చూపుతో ఆ పిల్లవంక




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చూస్తున్నది. సిగరెట్ పొగపీల్చి ఆ అమ్మాయి అర్ధనిమీలిత నేత్రాలతో బామ్మగారి వంక కుతూహలంగా చూస్తూ ఉంది. ఆ చూపులోని మత్తుని కాస్త వెనక్కి నెట్టి "డాడ్ ఆ హైర్ స్టయిల్ నాకు బాగుంటుంది కదూ రేపు వెళ్ళి క్లీన్ షేవ్....".

ఆ అమ్మాయి తండ్రి తేలుకుట్టినట్టు కేక వెయ్యబోయి, తనని సర్దుకుని 'హిప్' జేబులోంచి చిన్న సీసా తీసి, గొంతులో పోసుకుని, గడ గడ తాగి, మూతి తుడుచుకుని "బేబ్.. అది స్టయిల్ కాదమ్మా – హైర్ స్టయిల్ కానేకాదు" అంటూ సర్ది చెప్పబోయాడు.

"వాట్,..." ఆశ్చర్యంగా అడిగింది ఆ అమ్మాయి.

"ఆవిడ విడో..... మనదేశంలో పూర్వకాలంలో 'విడోస్' యిలా వుండేవారు".

"అయితే"

"నువ్వు మిస్‌వమ్మా నీకింకా పెళ్ళికాలేదు"

"నాన్‌సెన్స్. డాడీ ఆ హైర్ స్టయిల్ చాలా బాగుంది. క్లీన్ నీట్‌గా వుంది" కలలు కంటూన్నట్టుగా మత్తుగా తూగుతూ చెపుతోంది ఆ అమ్మాయి.

బామ్మగారు కాఫీ – ఫలహారాలు తీసుకొచ్చి టేబుల్ మీద పెట్టారు. ఫలహారం చేసి అలవాటు ప్రకారం ప్లేటును టఫీమని మూలకి విసిరి పారేశాడు పెళ్ళికొడుకు. ఆ ప్లేటు వెళ్ళి గోడకి తగిలి వెయ్యి ముక్కలయిపోయింది గల్లుమని శబ్దం చేస్తూ.

"డాడీ వండర్‌ఫుల్ ఆ సౌండ్ చూడండి మ్యూజికల్ నోట్ ఎంత స్వీటుగా వుందో...."

'ఈగా' గారు కొడుకువంక కోపంగా చూసింది. వెంకాయమ్మ గారు ఏడుపు పర్యంతం అయ్యారు. ఆ గ్లాజు ప్లేటును వాళ్లు అతి జాగ్రత్తగా, అపురూపంగా చూస్తూ వస్తున్నారు. పురావస్తుశాఖలో కూడా దొరకని సామాన్లు. అవి భారతదేశానికి స్వాతంత్ర్యం రాకమునుపు వెంకాయమ్మగారి తండ్రి కొన్న కప్పులూ ప్లేట్లూనూ అవి. అయితే పెళ్ళికొడుకు వారికి ఈ గాజు సామాను కొత్త. వాళ్ళింట్లో రోజూ టిఫన్ తినేసి, పేపరు ప్లేట్లు గురి చూసి వేస్టు పేపర్ బాస్కెట్‌లోకి విసిరి పారేస్తుంటారు. అట్లాగే చేశాడు యిక్కడాను. బిక్కగా మొహం పెట్టిన పెళ్ళికొడుకుని చూసి – " ఫరవాలేదులే డార్లింగ్" అంటూ, పెళ్ళికూతురు అమాంతం ముద్దుపెట్టేసుకుంది పెదిమల మీద.

వెంకాయమ్మగారు ఈ దృశ్యం చూసి కొంచెం ఆగ్రహపడినా, ఆ చిన్నవాళ్ళ మధ్యగల ప్రేమకి ముచ్చటపడిపోయింది. 'జె' మెలికలు తిరిగిపోయాడు ఆనందంతో.

కట్నకానుకల బేరసారాలు ప్రారంభమయ్యాయి. కాలానుగుణంగా అమలులో వున్న పేపరు ఎన్ని టన్నులు కట్నంగా య్విగలిగేది తాతగారు చెప్పటం మొదలు పెట్టారు. కొడుకూ కోడలు ప్లేన్ యాక్సిడెంటులో చచ్చిపోవడం చేత ఈ మనుమరాలి బాధ్యత తన మీద పడింది. ఈ ప్రేమలయితే కొత్తగా వచ్చాయిగాని, కట్నాలూ కానుకలూ మా కాలంలోనూ వున్నాయి అంటూ "నాకు అయిదువేల కట్నం యిచ్చారు. మా అక్కయ్యకు వెయ్యి నూటపదహార్లు ఆడబడుచు లాంఛనాలుగా యిచ్చారు" అన్నాడు తాతగారు మీసాలు దువ్వుకుంటూ.

తెల్లని ఆయన మీసాలు చూస్తున్న కొద్దీ పెళ్ళికొడుకు చెల్లిలికి మహాసరదాగా వుంది. మామ్మగారి లాగా తల క్లీన్‌గా షేవ్ చేయించుకుని, తాతగారిలాగా మీసాలు వుంచుకుంటే తమ సర్కిల్‌లో తాను కొత్త ఫ్యాషన్ 'సెట్' చేసినట్లవుతుంది. ఎలాగైనా మూతిమీద జుట్టుపెంచుకోవాలి.

తాతగార్ని అడిగింది. 'ఎట్లా వస్తుందండీ మూతి మీద జుట్టు' అని



XI Std Telugu Chap_15.07.2018.indd 126 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఆయన పరాచికంగా "మీ అన్నకే రాలేదు నీకెక్కడొస్తుంది.... ఈ కాలంలో పేడి మూతి మొగవాళ్లూ... మీసాల ఆడవాళ్ళు" అంటూ చెప్పేది మధ్యలో ఆపేశారు మొహమాటంగా, ఆ మాటలు అంటుంటే 'ఈగా'మ్మగారి గడ్డం మీద వెంట్రుకలు రెండు మూడు గాలిలో అల్లల్లాడుతుంటం గమనించి!

"మా తమ్ముడికి కట్నం పుచ్చుకొన్నారు గాని, నన్ను రెండు వేలకి కొనుక్కున్నారు. నా పెళ్ళి దొంగతనంగా జరిగింది" అంది వెంకాయమ్మగారు.

"ఏం! మీ పేరెంట్స్ వొప్పుకోలేదా" అడిగాడు 'ఈగా' గారి భర్త నర్సారావు పేట కుర్చీ నుంచి బలవంతాన దృష్టి మళ్లింది.

"ఉహు, మా కాలంలో పదేళ్లు నిండకుండా పెళ్ళి చేసేవారు. శారదా బిల్లు భయం చేత దొంగ పెళ్ళిళ్లు చేసేవారు" అంది బామ్మగారు నేలమీద కూచుని రెండు కాళ్ళూ జాచి.

"రెండు టన్నుల పేపరు మనీ యిస్తాను. అమ్మాయికి సారెగా ఫ్రిజ్, రిమోట్ కంట్రోల్ టి.వి.., మైక్రోవోవెన్, ఓ రెండు కార్లూ......"

"ఆగండి ఇవేం పెద్ద గొప్పకాదు. మా యింట్లో కార్లకే చోటులేక చస్తుంటే మా కెందుకండీ యింకా కార్లు? మా యింట్లో మనిషికో టి.వి., వోవెన్ బొచ్చెడున్నాయి.. ఈ డొక్కు సామాను మేమేం చేసుకుంటాం. ఉహు అక్కర్లేదు"అంది 'ఈగా' గారు ఈసడింపుగా. "అసలు మా వాడికి హెలికాప్టర్ ఇస్తామన్నారు మా బ్లాక్‌లో యిరవయ్యో అంతస్తులో వున్న ఆ'సియా'గారు. అప్పటికే చివరి టెర్రస్‌లో తన హెలికాప్టర్ పెట్టే స్థలం ఆక్రమించేసుకున్నాడు. మీరు యిచ్చినా హెలికాప్టర్ పెట్టుకునే స్థలం లేదు మాకు".

"మరి ఏం యిమ్మన్నారు మా పిల్లకి!"

" సామానుకు బదులు మరో టన్ను రూపాయి కట్టలు...."

"వొద్దు బాబోయ్ ...చెదలు.."

"చెదలా ఈ రోజుల్లో కూడానా మందు వెయ్యడం లేదా" అడిగింది బామ్మగారు.

"వేస్తున్నామండీ. సంచి నిండా రూపాయి కట్టలు కోరి తీసికెడితే ఒక్క ప్లాస్టిక్ డబ్బా మందొస్తున్నది. వద్దండీ దానికి బదులు...."

"ఏం కావాలో అడగండి. మీరు అడిగే ముచ్చటా – యిదే కదా!" అన్నారు తాతగారు.

ఈ పెద్దలు ఏం భాష మాట్లాడుతున్నారో అర్థం కాక చిన్నవాళ్ళు ముఖాలు చూసుకుంటున్నారు. పెళ్ళికొడుక్కి ఆ యింట్లో ప్రతీది వింతగా మ్యూజియంలోని వస్తువులా కనిపిస్తూంది. అట్టపెట్టలో వుండాల్సిన పాలు, ఆవు అనబడే ఈ జంతువు పొట్టలోకి ఎలా వచ్చాయి పాలు నిజంగా ఆవులోంచే వస్తున్నాయా? ఆ ముసలాడి వేళ్ళలోంచి....ఇలా సందేహాల్లో వుక్కిరిబిక్కిరి అయిపోతున్నాడు పెళ్ళికొడుకు.

ఇంట్లో అటు ఇటూ తిరుగుతూ అన్ని వస్తువులూ వేళ్ళతో పట్టుకు చూస్తున్నాడు. పెళ్ళిమాటలు మాట్లాడుతున్న బామ్మగారు, పెళ్ళికొడుకు వంక అనుమానంగా చూస్తూ ఉంది. కొన్ని క్షణాల క్రితం గాజు ప్లేటు విసిరికొట్టేశాడు. మళ్లీ ఏ పాడు పని చేస్తాడోనని గజగజలాడి పోతుంది.

పెళ్ళికొడుకు కెవ్వున అరిచాడు. అది సంతోషమో – భయమో, ఆశ్చర్యమో ఎవరికి బోధపడలేదు.

"సన్" అంటూ లేచాడు పెళ్ళికొడుకు తండ్రి.



XI Std Telugu Chap_15.07.2018.indd 127 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

"డాడ్... నాకు ఆ చెట్టు కట్నంగా కావాలి. ఆ చెట్టు యిచ్చేస్తే పెళ్ళి చేసుకుంటాను. లేకపోతే మనకీ ఎలయన్స్ వద్దు" అనేశాడు దృఢంగా.

ఎవరికీ ఏంచెయ్యాలో పాలుపోవడం లేదు. ఆ కూర్చున్న, వారిలో ఒక్క బామ్మగారికి తప్ప! రామాయణం ఎవరికీ జ్ఞాపకం లేదు. హనుమంతుడు సంజీవిని పర్వతం ఎత్తుకెళ్ళినట్లు యీ పెళ్ళికొడుకు మామిడిచెట్టుని పట్టుకెడతాడా? ఎట్లా పట్టుకెడతాడో చూద్దాం అన్నట్లు సెంచరీ చేసిన ఆవిడ కళ్లు అల్లరిగా తళుక్కుమన్నాయి. "అల్లాగే నాయనా... నువ్వు వెళ్ళి మీ ఇంట్లో పెట్టుకో" అన్నారు.

ఉషారుగా ఒక్క డిస్కో పల్టీ కొట్టి, విజిల్‌వేసి, చెట్టు దగ్గరకు పరుగెత్తి దాని వంక చూస్తున్నాడు. శివ ధనుస్సుని ఎక్కుపెట్టే అలనాటి శ్రీరామచంద్రుడిలాగా.

ఇటు – అటు చూశాడు. లిఫ్ట్‌లో పైకి వెళ్ళటం, ఎస్కలేటర్సులో ఎత్తులకు వెళ్ళటం తెలుసుగాని చెట్టు ఎక్కడంతో పరిచయం లేని పెళ్ళికొడుకు కొమ్మల్ని అందుకోటానికి పైకి గెంతాడు. ఊహు లాభం లేకపోయింది. కనీసం ఆకులనైనా చేతికి చిక్కించుకోవాలని ప్రయత్నించి విఫలమైన ఆ పిల్లవాడి అవస్థ చూస్తే బామ్మగారికి నవ్వొచ్చింది. లావుగా, బరువుగా వున్న యినుప గునపం ఆవిడ ఒక చేత్తో పట్టుకొస్తుంటే, అది ప్లాస్టిక్ రాడ్ ఏమోనని, అందుకోబోయి, దాని బరువుకి దభాలున చతికలపడిపోయాడు మట్టినేల మీద!

బామ్మగారు పెళ్ళికొడుకుని చూసి జాలిపడి, "నాయనా నీకు నచ్చేది నువ్వు యింత వరకూ చూడనిదీ కట్నంగా యిస్తాం. యీ చెట్టును నువ్వు భరించలేవు" అంటూ అనునయంగా చెప్పి లోపలికి తీసుకెళ్లింది.

ఆ హాలులో అస్తారుపదంగా, అతి జాగ్రత్తగా దాచుకొన్న కోడిగుడ్డు దీపం తీసి చిమ్నీని పయిట కొంగుతో తుడుస్తుంటే, పెళ్లికొడుకు చుట్టూ పరిసరాలు మర్చిపోయి బామ్మగారి పక్కన కూలబడ్డాడు. ఆవిడ చిమ్నీని చక్కగా ముగ్గుతో తుడిచింది. లోపల వొత్తిని కిందకీ పైకీ, బర్నరు చెడిపోకుండా ఎలా తిప్పాలో చూపించింది. కిందనున్న ఇత్తడి బుడ్డీలో కిరసనాయిలు పోసింది. ఆ కిరసనాయిలు వాసన పెళ్ళికొడుక్కి కొత్తగా సువాసన భరితంగా అనిపించింది. బామ్మగారు దీపం వెలిగించారు. చెల్లెలు ఎలా వెలిగించాలో నేర్పారు. పెళ్ళి కొడుకు చేతికి ఆ కోడిగుడ్డు బెడ్‌లైట్ అస్తారుపదంగా అప్పజెప్పి, ప్రతి సాయంత్రం తన పేరు చెప్పుకుని ఆ దీపం వెలిగించుకోమని ఆశీర్వదించారు. "ఆ దీపం చెడిపోకుండా కాపాడవలసిన బాధ్యత నీ మీద వుంది నాయనా" అంటూ అంపకాలు పెట్టారు అమ్మాయిని అప్పచెబుతూ.

ఆ కోడిగుడ్డు దీపం తన ముందు తరాల కోసం అతి జాగ్రత్తగా కాపాడుతూ వున్నాడు నలుగురు పిల్లల తండ్రి అయిన 'జె'.

## ప్రశ్నలు

1. మాలతీ చందూర్‌ను గురించి రాయండి?
2. పెళ్ళివారిదృష్టి ఎక్కడ నిలిచిపోయింది?
3. 'జె' పెళ్ళివారింటిలో చూసి ఆశ్చర్యపోయిన విషయాలు ఏమిటి?
4. 'జె' చెల్లెలు తాతగారిని అడిగి తెలుసుకున్న విషయాలు ఏమిటి?
5. కట్నం విషయంలో ఇరువురి మధ్య సంభాషణలు ఏమిటి?
6. 'జె' తనకి కట్నంగా అడిగినది ఏమిటి?
7. కోడిగుడ్డు దీపం గురించి బామ్మగారు 'జె'కి చెప్పిన విషయాలు రాయండి?
8. ఈ కథాసారాంశంలో స్వదేశానికి, విదేశానికి మధ్య ఉన్న తారతమ్యాలను గుర్తించండి?



XI Std Telugu Chap_15.07.2018.indd 128 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 9

# 9.1 శిష్టాచారాలు

– ఎఱ్ఱన

## కవి పరిచయం

ఆంధ్ర మహాభారతాన్ని తెలుగు సాహితీలోకానికి అందించిన కవిత్రయంలో ఎఱ్ఱన మూడవవాడు. ఆంధ్రజాతికి ఆరాధ్యుడైన మహాకవి ఎఱ్ఱాప్రెగ్గడ. ఈ మహాకవి అపస్తంబ సూత్రుడు. శ్రీవత్సగోత్రజుడు. తల్లితండ్రులు పోతమాంబా సూరనార్యులు. 14వ శతాబ్దంలో అద్దంకిని పరిపాలించిన ప్రోలయవేమారెడ్డి ఆస్థానకవి. నన్నయ విడిచిపెట్టిన అరణ్యపర్వశేషాన్ని ఎఱ్ఱన పూరించాడు. రామాయణం, నృసింహపురాణం, హరివంశం ఎఱ్ఱన ఇతర రచనలు. ఈ మహాకవి నిరంతరం శివపదాబ్జ సంస్తుత చిత్తుడు అవడం చేత "శంభుదాసుడు" అను బిరుదు సార్థకమైనది. వర్ణనాత్మక శైలి విషయంలో అనంతర కవులకు మార్గదర్శకుడై "ప్రబంధపరమేశ్వర" బిరుదాంకితుడైనాడు. ప్రస్తుత పాఠ్యభాగం అరణ్యపర్వం శేషం పంచమాశ్వాసంలోనిది.

## పాఠ్యభాగ సందర్భం

మార్కండేయ మహర్షిని ధర్మరాజు పతివ్రతా మాహాత్మ్యంబు చెప్పమని కోరగా ఈ విధంగా చెప్పెను. ఎల్లవేళలా తన భర్తకు సేవ చేయడంలో ఇష్టంగల పతివ్రతకు సమస్తయజ్ఞాలు, దానాలు, తపస్సులు చేసిన పుణ్యం లభిస్తుంది. దీనికి నిదర్శనంగా ఒక యదార్థగాథను వినిపిస్తాను.

పూర్వం కౌశికుడనే పండితుడు ఒకచెట్టు కింద కూర్చొని వేదాధ్యయనం చేస్తుండగా చెట్టుపై వున్న ఒక కొంగ అతనిపై రెట్టవేయగా, కౌశికుడు కోపంతో ఆ కొంగను చూడగా అది ప్రాణాలు కోల్పోయి నేలపై పడెను. దానికి కౌశికుడు మిక్కిలి పశ్చాత్తాపపడెను. మధ్యాహ్నం కావడం చేత భిక్షకొరకు ఒక యింటి ముందు నిలిచి భిక్షను కోరగా ఆ ఇల్లాలు భిక్షను తీసుకురావడానికి ఇంటిలోపలికి వెళ్ళగా అంతలోనే తన భర్తరాగా తన భర్తకు భోజనం వడ్డించి సపర్యలు చేసిన పిమ్మట భిక్ష వేయుటకు వచ్చెను. ఆలస్యమునకు మిక్కిలికోపించిన కౌశికుడు ఆమెను దుర్భాషలాడెను. దానికి ఆమె యిల్లాలికి పతిసేవ గొప్పధర్మమని తెలుపుతూ, కౌశికుని కోపం వలన చనిపోయిన కొంగను గురించి ప్రస్తావిస్తూ ఈ విషయాన్నంతా తన పాతివ్రత్యమహిమవల్ల తెలుసుకున్నానని, అంతకోపం పనికిరాదని ధర్మసూక్ష్మాలు తెలుసుకొనుటకు మిథిలా నగరవాసి ధర్మవ్యాధుని దర్శించమని చెప్పింది. మిథిలా నగరము చేరుకున్న కౌశికుడు ధర్మవ్యాధుడు మాంసం విక్రయించడం చూసి అసహ్యించుకొని ఇతడా ధర్మసూక్ష్మములు తెలుపునని సందేహించగా, ధర్మవ్యాధుడు కౌశికుని రాకకుగల కారణాన్ని తనో మనో నేత్రంతో తెలుసుకుని తనయింటికి ఆహ్వానించగా ధర్మవ్యాధుని దివ్యదృష్టికి, గృహిణి పాతివ్రత్యానికి మిక్కిలిసంతోషించి ధర్మవ్యాధుని వద్ద ధర్మసూక్ష్మాలు తెలుసుకోగోరెను.



XI Std Telugu Chap_15.07.2018.indd 129 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1 వ॥ శిష్టచరితంబులు గాని మార్గంబులు గొన్ని తృణసంవృతంబులైన కూపంబలుం బోలెఁగపట ధర్మ సంవృతంబులైయుండు; వాని దవ్వులన పరిత్యజించి శిష్టాచారంబుల నడపుట ధర్మలక్షణం బనిన గౌశికుడు "శిష్టాచారంబులెయ్యవి? యెఱింగింపు మనుటయు ధర్మవ్యాధుండిట్లనియె 1

2 సీ॥ దానంబు, సత్యంబుఁ, దపము, యజ్ఞము, నార్జ
వముఁ, గా మలోభాది వర్జనంబు
గురుజల శుశ్రూష, క్రోథ రాహిత్యంబు
దమము, సంతోష, మధ్యయన నిరతి
దాం భికత్వము లేమి, దైన్యంబు వొరయమి
యనసూయ, యనహంక్రియాభయుక్తి
దలఁపంగ నాద్యమై తనరు ధర్మను యెప్డుఁ
గొనియాట, నాస్తిక గోష్ఠి ఁజనమి

తే॥ శీలసంరక్ష, తీర్థసంసేవ, శౌచ
మకిల భూతంబులందు దయార్ద్రుడగుట
మితహితోక్తులు, సంశ్రీతమిత్రగుప్తి
యిన్నియును శిష్టచరితంబులిద్ద చరిత! 2

3 *క॥ విను శిష్టచరిత గైకొని
యన సూయత నడవనడవ నంత:కరణం
బునఁబొదలు నట్టి సమ్మద
మనఘా! దుర్లభము సూవె యన్యపథములన్ 3

4 వ॥ కావున శిష్టాచారనియతిం జేసి గురు శుశ్రూష సలిసి కృతాధ్యయనుండవై పరమజ్ఞాన పరిపక్వంబైన చిత్తంబు తోడం గామక్రోధ మహామకర సంకీర్ణయు విషయజల పరిపూర్ణయు నైన మోహాజలధి నస్ఖలితధైర్యంబును తెప్పం జేసి యశ్రమంబున నిస్తరించి కృతార్థుండవగు' మని మఱియు నిట్టనియె 4

5 క॥ క్రమమున శిష్టాచార
క్రమమెఱుఁగఁ ధర్మమునకుఁగడు వాటంబై
విమలంబగుఁ చిత్తము స
త్యమును నహింసయును దనకుఁ దావలములుగన్ 5



XI Std Telugu Chap_15.07.2018.indd 130 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

6 ఆ॥ వినుమహింస ధర్మవితతి కెల్లను మేటి;
యదియు సత్యయుక్త మైన వెలయు
ననఘ! శిష్ట చరితలందు సత్యమ కదు!
నధిక మనిరి శ్రుతుల నరసి బుధులు 6

7 తే॥ వేదవిహితంబులను శాస్త్రవిహితములును
శిష్టచరితంబులును ననఁ జెప్పనొప్పి
ధర్మములు మూఁడు విధములఁదనరుచుండుఁ
గడఁగి యిన్నియు సద్గతి కారణములు 7

8 *మ॥ అనయంబున్ శ్రుతవంతుఁడై వినుత శిష్టాచారమార్గంబులం
జను పుణ్యాత్ముడు దుర్గముల్ గడిచి ప్రజ్ఞాహార్య సంరూఢుఁడై
కనుచుండు బటు మొహపంకజల మగ్నంబైన లోకంబ వీఁ
కనోధో భాగమునందు డింది కడుదు:ఖం బొందఁగా నవ్వుచున్ 8

## భావాలు

1. సజ్జనులు పాటించని కొన్ని మార్గాలు ధర్మాలుగా కన్పించవచ్చును. దట్టంగా పెరిగిన గడ్డిచేత కప్పబడిన నూతులు పైకి నేలలాగే కన్పించినా లోపల లోతైన గోతులుగానే వుండి చూసేవాళ్ళకు నేలలాగే భ్రాంతి కల్గించును. కావున అటువంటి కపటమైన ధర్మాలను విడిచిపెట్టాలి. శిష్టాచారాలను స్వీకరించి ఆచరించడం ధర్మలక్షణం అని ధర్మవ్యాధుడు చెప్పగా విని, కౌశికుడు, మహాత్మా! శిష్టాచారాలు ఏవి! చెప్పమని ప్రార్థించాడు. అంతట ధర్మవాధుడు కౌశికునికి ఈ విధంగా బదులు చెప్పాడు.

2. మహానుభావా! ఎన్నో గొప్పగుణాలు కలిస్తేగానీ శిష్టాచారం సిద్ధించదు. ఎల్లప్పుడు నిజాన్నే మాట్లాడడం, ఇంద్రియాలను మనస్సును అదుపులో ఉంచుకోవడం, యజ్ఞయాగాలను చేయించి ప్రపంచ శాంతి కూర్చడం, ఎదుటివారిని మోసగించనట్టి మంచి నడవడికను అలవరుచుకోవడం, అరిషడ్వార్గాలను (కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం మున్నగునవి) విడిచిపెట్టడం. తల్లితండ్రులకు, గురువులకు సేవచేయడం, శాంతిస్వభావాన్ని కలిగియుండటం, దీక్షతో వేదాధ్యయనం చేయడం, ఎల్లప్పుడు తృప్తిసంతోషాలతో ఉండటం, ఎల్లప్పుడూ వినయంతో వుండటం. తన ప్రవర్తనను కాపాడుకోవడం, అసూయ లేకపోవడం, తీర్థయాత్రలు చేయడం, అన్ని భూతాల యందు దయ కలిగి ఉండటం, తక్కువ మాట్లాడడం, మంచి మాటలు మాట్లాడడం, తమను ఆశ్రయించి వచ్చిన మిత్రులను కాపాడటం.



XI Std Telugu Chap_15.07.2018.indd 131 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. పుణ్యాత్ముడైన ఓ కౌశికమునీ! వినుము. సత్ప్రవర్తనతో కూడి అసూయను విడిచిపెట్టి ప్రవర్తిస్తే లభించే సంతోషం వేరే మార్గాలను అనుసరిస్తే అంత సులభంగా దొరకదు సుమా.

4. కావున నీవు శిష్టాచారం ప్రకారం నీ ప్రవర్తనను తీర్చిదిద్దుకొని, గురుజనులైనవారి సేవలు చేయుము తర్వాత సంక్రమించే జ్ఞానంవలన పరిపక్వత చెందిన మనస్సు కలవాడవై మహాసముద్రాన్ని దాటు. ఆ మహాసముద్రం కామక్రోధాలనెడి మొసళ్ళతో కూడి, ఇంద్రియార్థములనెడి నీటితో నిండిన గొప్ప సముద్రం. ఆ సముద్రాన్ని దాటడానికి ధైర్యం అనెడి పడవ అవసరం. అప్పుడు నీవు ధన్యుడవు కాగలవు. అని చెప్పి మరియు ఈ విధంగా చెప్పాడు.

5. క్రమంగా మంచినడవడికను కలిగిఉన్నప్పుడు, మనస్సు ధర్మానికి మిక్కిలి అనువుగా, అహింస, సత్యం మున్నగు గుణాలతో ప్రశాంతంగా వుంటుంది. అంటే మనస్సు నిర్మలంగా వుండడానికి కావలసిన అంశం అహింసా సత్యాలతో కూడిన శిష్టాచారం.

6. పుణ్యాత్ముడవైన ఓ కౌశికమునీ! ఆలకింపుము. అన్ని ధర్మాలలోను అహింసగొప్పది. ఆ అహింస సత్యంతో కూడిన యెడల ఇంకా వెలుగొందుతుంది. శిష్టాచారాలలో సత్యమే గొప్పదని పెద్దల మాట

7. ధర్మాలు మూడు విధములు. ఒకటి– వేదాలచేత విధించబడినట్టివి. రెండు – శాస్త్రాల చేత నిర్దేశింపబడినట్టివి. మూడు – పెద్దల మంచినడవడికలు. పై మూడు పద్ధతులూ సద్గతికి కారణాలు.

8. ఎల్లప్పుడూ వేదాలలో పరిపూర్ణజ్ఞానం కలిగిన విద్యాంసుడు ప్రజ్ఞ అనేమేడను (అధివసించి) అధిష్టించి కింద ఉన్న మోహమనే బురద నీటిలో కూరుకుపోయి దైన్యంలో మిక్కిలి దు:ఖించే లోకాన్ని చూసి నవ్వుకుంటాడు.

## అభ్యాసవేదిక

**అర్థాలు:** మాన్యులు = గొప్పవారు; మనుట = జీవించడం; శుశ్రూష = గురువులకు సేవచేయడం; అధ్యయన నిరతి = వేదాలను చదవడంలోని దీక్ష; క్రోధరాహిత్యం = కోపంలేకపోవడం; దమము = బహిరింద్రియనిగ్రహం; సమ్మదము = సంతోషం, ఆర్జవము = ఇతరులను మోసపుచ్చని నడవడిక; అనయంబు = ఎల్లప్పుడు; దుర్గము = దాటడానికి వీలులేని కోట; మోహపంక జలమగ్నము = మిక్కిలి భ్రాంతి అనెడి బురదనీటిలో మునిగి ఉండినట్టి; బుధులు = పండితులు; శ్రుతులు = వేదాలు; అనఘా = పాపరహితుడువైన పుణ్యాత్ముడా!; విమలంబగున్ = నిర్మలము కాగలదు; సద్గతి = ఉత్తమగతి (మోక్షము).



XI Std Telugu Chap_15.07.2018.indd 132 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

అధోభాగము

హితోక్తులు

దయార్ద్రుడు

సద్గతి

శిష్టాచారం

వాటంబై

ఇట్లనియె

కృతాధ్యయనుడు

## ఈ కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లను రాయండి

సద్గతి

అనసూయ

ధర్మలక్షణం

హితోక్తి

మోహజలది

ప్రజ్ఞాహార్యం

వేదవిహితంబులు

## ప్రశ్నలు

1. ధర్మవ్యాధుడు చెప్పిన శిష్టాచారాలను రాయండి?
2. కపట ధర్మాలు ఎటువంటివని ధర్మవ్యాధుడు చెప్పాడు?
3. శిష్టాచారం ప్రకారం ఎలాంటి ప్రవర్తన కలిగివుంటె ధన్యత కలుగునని చెప్పాడు?
4. మనస్సును ఎలా ప్రశాంతంగా ఉంచుకోవచ్చును తెలపండి?
5. ధర్మాలు మూడు – వివరించండి?

## విద్యార్థులకు సూచన

శిష్టాచారాలను పాటించిన మహనీయుల జీవిత చరిత్రలను చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

శిష్టాచారాలను పాటించిన మహాత్ములను కొందరిని గురించి విద్యార్థులకు పరిచయం చేయండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 133 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విభాగం 9

# 9.2 శాలివాహన విజయం

"ప్రథమాంధ్ర మహాపాలకుడు నవీనశక సృష్టికారకుడు" అయిన శాలివాహనుడు (లేదా) గౌతమీపుత్ర శాతకర్ణి శాతవాహనరాజులందరిలోకి గొప్పవాడిగా పేరొందాడు. ఇతని తండ్రి 'శాతవాహనుడు' అశ్వమేధయాగం చేసి రాజ్యాన్ని విస్తరించెను. తరువాత శాలివాహనుడు రాజయ్యెను. శత్రుదేశాలయిన శక, యవన, పహ్లవులను ఓడించి రాజ్యానికి పూర్వవైభవం తెచ్చాడు. ఈతడు భారతదేశాన్నంతా పరిపాలించిన తెలుగు చక్రవర్తి, గౌతమీపుత్రశాతకర్ణి, శకచక్రవర్తి అయిన విక్రమాదిత్యుని ఓడించి శాలివాహన శకానికి నాంది పలికాడు. భారతీయ పంచాంగం ఈ నాటికీ శాలివాహనుని పేరుమీదే చలామణీ అవుతోంది. శాలివాహనుని చరిత్రను కొఅవి గోపరాజుగారు తన సింహాసన ద్వాత్రింశికలో రాశారు. శకపురుషుడు శాలివాహనుని విజయాన్ని ఈ పాఠ్యభాగం వివరిస్తుంది.



## పాఠ్యభాగ సందర్భం

కైలాసంలో శివుడు పార్వతీదేవి కోరిక మేరకు భోజరాజుకు సింహాసన సాలభంజికలు చెప్పిన 32 కథలను చెప్పాడు. ప్రథమాశ్వాసంలో మొదటి సాలభంజిక చెప్పిన కథను వినిపించాడు. ఉజ్జయిని పురాన్ని చంద్రగుప్తుని పుత్రుడైన భర్తృహరి పాలించేవాడు. అతడి భార్య అనంగశాసన. ఆమె చెడు ప్రవర్తన వల్ల విరుక్తుడై రాజ్యాన్ని విక్రమార్కుడికి అప్పగించి వెళ్ళాడు. విక్రమార్కుడు మహాకాళుని గూర్చి కఠోరమైన తపస్సు చేసి ఒక సంవత్సరం మీద ఒక దినము వయస్సుగల కన్యకు పుట్టిన వానితో మాత్రమే చావుకలుగుతుందనే వరాన్ని పొందాడు.

మంత్రి అయిన భట్టి చాతుర్యంతో 2000ల సంవత్సరాలు జీవించాడు. భేతాళుని వశం చేసుకున్నాడు. ఇంద్రుని ఆహ్వానం మేరకు స్వర్గలోకానికి వెళ్ళి రంభా, ఊర్వశిల నృత్య ఘనతను సమర్ధనీయంగా వివేచనతో తీర్పు చెప్పాడు. ఇంద్రుడి మెప్పుపొంది దివ్య సింహాసనాన్ని అధిష్ఠించాడు. చివరకు ప్రతిష్ఠాన పురంలో శాలివాహనుడనే బాలుడి చేత విక్రమార్కుడు మరణించాడు.



XI Std Telugu Chap_15.07.2018.indd 134 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## శాలివాహన విజయం

ఉజ్జయినీ నగరానికి రాజు విక్రమార్కుడు. అతడు గొప్ప రాజనీతిజ్ఞుడు. చక్కని దానగుణం కలవాడు. పండితపోషకుడు. శత్రు భయంకరుడు. విక్రమార్కుడు ఉజ్జయినీ నగరాన్ని పరిపాలించే కాలంలో విశ్వామిత్రుడు సుదీర్ఘంగా ఘోర తపస్సు చేస్తున్నాడని ఇంద్రుడు తెలిసికొని రంభా, ఊర్వశులను పిలిచి మీలో ఎవరో ఒకరు వెళ్ళి విశ్వామిత్రుని తపస్సుని భంగం చేయవలసిందింగా కోరెను. దానికి రంభా, ఊర్వశిలిద్దరూ ఇంద్రునితో మీ ముందు మేము నాట్యం చేస్తాం. మాలో ఎవరి వల్ల పని అవుతుందో వారిని పంపమని కోరారు. ఇంద్రుడు ఇద్దరి నాట్యమును చూసి వారిలో ఎవరు గొప్ప అన్న విషయాన్ని నిర్ణయించలేకపోయాడు. తెలిసికోగలవారు ఎవరని దేవర్షులను అడిగాడు. నారదుడు విక్రమార్కుని గుణగణాలను తెల్పి అతడిని పిలిపించమని చెప్పాడు.

ఇంద్రుడు నారదమహర్షి మాటను విని గుణనీయుడైన విక్రమార్కుని తోడ్కొని రమ్మని చెప్పి తన రథ సారథి మాతలిని పంపాడు. మాతలి ఎంతో ఉత్సాహంతో ఉజ్జయినీ నగరానికి వెళ్ళాడు. అక్కడ సభలో కీర్తివంతుడూ, ధర్మాచరణుడూ, లక్ష్మీ వైభవంతో విలిసిల్లే విక్రమార్క మహారాజుని చూసి "రాజా ఇంద్రుడు నిన్ను పిలవడానికి నన్ను పంపాడు. రమ్ము" అని చెప్పగానే విక్రమార్కుడు సింహాసనము నుండి లేచి మాతలిని సంతోషంగా పూజించి ఉత్సాహంతో దేవేంద్రుని దివ్యరథము పై ఎక్కి కామధేనువు, కల్పవృక్షము చింతామణి రత్నాలతో అత్యంత వైభవోపేతంగా అమరావతీ నగరాన్ని ప్రవేశించాడు. అక్కడ అష్టదిక్పాలకులతో, దేవ, కిన్నెర, విద్యాధర, యక్షుల పరివారంతో ఇంద్రుడు సుధర్మ సభలో కూర్చుని వున్నాడు. అటువంటి దేవేంద్రుని చూచి విక్రమార్కుడు నమస్కరించాడు. దేవేంద్రుడు విక్రమార్కుని ఆలింగనం చేసుకొని గౌరవించి, మణిమయ సింహాసనంపై కూర్చోబెట్టి క్షేమాన్ని అడిగి అతడితో ఈ విధంగా పల్కెను.

ఓ రాజా! రంభా ఊర్వశుల నాట్యంలో గల తేడాను మేము తెలిసికోలేకపోతున్నాం. నీవు అన్ని కళలలోను నేర్పరివని అంటారు. ఈ తేడాను నిర్ణయించుము అని విక్రమార్కునికి చెప్పి, రంభా ఊర్వశుల నాట్యానికి ఏర్పాటు చేసెను. ముందుగా రంభనాట్యం చేసింది. తరువాత ఊర్వశి నాట్యం చేసింది. విక్రమార్కుడు ఇంద్రునితో ఊర్వశి వారిద్దరిలో నేర్పరి అని తెలిపాడు. నీవు ఊర్వశి నేర్పరి అని ఎలా నిర్ణయించావని ఇంద్రుడు అడుగగా విక్రమార్కుడు "ఇద్దరూ నాట్యంలో సమానులే, కాని ఊర్వశి నాట్యశాస్త్ర పద్ధతిలో సాంగముగా నాట్యం చేసింది. కాబట్టి నేను ఊర్వశి గొప్పది అని గ్రహించాను అని చెప్పగా ఇంద్రుడు విక్రమార్కుని మెచ్చుకొని ఒక దివ్య విభూషణాన్ని, 32 సాలభంజికలతో అలరారే నవరత్నఖచితమైన సింహాసనాన్ని బహుకరించాడు. విక్రమార్కుడు దానికి అంగీకరించి దేవేంద్రుని వీడ్కొని (వెళ్ళివచ్చెదనని చెప్పి) ఉజ్జయినికి వచ్చాడు. తాను ఆ సింహాసనాన్ని అధిష్టించాడు. విక్రమార్కుడూ తనకు అష్టసిద్ధులూ చేకూరగా శత్రువులనే వారి పేరు లేకుండా వారిని అణచివేశాడు. తన ఆజ్ఞ అన్ని చోట్లా చెల్లుబడి కాగా, అతడు ఏకవీరుడయ్యాడు. ఈ విధంగా పుణ్యచరితుడైన విక్రమార్కుడు అనేక సంవత్సరాలు భూమండలాన్ని పాలించాడు.

### ఉజ్జయినీలో ఉత్పాతములు పుట్టుట

విక్రమార్కుడు పాత్రత కలిగిన వారికి దానములిస్తూ రాజ్యాన్ని సర్వ సంపదలతో నిండినదానిగా చేస్తూ, ప్రజలను పరిపాలిస్తున్నాడు. అలాంటి సమయంలో అతడి పూర్వమండలం వల్ల కలిగిన భోగాలను దూరం చేసేటటువంటి ఉల్కలు మొదలైన దుశ్శకునాలు సంభవించాయి. విక్రమార్కుడు ఆ ఉపద్రవాలను చూచి తన మంత్రి భట్టిని పిలిచి ఈ ఉపద్రవాల ఉత్పాతాల వల్ల ఏమతుందో తెలిసికోమనీ చెప్పాడు. దానికి భట్టి రాజా!



XI Std Telugu Chap_15.07.2018.indd 135 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

రథంపై జెండా కూలింది. పట్టుపుటేనుగు నేలకూలింది. రాజసౌధంపై చేరి కాకులు అరిచాయి. గుఱ్ఱాలు కన్నీరు కార్చాయి. కాబట్టి నీకు ఆపద కల్గుతుందని స్పష్టమవుతుంది అని భట్టి చెప్పాడు. ఏడాదికి ఒక రోజు మాత్రమే ఎక్కువ వయస్సు గల కన్యకు కుమారుడు పుట్టడు కాబట్టి కలత చెందవద్దని, నా సామర్థ్యము నీ వెరుగవా అని విక్రమార్కుడు భట్టితో అన్నాడు. అప్పుడు భట్టి విక్రమార్కునితో విధి వక్రీకరిస్తే, విధాత సంకల్పం సిద్ధించే వేళ ఊహకందని పనులు కూడా జరుగుతాయని, నృసింహుడు, కుమారస్వామి అవతరించడాన్నీ, హిరణ్యకశిప తారాకాసురుల సంహారాన్ని బలమైన లంకను నరవానరులు జయించడాన్నీ మున్నగు దృష్టాంతాలన్నింటినీ భట్టి విక్రమార్కునికి గుర్తుచేశాడు. అటువంటి బాలుడు తప్పకుండా ఉంటాడనీ వేగులవారిచే వెదికించమనీ భట్టిచెప్పాడు.

### బేతాళుని సలహా

విక్రమార్కుడు భట్టి మాటలను అంగీకరించి తనకు ఆపద కల్గుతుందని భావించి తనకు హితుడైన బేతాళుని మనస్సులో తలచుకున్నాడు. తలచుకోగానే బేతాళుడు వచ్చాడు. బేతాళునికి విషయం చెప్పి బాలుని వెదకమన్నాడు. బేతాళుడు పాతాళ భూలోకాలు వెదకివచ్చి విక్రమార్కునికి ఇలా చెప్పాడు.

“రాజా! నేను అన్నిచోట్లా తిరిగాను. ప్రతిష్ఠానపురంలో ఒక కుమ్మరి ఇంటిలో ఒక చిన్నబాలికముందు, మట్టితో చేసిన చతురంగ బలాలతో ఆడుకునే బాలుడిని చూశాను. ఆ బాలుడు, ఎవరి పిల్లవాడని అడిగాను. అక్కడ ఉన్న ఒక పండితుడు అతడు తన కూతురు కొడుకని, తన కూతురికి ఏడాదిపై ఒక్కరోజు వయస్సు వుండగా ఆదిశేషుని అనుగ్రహం వలన ఆ బాలుడు పుట్టాడనీ చెప్పాడు. రాజా! దీనికి కారణం మీకు తప్పఎవరికీ తెలియదు. కాబట్టి రాజ్యభోగాలు పోకుండా సాహసం చేయమని బేతాళుడు విక్రమార్కునికి సలహా ఇచ్చాడు.

బేతాళుని మాటలు విని తనకు కీడు కలుగుతుందని గ్రహించి రాజ్యాన్ని భట్టికి అప్పగించి, విక్రమార్కుడు తన ఆయుధంతో ఒక్కడే ప్రతిష్ఠానపురానికి వెళ్ళాడు. ఆయన చతురంగ బలాలు విక్రమార్కుని అనుసరించి వెళ్ళాయి. ఆ సైన్యంలో కొందరు నగరంలోకి వెళ్ళి బాలుని (శాలివాహనుని)యుద్ధానికి రమ్మని పిలిచారు.

### యుద్ధం

నాగేంద్రుడయిన సర్పరాజు ఆదిశేషుడు తన మంత్రబలంచే బాలుడు చేసిన చతురంగబలాలకు ప్రాణాలు పోశాడు. ఆ సైన్యాలను తోడిచ్చి బాలుని యుద్ధమునకు పంపెను. ఆ బాలుడు శాలివాహనుడు అనే పేరుతో యుద్ధానికి వచ్చాడు. ఆదిశేషుడు పంపిన సర్పాలు విక్రమార్కుని సైన్యాలను కాటువేసి చంపాయి. విక్రమార్కుడు తన సైన్యాలను బతికించుకోవాలని వాసుకుని గూర్చి ఘోరమైన తపస్సు చేసినా ఆ ప్రయత్నం (వ్యర్థమైంది) ఫలించలేదు.

విక్రమార్కుడు తన భుజమే తోడుగా యుద్ధానికి వచ్చాడు. ఆయన హితులూ, మిగిలిన సైన్యము యుద్ధానికి సిద్ధపడ్డారు. శాలివాహనుని చతురంగబలాలు విక్రమార్కుని సైన్యంపై పడగా భూమి కదిలిపోయింది. విక్రమార్క శాలివాహనుల యుద్ధరంగము రౌద్ర సముద్రము వలె కనిపించింది. వీరులు పరస్పరం పోరాడి వీరమరణం పొంది స్వర్గానికి వెళ్ళారు. వారిని వరించిన దేవకాంతలతో కలసి యుద్ధాన్ని చూశారు. దైవ సహాయం లేకపోవడం వల్ల విక్రమార్కుని సైన్యాలు మరణిస్తున్నాయి. ఆయన చతురంగ బలాలు నిర్వీర్యమైనాయి. ఆకాశంలో వున్న సైన్యాలు బాలుని సైన్యంతో కలసి విక్రమార్కుని సేనలను నేలపాలుచేశాయి.



XI Std Telugu Chap_15.07.2018.indd 136 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

### విక్రమార్క మరణం

విక్రమార్కుడు తన చతురంగబలాలు నశింపగా, విధి రాతను ఈశ్వరుడు కూడా తప్పించుకోలేదని భావించి, గొప్ప అస్త్రాన్ని ధరించి యుద్ధంలో నిలిచాడు. శాలివాహనుడు ఒక దండకాష్ఠంతో పెద్దకర్రతో విక్రమార్కుని శిరస్సును ఖండించాడు. విక్రమార్కుని శిరస్సు ఎగిరి ఉజ్జయినిలో పడింది. ఆయన శరీరం నుండి కాంతి, జ్యోతిరూపంగా వెలువడి, సూర్యునిలో కలిసింది.

### శాలివాహనుని విజయం

విక్రమార్కుడు మరణించిన పిమ్మట, విజయం పొందిన శాలివాహనుడు, ప్రజలు తనను కీర్తిస్తుండగా. ప్రతిష్ఠానపురానికి మహారాజుగా పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పరిపాలించాడు. అప్పటినుండీ మనకు శాలివాహన శకం ప్రారంభమైంది.

## అభ్యాసవేదిక

అర్థాలు: సాలభంజిక = బొమ్మ; ద్వాత్రింశక = 32; అష్టభాషాకోవిదుడు = ఎనిమిది భాషలలో పండితుడు; మాతలి = ఇంద్రుని రథసారథి; అమరావతి = ఇంద్రుని రాజధాని; ఆలింగనం = కౌగిలి; ఉల్క = తోకచుక్క; సౌధం = రాజ భవనం; విధి = తలరాత; చతురంగ బలాలు = రథ, గజ, తురగ, పదాతి దళములు (రథాలు, ఏనుగులు, గుర్రాలు, కాల్బలము); దండకాష్ఠం = పెద్దకర్ర, జ్యోతి = వెలుగు; ఉత్పాతము = ఉపద్రవము; విధాత = బ్రహ్మ; దృష్టాంతం = ఉదాహరణ; వేగులు = గూఢాచారులు; ఆపద = కీడు.

### ఈ కింది వాటిని విడదీసి సంధిపేర్లను రాసి, సూత్రం రాయండి

దేవర్షి
ధర్మాచరణ
దేవేంద్రుడు
అత్యంత
వారిద్దరు
తారకాసురుడు
చతురంగబలం
దుశ్శకునం

### ఈ కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లను రాయండి

రథసారధి
దానగుణం
ఘోరతపస్సు
రాజనీతిజ్ఞుడు
నరవానరులు
ఉజ్జయినీ నగరం
అమరావతినగరం



XI Std Telugu Chap_15.07.2018.indd 137 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ప్రతిష్ఠానపురం
నాట్యశాస్త్రం
అష్టసిద్ధులు
అష్టదిక్పాలకులు
యుద్ధరంగం
చతురంగబలాలు

## ప్రశ్నలు

1. విక్రమార్కుని గురించి రాయండి?
2. దేవేంద్రుడు విక్రమార్కునితో ఏమని పల్కెను?
3. రంభా, ఊర్వశులు ఏ విధంగా నాట్యం చేశారు?
4. మాతలి విక్రమార్కునితో ఏమని పల్కెను?
5. బేతాళుడు విక్రమార్కునితో ఏమని పల్కెను?
6. ఉజ్జయినీలో పుట్టిన ఉత్పాతములేవి?
7. "శాలివాహన విజయం" సారాంశం రాయండి?

### విద్యార్థులకు సూచన

1. తొలి తెలుగు రాజులు శాతవాహనులు గురించి తెలుసుకోండి

### ఉపాధ్యాయులకు సూచన

1. శాతవాహనుల సాహితీ వైభవాన్ని విద్యార్థులకు తెలియజేయండి

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 138 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 9

## 9.3 నహుషుని పతనం

### ఉపవాచకం

ప్రతి వ్యక్తి తాను ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ, ఉన్నత పదవులను అధిరోహించాలనీ కోరుకుంటాడు. దానికి తగిన శ్రమని చేసినట్లయితే విజయం వారి సొంతమవుతుంది. అలా సాధించిన విజయాన్ని చివరకు నిలుపుకోవాలంటే ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండడం నేర్చుకోవాలి. అహాన్నీ, గర్వాన్నీ దరిచేరనివ్వకుండా, ధర్మాన్ని ఎప్పుడు మరువకుండా జీవించాలి. అత్యున్నత పదవి లభించిందనీ, అధికారైశ్వర్యాలు లభించాయనీ ఉబ్బి పోకూడదు. లోకానికి మేలు చేయాలన్న దృష్టితో, అధికారైశ్వర్యాలను ధర్మబద్ధంగా, పదవీ బాధ్యతలను నిర్వహించడానికి వినియోగించాలి. అందరి ప్రశంసలను అందుకుని జన్మను చరితార్థం చేసుకోవాలి.

కానీ దీనికి భిన్నంగా భోగాల వైపుగాని, కోరగూడని కోరికల వైపుగాని మనస్సును మళ్లించినట్లయితే ఎంతటి మహోన్నత స్థాయిలో ఉన్న వారైన ఎలాంటి స్థితికి దిగజారి పోతారో ఈ కథ తెలియజేస్తుంది. అంతేకాకుండా ఈ కథ పదవిలో ఉన్న వాళ్ళ కళ్ళు తెరిపించే కథ. అధికారమదం, ఐశ్వర్యమదం ఎంతటి పతన హేతువులలో మానవాళికి తెలియజెప్పే కథ.

నహుషుడు చంద్రవంశంలో జన్మించిన గొప్పరాజు. దానధర్మాలతో, యజ్ఞయాగాలతో, యయాతి వంటి పుత్రులతో ప్రపంచమంతటా వేనోళ్ల కీర్తింపబడిన వాడు. అలా దశదిశలకు వ్యాపించిన అతని కీర్తి, ఇంద్రలోకానికి కూడా చేరుకుంది. ఒకసారి ఇంద్రుడు వృత్రాసురుడు అనే రాక్షసుని సంహరించాడు. దాని వల్ల తనకు పాపం చుట్టుకుందని భావించిన ఇంద్రుడు, కొన్నాళ్ల పాటు నారాయణమంత్రాన్ని జపిస్తూ ఒక కమలంలో ఉండిపోవాలని నిశ్చయించుకొని అజ్ఞాతంలోకి వెళ్లిపోతాడు. దాంతో స్వర్గాధిపతి లేక అమరావతి అతలాకుతలమవుతుంది. అస్తవ్యస్తమై, ఆలనాపాలన కరువవుతుంది. అర్హులెవరూ కూడా ఆధిపత్యాన్ని స్వీకరించడానికి ముందడుగు వేయకపోవడంతో ఇంద్రపదవిని అధిష్టించేది ఎవరు అన్న సమస్య మొదలైంది. పదవిని చేపట్టేందుకు సాటైనవాడు ఎవరా అని అష్టదిక్పాలకులంతా ఆలోచించగా, నహుషుడే అందుకు తగినవాడు అని తట్టింది. దాంతో ఒక సాధారణ రాజైన నహుషుడికి ఇంద్రపదవిని కట్టబెట్టారు.

ఇంద్రపదవిని చేపట్టిన నహుషుడు మొదట్లో భాగానే ప్రవర్తించాడు. కానీ రానురానూ అతనిలో అధికారం తలకెక్కింది. మదం మత్తులో కన్నూమిన్నూ కానకుండా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. అలాంటి నహుషునికి ఒకసారి ఇంద్రుని భార్య అయిన శచీదేవి కనిపించింది. అంతే! ఇంద్రపదవి నాదే అయినప్పుడు ఇక ఇంద్రుని భార్యకూడా నాదే కావాలి కదా! అనుకున్నాడు నహుషుడు. వెంటనే ఆమెకు తన మనసులో మాటను తెలియచేశాడు. నహుషుని మాటలు శచీదేవి విస్తుబోయింది. ఆమెకు ఏం చేయాలో పాలుపోలేదు. వద్దు అన్నా ఆగటంలేదు నహుషుడు. ఆ సమయంలో దేవతల గురువు బృహస్పతి, శచీదేవికి ఒక ఉపాయాన్ని అందించాడు. ఏ మదంతో అయితే నహుషుడు మునిగితేలుతున్నాడో, ఆ మదంతోనే అతన్ని జయించాలి. అందుకోసం నువ్వు అతడిని ఒక కోరిక అడుగు అంటూ శచీదేవికి ఒక సలహా ఇచ్చాడు.

బృహస్పతి ఇచ్చిన సలహామేరకు శచీదేవి. నహుషునికి ఒక కబురు పంపింది. 'ఇంద్రపదవిలో ఉన్నావు కాబట్టి, అందుకు తగినట్లుగా గొప్ప ఋషులందరి చేతా పల్లకిని మోయించుకుంటారా! అన్నదే ఆ ఒదేశం. ఆ సందేశాన్ని విని అంతేనా! అనుకున్నాడు నహుషుడు. అగస్త్యుడు మొదలైన ఋషులందరి చేతా



XI Std Telugu Chap_15.07.2018.indd 139 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తన పల్లకినీ మోయించాడు. అసలే ఇంద్రపదవి, ఆపై తన సొంతం కానున్న శచీదేవి! నహుషుని సంబరానికి అంతులేకుండాపోయింది. శచీదేవిని చేరుకునేందుకు అతని మనసు ఉవ్విళ్లూరుతోంది. ఆ తొందరలో పల్లకిని మోస్తున్న అగస్త్యుడిని ఒక్క తాపు తన్నాడు. 'సర్ప! సర్ప!' (త్వరగా త్వరగా) అంటూ ఆయనను తొందరపెట్టాడు. ఆ అవమానాన్ని అగస్త్యుడు ఓర్వలేకపోయాడు. 'సర్ప! సర్ప! అంటున్నావు కదా! నువ్వు సర్పానివై భూలోకాన పడి ఉండు, అంటూ నహుషుడిని శపించాడు.

అగస్త్యుని శాపం విన్న తరువాత కానీ తానెంత మూర్ఖంగా ప్రవర్తించానో అర్థం కాలేదు నహుషునికి. కానీ జరగాల్సిన పొరపాటు జరిగిపోయింది కదా! ఇక చేయగలిగిందేమీ లేదని గ్రహించిన నహుషుడు 'తప్పైపోయింది మహాప్రభూ! నాకు ఈ శాపవిమోచనం కలిగే ఉపాయాన్ని అనుగ్రహించండి! అంటూ అగస్త్యుని ప్రాథేయపడ్డాడు.

నహుషుని పశ్చాత్తాపాన్ని గమనించిన అగస్త్యుడు 'కొన్ని వేల సంవత్సరాల పాటు ఒక కొండచిలువ రూపంలోనే సంచరిస్తూ ఉండుమనీ, ఆ తరువాత అటుగా వచ్చేవారు ఎవరైతే నహుషుని ప్రశ్నలకు సరైన జవాబులు అందిస్తారో వారే అతనికి శాపవిమోచనాన్ని కలిగిస్తారనీ సెలవిస్తాడు.

అగస్త్యుడు పేర్కొన్నట్లుగానే...చాలా ఏళ్ల పాటు ద్వైతవన సమీపంలో కొండచిలువ రూపంలో నహుషుడు సంచరించసాగాడు. అలాంటి ఒక సందర్భంలో భీముడు అటు రావడం తటస్థించింది. సర్ప రూపంలోని నహుషుడు మాంచి కండపట్టి ఉన్న భీముని అమాంతం చుట్టిపారేశాడు. భీముని పరాక్రమం నహుషుని పట్టు ముందర ఎందుకూ కొరగాకుండా పోయింది. మరికాసేపటిలో నహుషుడు భీముని ఫలహారం చేస్తాడనగా...... తన సోదరుని వెతుక్కుంటూ ధర్మరాజు అక్కడకు చేరుకున్నాడు.

నహుషుని చెరలో విలవిల్లాడుతున్న భీముని చూడగానే ధర్మరాజుకి ఆ సర్పం సామాన్యమైనది కాదని అర్థమైంది. దాంతో మెల్లగా దాన్ని మాటల్లోకి దింపి తన జన్మ వృత్తాంతాన్ని తెలుసుకున్నాడు. 'నీ ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వగలిగితే నా సోదరుడిని విడిచిపెడతావా!' అని ప్రతిపాదించాడు ధర్మరాజు.

'నా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి శాపవిమోచనాన్ని కలిగిస్తానంటే అంతకంటేనా! జవాబులు చెప్పకుంటే మాత్రం నీ సోదరుని చావు తథ్యం! అన్నాడు నహుషుడు.

నహుషుడు, ధర్మరాజుని రెండు ముఖ్యమైన ప్రశ్నలు వేశాడు. అవి 'బ్రాహ్మణుడు అంటే ఎవరు? అతను ఏం తెలుసుకోవాలి? అని. దానికి ధర్మరాజు 'సత్యం, దానం, దయ, వ్యక్తిత్వం, అహింస, నిగ్రహము..... వంటి లక్షణాలు ఉన్నవాడే బ్రాహ్మణుడనీ, అతను దు:ఖానికి అతీతమైన పరబ్రహ్మను తెలుసుకోవాలనీ' బదులిచ్చాడు. అంతేకాదు! ఈ గుణాలు కలిగినవారెవ్వరైనా సరే బ్రాహ్మణులని చెప్పుకొచ్చాడు.

ధర్మరాజు జవాబులకు నహుషుని మనసుకి సబబుగా తోచడంతో అతనికి శాపవిమోచనం కలిగింది. ఇటు భీమునికి స్వేచ్ఛ లభించింది.

పౌరులను పాలించాల్సిన రాజుకి, ఆ పాలనాధికారమే తలకెక్కిన రోజు నహుషునిలా దిగజారిపోక తప్పదని తెలియజేయడమే ఈ కథలోని నీతి.

## ప్రశ్నలు

1. అగస్త్యుడు నహుషునికి ఏమని శాపమిచ్చాడు?
2. శచీదేవి నహుషునికి ఏమని కబురు పంపింది?
3. ఇంద్రుడు ఎందుకు అజ్ఞాతంలోకి వెళ్ళాడు?
4. నహుషుని గురించి రాయండి?



XI Std Telugu Chap_15.07.2018.indd 140 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 10

## 10.1 తిరుక్కురళ్



తిరువళ్ళువర్

తమిళసాహిత్యంలో ప్రసిద్ధిపొందిన గ్రంథం తిరుక్కురళ్. ఇది ప్రపంచ సాహిత్యంలో ప్రత్యేకస్థానం సంపాదించుకుంది. దానికి కారణం అందులో తిరువళ్ళువర్ చెప్పిన భావాలు సార్వత్రికం. సార్వకాలికం కావడమే. అందువల్లే ప్రపంచంలోని తొంభైభాషలకు పైగా తిరుక్కురళ్‌ని అనువాదం చేసుకున్నాయి. బైబిల్, ఖురాన్, తరువాత ఎక్కువ భాషల్లోకి అనువాదమైన గ్రంథం తిరుక్కురళే. తిరువళ్ళువర్ రాసిన తిరుక్కురళ్ ఎంత ప్రాశస్త్యం పొందిందో ఆయన జీవితానికి సంబంధించిన విషయాలు అంత వివాదాస్పదమయ్యాయి. ఆయన జీవితానికి సంబంధించిన విషయాలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా చెబుతున్నారు. ఆయన "ఆది" అనే పండితునికి భగవాన్ అనే బ్రాహ్మణ స్త్రీకి చెన్నై పరిసరప్రాంతాల్లో ఉన్నటువంటి మైలాపూర్‌లో జన్మించి "వాసుకి" అనే ఆమెతో పెళ్లి జరిగిందని పరిశోధకుల అభిప్రాయం. తమిళ అవ్వయార్ అనే పండితురాలి తమ్ముడిగా ఉండవచ్చునని తమిళ కవులు గుర్తించారు. తిరువళ్ళువర్ అనే పేరు గురించి 'జ్ఞానమర్తం' అనే గ్రంథంలోను "తిరువళ్ళువమాలై" అనే గ్రంథంలోను ఉంది ఆయన జీవితం గురించి భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. తిరు + కురళ్ = తిరుక్కురళ్ అంటే పవిత్రమైన గ్రంథం అని అర్థం. తిరుక్కురళ్‌లోని పద్యాన్ని (కురళ్ అంటే గొంతు) గానంగా భావిస్తారు. ఆ పద్యాల సముదాయాన్ని గ్రంథంగా వ్యవహరించడం చేత తిరుక్కురళ్ అనే పేరుతో ఈ గ్రంథం ప్రసిద్ధిగాంచింది. కురళ్ – రెండు పాదాల గానం, తిరు – ప్రారంభం, ప్రతిభ, భాష. తిరుక్కురళ్ గ్రంథంలో ధర్మభాగం, అర్థభాగం, కామభాగం, అని మూడు భాగాలున్నాయి. ఈ మూడు భాగాలను తమిళంలో అరత్తుప్పాల్, పొరుట్పాల్, కామత్తుప్పాల్ అంటారు. ఈ మూడు భాగాల్లో 133 అధ్యాయాలున్నాయి. ఒక్కో అధ్యాయంలో పది పద్యాలు ఉంటాయి. మొత్తం 1330 పద్యాలు ఉన్నాయి. తిరుక్కురళ్‌కి తమిళంలో ముప్పాల్, ముత్తిరైవేదం, దైవగ్రంథం, తిరువళ్ళువర్, పొయ్యాముడి, వాయురై, వాయుత్తు, తమిళమరై ఇలా తిరుక్కురళ్‌కు వివిధ పేర్లు ఉన్నాయి. తెలుగులోనే 25 మందికి పైగా ఈ గ్రంథాన్ని అనువాదం చేసారంటే దానిగొప్పతనం ఎలాంటిదో వేరే చెప్పనక్కర్లేదు. తిరుక్కురళ్‌లో స్పృశించని విషయం లేదంటే ఆశ్చర్యపోవాల్సి అవసరం లేదు.



XI Std Telugu Chap_15.07.2018.indd 141 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తిరుక్కురళ్

1. సిఱప్పీనుం సెల్వం పెఱినుం పిఱర్క్కు ఇన్నా
సెయ్యామై మాశఱ్ఱాల్ కోళ్

2.* కఱుత్తు ఇన్నా సెయ్దవక్కణ్ణుం మఱుత్తు ఇన్నా
సెయ్యామై మాశఱ్ఱార్ కోళ్

3. సెయ్యామల్ సెఱ్ఱార్క్కుం ఇన్నాద సెయ్ దపిన్
ఉయ్యా విళుమం తరుం

4. ఇన్నాసెయ్ దారై ఒఱుత్తల్ అవర్ నాణ
నన్నయం సెయ్దు విడల్

5. అఱివినాన్ ఆగువదుణ్డో పిఱిదిన్ నోయ్
తన్నోయ్ పోల్ పోఱ్ఱాక్కడై

6.* ఇన్నా ఎనత్తాన్ ఉణర్న్దవై తున్నామై
వేణ్డుం పిఱన్ కణ్ సెయల్

7. ఎనైత్తానుం ఎం జాన్రుం యార్క్కుం మనత్తానాం
మాణా సెయ్యామై తలై

8. తున్నుయిర్కు ఇన్నామై తానఱివాన్ ఎన్కోలో
మున్నుయిర్కు ఇన్నా సెయల్

9. పిఱర్క్కు ఇన్నా ముఱ్పగల్ సెయ్యిన్ తమక్కు ఇన్నా
పిఱ్పగల్ తామే వరుం

10.* నోయెల్లాం నోయ్ సెయ్దార్ మేల వాం నోయ్ సెయ్యాల్
నోయిన్మై వేణ్డుబవర్

భావాలు

1. ఇతరులకు కీడు చేయడం వల్ల గొప్ప సంపద కలుగుతుందన్నప్పటికీ,మంచి మనసు కలవారు ఆ సంపదకు ఆశపడి కీడు చేయరు.



XI Std Telugu Chap_15.07.2018.indd 142 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

2. పగతో ఇతరులు కీడు చేసినను, బుద్ధిమంతులు దానికి ప్రతిగా కీడు చేయరు.

3. అపకారము చెయ్యని పగవానికి (ఎదుటివానికి) అపకారముచేసినచో దానివలన అతడు భరింపలేని దు:ఖాన్ని పొందుతాడు.

4. కీడు చేసిన వారి యందు దయగలిగిన వారు సిగ్గుపడేలా మేలు చేయడమే వారికి సరైన శిక్ష

5. తన బాధ వంటిదే ఇతరుల బాధ అని తలచి వారి బాధలను పోగొట్టుకున్నచో అతడు చదివిన లాభమేమి?అట్టి చదువు, జ్ఞానము నిష్ప్రయోజనము.

6. ఇతరులకు బాధను కలిగిస్తాయి అన్నవాటిని (విషయాలను) తాను తెలిసికొన్నవాటిని ఇతరులకు చేయకుండా ఉండడమే చాలా మంచిది.

7. ఎప్పుడైనా ఎవరిపట్లనైనా హానికలిగించే పనులు చేయకుండా ఉండడమే శ్రేష్టమైన ధర్మము.

8. తన అనుభవాలవలన హానికారాలని గ్రహించిన చేయకూడని కార్యములు తాను ఇతరులకు ఎందుకు చేయతలుస్తున్నాడో?

9. ఉదయాన ఎవరి మనస్సునైనా బాధపడేలా ప్రవర్తించినచో ఆ సాయంకాలమే అతడు బాధకు గురియగును.

10. పరులకు (ఇతరులకు) బాధలు కలిగించినచో మనకును బాధలు ఏర్పడును. కాబట్టి మనకు కష్టాలు కలుగకూడదన్నచో ఇతరులను బాధ పెట్టకూడదు.

## అభ్యాసవేదిక

అర్థాలు: సెల్వం = సంపద; కఱుత్తు = అర్థం; యార్కుం = ఎవరికి; వేణ్డుబవర్ = వేడుకునేవాడు; నోయ్ = బాధ(జబ్బు); సెయ్యామల్ = చేయకుండా; అఱివినాన్ = తెలిసికొని; సెయ్‌దపిన్ = చేసిన; నోయ్ = రోగం; పోల్ = అదే విధంగా; ఉనర్న్దవై = తెలుసుకున్నది

ప్రశ్నలు

1. ఎవరిజ్ఞానము నిష్ప్రయోజనము?
2. ఎవరు భరింపరాని దు:ఖాన్ని పొందుతారు?
3. ఏది శ్రేష్టమయిన ధర్మము?
4. ఎవరు బాధకు అవుతారు?
5. బుద్ధిమంతులు ఎటువంటివారు?
6. ఏది సరైన శిక్ష?

విద్యార్థులకు సూచన

1. తిరువళ్ళువర్ గురించి తెలుసుకోండి

ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులను ప్రోత్సహించే కురళ్‌లను చెప్పండి
2. తిరుక్కురళ్ ప్రత్యేకతను తెలియచెప్పండి.



XI Std Telugu Chap_15.07.2018.indd 143 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 10 10.2 సి.నా.రె. కవిత్వం - మానవతావాదం

**డా– రావి భారతి**




## రచయిత్రి పరిచయం

డా॥ రావిభారతి నల్లగొండ జిల్లా భువనగిరి సమీపంలోని బొల్లెపల్లిలో జూన్ 16వ తేదీన 1936లో జన్మించింది. ఈమె సీతాదేవి, రావి నారాయణరెడ్డి గార్ల కుమార్తె. శ్రీమతి రావిభారతి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు ఎం.ఏ చదవడమే కాకుండా ప్రబంధాలలోని పదప్రయోగ పద్ధతిపై పరిశోధన చేసి డాక్టరేటు పట్టాను పొందింది. రాజాబహద్దూర్ వెంకట్రామరెడ్డి కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేసి రాష్ట్రప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని స్వీకరించింది. వ్యాసభారతి అనే గ్రంథాలలో తెలుగు సాహిత్య పరిశోధనలో తనదైన దృక్పథానిన వ్యక్తపరిచింది. అనేక సాహిత్య, సామాజిక సంస్థల అభివృద్ధికి కృషిచేస్తూ అభ్యుదయ భావాలను ఆచారణలో చూపిన రావి భారతి ఫిబ్రవరి 29వ తేదీ 2000 సంవత్సరములో తుదిశ్వాస విడిచింది.

ప్రస్తుత పాఠ్యభాగం 'వ్యాసభారతి' గ్రంథం నుండి గ్రహింపబడింది.

1990 సంవత్సరపు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మహాకవి డా॥ సి.నారాయణరెడ్డి గారి కావ్యాలలో మానవతా దృక్పథం అంతటా అంతస్సూత్రంగా నిక్షిప్తమై ఉంది. విశ్వగీతి మొదలు విశ్వంభర దాకా ఏ కవితా వస్తువును మనం పరిశీలించినా దాని అంతిమ గమ్యమైన మానవతా స్పర్శ లేనిదే పరిపూర్ణత సిద్ధించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే శాఖోపశాఖలుగా విస్తరించిన వీరి కవితావృక్షం యొక్క చిటారు కొమ్మల్లో పండిన మధురఫలమే 'మానవత'

నారాయణ రెడ్డిగారి కవిత్వం ఒక సుక్షేత్రం వంటిది. విత్తితే చాలు మానవతా ఫలాలను విరియకాస్తుంది. తమ కవితల్లో నారాయణరెడ్డి గారు ప్రాథమిక వ్యక్తిగత విలువలైన స్నేహం, సౌజన్యం, సహనం, త్యాగం, నీతి మొదలగు సమిష్టి విలువలైన సమైక్యత, అహింస, శాంతి, సర్వమానవ సౌభ్రాతృత్వం వంటి ప్రపంచవ్యాప్త విలువల దాకా వ్యక్తం చేశారు.



XI Std Telugu Chap_15.07.2018.indd 144 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మానవతా దృక్పథం గల ఒక వ్యక్తి ఎంత సంస్కారవంతుడైనా, ఎన్ని విలువలను అంటిపెట్టుకొని జీవించినా, కేవలం తన కోసం మాత్రమే తాను జీవించలేడు. తను అలవరుచుకున్న సంస్కారం యొక్క ప్రమాణాన్ని అనుసరించి కొన్ని సామూహిక మానవతా విలువల కోసం, ఆశయాల కోసం తపన పడుతూ ఉంటాడు. నిరంతరం పోరాడుతూనే ఉంటాడు. అలాంటి సందర్భాల్లో అతనికి కావలసిన నైతిక బలం సంఘమే తప్పకుండా సమకూరుస్తుంది. అతడెప్పుడూ ఒంటరివాడు కాదు అంటారు కవి.

"నీతి కొరకు నిజం కొరకు
నిలిచే వ్యక్తిని మంచిని
కొలిచే శక్తిని సంఘం
కోటి గొంతులెత్తి అభినుతిస్తుంది
కొండంత బలమ్మును అందిస్తుంది"

అంటూ సంఘం సంక్షేమం కోసం జీవితాన్ని వెచ్చించే వ్యక్తిని సంఘం ఎప్పుడూ మోసగించదన్న విశ్వాసాన్ని కవి ప్రకటించాడు.

ఈ కవి శాంతిప్రియుడు. మానవతా పునాదులపైనే ప్రపంచ శాంతిసౌధం నిర్మితమౌతుందని ఆయన నమ్మకం. వసుధైక కుటుంబ భావనే ఆ సౌధానికి శిఖరం.

సమత నా తల్లి
సౌహార్ద్రం నా తండ్రి
అనాది నా జననం
అనంతం నా పయనం
విశ్వం నా ఊరు
శాంతి నా పేరు

స్వార్థం, సామ్రాజ్య దాహం, యుద్ధపిపాస, ద్వేషం, మతమౌఢ్యం, వర్ణ వర్గ తారతమ్యం – ఇవి శాంతి కపోతిని కబళించే దుష్టశక్తులు.

నలుపు తెలుపు రంగులతో
నరులకు వెల కట్టినపుడు
మతమౌఢ్యం తక్కెడలో
మతుల విలువ తూచినపుడు
అణుబాంబుల పిడికిట్లో
అఖిలావని నదిమినపుడు
శ్రమజీవులు మేధావులు సంఘటించి
సమవాదులు యువ యోధులు ప్రతిఘటించి
సాగించే గమనంలో
శాంతిప్రియ సమరంలో
మానవతావాది కవిత



XI Std Telugu Chap_15.07.2018.indd 145 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మహోద్యమ స్పృహ ఉన్నది

పై ఖండిక భాగం ప్రపంచ ఉద్యమాల చరిత్రను పుక్కిట పట్టింది.

"పరిమళాల నెవడాపును?
పైరగాలి నెవడాపును?
ఎవడాపును మానవతా
రవి రుక్కును కవి వాక్కును"

అతిప్రతిహతంగా ప్రసరించే పరిమళాన్నీ, పైరగాలినీ, రవి రుక్కునూ కవి వాక్కునూ ఉపమానాలుగా చెప్పడం వల్ల ఉద్యమ స్వరూప స్వభావాలు మనకు బాగా అవగతమౌతున్నాయి. సమైక్యంగా అకుంఠిత దీక్షతో సాగించే మానవతా మహాప్రస్థాన మార్గంలో "నడుస్తున్న నా కాళ్ళను, పొడుస్తున్న ముళ్ళున్నా అకుంఠితం నా గమనం" అని తన ఆత్మ విశ్వాసాన్నీ, పట్టుదలనూ వ్యక్తం చేశాడు.

జాతీయ జీవనానికి ఆర్థిక పుష్టి, సాంఘిక తుష్టి కలగాలంటే విభిన్న వర్గ వర్ణ మతాల మధ్య సయోధ్య, సామరస్యం ఉండడం తప్పనిసరి. అది లోపించిననాడు జాతీయ జీవనం చిన్నాభిన్నమౌతుంది. అలాంటి సమైక్యతా స్పృహ ప్రజానీకంలో కలిగించడం చాలా అవసరం. ఆ అవసరాన్ని గురించిన కవి ఇలా అంటున్నాడు.

"నలువదికోట్ల గళమ్ములు
పలుకు పాట ఒకటే
నలువదికోట్ల జనమ్ములు
నడచు బాట ఒకటే
తనయుల మెందరమైనా
తల్లి నేల ఒకటే"

"ఎవడు హిందు వెవడు తురక? ఎవడురా కిరస్తానీ?
ఎవరిది తెలుగెవరిదరవమెవరిది హిందుస్తానీ?
ఒకేతోట వికసించిన రకరకాల పువ్వులురా
ఒకేవాణి గుడిలో వెలుగొందిన మణిదివ్వెలురా"!

అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడగలిగిన సమైక్యతావాది.

భాషా భేషజాలు కానీ, కులమత కుత్సితాలు కానీ ఈ కవికి లేవు. ఈయన గుణ పక్షపాతి. ఎక్కడ ఏమాత్రం మంచి ఉన్నా సూదంటూ రాయిలా ఆయన్ని ఆకర్షిస్తుంది.

పరభాషా వనము నడుమ
మరుగుపడిన తల్లి బాగు
నభిరామమ్మొనరించిన
అభినవ హనుమంతుడతడు

అంటూ ఆంధ్ర పితామహుణ్ణి



XI Std Telugu Chap_15.07.2018.indd 146 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

"ఉర్వ్రా కావ్యదివ్య గంగాఝరిని
ఉర్విపై దింపిన భగీరథుడు"

అభ్యుదయ దృక్పథంలో మానవత్వాన్ని ఊతగా గొని గమ్యంవైపు నడిచిపోతున్న కలం నారాయణరెడ్డిగారిది. 'కలం' చాలా శక్తివంతమైనదని నమ్మేవాళ్ళలో నారాయణరెడ్డి గారు ఒకరు. అక్షరాన్ని ఆధారం చేసుకొని అంబరం దాకా పాకవచ్చునంటాడు. ఏది ఎలా ఉన్నా, నారాయణరెడ్డి ఆశాజీవి. ఎన్నటికైనా సమాజం అంధకారాన్ని చీల్చుకుంటూ ఆనంద తీరాలకు చేరుకుంటుందన్న నమ్మకమాయనకున్నది.

"శిశిరం నుంచి వసంతానికి
చీకటినుంచి ప్రభాతానికి
నిరాశ నుంచి ఆశా శిఖారానికి"

నడిపించే మార్పు తప్పకుండా వస్తుందంటాడు. ఆ ఆనంద తీరాల్లో,

"మనిషి నశించినా నశించదు మానవత్వం
అదే ఈ లోకానికి మణి సోపానం
అనంతం వైపు దాన్ని ప్రస్థానం"

నారాయణరెడ్డి తన కలాన్ని ఒక 'ఉలి'గా మార్చి విశ్వమానవతా మందిరానికి నగిషీలు చెక్కాడు. అందులో తన ఆశలకూ, విశ్వాసాలకూ ప్రతిరూపమైన మానవుణ్ణి ప్రతిష్టించాడు. ఇల మానవతా మహోద్యమానికి తన కలాన్ని అంకితం చేసిన ఈ మహాకవి మన జాతికి ఒక గర్వకారణం.

## అభ్యాసవేదిక

అర్థాలు: గవాక్షం = కిటికీ; సహనం = గళము = గొంతు; శిశిరం = ఒక ఋతువు; వాణి = మాట; పరిమళం = సువాసన; సమరం = యుద్ధం; కపోతం = పావురం; పిపాస = కోరిక; మౌఢ్యం = మూర్ఖత్వం; సౌధం = మేడ, భవనం; పైరగాలి = చల్లగాలి; భగీరథుడు = గంగను భూమిపైకి తెచ్చినవాడు (ఇక్ష్వాకు వంశరాజు); అక్షరము = నాశనము లేనిది; దివ్వె = జ్యోతి, కాంతి; యోధుడు = వీరుడు; అంకురం = విత్తనం; రుక్కు = వేద (వాక్యం) మంత్రం; ఉపమానం = పోలిక.

### ఈ కింది వాటిని విడదీసి సంధి పేర్లు, సూత్రం రాయండి

శాఖోపశాఖ
మహోద్యమం
సమైక్యత
మతోన్మాదం
మనశ్శక్తి
తెలుగెవరిది
సాయుధం



XI Std Telugu Chap_15.07.2018.indd 147 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వయోభేదము

స్వాతంత్ర్యోద్యమం

వసుధైక

విప్లవాగ్ని

### ఈ కింది వాటికి విగ్రహ వాక్యం రాసి, సమాసం రాయండి

మధురఫలం

సుక్షేత్రం

అహింస

అక్షరము

శాంతిసౌధం

కవితావృక్షం

ప్రజాఉద్యమం

శాఖోపశాఖలు

తెలుగువెలుగులు

కోటిగంతులు

సంస్కార ప్రమాణం

సంఘసంక్షేమం

### ప్రశ్నలు

1. మానవత్వం అంటే ఏమిటి?
2. చరిత్ర పుటల్లో నిలిచిపోయిన నగ్నసత్యాన్ని వివరించండి?
3. కవి కలానికున్న శక్తిని వర్ణించండి?
4. సినారె తన కలాన్ని దేనికి అంకితం చేశాడు?
5. కవిగా సి.నారాయణరెడ్డి ఆశించినదేమిటి?
6. కలానికున్న శక్తిని గురించి నారాయణరెడ్డి ఏవిధంగా వర్ణించాడు?
7. సి.నారాయణరెడ్డి తన కలాన్ని ఉలిగా మార్చి ఏం చేశాడు?
8. సినారె కవిత్వంలోని మానవతా భావాలను వివరించండి?
9. మీ పాఠ్యభాగమాధారంగా డా॥ సి.నారాయణరెడ్డి కవితా వైశిష్ట్యాన్ని తెలపండి?
10. నరభోక్తలు ఎవరు?

### విద్యార్థులకు సూచన:

1. సి.నారాయణరెడ్డి గారి కవితలను మరికొన్ని చదవండి

### ఉపాధ్యాయులకు సూచన:

2. సి.నారాయణరెడ్డిగారి రచనలను విద్యార్థులకు పరిచయం చేయండి



XI Std Telugu Chap_15.07.2018.indd 148 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 10

# 10.3 ధర్మజుని - ధర్మం

## ఉపవాచకం

'వింటే భారతం వినాలి, తింటే గారెలే తినాలి' అన్నది లోకోక్తి. చతుర్వేదసారాన్ని తనలో ఇముడ్చుకుని పంచమవేదంగా భాసిల్లుతున్న మహాభారతం ధర్మసూక్ష్మనిధి. పుణ్యాత్ములుగా భావించే పాండవులు స్వర్గానికి పోకుండానే మరణించడం, కుక్కను స్వర్గానికి తీసుకొని వెళ్ళడంలోని ధర్మసూక్ష్మాన్ని ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు. ధర్మం పైకి కనిపించినంత తేలికగా, స్పష్టంగా ఉండదని ఎంతో నిశితంగా పరిశీలిస్తేగాని ధర్మసూక్ష్మాన్ని గ్రహించలేమని ఈ పాఠ్యభాగంలో తెలుసుకుంటాం.



కురుక్షేత్ర యుద్ధనాంతరం గాంధారి శాపం వలన శ్రీకృష్ణుడు వేటగాని బాణమునకు గురియై తనువును చాలించాడు.

కృష్ణ నిర్యాణం తరువాత పాండవులు మెత్తబడిపోయారు. పూర్వపు రాజసమూ, దర్పమూ తగ్గింది. ఎవరూ రాజకార్యాలు నిర్వర్తించలేకపోయారు. అందరూ నిద్రాహారాలను మరచిపోయారు.

ధర్మజుడు నిండు సభను ఏర్పాటు చేసాడు. సభకు విచ్చేసిన అందరికి నమస్కరించి వారిని ఉద్దేశించి సమస్త భారత సామంత ప్రతినిధులారా! క్షత్రియుడిగా జన్మించిన వాడు యుద్ధంలో మరణించాలి లేదా వానప్రస్థంలో మరణించాలి. మా వంశం వారందరూ వానప్రస్థానానికి వెళ్ళారు. వారి మార్గంలో నేనూ నా తమ్ములూ వానప్రస్థ జీవితానికి బద్ధులమౌతున్నాం అని చెప్పి రాజ్యభారాన్ని అభిమన్య కుమారుడైన పరీక్షిత్తుకు అప్పగించాడు. ప్రజలు సజల నయనాలతో చేతులెత్తి నమస్కరిస్తుండగా పాండవులు వాన ప్రస్థమునకు ముందుకు సాగారు. అప్పుడు వారిని అనుసరిస్తూ ఒక శునకం కూడా వెళ్ళింది.



XI Std Telugu Chap_15.07.2018.indd 149 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ముందుగా ధర్మజుడు నడుస్తున్నాడు. ధర్మజుని వెనుకగా భీమసేనుడు భీముని వెనకగా అర్జునుడు. తరువాత నకులుడు వెనుకగా సహదేవుడు అందరి వెనకగా ద్రౌపది ఆమెను అనుసరిస్తూ శునకం. ఇలా సాగింది వారి ప్రయాణం పాండవులు రోజులు వారాలు నెలలు ప్రయాణం సాగిస్తూనే వున్నారు. శునకం వదలకుండా వారిని అనుసరిస్తూనే వుంది.

పుణ్యనదులలో స్నానాలు చేస్తూ, పవిత్ర స్థలాలను సందర్శించుకుంటూ ఎండనూ చలినీ లెక్కించకుండా మరణాన్ని అన్వేషిస్తూ ముందుకు వెళుతున్నారు. అలా నడుస్తూవెళుతున్న పాండవులు హిమవత్పర్వత ప్రాంతంలో వెళుతుండగా ద్రౌపది క్రిందపడి ప్రాణాలు వదిలింది. వెంటనడుస్తున్న కుక్క భౌ భౌ మంటు అరుస్తుంది. వెనుతిరిగి చూసాడు భీముడు. అన్నయ్య ద్రౌపది పడిపోయింది. ప్రాణాలు విడిచింది. అన్నయ్య అంటూ అరిచాడు.

ధర్మరాజు వెనుతిరిగి చూడలేదు. ముందుకు వెళుతూ అన్నాడు. “నాయనా! మహాప్రస్థానానికి సిద్ధమై మరణాన్ని వెతుకుతూ వెళుతున్నాం. మనకిప్పుడు ఏవిధమైన మమకార బంధాలు ఉండరాదు.”

ధర్మజా! ఈ అగ్నిపుత్రి మనకంటే ముందుగానే మరణించింది ఏమిటి?

భీమసేనా! ఆర్య స్త్రీలు పుణ్యవతులుగా పసుపు కుంకుమలతోనే పుణ్యలోకాలకు వెళ్ళాలనుకొంటారు గదా! మంచిదే జరిగింది. వెనుదిరిగి చూడకుండా నడువు! కొంతదూరం వెళ్ళేసరికి నకులుడు పడిపోయి ప్రాణాలు వదిలాడు.

అన్నయ్యా! నకులు పడిపోయాడు! మనకన్నా చిన్నవాడు ముందుగా పోయాడెందుకని? అని అడిగాడు భీమసేనుడు. “జ్యోతిష్య ఖగోళ శాస్త్రాలలో తనను మించినవారు లేరని గర్వం వాడికి!

తరువాత సహదేవుడు పడిపోయి ప్రాణాలు విడిచాడు.

“సహదేవుడు పడిపోయాడన్నయ్యా! తన సౌందర్యంతో స్త్రీలందరూ వశమవుతారని భావించేవాడు వీడు”. మరి కొంత సేపటికి అర్జునుడు పడిపోయాడు. “ధర్మజా! అర్జునుడు పడిపోయాడు అన్నాడు భీముడు. “ఒక్కరోజులోనే యుద్ధాన్ని పూర్తి చేస్తానని చెప్పి మాట తప్పాడు. తరువాత భీమసేనుడు పడిపోతూ “అన్నయ్యా! నా నేరమేమిటి అని అడిగాడు. “నీవు అతిభోజన ప్రియుడవు! అదే నీ లోపం చెప్పాడు ధర్మజుడు. భీమసేనుడు క్రిందపడి ప్రాణాలు త్యజించాడు.

ద్రౌపదితో పాటుగా నలుగురు తమ్ములు నేలరాలినా ధర్మజుడు మాత్రం వెనుదిరిగి చూడకుండానే ముందుకు సాగిపోతున్నాడు. ఆయనకు శునకం మాత్రం అనుసరిస్తూ వెళుతున్నది. ఆ విధంగా కొంతదూరం వెళ్ళిన ధర్మరాజు ముందు ఆకాశం నుండి ఒక దివ్యరథం వచ్చి దిగింది. ఆ దివ్యరథం నుండి దేవేంద్రుడు దిగాడు. ధర్మరాజు ఆ స్వర్గాధిపతికి సాష్టాంగ ప్రణామం చేశాడు.

యుధిష్ఠిరా! స్వర్గలోకంనుండి నీకోసం రథం తెచ్చాను. శరీరంతోనే నిన్ను స్వర్గానికి తీసుకెళ్ళదలచాను. వెళదాంపదా! అన్నాడు దేవేంద్రుడు.

స్వర్గాధిపతీ!! ద్రౌపదితో పాటుగా నా తమ్ములు నలుగురు మరణించారు. ముందుగా వారికి స్వర్గనివాసాన్ని కలిగించు” అని ప్రార్థించాడు ధర్మరాజు.

కలిగించాను! ఇక పద వెళదాం!

“అమరాధిపతీ! నాదొక్క మనవి! ఈ శునకం హస్తినాపురం నుండి ఇక్కడి వరకూ నన్ను అంటిపెట్టుకొని



XI Std Telugu Chap_15.07.2018.indd 150 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వచ్చింది. ఈ శునకాన్ని కూడా నా వెంట రావటానికి అనుమతించాలి".

దేవేంద్రుడు నవ్వుతూ "యధిష్ఠిరా! ఎన్నో ధర్మాలు తెలిసిన వాడవు! ధర్మరాజు అన్న బిరుదు పొందినవాడవు, స్వర్గలోక ప్రాప్తి మానవులకే గాని ఈ నీచప్రాణి శునకానికి వుండదు. దాని మానాన దాన్ని వదలివేసి దివ్యరథం ఎక్కువ అన్నాడు.

"స్వర్గాధిపతీ! స్వర్గలోక నియమాలు నాకు తెలియవు! ఈ కుక్క నన్ను నమ్మి ఇంతకాలం నన్నే అనుసరించి వచ్చింది. నన్ను నమ్మినవారికి లేని స్వర్గం నాకెందుకు? మీరు వెళ్ళిపోండి! జీవిత చివరిక్షణంలో ధర్మమార్గం తప్పి నడువలేను. మహాత్మా! నన్ను క్షమించండి" అంటూ ముందుకు సాగిపోయాడు ధర్మరాజు.

ధర్మరాజు అనుసరించి వచ్చిన శునకం ధర్మదేవునిగా దర్శనమిచ్చింది. ధర్మదేవునికి పాదాలంటి ప్రణమిల్లాడు ధర్మజుడు నాయనా! యుధిష్ఠరా! ఒకసారి ద్వైతవనంలో యక్షుని రూపంలో నేనడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చి గెలిచావు. శునక రూపంలో వుండి నేనిపుడు పెట్టిన పరీక్షలోనూ నీవే నెగ్గావు. నాకెంతో సంతోషాన్ని కలిగించావు. శరీరంతో స్వర్గానికి వెళ్లటమనేది నీకు కలిగిన మహద్భాగ్యం. ఎంతటి పుణ్యాత్ముడైనా శరీరంతో స్వర్గం చేరలేరు. పూర్వం సత్యహరిశ్చంద్రుని తండ్రి త్రిశంకు మహారాజు శరీరంతో స్వర్గం చేరాలని ఎంతగానో ప్రయత్నించి సఫలంకాలేకపోయాడు. అప్రయత్నంగా నీకు లభించిన అదృష్టమిది. దేవేంద్రుడే నీకోసం స్వయంగా వచ్చాడు. వెళ్ళి రథం అధిష్ఠించు" ధర్మరాజు దేవరథం ఎక్కాడు.

నీతి: ధర్మమును పాటించుట మానవ ధర్మం. ఎవరైతే ధర్మాన్ని ఆచరిస్తారో వారిని ఆ ధర్మమే రక్షిస్తుంది.

ప్రశ్నలు

1. పాండవులు వానప్రస్థమునకు వెళ్ళుటకు కారణమేమి?
2. పాండవులతో పాటు చివరిదాక వెళ్ళిన దెవరు?
3. ధర్మజుడు ద్రౌపది మరియు తన తమ్ముళ్ల చనిపోయినప్పుడు చెప్పిన కారణాలేవి?
4. ధర్మరాజు ధర్మజ్ఞతను తెలపండి?
5. పాఠము ద్వారా తెలుసుకున్న నీతిని మీ మాటల్లో రాయండి?

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 151 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వ్యాకరణం

## సంధులు

సంధి: పూర్వ పరస్వరంబులకు పరస్వరంబేకా దేశంబగుట సంధి నాఁబడు. సంధిలో మొదటి పదమును పూర్వపదమనియు, రెండవ పదమును ఉత్తర పదమనియు అందురు. ఈ రెండు పదముల కలయిక సంధి.

ఉదా॥ రాముడు + అతడు = రాముడతడు
అతడు + ఎక్కడ = అతడెక్కడ

## సంస్కృత సంధులు

### 1. సవర్ణదీర్ఘ సంధి:

అ, ఇ, ఉ, ఋ – వర్ణములకు క్రమముగా అవే వర్ణములు పరమగునప్పుడు దీర్ఘమేకాదేశమగును.

ఉదా॥ వింధ్య + అరణ్యము = వింధ్యారణ్యము
చరిత + అర్థము = చరితార్థము
ప్రబల + ఆధారము = ప్రబలాధారము
పితృ + ఋణము = పితౄణము
భాను + ఉదయం = భానూదయం
గురు + ఉత్తముడు = గురూత్తముడు

### 2. గుణ సంధి:

'అ' కారమునకు ఇ, ఉ, ఋ – లు పరమగునప్పుడు క్రమముగా ఏ–ఓ–అర్– లు ఆదేశమగును. ఏ,ఓ,అర్ – లకు గుణములని పేరు.

ఉదా॥ నర + ఇంద్రుడు = నరేంద్రుడు
మహ + ఋషి = మహర్షి
సప్త + ఋషి = సప్తర్షి
సూర్య + ఉదయం = సూర్యోదయం
దేవ + ఋషి = దేవర్షి

### 3. యణాదేశ సంధి:

ఇ,ఉ,ఋ – లకు ఇతరములైన యచ్చులు పరమగునప్పుడు క్రమముగా య,వ,ర – లు ఆదేశరమగును య,వ,ర – లకు యణ్ణులని పేరు.

ఉదా॥ అతి + అధికం = అత్యధికం
సు + ఆగతం = స్వాగతం
పితృ + ఆజ్ఞ = పిత్రాజ్ఞ
అతి + ఆశ = అత్యాస



XI Std Telugu Chap_15.07.2018.indd 152 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## 4. వృద్ధి సంధి:

'అ' కారమునకు ఏ – ఐ, లు పరమగునప్పుడు 'ఐ' కారము, ఓ –ఔ, లు పరమగునప్పుడు 'ఔ' కారము వచ్చును.

ఉదా॥ భువన + ఏక = భువనైక
ఏక + ఏక = ఏకైక
అష్ట + ఐశ్వర్యం = అష్టైశ్వర్యం
దివ్య + ఔషదము = దివ్యౌషధము

## 5. అనునాసిక సంధి:

క–చ–ట–త–ప, లకు అనునాసికములు పరమగునప్పుడు తద్వర్గానునాసికములే ఆదేశంగా వచ్చును.

ఉదా॥ వాక్ + మయం = వాఙ్మయం
మృట్ + మయం = మృణ్మయము

## 6. విసర్గసంధి:

(ఎ) విసర్గకు శ–ష–స–లు పరమగునప్పుడు క్రమముగా శ–ష–స–లు ఆదేశముగా వచ్చును.

ఉదా॥ తపః + సాధనము = తపస్సాధనము
పయః + షాడబము = పయష్షాడబము
చతుః + శతాబ్దములు = చతుశ్శతాబ్దములు

(బి) విసర్గకు క–ఖ–ప–ఫ– లు పరమగునప్పుడు విసర్గ లోపించదు.

ఉదా॥ మనః + కమలము = మనఃకమలములు
తేజః + పుంజము = తేజఃపుంజము
ప్రాతః + కాలము = ప్రాతఃకాలము
తపః + ఫలము = తపఃఫలము

(సి) హ్రస్వ 'అ' కారము మీది విసర్గకు హ–య–వ–ర–లు గాని, అచ్చులుగాని, వర్గ తృతీయ, చతుర్థ, పంచమాక్షరములు గాని పరమగునప్పుడు హ్రస్వ 'అ' కారము'ఓ' కారముగా మారును.

ఉదా॥ వయః + వృద్ధులు = వయోవృద్ధులు
తపః + వనము =తపోవనము
నమః + నారాయణాయ= నమోనారాయణాయ
శిరః + రత్నము = శిరోరత్నము
రజః + అభిషిక్తుడు = రజోభిషిక్తుడు

(డి) విసర్గకు చ–ఛ–లు పరమగునప్పుడు 'శ' వర్ణముగాను, ట–ఠ–లు పరమగునప్పుడు 'ష' వర్ణముగాను, త–థ–లు పరమగునప్పుడు 'స' వర్ణముగాను మారును.

ఉదా॥ తపః + చర్య = తపశ్చర్య
ధనుః + టంకారము = ధనుష్టంకారము



XI Std Telugu Chap_15.07.2018.indd 153 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మనః + తత్వము = మనస్తత్వము

(ఇ) విసర్గకు కొన్ని తావులందు రేఫాదేశమగును.

ఉదా॥ ధనుః + బాణము = ధనుర్బాణము

అంతః + ఆత్మ = అంతరాత్మ

ధనుః + విద్య = ధనుర్విద్య

7. శ్చుత్వసంధి:

స, త, థ, ద, ధ–లకు శ, చ, ఛ, జ, ఝ– లు పరమగునప్పుడు వరుసగా నవియే ఆదేశములగును.

ఉదా॥ మనస్ + శాంతి = మనశ్శాంతి

తపస్ + శక్తి = తపశ్శక్తి

సత్ + చరితము = సచ్చరితము

జగత్ + జననము = జగజ్జననము

8. జశ్త్వసంధి:

వర్గ ప్రథమాక్షరములకు వర్గ తృతీయ చతుర్థాక్షరములు హ, య, వ, ర – లు గాని, అచ్చులు గాని పరమగునప్పుడు క్రమముగా గ, జ, డ, ద,బ – లు ఆదేశముగా వచ్చును.

ఉదా॥ వాక్ + యుద్ధము = వాగ్యుద్ధము

రాట్ + దూత = రాడ్దూత

శరత్ + భయము = శరద్భయము

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 154 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# తెలుగు సంధులు

## 1. అకారసంధి (అత్త్వసంధి)

సూత్రము:- అత్తునకు సంధి బహుళముగానగు

అత్తు అంటే హ్రస్వ (పొట్టి) అకారము (అ). ఈ అకారసంధి బహుళముగా వస్తుంది.

ఒక పదంలో సంధిరావడం, రాకపోవడం కూడా ఉంటుంది. ఒక్కోసారి అన్యకార్యాలు వస్తాయి.

ఉదా:- రామ+ అయ్య= రామయ్య (నిత్యసంధి)

మేన+ అల్లుడు= మేనల్లుడు ( సంధి జరిగిన రూపం)

వెల + ఆలు = వెలయాలు ( సంధిలేని రూపం)

ఒక + ఒక= ఒకనొక (అన్యకార్యాలు)

## 2. ఇకారసంధి (ఇత్త్వసంధి)

సూత్రము:- ఏమాద్యుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు. పదాంతంలో ఉన్న ఇకారానికి అచ్చు పరమైతే సంధి జరగవచ్చు, జరగకపోవచ్చు. ఇత్తు అంటే హ్రస్వ 'ఇ' కారం.

ఉదా:- ఏమి+ అయ్యే= ఏమయ్యే, ఏమియయ్యె

అది+ ఏది= అదేది, అదియేది.

## 3. ఉకారసంధి (ఉత్త్వసంధి)

సూత్రము:- ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు

ఉత్తు అంటే హ్రస్వ ఉకారం.

పదాంతంలో ఉన్న ఉకారానికి అచ్చు పరమైతే సంధి నిత్యంగా జరుగుతుంది.

ఉదా:- రాముడు + అతడు = రాముడతడు

దిక్కు + ఇది = దిక్కిది

## 4. త్రిక సంధి

(ఎ) ఆ - ఈ - ఏ - లు అను సర్వనామంబులు త్రికంబులు

ఉదా॥ అక్కన్య = ఆ + కన్య

ఇవ్విధము = ఈ+ విధము

ఎచ్చోటు = ఏ + చోటు

(బి) త్రికంబు మీద అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు

ఉదా॥ ఆ + క్కన్య

ఈ + వ్విధము

ఏ + చ్చోటు

(సి) ద్విరుక్తంబగు హల్లుపరంబగునపుడు ఆచ్ఛికంబగు దీర్ఘమునకు హ్రస్వంబగు

ఉదా॥ ఆ + క్కన్య = అక్కన్య

ఈ + వ్విధము = ఇవ్విధము



XI Std Telugu Chap_15.07.2018.indd 155 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఏ + చ్చోటు = ఎచ్చోటు

5. ద్విరుక్తటకార సంధి:

కుఱు, చిఱు, కడు, నడు, నిడు – శబ్దముల ఱ – డ – లకు అచ్చుపరంబడగునప్పుడు ద్విరుక్తటకారంబగు.

ఉదా॥ కుఱు + ఉసురు – కుట్టుసురు

చిరు + ఎలుక – చిట్టెలుక

కడు + ఎదురు – కట్టెదురు

నడు + ఇల్లు – నట్టిల్లు

నిడు + ఊర్పు – నిట్టూర్పు

6. యడాగమ సంధి

సూత్రము:– సంధిలేనిచోట స్వరంబుకంటె పరంబైన స్వరంబునకు యడాగమము అగును

ఉదా:– ఎప్పటి + అట్లు = ఎప్పటియట్లు

మా + అమ్మ = మాయమ్మ.

7. గసడదవాదేశ సంధి:

(ఎ) ప్రథమ మీది పరుషములకు గ–స–డ–ద–వ–లు బహుళముగానగు.

ఉదా॥ వాడు + కొట్టె – వాడుగొట్టె; వాడుకొట్టె

రాముడు+ చనెను – రాముడు సనెను; రాముడు చనెను

వాడు + టక్కరి – వాడు డక్కరి; వాడు టక్కరి

అతడు + తెమ్మనెను – అతడు దెమ్మనెను, అతడు తెమ్మనెను

నిద్ర + పోవు – నిద్రవోవు, నిద్రపోవు

(బి) ద్వంద్వమునం పదంబుపై పరుషములకు గ–స–డ–ద–వ లగును

ఉదా॥ కూర + కాయ – కూరగాయలు

టక్కు + టెక్కు – టక్కుడెక్కులు

తల్లి + తండ్రి – తల్లిదండ్రులు

8. టుగాగమసంధి

సూత్రము: కర్మధారయంబులందుత్తున కచ్చు పరంబగునపుడు టుగాగమంబగు

ఉదా:– నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము

పేరు + ఉరము = పేరుటురము

చిగురు + ఆకు = చిగురుటాకు

9. రుగాగమ సంధి

సూత్రము: పేదాది శబ్దంబులకు ఆలు శబ్దము పరంబగునపుడు కర్మధారయంబునందు రుగాగమంబగు.

ఉదా:– పేద + ఆలు = పేదరాలు

బీద + ఆలు = బీదరాలు



XI Std Telugu Chap_15.07.2018.indd 156 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# సమాసాలు

"సమర్థంబులకు పదంబులేకపదంబగుట సమాసమునాఁబడు" అనగా అనేక పదములు కలసి ఒకపదమై అర్థమును బోధించుటను సమాసమందురు. మాటల కుదింపునే సమాసమని స్థూలంగా నిర్వచించవచ్చు.

విగ్రహవాక్యం అంటే ఏమిటి?

సమాసంలో లోపించిన విభక్తిప్రత్యయాలను చేర్చి చెప్పునది విగ్రహవాక్యం. ఇది సమాసాన్ని గుర్తించడానికి ఉపకరిస్తుంది.

ఉదా॥ రామభక్తుడు

పై పదం ఏ సమాసానికి చెందిందో మామూలుగా చదివినప్పుడు తెలియదు. దానిని "రాముని యొక్క భక్తుడు" అని రాస్తే స్పష్టంగా తెలుస్తుంది. అలా తెలియడానికి ఉపయోగపడింది. 'యొక్క' అనేది. ఈ యొక్క అనే ప్రత్యయం "షష్ఠీవిభక్తి"లోనిది; దీనిని బట్టి 'రామభక్తుడు" అనేది షష్ఠీతత్పురుష సమాసానికి చెందినదని తెలుసుకోవచ్చు. ఇలా తెలుసుకోవడానికి ఉపయోగపడేదే విగ్రహవాక్యం.

భాషనుబట్టి సాంస్కృతికము, ఆచ్ఛికము, మిశ్రమము, అని సమాసాలు మూడు విధములు.

1. సాంస్కృతిక సమాసం: సంస్కృత పదాలకు సంబంధించిన సమాసం సాంస్కృతికము. ఇది సిద్ధము, సాధ్యమని రెండు విధాలు.

ఎ. సిద్ధము: కేవలం సంస్కృత పదాలతో ఏర్పడేవి

ఉదా:- రాజాజ్ఞ, లక్ష్మీ వల్లభుడు

బి. సాధ్యము: సంస్కృత పదము తెలుగు వ్యాకరణ నియమం ప్రకారం తత్సమమై సమాసంగా ఏర్పడిచో సాధ్యము.

ఉదా:- రాముని బాణము, తటాకోదకము

2. ఆచ్ఛికం: అచ్చ తెలుగు పదాలకు సంబంధించిన సమాసము ఆచ్ఛికము.

ఉదా:- తేనియానతి, చెఱువునీరు

3. మిశ్రమం: సంస్కృత తెలుగు పదములకు సంబంధించిన సమాసము మిశ్రమము.

ఉదా:- రాజునానతి, తేనియాజ్ఞ

అర్థాన్ని బట్టి సమాసాలు 6 విధములు

1. తత్పురుష సమాసం 2. కర్మధారయ సమాసం 3. ద్విగు సమాసం
4. ద్వంద్వసమాసం 5. బహుబ్రీహి సమాసం 6. అవ్యయీభావ సమాసం

## 1. తత్పురుష సమాసం

విభక్తి ప్రత్యయాలను విగ్రహవాక్యంలో ఉపయోగించే సమసాలు "తత్పురుష సమాసాలు". తత్పురుష సమాసంలో రెండవ పదం యొక్క అర్థం ప్రధానంగా వుంటుంది. మొదటిమాట చివర నున్న విభక్తి ప్రత్యయం సమాసమైనపుడు లోపిస్తుంది. పూర్వపదం చివర ఉండే విభక్తిని బట్టి తత్పురుష సమాసాలు 8 విధములు.



XI Std Telugu Chap_15.07.2018.indd 157 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఎ. ప్రథమా తత్పురుష సమాసం : దీనిలో మొదటి పదము ప్రథమా విభక్తిలో ఉంటుంది. సమాసం చేసినపుడు లోపిస్తుంది.

ఉదా:- మధ్యాహ్నం - అహ్నము మధ్యభాగం

పూర్వకాయం - కాయము పూర్వభాగం

బి. ద్వితీయా తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "నిన్- నున్ - లన్ - కూర్చి - గురించి" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:- జలధరము - జలమును ధరించినది

దిగ్గజయుడు - దిక్కులను జయించినవాడు

సి. తృతీయా తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "చేతన్ - చేన్ - తోడన్ - తోన్" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసము చేసినప్పుడు లోపించును.

ఉదా:- రాజపూజితుడు - రాజుచే పూజితుడు

బుద్ధిహీనుడు - బుద్ధిచేత హీనుడు

డి. చతుర్థీ తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "కొరకు - కై" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:- గురుదక్షిణ - గురువు కొరకు దక్షిణ

శివపూజ - శివుని కొరకు పూజ

ఇ. పంచమీ తత్పురుష సమాసం: ఇందు మొదట పదము చివర "వలన - కంటే - పట్టి" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:- దొంగభయం - దొంగవలన భయం

ప్రాణాధికుడు - ప్రాణము కంటే అధికుడు

ఎఫ్. షష్ఠీతత్పురుష సమాసం : ఇందు మొదటి పదము చివర కిన్ - కున్ - యొక్క- లోన్ లోపల అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:- రామబాణం - రాముని యొక్క బాణం

సత్యదూరము - సత్యమునకు దూరము

జి. సప్తమీ తత్పురుష సమాసం: ఇందు మొదటి పదము చివర "అందు - న" అను ప్రత్యయాలలో ఒకటి యుండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా:- దేశభక్తి - దేశమునందు భక్తి

సాహిత్యాభిమానం - సాహిత్యమునందు అభిమానం

హెచ్. నఞ్ తత్పురుష సమాసం: అకార నకారములు పూర్వమందుండి వ్యతిరేకార్థమును తెలుపు సమాసము. ఈ నకారము హల్లు పరమయినచో "అకారముగను" అచ్చు పరమైనచో 'అన్' గాను మారును.

ఉదా:- అసత్యం - సత్యంకానిది



XI Std Telugu Chap_15.07.2018.indd 158 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అనుచితము - ఉచితం కానది

2. కర్మధారయ సమాసం

విశేషణానికీ, నామవాచకానికీ ( విశేష్యానికి) జరిగే సమాసం.

ఎ. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసమం : ఇందు మొదటి పదము విశేషణముగాను, రెండవ పదం విశేష్యముగా ఉండును.

ఉదా:- నల్లకలువ - నల్లనైన కలువ

అపార సైన్యం - అపారమైన సైన్యం

మృదు స్వభావం - మృదువైన స్వభావం

బి. విశేషణ ఉత్తర పద కర్మధారయ పమాసం: ఇందు మొదటి పదము విశేష్యము గాను, రెండవ పదము విశేషణము గాను ఉండును.

ఉదా:- పురుషోత్తముడు - ఉత్తముడైన పురుషుడు

కపోత వృద్ధము - వృద్ధమైన కపోతము

సి. విశేషణోభయ పద కర్మధారయం సమాసం: ఇందు పూర్వోత్తర పదములు రెండును విశేషణములుగా నుండును.

ఉదా:- మృదు మధురము - మృదువైనది, మధురమైనది

సరస గంభీరము - సరసమైనది, గంభీరమైనది

డి. ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం: ఇందు ఉపమానము పూర్వ పదముగాను,ఉపమేయము పదంగాను ఉండును.

ఉదా:- జుంటి మోవి - జున్ను వంటి మోవి

ఘన శ్యాముడు - మేఘము వలె నల్లని వాడు

ఇ. ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం: ఇందు ఉపమేయము మొదటి పదం గాను, ఉపమానము రెండవ పదంగాను ఉండును.

ఉదా:- ముఖ పద్మము - పద్మము వంటి ముఖము

పాద పద్మములు - పద్మముల వంటి పాదములు

ఎఫ్. అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం లేదా రూపక సమాసం: ఉపమేయం మొదటి పదంగా ఉపమానం రెండో పదంగా ఉంటాయి. ఇందు ఉపమానం ఉపమేయం మీద ఆరోపించబడుతుంది.

ఉదా:- సంసార సాగరం - సంసారమనెడి సాగరం

విషాగ్ని - విషమనెడి అగ్ని

జి. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం: ఇందు మొదటి పదము సంజ్ఞావాచక విశేషణముగాను,



XI Std Telugu Chap_15.07.2018.indd 159 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

రెండవ పదము జాతినామ వాచకముగాను ఉండును.

ఉదా:– విజయనగరము – విజయ అను పేరు గల నగరం

నన్నయ కవి – నన్నయ అను పేరు గల కవి

## 3. ద్విగు సమాసం

"సంఖ్యాపదము పూర్వమందుగల సమాసం". ఇందు మొదటి పదము సంఖ్యావాచక విశేషణంగానూ, రెండవ పదము విశేష్యముగా నుండును.

ఉదా:– పంచభూతాలు – పంచసంఖ్యగల భూతాలు

నవరత్నాలు – తొమ్మిది సంఖ్యగల రత్నాలు

## 4. ద్వంద్వ సమాసం

ఉభయ పద ప్రధానము ద్వంద్వము. అనగా రెండు పదముల యొక్క అర్థము ప్రధానంగాకలది.

ఉదా:– తల్లిదండ్రులు – తల్లియును, తండ్రియును

మంచి చెడ్డలు – మంచియును, చెడ్డయును

బహుపద ద్వంద్వము: ఇందు రెండు పదములకంటె ఎక్కువ పదముల అర్థం ప్రధానంగా ఉండును.

ఉదా:– సీతా, రామ, లక్ష్మణులు – సీతయును, రాముడును, లక్ష్మణుడును

భీమార్జున నకుల సహదేవులు – భీముడును, అర్జునుడును, నకులుడును, సహదేవుడును

## 5. బహువ్రీహి సమాసం

అన్యపదార్థ ప్రధానము బహువ్రీహి.

ఉదా:– చక్రపాణి – చక్రమును పాణియందు ధరించినవాడు

ధీర్ఘబాహుడు – దీర్ఘమైన బాహువులు కలవాడు

## 6. అవ్యయీభావ సమాసం

పూర్వ పదార్థ ప్రధానము. లింగ, విభక్తి, వచన, శూన్యమైన అన్యయం పూర్వపదంగా ఉంటుంది.

ఉదా:– ప్రతిదినము – దినము దినము

యథాశక్తి – శక్తి ఎంతో అంత (శక్తిననుసరించి)



XI Std Telugu Chap_15.07.2018.indd 160 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# ఛందస్సు

పద్య లక్షణాలను తెలిపేది ఛందస్సు. లయ ప్రాధాన్యత ఛందస్సులో అంతర్గతంగా వుంటుంది. గణాల కూర్పుతో పద్యపాదాలు ఏర్పడతాయి. ఆ గణాలు గురు లఘువులతో కలిసి ఉంటాయి.

లఘువు: ఒక మాత్ర కాలంలో పలుక బడే అక్షరం లఘువు. లఘువుని (I) ఈ గుర్తుతో సూచిస్తాం.

గురువు: రెండు మాత్రల కాలంలో పలికే అక్షరం గురువు. గురువును (U) ఈ గుర్తుతో సూచిస్తాం.

యతి: పద్యానికి సౌందర్యాన్ని చేకూర్చేవి యతి, ప్రాసలు, పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని యతి అంటారు. పద్యంలో నియమిత స్థానంలో ఉండే మైత్రికి యతి మైత్రి అని పేరు.

ప్రాస: పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు. నాలుగు పద్యపాదాల్లో ఒకే హల్లును ప్రయోగిస్తే ప్రాస నియమం అంటారు.

పద్యాలు ప్రధానంగా మూడు రకాలు.

1. వృత్తాలు 2. జాతులు 3. ఉపజాతులు

## వృత్తపద్యాలు

1. ఉత్పలమాల: ప్రతి పాదానికి వరుసగా భ,ర,న,భ,భ,ర,వ అనే గణాలుంటాయి. ప్రతి పాదానికి '20' అక్షరాలుంటాయి. ప్రతి పాదంలో 10వ అక్షరం యతిమైత్రి కల్గివుంటుంది. నాలుగు పాదాల్లో ప్రాస నియమం ఉంటుంది. నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.

ఉదా:– ఎల్లశ/ రీరధా/ రులకు/ నిల్లను/ చీఁకటి/ నూతిలో/ పలం

UII UIU III UII UII UIU IU

భ ర న భ భ ర వ

యతిమైత్రి: 1-10 అక్షరాలైన ఎ – ని లకు యతిమైత్రి.

2. చంపకమాల: ప్రతి పాదానికి 21 అక్షరాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా న,జ,భ,జ,జ,జ,ర అనే గణాలుంటాయి. ప్రతి పాదానికి 11వ అక్షరం యతిమైత్రి కల్గివుంటుంది. నాలుగు పాదాల్లో ప్రాస నియమం ఉంటుంది. నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.

ఉదా:– తనయుఁ/ డుగాఁడు/ శాత్రవుఁ/ డుదాన/ వభర్త/ కువీఁడు/ దైత్యచం

III IUI UII IUI IUI IUI UIU

న జ భ జ జ జ ర

యతిమైత్రి: 1-11 అక్షరాలైన త-దా లకు యతిమైత్రి

3. శార్దూలం: ప్రతి పాదానికి 19 అక్షరాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా మ,స,జ,స,త,త,గ అనే గణాలుంటాయి. ప్రతి పాదంలో 13వ అక్షరం యతిమైత్రి. అన్ని పాదాలలో ప్రాస నియమం ఉంటుంది. నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.



XI Std Telugu Chap_15.07.2018.indd 161 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉదా:– అజ్ఞుల్గొం/ దఱునే/ ముదాము/ నుచుమా/ యంజెంది/ సర్వాత్మ/ కం
UUU IIU IUI IIU UUI UUI U
మ స జ స త త గ
యతిమైత్రి: 1–13 అక్షరాలైన అ–యం లకు యతిమైత్రి.

4. మత్తేభం: ప్రతి పాదానికి స,భ,ర,న,మ,య,వ అనే గణాలుంటాయి. ప్రతి పాదానికి 20 అక్షరాలుంటాయి. ప్రతి పాదాంలో 14వ అక్షరం యతిమైత్రి కల్గి ఉంటుంది. అన్ని పాదాలలో ప్రాస నియమం ఉంటుంది. నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.

ఉదా:– సురలం/ దోలుట/ యోసురా/ ధిపతు/ లన్స్రుక్కిం/ చుటోసి/ ద్ధలం
IIU UII UIU III UUU IUU IU
స భ ర న మ య వ

యతిమైత్రి: 1–14 అక్షరాలైన సు– స్రు= లకు యతిమైత్రి.

## జాతులు:

కందం: ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ఒకటి మూడు పాదాలకు మూడేసి గణాలు, రెండు నాలుగు పాదాలకు అయిదేసి గణాలు చొప్పున ఉంటాయి. మొదటి రెండు పాదాలను ఒక భాగంగాను, చివరి రెండు పాదాలను ఒక భాగంగాను చెప్తారు. నల, గగ, భ,జ,స అనే చతుర్మాత్రా గణాలు మాత్రమే ఉపయోగించాలి. బేసి గణం (1,3,5,7) మాత్రం 'జ' గణం ఉండకూడదు. ఆరవ గణం 'నల' లేదా 'జ' గణం ఉండాలి. రెండు, నాలుగు పాదాల్లో 1–4 గణాల మొదటి అక్షరానికి యతిమైత్రి కల్గిఉంటుంది. ప్రాస నియమం ఉంటుంది. రెండు, నాలుగు పాదాలలో చివరి అక్షరం విధిగా గురువై ఉండాలి.

ఉదా:– శ్రీరా/ మునిదయ/ చేతను
UU IIII UII
గగ నల భ
నారూ/ ఢిగసక/ లజనులు/ నౌరా/ యనగా
UU IIII IIII UU IIU
గగ నల నల గగ స
యతిమైత్రి: 2 వ పాదములోని 1–4వ గణాల మొదటి అక్షరాలైన నా–నౌలకు యతిమైత్రి చెల్లును.

ద్విపద

ద్విపద పద్యమునకు రెండు పాదములు మాత్రమే యుండును

ప్రతి పాదమునందు మొదట 3 ఇంద్రగణములు, చివర 1 సూర్య గణముండును.

ప్రాసనియమము గలదు



XI Std Telugu Chap_15.07.2018.indd 162 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ప్రాస యతి గూడ చెల్లును

యతి:- పాదము మొదటి అక్షరమునకు 3వ గణము మొదటి అక్షరమునకు యతిచెల్లును.

ఉదా:- కొమ్మనీ/ కొకమంచి /బొమ్మయు/ లెస్స

UIU IIUI UII UI

ర సల భ హ

బొమ్మపొ/ త్తికలను/ బోయితె/ చ్చెదము

UIU IIII UIU III

ర నల ర న

సూత్రము:- 3 ఇంద్రగణములు + 1 సూర్యగణము.

## ఉపజాతులు

ఆటవెలది: ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. 1,3 పాదాలలో వరుసగా 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు, 2,4 పాదాలలో వరుసగా 5 సూర్యగణాలు ఉంటాయి. ప్రతి పాదంలోను 1 - 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంటుంది. ప్రాస యతిని పాటింపవచ్చును. ప్రాస నియమం ఉండదు.

ఉదా:- రాజ/ సుతుల/ తోడ/ రమణబ్రాం/ డవధృత

UI III UI IIIU IIII

హ న హ నగ నల

రాష్ట్ర/ సుతులు/ వృద్ధ/ రాజు/ లొద్ద

UI III UI UI UI

హ న హ హ హ

యతిమైత్రి: 1-4 గణాల మొదటి అక్షరాలైన రా-ర, రా-రా యతిమైత్రి.

తేటగీతి: ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, మరల రెండు సూర్య గణాలుంటాయి. ప్రతి పాదంలోను 1-4 గణాల మొదటి అక్షరానికి యతిమైత్రి ఉంటుంది. ప్రాస యతిని పాటించవచ్చు. ప్రాస నియమం ఉండదు.



XI Std Telugu Chap_15.07.2018.indd 163 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉదా:- రత్న/ రాజిత/ కనకథ/ రాధ/ రేంద్ర

UI UII IIII UI UI

హ భ నల హ హత

యతిమైత్రి: 1-4 గణాల మొదటి అక్షరాలైన ర-రా లకు యతిమైత్రి

సీసం: ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదానికి వరుసగా ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలుంటాయి. పఠన సౌలభ్యం కోసం 8 అర్ధపాదాలుగా విభజించారు. ప్రతి అర్ధ పాదంలోనూ 1-3, 5-7 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది. ప్రాస నియమం ఉండదు. కాని ప్రాస యతి ఉంటుంది. అనుబంధంగా ఆటవెలదిగాని తేటగీతిగాని ఉంటుంది.

ఉదా:- వ్యాసపు/ రస్మృతా/ వనిదేవ/ నివహంబు

UII UIU IIUI IIUI

భ ర సల సల

గృపశల్య/ శకునిగాం/ గేయ/ విదుర

IIUI IIIU UI III

సల నగ హ న

యతిమైత్రి: 1-3, 5-7 గణాలలోని మొదటి అక్షరములకు వ్యా-వ, గృ- గే యతిమైత్రి.

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 164 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

# అలంకారాలు

ఛందస్సు నడకను ఆశ్రయిస్తే అలంకారం భావాన్ని ఆశ్రయిస్తుంది.అలంకరించేది అలంకారం అనే అర్థంమాత్రమే కాకుండా, చెప్పదలచిన విషయానికి వివరణ ఇచ్చేదిగా కూడా, అలంకారం ప్రసిద్ధమైయ్యింది.

1. భాషకు సౌందర్యమును కలుగజేసెడివి కూడా. మానవ శరీరానికి వస్త్రాలు, ఆభరణాలు, బొట్టు జుట్టు, రకరకాల సుగంధ ద్రవ్యాలు అందాన్ని కలిగిస్తాయి. ఇవి పైకి కనిపించే అలంకారాలు.
2. చదువు, శీలం, నడవడి, స్వభావం, వినయగుణం, ఇవి మానవుని అభివృద్ధికి దోహదపడుతున్నట్లే భాషకు కూడ రెండు విధాలైన అలంకారాలు భాషాభివృద్ధికి తోడ్పడుతుంటాయి. అవిః–

   1. శబ్దాలంకారాలు
   2. అర్థాలంకారాలు

## 1.శబ్దాలంకారాలుః–

శబ్దమే ప్రధానంగా కలిగినవి. శబ్ద సౌదర్యంతో పాఠకునికి చమత్కారాన్ని అందించేవి శబ్దాలంకారాలు. ఇవి ప్రధానంగా 6 రకాలు.

అవి
1. వృత్త్యనుప్రాస
2. ఛేకానుప్రాస
3. లాటానుప్రాస
4. అంత్యానుప్రాస
5. యమకం
6. ముక్తపద గ్రస్తాలంకారము

### 1) వృత్త్యనుప్రాసః–

లక్షణంః– ఒక అక్షరం మళ్ళీమళ్ళీ రావడం వృత్త్యనుప్రాస (లేక) ఒక పద్యంలోగాని, పాదంలోగాని, వాక్యం లోగాని . ఒకే హల్లు పలుమార్లు వస్తే వృత్త్యనుప్రాసము.

లక్ష్యంః– అడిగెదనని కడువడి జను
నడిగిన దను మగుడ నుడుగడని నడ యుడుగున్
వెడవెడ సిడిముడి తడబడ
నడుగిడు నడుగిడదు జడిమనడుగిడు నెడలన్ !

అడుగులు తడబడ బుడతడు నడిచెను

బడిలో అడుగిడి అలజడి చేయక

సమన్వయంః– పై ఉదాహరణలలో 'డ' అను అక్షరం పలుమార్లు వచ్చింది. కావున ఇది వృత్త్యనుప్రాసము

### 2.ఛేకాను ప్రాసః–

లక్షణంః– రెండు లేక అంతకంటే ఎక్కువ అక్షరాలు అర్థభేదంతో ఎడం లేకుండా రావడం ఛేకానుప్రాస. అవ్యవధానముగా హల్లుల సముదాయాన్ని అర్థభేదము ఉండేటట్లు ప్రయోగిస్తే అది 'ఛేకానుప్రాసము'.



XI Std Telugu Chap_15.07.2018.indd 165 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

లక్ష్యంః- 1. పాపసంహరుడు హరుడు

సమన్వయంః- ఇందులో మొదటి 'హరుడు' కు హరించేవాడు' అని రెండవ 'హరుడు'కు 'శివుడు' అని అర్థం. అంటే పాపాలను హరించేవాడు శివుడు అని అర్థం. ఇలా అర్థభేదంతో ఒకే పదం (హరుడు) వెంటవెంటనే వచ్చింది. కాబట్టి ఇది ఛేకానుప్రాసం.

### 3. లాటానుప్రాసముః-

లక్షణంః అర్థభేధం లేకుండా, తాత్పర్యభేదం ఉండేటట్లు, శబ్దాలను అవ్యవధానంగా ప్రయోగిస్తే అది లాటానుప్రాసము.

ఒకే అర్థమున్న పదాలు తాత్పర్యభేదంతో ఎడంలేకుండా రావడం లాటానుప్రాసాలంకారమగును.

లక్ష్యంః 1.. కమలాక్షునర్చించు కరములు కరములు.

2. శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ

సమన్వయంః- మొదటి 'కరములు' అనే పదానికి సామాన్యమైన 'చేతుల' అని రెండవ 'కరములు' అనే శబ్దానికి శ్రేష్ఠమైన చేతులు' అనే భావం తెలియజేయబడింది. అట్టే మొదటి జిహ్వకు 'నాలుక' అని రెండవ జిహ్వకు సార్థకమైన 'జిహ్వ' అని అర్థము.

### 4. యమకము:-

లక్షణం: అక్షర సముదాయాన్ని , అర్థభేదమూ, తాత్పర్యభేదమూ ఉండేటట్లు ఆవృత్తి చేసినచో అది యమకము అవుతుంది.

సమాన వర్ణాలు అర్థేభేధంతో జంటలుగా గాని అంతకంటే ఎక్కువగాని మళ్లీ మళ్లీ రావడం యమకాలంకారమగును.

లక్ష్యం: లేమా! దనుజుల గెలువగ

లేమా! నీవెల కదగి లేచితి విటురా

లే మాను మానవేనిన్

లేమా విల్లందికొనుము లీలంగేలన్

సమన్వయం: ఇందులో మొదటి లేమా! స్త్రీ సంబోధన వాచకము. రెండు 'లేమా' గెలవలేకపోతామా! అనేఅర్థానిచ్చే క్రియలో భాగం. 'లేమా' అనే శబ్దము అర్థభేదముతో నాలుగు సార్లు ప్రయోగింపబడింది.

### 5. ముక్తపదగ్రస్తం

లక్షణం: మొదటిపాదం చివర ఉన్న పదాన్ని రెండవ పాదంలో గ్రహించుట (ముక్తపదాన్ని గ్రహించడం)

విడిచిన పదాన్ని తిరిగి గ్రహించి చెప్పుటను 'ముక్తపదగ్రస్తము' అంటారు.

లక్ష్యం: సుదతీ నూతన మదనా



XI Std Telugu Chap_15.07.2018.indd 166 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా

సదనా మయ గజ రదనా

రదనాగేంద్రనిభకీర్తి రస నరసింహా!

సమన్వయం: ఇందులో మొదటి పాదములో చివరి 'మదనా' అనే పదము రెండవ పాదములో తిరిగి మొదట వాడబడింది. రెండవ పాదము చివర గల 'సదనా' శబ్దము, మూడవ పాదము 'రచనా' శబ్దము తిరిగి నాల్గవ పాదము మొదట వాడబడింది. ఇలా విడిచిన పదములు తిరిగివాడబడినవి. కాబట్టి ముక్తపదగ్రస్తము.

### 6. అంత్యానుప్రాసము

లక్షణం: పదాంతముల యందు ప్రాసయున్న అంత్యప్రాసయగును.

లక్ష్యం: శ్రీరఘురామ చారు తులసీదళదామ శమక్షమాదిశృంగార

గుణాభిరామ! త్రిజగనున్నత శౌర్యరమా లలామ

సమన్వయం:

ఇందు పదాంతలముల యందు రామ – దామ – అభిరామ – లలామ అని ప్రాసచెప్పుటచే నిది అంత్యానుప్రాసము.

## 2. అర్థాలంకారాలు

అర్థాన్ని ఆశ్రయించుకొని చమత్కారం కలిగించేవి అర్థాలంకారాలు. వీటిలో ప్రసిద్ధమయిన కొన్ని అలంకారాలు.

1. ఉపమాలంకారం
2. ఉత్ప్రేక్షాలంకారం
3. రూపకాలంకారం
4. అతిశయోక్త్యలంకారం
5. శ్లేషాలంకారం
6. అర్థాంతరన్యాసాలంకారం
7. దృష్టాంతాలంకారం
8. స్వభావోక్త్యలంకారం
9. ఉల్లేఖనాలంకారం
10. సారాలంకారం



www.Padasalai.Net
XI Std Telugu Chap_15.07.2018.indd 167 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

1. ఉమమాలంకారం

ఉపమాన ఉపమేయాలకు చక్కని సాదృశ్యాన్ని లేదా సమాన ధర్మాన్ని పోల్చిచెప్పడం ఉపమాలంకారం.

ఉదా:– ఓరాజా! నీ కిర్తి హంసవలె ఆకాశ గంగలో ఓలలాడుతున్నది.

ఇందులో

| | |
|---|---|
| ఉపమేయం | – కీర్తి |
| ఉపమానం | – హంస |
| సమానధర్మం | – ఓలలాడడం |
| ఉపమావాచకం | – వలె |

ఇక్కడ ఉపమాన ఉపమేయాలకు చక్కటి సాదృశ్యం చెప్పబడింది కావున ఇది ఉపమాలంకారము

2. ఉత్ప్రేక్షాలంకారం

ఉత్ప్రేక్ష అంటే ఊహించడమని అర్థం. ధర్మ సామ్యాన్నిబట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం ఉత్ప్రేక్ష.

ఉదా:– గాంధీ మహాత్ముని హత్యవల్ల కలిగిన భారతజాతి దు:ఖాన్ని చూడలేకపోయాడా అన్నట్లుగా సూర్యుడు అస్తమించాడు.

గాంధీ హత్య సాయంత్రం జరిగింది. ఆ మహాత్ముడు జీవించినప్పటికీ సూర్యాస్తమయం కాకుండా ఉండదు. కాని అలా ఊహించడం ఉత్ప్రేక్ష.

3. రూపకాలంకారం

ఉపమాన ఉపమేయాలకు భేదం ఉన్నా లేనట్లు చెప్పడం రూపకం. అంటే ఉపమేయంలో ఉపమాన ధర్మాన్ని ఆరోపించడం.

ఉదా:– చుక్కల చూపులతో నిను
చూచెద ఆకసము నుండి

చుక్కలకు, చూపులకు భేదం లేనట్లు చెప్పడం వల్ల ఇది రూపకం.

4. అతిశయోక్త్యలంకారం

ఒక వస్తువును గురంచి మిక్కిలి గొప్పగా వర్ణించి చెప్పుటను అతిశయోక్త్యలంకారము

ఉదా:– ఆ పట్టణమదలి మేడలు ఆకాశమును తాకుచున్నవి.

ఇచ్చట మేడలు చాల ఎత్తుగానున్నవని చెప్పుటకు బదులుగా, ఆకాశమును తాకుచున్నవని గొప్పగా వర్ణించి చెప్పుటచే నిది అతిశయోక్త్యలంకారము.

5. శ్లేషాలంకారం

ఒక మాటకు అనేకార్థాలు రావడం శ్లేష





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉదా:- రాజు కువలయానందకరుడు

ఇక్కడ 'రాజు' అంటే చంద్రుడు, ప్రజలను పాలించేవాడు అనీ; కువలయమంటే కలువపువ్వు భూమి అని రెండర్థాలు.

ఇందులో రాజు ప్రజారంజకుడనీ, చంద్రుడ కలువలకు ఆనందం కలిగించే వాడనీ రెండర్థాలున్నాయి.

## 6. అర్థాంతరన్యాసాలంకారం

సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతోను, విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతోనూ సమర్థించడం అర్థాంతరన్యాసం

ఉదా:- మదర్ థెరెసా కుష్ఠురోగులకు ప్రేమానురాగాలతో సేవ చేసింది. మానవతా మూర్తులకు పరోపకార పరాయణత సహజ లక్షణం కదా!

'మదర్ థెరెసా కుష్ఠురోగులకు ప్రేమానురాగాలతో సేవ చేసింది' అనేది విశేష విషయం. దాన్ని 'మానవతా మూర్తులకు పరోపకార పరాయణత సహజలక్షణం కదా! అనే సామాన్య వాక్యంతో సమర్థించడం వల్ల ఇది అర్థాంతరన్యాసం.

## 7. దృష్టాంతాలంకారం

రెండు వాక్యాలకు బింబ ప్రతిబింబ భావం ఉండడం దృష్టాంతం

ఉదా:- రాజా! నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు.

ఈ రెండు వాక్యాల్లో కీర్తి, కాంతి వేర్వేరు ధర్మాలు. ఈ రెండిటికి బింబ ప్రతిబింబ భావం చెప్పబడింది.

## 8. స్వభావోక్త్యలంకారం

వస్తువు యొక్క లక్షణాలను ఉన్నవి వున్నట్లుగా వర్ణించడమే స్వభావోక్తి.

ఉదా:- వీడేనమ్మా కృష్ణమ్మా
వీడే వీడే కృష్ణమ్మా
కాళ్లకు గజ్జెలు చూడండి
మెడలో గంటలు చూడండి
మెళ్లో హారము చూడండి
తల్లో పింఛము చూడండి

చిన్ని కృష్ణుడి అందచందాలను ఉన్నవి వున్నట్లుగా, కళ్లకు కట్టినట్లుగా చెప్పడంవల్ల ఇది స్వభావోక్తి.

## 9. ఉల్లేఖనాలంకారం

ఒక వస్తువును పలు విధములుగా కీర్తించుట ఉల్లేఖనము.

ఉదా:- ఆరాజు అందమున మన్మథుడు, కీర్తియందర్జునుడు వింటి యందు భీష్ముడు




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఇచ్చట రాజును.... అందమున మన్మథుడనియు, కీర్తియందు అర్జునుడనియు, వింటియందు భీష్ముడనియు పలువిధముల కీర్తించుటచే నిది ఉల్లేఖనాలంకారము

(ఉల్లేఖనము = కీర్తించుట)

## 10. సారాలంకారం

ఒకదానికంటె మరియొకటి గొప్పది అని చెప్పుట సారాలంకారము.

ఉదా:– తేనె మధురము. దానికంటె అమృతము మధురము. దానికంటె కవి వాక్కులు మధురము.

ఇచ్చట తేనెకంటె అమృతము, అమృతముకంటె కవి వాక్కులు మధురమని గొప్పగా చెప్పుటచే మధురము.

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 170 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఆంగ్ల సూక్తులు - అనువాదాలు

1. A good book is a good friend

   మంచిపుస్తకం మంచిమిత్రునితో సమానం

2. Brain power is better than muscle power

   భుజబలం కన్న బుద్ధిబలం మిన్న

3. Knowledge is power

   జ్ఞానమే బలం

4. work is worship

   కర్తవ్య నిర్వహణే భగవదారాధన

5. Union is the strength

   ఐకమత్యమే మహాబలం

6. Slow and steady wins the race

   నిలుపు నిదానం పోటీలో గెలవటానికి అవసరం

7. Time and tide wait for no man

   కాలం మరియు కెరటం ఎవరికోసమూ ఆగవు

8. Speech is the picture of the mind

   నోటిమాట మనసుకు అద్దం

9. Speech is silver, Silence is gold

   మాట వెండి , మౌనం బంగారం ( నోటికొచ్చిందల్లా వాగడం కంటే మౌనంగా ఉండడం మేలు)

10. Where there is a will there is way

    మనసుంటే మార్గముంటుంది

11. Gratitude is a sign of noble souls

    కృతజ్ఞత ఆత్మ యొక్క ఔన్నత్యానికి గుర్తు

12. Virtue is beyond price

    సద్గుణానికి వెలకట్టలేం - అది అమూల్యం

13. Honour the old, teach the young

    పెద్దల్ని గౌరవించు పిల్లలకి బోధించు



XI Std Telugu Chap_15.07.2018.indd 171 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

14. All is well that ends well

సవ్యంగా ఉన్నదంతా సవ్యంగానే ముగుస్తుంది

15. A stitch is time saves nine

సకాలంలో కుడితే మరి తొమ్మిది కుట్టక్కర్లేదు

16. Man proposes, God disposes

తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తాడు

17. No pains no gains

కష్టపడకపోతే ఫలితం దక్కదు

18. A friend in need is friend indeed

అవసరానికి ఆదుకున్నవాడే నిజమైన స్నేహితుడు

19. A rolling stone gathers no moss

తిరిగే పొత్తరికి పాచి పట్టదు

20. There is no smoke without fire

నిప్పులేనిదే పొగరాదు

21. All that glitters is not gold

మెరిసేదంతా బంగారం కాదు

22. A sound mind in a sound body

శరీరం దృఢంగా ఉంటే మనసు కూడా దృఢంగా ఉంటుంది

23. All Roads lead to rome

అన్నీదారులు రోము నగరానికి చేరుస్తాయి

24. Barking dogs seldom bite

మొరిగే కుక్కలు కరవవు

25. Empty vessels make much noise

నిండుకుండ తొణకదు ( ఖాళీ పాత్రలే ఎక్కువ శబ్దం చేస్తాయి)

26. Make hay while the sun shines

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి.

27. Pen is mightier than the sword

కత్తికన్నా కలం మిన్న



XI Std Telugu Chap_15.07.2018.indd 172 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

28. Prevention is better then cure

జబ్బువచ్చాక నయం చేసుకోవడం కంటే అసలు రాకుండా చూసుకోవడం మేలు

29. Language is the dress of thought

భాష ఆలోచనకు ఆభరణం వంటిది

30. Never offer to teach fish to swim

చేపకి ఈత నేర్పించడానికి ఎప్పుడూ ప్రయత్నించకు/తాతకు దగ్గులు నేర్పకు

31. A penny saved is penny earned

ఖర్చుచేయక మిగిల్చిన ప్రతిపైసా ఆదాయం కిందే లెక్క

32. Bad times make a good man

కష్టకాలము మనిషిని మనిషిలా తీర్చిదిద్దుతుంది

33. Necessity is the mother of invention

అన్వేషణకి మూలం అవసరం

34. A good reputation sits still a bad one runs about

కీర్తి ఒకచోట కుదురుగా కూర్చుంటుంది, అపకీర్తి లోకమంతా పాకుతుంది

35. A near friend is better than a for dwelling relative

దూరంగా ఉన్న బంధువుకంటే దగ్గరగా ఉన్న మిత్రుడు మేలు

36. Justifying a fault doubles it

తప్పును సమర్థించుకోవడం మరోతప్పు

37. A little learning is dangerous thing

మిడిమిడి జ్ఞానము ఎప్పుడూ ప్రమాదం

38. One should eat to live, not live to eat

బతకడానికి తినాలి, తినడానికి బతకకూడదు

39. Hope is life and life is hope

ఆశే జీవితం, జీవితమే ఆశ

40. The early bird catches the worm

ముందు వెళ్ళిన పక్షే పురుగుల్ని పట్టుకోగలదు

www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 173 16/07/18 11:08 AM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# Telugu - Class XI

## Text Book Development Team


**Authors**

**Dr. M. MUNIRATHNAM**
Assistant Professor & HOD i/c
Department of Telugu
Sir Theagaraya College, Old Washermenpet, Chennai.

**Dr. G. VASUNDARA**
P.G. Asst., Telugu
S.K.P.D. Boys Higher Secondary School, Chennai.

**Dr. P. BHAVANI**
P.G. Asst., Telugu
K.T.C.T. Girls Higher Secondary School, Chennai.

**Dr. A. VENKATESULU**
B.T. Asst., Telugu
Govt.High School, Keechalam, Tiruvallur District.

**Reviewer**

**Dr. M. SAMPATH KUMAR**
Prof & Head, Department of Telugu
Director, O.R.I. University of Madras, Chennai.

**Co–Ordinators**

**Dr. M. ETIRAJULU**
Asst. Professor
SCERT, Chennai.

**A. PALANIVELRAJ**
Asst. Professor
SCERT, Chennai – 600 006.

**Art and Design Team**

**Layout**
Inhouse

**QC**
Manohar Radhakrishnan
Rajesh Thangappan
P. Arun Kamaraj
Yesu Rathinam

**Cover Design**
Kathir Arumugam

**Coordination**
Ramesh Munisamy



This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:


www.Padasalai.Net



XI Std Telugu Chap_15.07.2018.indd 174 16/07/18 11:08 AM

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com